UNIVERSAL
LIBRARY
OU_206257
UNIVERSAL
LIBRARY

LATE FEE 1-
OUP—2272—19-11-79—10,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T. 81 P89C

Author

Accession No. P.G.T 3292

Title

This book should be returned on or before the date last marked below.

శ్రీ ప్రభాకరపరిశోధకమండలి
ప్రచురణము 6.

చాటుపద్యమణిమంజరి

ద్వితీయభాగము

ప్రథమసంపుటము

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారిచే
సంపాదితము

ప్రకాశకులు
మేనేజరు - మణిమంజరి
ముక్త్యాల (కృష్ణా)

1952] [నాలుగు రూపాయలు

Revised & Enlarged
Third Edition

విజ్ఞప్తి

ఆంధ్రవాఙ్మయమున మఱుగున పడియున్న చాటుపద్యములను, చారిత్రక విశేషములను సేకరించి 'చాటుపద్యమణిమంజరి' యను పేర నొక గ్రంథమును శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు మొట్టమొదటగా 1914 సం. లో ప్రకటించి యుండిరి. ప్రకటించిన వెంటనే ప్రతు లన్నియు నమ్ముడు పోయినవి. పునర్ముద్రణమునకై యాగ్రంథభాగమున నెన్నో క్రొత్త పద్యములను జేర్చి కాపీరైటుతో సహా 1917 సం లో వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండు సన్సువారి కిచ్చివేసిరి. ప్రథమభాగముగా వెలసినయాగ్రంథము కొన్ని ముద్రణము లయి యిప్పటికిని వావిళ్లవారివద్ద లభించుచున్నది.

ఆప్రథమభాగమును కూర్చినప్రకారముననే చాటుపద్యమణిమంజరి ద్వితీయ భాగమును కూడ సమకూర్చి శ్రీశాస్త్రిగారే 1922 లో మఱొకగ్రంథమును ప్రకటించి యుండిరి. అదియు వెంటనే అమ్ముడు పోవుటచేత సర్వాంధ్రదేశ వ్యాప్తమయి యున్న యీగ్రంథమున మఱి యెన్నో క్రొత్త పద్యములను, విశేషాంశ ములను జేర్చి, పునర్ముద్రణమునకయి గ్రంథమును సిద్ధముఁ జేసి త్వరలో ప్రకటింప వలెనని శ్రీ ప్రభాకరశాస్త్రిగారు కుతూహలపడుచుండిరి.

శ్రీ శాస్త్రిగారు ఆంధ్రదేశ మెల్ల ప్రాచీనగ్రంథసంపాదనార్థమై సంచరించు సందర్భమున దొరకిన ప్రాచీన తాళపత్ర సంపుటము నెల్ల కన్నులు చిల్లి పొడుచుకొని కలయ వెదకియు, కనబడినవారి నెల్ల నడిగియు, వారి నిరంతరపరిశోధన కందిన యనేకవిషయముల నెల్ల సమకూర్చి కథాసందర్భముల యానుపూర్వితో నిందు పొందుపఱిచి యాంధ్రదేశమునకు సమర్పించియున్నారు.

గవర్నమెంటు ఓరియంటల్ లైబ్రరీలోగాని, తంజావూరు సరస్వతీమహాలు లైబ్రరీలోగాని వీరి యెఱుక కందని ప్రాచీనగ్రంథము లేదని చెప్పిన నతిశయోక్తి కాదు. ఇంచుమించు ఇరువది వాల్యూములు గల డిస్క్రిప్టివు కేటలాగు వీరిచేతి మీఁదుగా తయారయినది.

మఱుగున పడియున్న చాటుపద్యములను, చరిత్రాంశములను సేకరించుట యొక యెత్తు. కథాసందర్భములను, కవుల కాలమును, చరిత్రాంశములను నెఱిఁగి యాను

పూర్తితో గ్రంథమును సమకూర్చుట యొక్క తుత్తు. కలము, కాగితము చేబూని కల్పనతో కవిత్వము వ్రాయుటవంటిది గాదిది!

ఇందు ప్రకటితము లయిన విషయములలో రంగనాథుని శివకవిత్వము—దామెరవారి వంశావళి, యీరెండును మనకు రంగనాథరామాయణ కర్తృత్వవిషయమునను, చెన్నపట్టణమునకు నాంధ్రులకుఁ గలసంబంధవిషయమునను ననేక నూతన చరిత్రాంశముల దెలుపుచున్నవి.

శ్రీశాస్త్రిగారు సేకరించి ముద్రణమునకయి సిద్ధము జేసి యుంచినగ్రంథములో నిపుడు ప్రకటించినది ద్వితీయభాగములోని ప్రథమసంపుటము మాత్రమే! ద్వితీయ సంపుటముగా ప్రకటింపవలసిన గ్రంథములోని విషయము లింకను చాల గలవు. వాని నెల్ల చాటుపద్యమణిమంజరి ద్వితీయభాగపు ద్వితీయసంపుటముగా ప్రకటింపఁ దలఁచి యున్నాము ప్రకటింపవలసినభాగములో ప్రసిద్ధమహాపురుషస్తబకము, శృంగారస్తబకము, నీతిస్తబకము, సంకీర్ణస్తబకము, ఊళ్లునాళ్లు, గాలికబుర్లు, సామెతలు, పలుకుబళ్లు ననువిభాగము లుండును.

ఇప్పుడు ప్రకటించిన యీగ్రంథమును శ్రీశాస్త్రిగారు చిరకాలము క్రిందనే సిద్ధపఱిచి యుంచినప్పటికిని ననేకకారణములచేత 1950 వఱకు గ్రంథముద్రణము ప్రారంభింప వీలుపడలేదు. ఒకనాఁటి సాయంకాలము శ్రీవారి ప్రార్థన సమయమున ప్రసంగవశాత్తు ఈగ్రంథస్థితినిగూర్చి తెలిసికొనిన శ్రీ యం. ఆర్. రాజగోపాల నాయుడుగారు (రాయల కార్పొరేషన్, మదరాసు) శ్రీశాస్త్రిగారియందుఁ గల గౌరవ భావముతో నిర్వ్యాజముగా మదరాసులో ముద్రణాది సౌకర్యములను కలిగించి వెంటనే గ్రంథమును అచ్చు ప్రారంభింపఁ జేసిరి. ఈగ్రంథమున సగభాగమువఱకు శ్రీ యం. ఆర్. రాజగోపాల నాయుడుగారే ముద్రించి యిచ్చిరి. వారి యౌదార్యమునకు శ్రీప్రభాకరపరిశోధకమండలివా రెంతయు కృతజ్ఞులుగా నుండగలరు.

దురదృష్టవశాత్తు 1951 ఆగష్టు నెలలో శ్రీ ప్రభాకరశాస్త్రిగారు అకస్మాత్తుగా తనువు చాలించుటచేత గ్రంథముద్రణము తుదివఱకు ముగియకయే యప్పటికి నాగిపోవలసి వచ్చినది. మిగిలినగ్రంథము నచ్చు వేయించుటకయి ధనాభావము చేత మఱి కొంతకాలము ఆలస్యము జరుగకయు తప్పినది కాదు. ఏమయినను నిప్పటికి ఈగ్రంథభాగము నిట్లు ముద్రించి ముగించి యాంధ్రలోకమునకు సమర్పింపఁ గలిగినందుకు మండలివా రెంతయు సంతోషించుచున్నారు.

మొదటనుండియు నీగ్రంథమునకుఁ గావలసిన విషయాదికముల నెల్ల సమకూర్చుటలో సహకరించియు, గ్రంథముద్రణము ప్రారంభించినది మొదలు తుద ముట్టువఱకు కార్యభారము నెల్ల తమ సొంతపనికంటె నెక్కువగా భావించి కృషి చేసియుఁ దోడ్పడిన త్యాగరాయ కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ తిమ్మావజ్ఝల కోదండరామయ్యగారి సహాయము నెంతయు సంభావించుచున్నాము. వీరు శ్రీ ప్రభాకరశాస్త్రిగారి ప్రియాంతేవాసులు. వీరి సహాయమును మే మిక్కడ సంభావింపకుండ నుండఁజాలము.

శ్రీ ప్రభాకర శాస్త్రిగారి పర్యవేక్షణమున ఆంధ్రప్రభ సహాయ సంపాదకులు శ్రీ టి. రామచంద్రాచార్యులుగారు గ్రంథస్థవిషయములను వివిధస్థలముల నుండి సేకరించి యెంతయు తోడ్పడి యుండిరి — వారి సహాయమున కెంతయు కృతజ్ఞులము మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారమున నీగ్రంథమునకై వలయు కొన్నివిషయములను వ్రాసి యిచ్చి తోడ్పడిన శ్రీ యస్. ఎ. ఖాదరుగారికి మాకృతజ్ఞత!

మేము కోరినదే తడవుగా శ్రీశాస్త్రిగారియెడ గల గౌరవభావముతో నీగ్రంథమునకు పీఠిక వ్రాసియిచ్చిన చరిత్రపరిశోధకాగ్రగణ్యులు శ్రీమల్లంపల్లి సోమశేఖర శర్మగారికి అనేకవందనముల నర్పించుచున్నాము.

శ్రీ శాస్త్రిగారి ప్రథమవర్ధంతిసభ తిరుపతిలో జరిగినపుడు అధ్యక్షులుగా దయ చేసియుండిన ఆంధ్రప్రభసంపాదకులు శ్రీనార్ల వెంకటేశ్వరరావుగారు ఈగ్రంథమును సభాసముఖమున నావిష్కరించినారు. వారికి మావందనములు.

శ్రీశాస్త్రిగారి గ్రంథములు అముద్రితములు ఇంకను ప్రకటించవలసినవి చాల కలవు—అమూల్యము లయిన వారి గ్రంథముల నెల్ల ప్రకటించుటకై యీపరిశోధక మండలివారు చేయుకృషికి ఆంధ్రమహాజనుల యాదరణమును అపేక్షించుచున్నాము.

ఆంధ్రలోకముయొక్క యాదరాభిమానములతో నీగ్రంథముయొక్క ద్వితీయ సంపుటముగూడ వెంటనే వెలువరింపగల మని యాశించుచున్నాము.

నందన
వైశాఖ పూర్ణిమ

ప్రకాశకులు.

పీఠిక

చాటుపద్యమణిమంజరి ద్వితీయభాగము నిప్పటికి ముప్పది సంవత్సరముల క్రిందట ననుకొందును పూజ్యులు బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ప్రకటించినారు. ద్వితీయభాగమును మాత్రమే కాక యింకను మఱికొన్ని భాగములను బ్రకటింపవలె నని వారి యాశయము. మిగిలిన భాగములను బ్రకటించుట యెట్లున్నను ద్వితీయభాగ ప్రకటనానంతరము శ్రమ కోర్చి వారు సేకరించి యుంచినచాటుపద్య విషయకగ్రంథము నంతయు పొందుపఱిచి వారు ద్వితీయభాగమును మఱల ముద్రించుటకు పూనుకొని యేతత్కార్య నిర్వహణ భారమును వారి ప్రియశిష్యు లైన శ్రీతిమ్మావజ్ఝల కోదండరామయ్యగారిపై బెట్టిరి. ఈ ద్వితీయభాగము ముద్రణము పూర్తి కాక పూర్వమే శ్రీప్రభాకరులవా రస్తమయము నొందుట విచారకర మైనవిషయము. శ్రీకోదండరామయ్యగా రేమరక శ్రద్ధ వహించి యీ ముద్రణకార్యమును పరిసమాప్తి నొందించి కృతకృత్యు లైరి.

ఈ చాటుపద్యమణిమంజరి ద్వితీయభాగమునకు పీఠిక వ్రాయవలసిన దని శ్రీ ప్రభాకరశాస్త్రిగారి సోదరులు శ్రీ వేటూరి శంకరశాస్త్రిగారు నన్ను కోరిరి. నామీద గలయభిమానాదరములవలన వారు నన్నట్లు కోరినారు కాని యీ ప్రశస్తగ్రంథమునకు పీఠికే యవసరము లేదు. ఏలన పూజ్యులు శ్రీప్రభాకరశాస్త్రిగారు గొప్ప పండితులు, ఉదారదర్శనులు, కవులు, సాహిత్య విద్యాధరులు. తెలుఁగు పారకలోకమున వారి నెఱుఁగనివారు లేరు. తెలుఁగు దేశమునకు వారు చేసినసాహిత్యసేవ యపార మైనది. వారు తాళపత్రగ్రంథ ప్రతులను బరిశోధించి, ప్రాచీనాంధ్రకవికృత ప్రబంధములలో

గొన్నిటిని సాధుపాఠనిర్ణయము చేసి చక్కగ పరిష్కరించి ప్రక టించినారు. మఱికొన్ని ప్రబంధములలోని పద్యములకు రసవత్తమ ములైన పాఠముల నేర్చి చూపినారు. అర్థము తెలియని తెలుఁగు పదములకు సరస మైనయర్థనిర్ణయము కావించి మించినారు. శాసన ములలో మాత్రమే కానవచ్చు తెలుఁగు పదములు కొన్నిటికి నితర ద్రావిడ భాషాపరిచయ పరిజ్ఞానమున నర్థములు సాధించినారు. ప్రాచీన తాళపత్ర భండారములను బరిశోధించి విస్మృతాంధ్రకవులను కావ్య ములను గుఱించి వ్రాసి తెలుఁగుదేశమున కెఱుకపఱిచినారు. ఉత్తమ గ్రంథముల కెన్నిటికో యమూల్యము లైనపీఠికలు రచించి తెలుగు వారి కనేకనూతనవిషయములను దెలియఁజేసినారు. స్వయముగ కవులై తెలుగులో రసవంతము లైన చక్కని ఖండకావ్యములు విర చించినారు. భగవదజ్జుకము, ప్రతిమానాటకము మొదలైన సంస్కృత నాటకములను రసవంతముగ నాంధ్రీకరించినారు. చెదరియున్న ఎఱ్ఱా ప్రెగడ విరచిత రామాయణమునందలి పద్యముల నేర్చి కూర్చి ప్రకటించినారు. శతాబ్దులతరబడి మఱుగువడి మటుమాయ మైన శ్రీ తాళ్లపాక అన్నమాచార్యకృత సంకీర్తన గ్రంథజాలమును వెలికిదీసి పరిష్కరించి ప్రకటింపఁజేసి తన్మాధుర్యామృతముల నాంధ్రపాఠకలోక మునకు విందులు పెట్టినారు. శ్రీ తాళ్లపాక చినతిరువెంగళనాథ కృత మైన అన్నమాచార్య చరిత్రమునకు వారు రచియించిన పీఠిక వారి పరిశోధనా నిపుణతకు తార్కాణము. ఇంత యెందుకు? తెలుఁగు వాఙ్మయమునకు శ్రీ ప్రభాకరశాస్త్రిగారు చేసిననేవ యపార మైనది; అనర్ఘ మైనది. అట్టి సాహిత్యసేవాధురంధరుని గ్రంథమునకు పీఠిక వ్రాయుట అనవసరము. ఱగ మెఱిఁగిన బ్రాహ్మణుఁ డాయన! అయినను పూజ్యులు శ్రీప్రభాకరశాస్త్రిగారిమీఁది భక్తితాత్పర్యములవలన ఆ సాహిత్యతపస్విని సంస్మరించి వారికి నా వినయాంజలి నర్పించుట కవ

కాళము కలిగిన దని శ్రీశంకరశాస్త్రిగారి కోరికను గాదనక దీనికి పీఠిక వ్రాయుట కంగీకరించితిని.

చాటుపద్యమణిమంజరి యీ ద్వితీయభాగము వెనుకటికంటె నెన్నియో రెట్లు పెద్ద దయినది. ఇందు దేవతాస్తుతిస్తబకము, కవిప్రశంసాస్తబకము, రాజప్రశంసాస్తబకము అని మూఁడు విభాగము లున్నవి. ఇందలి ఒక్కొక్క విభాగమున ననేక నూతన విషయములు చేర్పఁబడి వెనుకటి కూర్పుకంటె నిది యనేకవిధముల ప్రశస్తముగను, నమూల్యముగను నున్నది. ఈ కూర్పులో బిల్హణుఁడు, పెద్దిభట్టు, బాణుఁడు, కపర్దిస్వామి, శాకల్యమల్లుభట్టు, జగన్నాథపండితరాయలు మొదలైన సుప్రసిద్ధకవి పండితులు రచియించిన చాటు శ్లోకములును, వారికి సంబంధించిన కథలు గాథలును చేర్పఁబడినవి. ఇదివఱకు కూర్పులో లేనిచాటుపద్యము లాంధ్రకవి విరచితము లెన్నియో యీ కూర్పులో కలవు. రాజప్రశంసాస్తబకమున కాకతీయసైన్యాధిపతులైన నాయకుల బిరుద జయప్రశస్తులను జేర్చుటవలన నేతద్గ్రంథ ప్రాముఖ్యము మఱింత యధిక మైనది. చరిత్ర పరిశోధన చేయువారి కీబిరుదావళి యత్యంతోపయోగకారి యని, యమూల్య మని వేఱ నుడువఁబని లేదు.

నూతనవిషయము లమూల్యము లైన విన్ని చేర్చుటవలన గ్రంథము క్రౌనుసైజునుండి మార్చి డెమ్మీసైజున అచ్చు వేయించినను చాల పెరిగిపోయినది. ఇప్పటికే యీ గ్రంథము ముద్రణమున దాదాపుగ మూఁడువందల యేఁబది పుటలవఱకు పెరిగినది. అచ్చు కావలసినవిషయ మింకను చాల నిలిచిపోయినది. అందువలన నీ గ్రంథము ద్వితీయభాగము ప్రథమసంపుటముగాఁ బ్రకటిత మగుచున్నది.

శ్రీప్రభాకరశాస్త్రిగారు తెలుఁగువాఙ్మయమువిషయమున నెట్లో యట్లే తెలుఁగుభాషా చరిత్ర పరిశోధనలలోఁ గూడ గట్టి కృషి చేసినారు. అత్యంత ప్రాచీనలిపులు విడదీసి ప్రాచీనాంధ్రశాసనములను బ్రకటించినారు. చరిత్రపరిశోధనలో వారికిఁ గల ప్రజ్ఞాప్రభావముననే సమర్థతతో తెలుగుకవులు కొందఱి కాలనిర్ణయాదికములను గావించియున్నారు. నన్నయ భట్టారకునికి పూర్వముండిన తెనుఁగు బాసకు సంబంధించిన విషయములను సప్రమాణముగఁ జర్చించి యమూల్యవ్యాసములను విరచించినారు. చరిత్రకు, భాషకు, వాఙ్మయమునకు సంబంధించి వారు వ్రాసిన వ్యాసములు ప్రామాణికములైనవి. శ్రీశాస్త్రిగారు వట్టి తెలుఁగు పండితులు మాత్రమే కారు. ప్రామాణికులైనచరిత్రపరిశోధకులు కూడను. ఈ కారణమున వారు సామాన్యపాఠకులు వినోదముగాను, రసగ్రహణపారీణులు కుతుకముతోను, భక్తిపరులాసక్తితోను పఠించుటకు మాత్రమే కాక ఈచాటుపద్యమణిమంజరి ద్వితీయభాగమును పరిశోధనానిరతులైనచారిత్రకులకుఁగూడ నుపకరించునట్లు సంతరించినారు. ఈ గ్రంథప్రకటనమును జూచుకొను భాగ్యము వారికి కఱవగుటయే విచారకరమైనవిషయము.

ఈ గ్రంథము నింత సర్వాంగసుందరముగ ముద్రింపించి ఆంధ్ర పాఠక లోకమున కందించినందుకు శ్రీప్రభాకరపరిశోధకమండలి వారి నభినందించుచున్నాను. ఆంధ్రపాఠకలోకము దీనికిఁ దగినయాదరము చూపునుగాక !

పూజ్యులు శ్రీప్రభాకరశాస్త్రిగారి యితర రచనలనుగూడ యథోచితరీతిని గ్రంథరూపమునఁ బ్రకటించి పుణ్యము కట్టుకొందురు గాక యని ఈ మండలివారిని కోరుచున్నాను. నాకీ యవకాశ మిచ్చినందుకు శ్రీశంకరశాస్త్రిగారికి నా కృతజ్ఞతాపూర్వకవందనము లర్పించుచున్నాను.

53, శరవణ పెరుమాళ్ వీథి,
పురశవాకం, మద్రాసు-7.
నందన, చైత్రము.

మల్లంపల్లి - సోమశేఖరశర్మ.

తొలిపలుకు

(ప్రథమభాగమున)

తీరుతీయములు గలభాషావాహినియందు సుకవుల కవితామృతము ప్రబంధరూపమునన కాక చాటురూపముననుజాలువాఱును. వీనులకు విందులై డెందమును దనుపార్చుచుఁ జాటురచనము లొకొక్కక యెడఁ బ్రబంధరచనముల నయితము మీఱియుండు నని చెప్పుట భాషావేదుల కనుభవపునరుక్త మగును. గ్రంథములుగా నేర్పడమిచేఁ దొల్లింటి యాంధ్రకవీశ్వరులు రచించినచాటుపద్యము లెన్నేని యునికి తప్పినవి. పరంపరాగతము లగుచుఁ గొన్ని పల్లెటూళ్లలో ముదుసళ్లనోళ్లయందును మఱికొన్ని పురువులకు భుక్తులు పెట్టు ప్రాచీన తాళపత్ర సంపుటములందును జీర్ణించుచున్నవి. ఇంపారు నిట్టిపద్యముల సంపాదించి గ్రంథరూపమున వెల్వరింపఁ దలంపుగొని యెఱిఁగిన వారి నెల్ల నడిగియు, దొరకినతాళపత్రసంపుట మెల్లఁ బరిశీలించియు నానాఁటఁ గొన్నిచాటువులఁ గూర్చితిని. హైందవసారస్వతమునకు గని యనఁదగు చెన్నపురపు లిఖితపుస్తక భాండాగారము పెక్కుపద్యరత్నముల నొసఁగినది. మఱికొన్ని ముద్రితగ్రంథములనుండియు సేకరించితిని. రాజులనుగూర్చి రాజమంత్రులనుగూర్చి కవీశ్వరులనుగూర్చి నీతి శృంగార హాస్యాదివిషయములం దింక ననేకవిషయములందుఁ బలుదెఱఁగుల సమకుఱినపద్యములలోఁ బెక్కింటి నేఁటి కాలపు మర్యాద నతిక్రమింపకుండ సవరించియు వీడనాడియు రత్నము లనఁ దగినవాని కథాసందర్భములఁ జేర్చి గ్రంథరూపమున సమకూర్చితిని. శృంగారవిషయము మిక్కిలి మెలఁకువతో నిర్దుష్టపఱిచితిని. కొన్ని

పద్యములు సందిగ్ధార్థము లయినను జరిత్రకారులకుఁ జిక్కు గల్గు నని మార్పు సేయకయ ముద్రించితిని. నేఁటికవులచాటువులఁ జేకొనలేదు. ప్రాచీనకృతులందలి పద్యము లేవేని యిందుఁ జేరినచో గుర్తింపలేని నాయపరిజ్ఞానమును క్షమింప వేఁడెదను. కొన్ని శతకములందలి పద్యము లిందుఁ జేర్చితిని. ప్రాచీనము లగునాశతకము లిప్పుడు కొన్ని దుర్లభములు. సహృదయుల కియ్యది యింపు నింపు ననియే నాతలంపు.

ద్వితీయభాగము

ప్రథమభాగమును గూర్చినప్రకారముననే యీ ద్వితీయభాగమునుగూడఁ గూర్చి సహృదయులకు సమర్పించుకొన్నాఁడను. ఇట్లే మఱికొన్ని భాగములనుగూడఁ గూర్పఁగల్గుదునో !

చెన్నపురి.
దుందుభి జ్యేష్ఠము

వేటూరి – ప్రభాకరశాస్త్రి.

విషయసూచిక

విషయము	పుట
దేవతాస్తుతి స్తబకము	
పిళ్లారప్ప	1
ఇతరదేవతలు	2
కృష్ణనవరత్నములు	14
అష్టదిక్పాలకులు	18
మరిడీదేవత	22
వటమూలమందిరా!	,,
రామా! ఆర్తరక్షామణీ!	23
అంబికా!	24
కార్తవీర్యార్జునా!	28
బ్రహ్మాబిలపంచరత్నములు	31
షట్చక్రనిర్ణయము	33
యోగపంచరత్నాలు	36
రామనవరత్నములు	40
దశసీసములు	45
కంచి వరదరాజస్వామి	50
కావేటిరంగఁడు	,,
"కలగంటి నంతట మేలుకొంటి"	51
ఆర్తజనరక్షణోపాయ! ఆంజనేయ!	56
ధరణి	60
నయనరగడ	,,

శివమంత్రవర్ణనము (నమశ్శివాయరగడ) - - 74

రంగనాథుని శివకవిత్వము - - 79

కవిప్రశంసా స్తబకము - సంస్కృతకవులు

బిల్హణుఁడు - - - - 88

పెద్దిభట్టు - - - 89

బాణుఁడు - - - - 94

కపర్దిస్వామి - - - ,,

శాకల్యమల్లుభట్టు - - - ,,

లొల్లవారు - - - 95

జగన్నాథ పండితరాయలు - - - 96

నుసర్ల బ్రహ్మన్నశాస్త్రి - - 98

నడిమింటి మంగళేశ్వరశాస్త్రులు - - ,,

తెలుఁగుకవులు

వేములవాడభీమకవి - - - 108

శ్రీనాథకవిసార్వభౌముఁడు - - - ,,

కందుకూరి రుద్రకవి - - - 111

అల్లసాని పెద్దన్న - - - 123

కంకంటి పాపరాజు - - - 124

తెనాలి రామలింగకవి - - - ,,

బెణకకవి - - - ,,

క్షేత్రయకవి - - - - 125

కూచిమంచి తిమ్మకవి - - ,,

వక్కలంక వీరభద్రకవి - - - 126

దిట్టకవి తిప్పన - - - 127

పుష్పగిరి తిమ్మకవి - - - ,,

అడిదము సూరకవి	-	-	-	128
కొట్ట బాలభాస్కరకవి	-	-	-	133
కృష్టిపాటి వేంకటసుబ్బకవి		-	-	,,
అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి		-	-	134
బుక్కపట్నం తిరుమల తాతాచార్యులు			-	135
తురగా వెంకమరాజుగారు	-	-	-	136
మాడభూషి వేంకటాచార్యుఁడు		-	-	137
శిష్టు కృష్ణమూర్తికవి	-	-	-	149
శిష్టు సర్వశాస్త్రి	-	-	-	151
మంచెళ్ల వాసుదేవకవి	-	-	-	165
ఉత్పల విజయనరసింహాచార్యుఁడు		-	-	,,
చంద్రశేఖరకవి		-	-	166
కుప్పా ఆంజనేయశాస్త్రి		-	-	167
వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి		-	-	,,
తుర్లజోగయ్యకవి	-	-	-	168
వడ్డిపర్తి మంగయ్యకవి	-	-	-	,,
వఝ్ఝల బుచ్చన్నశాస్త్రి		-	-	169
వేదుల సూర్యనారాయణశాస్త్రి		-	-	,,
నరసింహ భారతీస్వాములవారు		-	-	170
పక్కి అప్పలనరసింహకవి	-	-	-	,,
రామకవి	-	-	-	172
మిక్కిలి మల్లయ్యకవి	-	-	-	173

రాజప్రశంసా స్తబకము

విక్రమార్కుఁడు	-	-	-	174
ప్రతాపరుద్ర చక్రవర్తి	-	-	-	177

మైలమభీమన	177
మాచయబ్రహ్మఁడు	181
హరిహరరాయలు	182
ప్రౌఢరాయఁడు	,,
పోతుగంటి మైలానేఁడు	,,
గజరావు తిప్పరాయఁడు	186
సాహిణిమారన	,,
అనవేమారెడ్డి	187
పెదకోమటిరెడ్డి	191
పెదకోమటివేమారెడ్డి	,,
కాటయవేమారెడ్డి	193
అల్లయవేమారెడ్డి	194
వీరభద్రారెడ్డి	196
సాగిబైచరాజు	197
శ్రీకృష్ణదేవరాయలు	200
అళియరామరాయలు	203
విజయరాఘవరాయలు	,,
బిరుదావళులు	,,
గని తిమ్మానాయఁడు	257
వెలుగోటి కస్తూరి రంగప్పనాయఁడు	268
వెలుగోటి యాచమనాయఁడు	282
దామెరవారి వంశావళి	315
దామెర వెంకటరాయభూపాలుఁడు	356
దామెర ముద్దువెంకటభూపాలుఁడు	357

శ్రీ గురుచరణం శరణమ్.

చాటుపద్యమణిమంజరి

(ద్వితీయ భాగము.)

దేవతాస్తుతిస్తబకము.

పిళ్ళారప్ప.

చం. తొలిసె యవిఘ్నమస్తనుచు ధూర్జటినందన నీకు మ్రొక్కెదన్
ఫలితముఁ జేయుమయ్య తలఁపంబడు కార్యకలాప మెల్ల నా
వలపలిచేతిగంటమున వాక్కున నెప్పుడుఁ బాయకుండుమా
తెలివి ఘటింపుమా సతము దేవ వినాయక లోకనాయకా!

ఉ. మోదకహస్తునిన్ ధవళమూషకవాహను నేకదంతు లం
బోదరు నంబికాతనయు నూర్జితపుణ్యు గణేశు దేవతా
హ్లాదగరిష్ఠు దంతిముఖు నంచితభక్తవరప్రదాయకున్
మోదముతోడ హస్తములు మోడ్చి భజించెద నిష్టసిద్ధికిన్.

క. గజముఖుని నేకదంతుని
భజియింతును వాణి గౌరిఁ బంకజనిలయన్
నిజభక్తి బుద్ధి విద్యా
త్రిజగత్ఖ్యాత్యాయురుదయతేజమ్ములకై.

క. శ్రీకరదంతరుచిజితసు
ధాకర మృడపార్వతీముదాకర గుణర
త్నాకర వరధీకర పర
భీకర భాగ్యములకుప్ప పిళ్ళారప్పా!

క. మల్లెలు మొల్లలు జాజులు
గొల్లలుగాఁ గోసి తెచ్చి కొనియాడి నినుఁ
జల్లఁగఁ బూజింతుము కృప
వెల్లువగాఁ జూడుమప్ప పిళ్ళారప్పా.

క. ఓరీ బాలుఁడ నీ విటు
రారా యని నన్నుఁ బిలిచి రంజిలుదయగేఁ
గోరిక లొసగుము భువి నీ
పేరును బ్రకటించి చెప్పఁ బిళ్ళారప్పా.

క. భక్షింపుము గావలసిన
భక్షణములు నీకు నిత్తు భక్షించియు నీ
కుక్షిఁ గలవిద్య మాకుఁ
భిక్షం బిడి కావుమప్ప పిళ్ళారప్పా.

ఇతర దేవతలు.

క. తిన్నని కస్తురినామము
సన్నపుఁదలపాగచుంగు చక్కఁదనంబుఁ
జెన్నలర మిమ్ముఁ గంటిమి
కన్నుల తెలి వెంత వింత కదిరి వసంతా!

గీ. ఉక్కుఁగంబంబు వెడలిన చక్కనయ్య
మున్ను బ్రహ్లాదుఁ గాచిన వన్నెలాఁడు
నన్ను నేలిన శృంగార నాయకుండు
హృదయమున నిల్చు మంగళాద్రీశ్వరుండు.

క. మడువుకుఁ జని కాళిందుని
పడగలపై భరతశాస్త్రపద్ధతి వెలయన్
గడువేడుకతో నాడెడు
నడుగులు నామదిఁ దలంతు నచ్యుత కృష్ణా!

క. నారాయణ నీనామము
నారాయణ వ్రాయవయ్య నానాలుకపై
నారాయణ నిను నమ్మితి
నారాయణ కావవయ్య నారదవరదా!

క. నిరుపమ బాలానందా
వరవనితాచిత్తచోర వరవసునందా!
గిరిధర శరణు ముకుందా
కరుణాకర నీవు నాకు గతి గోవిందా!

చం. మొదలిటి గద్దెయక్షరము ముప్వురువేల్పులలావు మేఁ
మొదలి వెలుంగు నెత్తి తుదిమోవఁగఁ జేయుట కేర్చుజంత్ర మ
భ్యుదిత తనూసరోజముల నూనినగాడ్పుల యూటపట్టు స
మ్మదములరారఁగాఁ బ్రణవమంత్రము మాకుఁ బ్రసన్నమయ్యెడున్.

చం. సలిలవిహారు లిద్దఱును సంతతకాననచారు లిద్దఱున్
వెలయఁగ విప్రు లిద్దఱును వీరపరాక్రమశాలు లిద్దఱున్
బాలఁతులడాయువాఁ డొకఁడు భూమిని బుట్టెడువాఁడు నొక్కఁడున్
జెలువుగ మీ కభీష్టఫలసిద్ధి ఘటింతు రనంతకాలమున్.

చం. అమరులు మేఘముల్ కుసుమ మాస్యము హేమము భాస్కరుండు మా
సము నురగంబు శంకరునిచాపము పంకము పాండవాగ్రజుం
డమృతకరుం డనం దగినత్ర్యక్షరసంజ్ఞల మధ్యవర్ణముల్
క్రమమున నాహ్వయంబొనరఁ గల్గినవేలుపు మిమ్ముఁ బ్రోవుతన్.

చం. చరణము లైదు మూఁడువిలసన్మణి నేత్రయుగంబు పుచ్ఛముల్
బరువడి రెండువేలు నొకపంచకముల్ మఱి రెండునొప్పుచుల్
గరములు రెండురెండ్లు ఘనకాయచతుష్కము గల్గినట్టియా
సురుచిరమైనవేల్పు మిము సుస్థితిఁ బ్రోవుత మెల్లకాలముల్.

సీ. ఆజాను దీర్ఘబాహా చతుష్కమునందు
శంఖచక్ర గదాసిశార్ఙ్గ సమితి
ధరియించి నీలాంబుదముచెంత విలసిల్లు
సౌదామినీ లతాసన్నిభముగ
వామాంకమున రమావనితశోభిల్ల ర
త్నాంచల జాంబూన దాంబరంబు
దీధితుల్ దెసలందుఁ దేజరిల్లఁగ నక్ర
కుండలదీప్తులు గండయుగళిఁ

గీ. దాండవము సల్ప నవమణిస్థగితమకుట
చారుకేయూరహారమంజీరకౌస్తు
భోజ్జ్వలప్రభ లెసగ సర్వోత్తముండు
విష్ణుదేవుండు నామది వెలయుఁగాక.

సీ. పక్షవిక్షేపణ ప్రభవ ఝంఝామారు
తాలోల సకల కులాచలుండు
చారుజాంబూనద శైలాగ్రపూర్ణిమా
హరిణలాంఛన సన్నిభాననుండు
తారకాపథ సతత్సమయ రయభ్రామ్య
మాణ దివ్యవిమాన మండలుండు
అమృతాపహృతి నిమిత్తాహవరంగని
ర్గత బాహుశౌర్య దిక్పాలకుండు

గీ. అంబుజోదరవహన మహోక్షముండు
వజ్రమయకాయుఁ డాశ్రితవత్సలుండు
భుజగభూషణుఁ డఖిలైక పూజితుండు
వైనతేయుం డొసంగు మద్వాంఛితములు.

సీ. మనము గారామునఁ బెనిచినయట్టిచ
కోరికాశిశువు లాకొనకయుండ
మన గొజ్జఁగలతోఁటమహి నిందుకాంతంపుఁ
బాదులలో నీళ్లు పాయకుండ
మన కేళికావన మధ్యదీర్ఘికలోని
తొగ లాకయప్పుడు మొగుడకుండ
మనసరోజినిలోన మరగిన జక్కవ
దోయి నీచనుదోయిఁ దొరయకుండ

గీ. నుండుఁగాని సదాశివుం డొడ్డినాఁడు
మొలకచందురు గెలువుమీ పలకననుచు
నగజచెలు లాడుమాటల కలరుశివుఁడు
మనలఁ గరుణావిధేయుఁడై మనుచుఁగాత.

సీ. కాశ్యపగోత్రుఁడై ఘనత కెక్కినవాఁడు
ధర లక్షయోజనాంతరమువాఁడు
గ్రహరాజు వర్తులాకార మండలుఁడును
హేమదృష్టి కళింగభూమివిభుఁడు
మాణిక్యకుండల మకుటహారములతో
మేరుప్రదక్షిణ మెలఁగువాఁడు
సప్తాశ్వరథశంఖచక్రముల్ గలవాఁడు
రక్తవర్ణుఁడు సింహరాశివాఁడు

గీ. సంబుజాప్తుండు మఱియు ఛాయావిభుండు
శమనకర్ణులఁ గన్నట్టిజనకుఁ డనఁగ
రాజగురుఁడైన సూర్యనారాయణుండు
మనలఁ గరుణావిధేయుఁడై మనుచుఁగాత.

సీ. పెనుఁబాపపేరు వేసినగట్టివా, కుంభి
దైత్యావరోధ వైధవ్యదాయి
కడవన్నె బంగారు గట్టువిల్తుఁడు భక్త
రక్షణ క్రీడాపరాయణుండు
చిగురుఁగైదువు జోదుపగతుండు పార్వతీ
వదనచకోర పార్వణవిధుండు
చేఁదు పానంబుచేసిన మొక్కలీఁడు ద
క్షాధ్వరధ్వంస దీక్షాధికారి

గీ. కలిమిగలబేరికూరిమిచెలిమికాఁడు
అంబునిధి వేష్టితోర్వీ మహారథుండు
బుడుతవెన్నెల పూమొగ్గముడుచు వేల్పు
చిర కృపాదృష్టి మనల రక్షించుఁగాత !

సీ. మొగమున నెలనవ్వు మొలకరేయెండలు
గాయువాఁ డావులఁ గాయువాఁడు
పశుపాలికలమోవి బంగాళి చక్కెర
గ్రోలువాఁ డోకపిల్లఁ గ్రోలువాఁడు
తిరుమేన బంగారు జరబాబు దుప్పటి
గలుగువాఁడు తనంత గలుగువాఁడు
అఖిలపావనమైన యడుగుఁ దామరతేనె
జాలువాఁ డెలమి యీఁజాలువాఁడు

గీ. శ్రవణములు వ్రేలు కర్ణికారములవాఁడు
తీర్చినట్టున్న ముక్కుముత్తియమువాఁడు
కళుకు లీనెడునెద మానికంబువాఁడు
మనలఁ గరుణావిధేయుఁడై మనుచుఁగాత!

సీ. మూఁగుకన్నులవేల్పు ముంజేతికడియంబు
పఱుపు పచ్చడమునై యొఱపుమిగుల
అక్కున విలసిల్లు చక్కనిపూఁబోణి
యాలును మనుమరాలై తనర్ప
బొడ్డుదామరఁ బుట్టి పొలుపారుబిడ్డఁడం
తటికిఁ దీర్పరియుఁ దాతయునుగాఁ గ
పులుఁగులగమికాడు పలుదెఱంగుల దాట
గుఱ్ఱంబు బంటునై కొమరు మిగుల

గీ. ప్రాఁతచదువులు పలకాలిపసిఁడియందె
యనుఁగుఁ గూర్చుండు పలకయునగుచు మీఱ
(నందముల కెల్లమైనని డెందమందుఁ)
దెల్లమిగఁ జేర్తుమోయన్న నల్లనన్న.

సీ. కందర్పకోటిసంకాశుండు నీపతి
భువనమోహన కళాపూర్ణ వీవు
వేదసాదులపాలి పెన్నిధి నీస్వామి
భూమివారల కన్నపూర్ణ వీవు
సర్వలోకములకు జనకుండు నీనాథుఁ
డెల్ల జీవులకునుఁ దల్లి వీవు
ప్రాణుల కెల్లను బ్రాణంబు నీభర్త
మగనికిఁ బ్రాణమౌ మగువ వీవు

గీ. ధరనృలోక గృహస్థులు దొరలుమీరు
మిమ్ము గొలిచినవారికి మేలు గలుగు
అంగయక్కణి చొక్కనాయకునిరాణి
మధురమీనాక్షి వినుత పద్మాయతాక్షి.

సీ. పూయగందము లేదు భూతిపూతే కాని
యెక్క గుఱ్ఱము లేదు యెద్దె కాని
త్రాగఁ గంచములేదు తలపుఱ్ఱయే కాని
మణులసొమ్ములు లేవు ఫణులె కాని
కొండమీఁదనెకాని యుండఁ జోటే లేదు
తలను బూవులు లేవు జడలెగాని
గజచర్మమేకాని కట్టవస్త్రము లేదు
జోగిరూపే కాని సొగసు లేదు

గీ. ఇట్టి నిరుపేదవాట ని న్నెఱిఁగి యెఱిఁగి
భ్రాంతిపడి యెట్లు పెండ్లాడెఁ బార్వతమ్మ
యైన నీభాగ్య మేమని యనఁగవచ్చు
భక్తజనసంగ మగితేల ముక్తిలింగ.

సీ. బుడుతకల్వలవిందుఁ బోలు నెన్నొసలిపై
చెలువంపురావ్రేక చిందులాడ
మొలఁ బట్టుదట్టిపై నలువందు గంటల
బంగారు మొలత్రాడు రంగు లీన
ఎదఁ గ్రొత్తపులిగోళ్లు పొదివిన పతకంబు
బలు ముత్తియపుసరంబులును బొదుఁగ
చేతుల రతనంపుఁ జిల్లుటుంగరములు
మురువులు నెనలేని ముఱువుచూప

గీ. మెట్టిదంబున నందియల్ బిట్టుమొరయ
దిట్టతనమునఁ జెలరేఁగి పట్టపగలె
నెట్టుకొని మెల్ల వ్రేఁతల నట్టులందు
గుట్టు లరయుచు మెలఁగునప్పటి మెఱయు.

సీ. విశ్వంబు నీవయై విశ్వంబు చూచుచు
విశ్వంబు చేయుచు విశ్వమునకు
నినుఁడవై పంచభూతేంద్రియాహంకార
ములకు మనఃప్రాణబుద్ధి చిత్త
ముల కెల్లనాత్మవై మొనసి గుణంబుల
కావృతమగు నిజాంశాంశ భూత
మగు నాత్మచయమున కనుభూతి సేయుచు
మూఁడహంకృతులచే మునుఁగువడక

గీ. నెఱి ననంతుఁడవై దర్శనీయరుచివి
గాక సూక్ష్ముండవై నిర్వికారమహిమఁ
దనరి కూటస్థుఁడన సమస్తంబు నెఱుఁగు
నీకు మ్రొక్కెద నాలింపు నిర్మలాత్మ.

సీ. మిన్నేటి పెన్నీటి మిఱుక్కుటం బగునిట్ట
పాఁప నెట్టెపుఁజుట్ట పైఁదెరల్ప
పొలుచుకెందామర పుప్పొడి తెట్టువ
జడలసం దొయ్యన నడలి తొరుగ
నలికంబుపైఁ గపాలావలి తూఁటుల
నొండొండ తెలినీరు నిండఁబడఁగ
తల లెత్తి నిక్కినవెలిదమ్మి మొగడలఁ
లోనఁ దేఁటులు తేనె లాని యులియ

గీ. మస్తకము వంచి సౌభాగ్యమహిమ మించి
గౌరిపదపల్లవంబులు గారవించి
తియ్యఁబలుకుల నలుకలుదీర్చు శివుఁడు
మనలఁ గరుణావిధేయుఁడై మనుచుఁ గాత.

(అయ్యనవోలి రామన

సీ. శ్రీపద్మవాసినీ పృథుతర కుచశాత
కుంభకుంభ విలిప్తఘుమఘుమాయ
మానచందన మృగమద సంకుమదకుంకు
మాగరుపంక సమన్వితోరు
బాహాంతరాళ విభ్రాజమానామూల్య
కౌస్తుభమణి ఘృణికలిత లలిత
మౌక్తికహార శుంభదుదర భరితలో
కనికరుండవు నీవు కనికరంబు

గీ. మీఱ భక్తజనాళి కమేయదివ్య
భాస్వదనపాయ సకలసంపద లొసంగి
సాకికొనుమయ్య నిరతంబు సరసముగను
మదనగోపాల! గోపికాహృదయలోల!

క. శారదనీరదవర్ణా సారసభవ చక్రపాణి శంకరవినుతా
కీరమనోహరహస్తా భారతి! నీపాదపద్మ భజన మొనర్తు.

సీ. పాలించవే నన్నుఁ బద్మసంభవురాణి
బహుశాస్త్ర పుస్తకపాణి వాణి!
కరుణించవే నన్నుఁ గలహంస గామినీ
కోరి మ్రొక్కెద నీకుఁ గీరవాణి

రక్షించవే నన్ను రాజబింబాననా!
        దయఁ గావవే సర్వధవళవర్ణ!
మన్నించి నీవు నామదిలోన నుండవే
        మాధవుకోడలా మదనువదినె

గీ. నిన్ను నెప్పుడు సేవింతు నీలవేణి
నన్నుఁ గృపజూడు మెప్పుడు నళిననేత్రి
భారతీదేవి నాజిహ్వఁ బాయకుండు
శరణు లోకైక వినుతాంబ శారదాంబ.

శా. వీణాపుస్తకపాణివై హరిశిలావేదీభవద్వేణివై
మాణిక్యోన్నత పుంజరంజితలసన్మంజు ప్రభాశ్రోణివై
స్థాణు బ్రహ్మహరీంద్ర ముఖ్యహృదయాంతర్వాణివై వాణి క
ళ్యాణీ నారసనాగ్రమందు నిలుమీ వ్యాఖ్యానకాలంబునన్.

సీ. కదిసి యెక్కుడుగిబ్బ బెదరించు పొడలపెన్
        దుప్పటంబును మీఁదఁ గప్పుకొన్న
ఉడివోని కడివోని కడవోని వింతల
        ముడువని వెలిపువ్వు ముడుచుకొన్న
నూఱు నిన్నూఱు మున్నూఱు నన్నూఱు నా
        కెట్ట నాగులపేరు పెట్టుకొన్న
ఎడవంక(సుగతితోఁ) గడుబింకముగ జింక
        పఱచుదాఁటుల పిల్లఁ బట్టుకొన్న

గీ. వానిఁ దనుముట్టఁ గొలిచినవానివాని
మగువయును దాను నొక్కడై మన్నవాని
మహిత వృషరాజు నెక్కినమహిమవాని
మృడునిఁ గలఁగంటి నంతలో మేలుకొంటి.

సీ. చుక్కలకడఁ బోవు నొక్కచెక్కమువాని
యానంబు సుతుని మేనల్లునన్న
కొడుకు తమ్ముని మేనగోడలి పెదబావ
తండ్రితండ్రి తనూజధవుని మామ
మనమున నేడింట మలయు నాతనితల్లి
సవతి తమ్మునిరొమ్ము సఱచువాని
జనకుని యిల్లాలి తనయులలోఁ బెద్ద
మొదలు ప్రసిద్ధి పెంపొదవువాని
గీ. తలమొగంబున వయ్యాళి తరమువాని
స్థిరముగల దేవుఁడెపుడు సుస్థిరముగాను
సిరియు నాయువు సౌభాగ్య సిద్ధిజయము
పఱగఁజేయుత మీసభాపతికి నెపుడు.

సీ. భానుండు తగ మీకు భవ్యతేజం బిచ్చు
కరుణఁ జంద్రుఁడు మీకుఁగాంతి యిచ్చు
అంగారకుఁడు మీకు మంగళంబుల నిచ్చు
బుధుఁడు నెమ్మది మీకు బుద్ధి నిచ్చు
నెఱి బృహస్పతి మీకు నిర్మలమతి యిచ్చు
నరయ శుక్రుఁడు మీకు హర్ష మిచ్చు
రాహు వెప్పుడు మీకు బాహాబలం బిచ్చు
కేతువు మీకు విఖ్యాతి నిచ్చు
గీ. ఘనత కెక్కిన యీనవగ్రహము లెపుడు
బలిమి నేకాదశస్థానఫలము లొసగఁ
బుత్ర పౌత్రాభివృద్ధిచే భూతలమున
మీరు వర్ధిల్లుఁ డాచంద్రతారకముగ.

సీ. ధరణిపుత్రుని పినతల్లి తమ్మునిసుతు
        తాత యల్లుని రాణి తండ్రికొడుకు
    కొడుకుతండ్రికి తండ్రి కోడలిసుతు బంటు
        కరియైన వానబ్బ కగ్రసుతుని
    తమ్ముని యేలిక తండ్రి వియ్యంకుని
        కూతునేర్పునఁ జెర గొన్నవాని
    తనయునిఁద్రుంచిన ఘనునౌషధము దెచ్చు
        వానయ్య సుతుని తద్వరకుమారు

గీ. నవ్వ కోడలి కోడలి యన్నతండ్రి
    భామయొద్దను కొలువున్న భామ జనకు
    తనయుచేతను గూలిన ఘనుని తల్లి
    ధరుఁడు మీ కిచ్చుఁబుత్ర పౌత్రాభివృద్ధి.

మ. నునుమైఁ గల్మిపడంతి డాకరమునందున్ బూరుగొ మ్ముండుచే
    తను వేయంచులవాలు మేలొనఁగనౌడాలున్ బవల్ రే యొన
    ర్పను జూపున్ నెఱిచూపు లాసగొనుచూపట్టే జగాజట్టి బా
    ట్టన్వ్రేలన్ వెలిబుగ్గ గన్నయొడయండా! నన్నుఁబాలింపుమా!

సీ. శృంగారరాయని చెలువుమీఱిన కొండ
        ఫణిరాజు పేరిటి పసిఁడి కొండ
    పుష్పజాతులనెల్ల భూషింపఁగల కొండ
        కల్పవృక్షము లైదుఁ గల్గు కొండ
    చిలుకలు కోవెలల్ చెలఁగి కూసెడి కొండ
        మృగరాజకో ట్లెల్ల మెలఁగు కొండ
    ఘోరపాపము వాపు కోనేఱు గల కొండ
        తలఁచిన మోక్షంబు దగులు కొండ

గీ. అమరవరులకు వైకుంఠ మైన కొండ
ఆళువారికిఁ బ్రత్యక్ష మైన కొండ
అర్థిఁ జూచిన బ్రహ్మాండ మైన కొండ
యేను గనుఁగొంటి శ్రీవేంకటేశుకొండ.

కృష్ణ నవరత్నములు.

సీ. నరకబాణాసుర మురజరాసంధాది
పాపులచేఁ జాల బాధలఁ బడి
భూదేవి విన్నపంబులు సేయ క్షీరాబ్ధి
శాయి దయాళుఁడై జగతిమీఁద
యాదవవంశంబునందుఁ దా వసుదేవు
సూనుఁడై జన్మించి సురలు మెచ్చ
ధరణిభారముఁ బాపి దనుజులఁ బరిమార్చి
ధర్మంబు నిలిపి యధర్మ మడఁచె

ఆ. నట్టిదేవదేవు నాదినారాయణుఁ
బుండరీకనయను భుజగశయనుఁ
గమలనాభుఁ గొలిచి కల్మషంబుల నెల్లఁ
దోలువాఁడ ముక్తి నేలువాఁడ.

సీ. పురుడు వెళ్లనినాఁడె పూతనఁ బరిమార్చె
శకటాసురునిఁ గొట్టెఁ జరణహతిని
బడఁ ద్రొబ్బె మద్దులు బకునిఁ గీటడఁగించె
దావాగ్ని ద్రావి వత్సకునిఁ గూల్చె
గోవర్ధనం బెత్తి గోవుల రక్షించెఁ
గాళీయనాగంబు గర్వమడఁచె
ధేనుకాసురుఁ బట్టి తిత్తొల్చె మహిపుత్రుఁ
దునిమి రక్కసునిఁ దుత్తుమురు సేసె

గీ. వెలయు వనమొల్లఁ బెఱికిపో వీచె లీల
వత్సవాతూలు నాతృణావర్తుఁ గెడపె
సురుచిరాంగుండు గోపాల సుందరుండు
దనుజదమనుండు గేవలదైవ మెట్లు?

సీ. గోపాలకులఁగూడ గోవులఁ గాచె నా
కాళింది తటమునఁ గమలభవుఁడు
వత్సముల్ గొనిపోవ వానిరూపము దాల్చి
వనజేశునకుఁ దల వంపఁ జేసె
బాల్యంబునాఁడు గోపాలకులును దాను
వెన్నలు పాలును వెజ్జి యాడె
చేడెలతో జలక్రీడ లాడఁగఁ జొచ్చి
యందఱచీరలు నపహరించె

ఆ. రహిఁ బదాఱువేల రాజకన్యకలను
నన్నిరూపులగుచు ననుభవించె
రాసకేళిఁ గూడె రామల నెల్లను
గృష్ణుమహిమ లెన్నఁ గేవలంబె.

సీ. వెలయ నక్రూరుకు విశ్వరూపము సూపె
వలువకై చాఁకలివానిఁ జంపె
మఱి కుబ్జఁ జక్కనిమానినిగాఁ జేసెఁ
బుష్పలావి కొసంగె భూరిమహిమ
కంసునిధేనువుల్ ఖండించి వైచెను
గువలయాపీడంబు పొవ రడంచె
చాణూరమల్లుల సమయించె భుజగర్వ
రూఢిని గంసుని రూప మణఁచె

గీ. కంసుతండ్రిని బట్టంబు గట్టి కాచె
దేవకీదేవి దైన్యంబు ద్రెంచి వైచెఁ
గేలిమై శిశుపాలునిఁ గీటడంచె
భక్తవత్సలు శ్రీకృష్ణుఁ బ్రస్తుతింతు.

సీ. అరయ నిర్వదియొక్క యక్షౌహిణులతోడ
నిర్వదియొక్కమా ఱేఁగుదెంచె
మధురపై విడిసినమత్తు జరాసంధు
దునిమించె భీముచే దురమునందుఁ
గాలయవనుఁడుగ్రగతి నెత్తిరా వాని
ముచికుందుచే మృతిఁ బొందఁజేసె
ఆశమంతకరత్న మరుదారఁగాఁ దెచ్చె
జాంబవంతుని గెల్చె జాంబవతిని

ఆ. వేడ్క బెండ్లియాడె వెడలించె నపనింద
జగతి కెల్ల మేలు సంఘటించె
తెగి సృగాలవాసు దేవునిఁ దెగటార్చెఁ
గృష్ణుఁ డితఁడు సర్వజిష్ణుఁ డితఁడు.

సీ. బదరికావనములోఁ బరగు ఘంటాకర్ణుఁ
డిచ్చఁ గొల్చినమోక్ష మిచ్చె నండ్రు
కైలాసగిరిమీఁదఁ గాలకంధరముఖ
విబుధ సంస్తుతులచే వెలయునండ్రు
గురువు తా వేఁడిన గురుదక్షిణార్థమై
చచ్చినసుతునిఁ దెచ్చిచ్చెనండ్రు
దుర్యోధనాదులు ద్రుపదనందనవల్వ
లొలువంగ నక్షయ మొసఁగెనండ్రు

ఆ. కామగమున మగుచుఁ గడునొప్పు సాంభకా
ఖ్యానపురము జలధిఁ గలపెనండ్రు
చరిత పుణ్యధనుఁడు భరితగోవర్ధన
కందరుండు లోక సుందరుండు.

సీ. సమరంబులో జరాసంధాదులను ద్రోలి
ప్రేమతో రుక్మిణిం బెండ్లియాడె
మురదానవునిఁ గూల్చి నరకునిఁ బరిమార్చి
దివ్యకుండలములు దెచ్చుకొనియె
విబుధకన్యలఁ బదార్వేలను విడిపించి
దయఁ జూచి మణిపర్వతంబు దెచ్చె
సురలోకమున కేఁగి సురపతి నోడించి
సురభూరుహము దెచ్చె సురలు మెచ్చఁ

ఆ. పౌండ్ర వాసుదేవు బంధుయుక్తంబుగాఁ
ద్రుంచి కాశిరాజుత్రు ఖండించె
వాసుదేవు మహిమ వర్ణింప శక్యమే
ఫాలనేత్రుకయిన బ్రహ్మకయిన.

సీ. పరగ బాణాసురుపై నేఁగి యాతని
శోణిత పురమెల్లఁ జూఱలాడె
ఆపురిఁ గాల్చి త్రేతాగ్నులు చల్లార్చి
పురపాశములు ద్రెంచి మురునిఁ గూల్చె
బాణాసురుని వేయుబాహులుఁ దెగనేసి
చండిక వేడినఁ జంపకునికి
శివుఁడు దాఁ గోపించి శీతజ్వరము వైవ
వైష్ణవజ్వరమును వైచె నతఁడు

గీ. జృంభకాస్త్రంబుచే సోలఁ జేసి శివునిఁ
ప్రేమతో ననిరుద్ధునిఁ బెండ్లిచేసెఁ
గరుణ బాణునిఁ బట్టంబుఁ గట్టె నితఁడు
మూఁడుమూర్తుల కవ్వలిమూర్తి యితఁడు.

సీ. పాండుతనూజులపక్షమై నొగ లెక్కి
రెండు సేనలయందు నిండియున్న
బంధుజనంబుల బావల మఱఁదుల
నన్నదమ్ములఁ జూచి యనికిఁ దొడఁగి
అనుకంపఁ జేసిన యార్తుని బోధించి
పార్థుకు విశ్వరూపంబు సూపె
అచ్చటఁ బదునెన్మి దక్షౌహిణులతోడ
భీష్మాదియోధులపీఁచ మడఁచె

ఆ. ధరను మఱియుఁ బుట్టి దనుజులఁ బరిమార్చి
భూమిభార మెల్లఁ బుచ్చి వైచె
నాదిదేవుఁ డయిన యాకృష్ణుఁ బ్రార్థించు
నట్టివారు ముక్తు లయినవారు.

అష్ట దిక్పాలకులు.

ఇంద్రుఁడు.

సీ. ఐరావతోచ్చైశ్శ్రవోధిరూఢుఁడు నీల
దివ్యదేహుఁడు పూర్వదిగ్విభుండు
శతమహాధ్వరకర్త శతకోటి హస్తుండు
బహుమహాపర్వత పక్షహర్త
సౌందర్య లక్షణానంది శచీప్రియుం
డనుపమనందన వనవిహారి
శతపత్రనిభదళశతదీర్ఘ నేత్రుండు
వారివాహ సమూహ వాహనుండు

గీ. యుక్తసన్మంత్రమఘుఫలభోక్త నిత్య
మభినవసుధార సైక పానాభిరతుఁడు
విక్రమక్రమ దేవతా చక్రవర్తి
శ్రీలు మీఱంగ మిమ్ము రక్షించుఁగాత.

అగ్ని.

సీ. మేషవాహనుఁడు సుస్మితుఁడు చతుశ్శృంగ
ధరుఁడు విస్ఫురిత పక్షద్వయుండు
సప్తసంఖ్యార్చిరం చద్బాహు జిహ్వుండు
మహనీయ పాదపద్మత్రయుండు
స్వాహాస్వధాసతీ సహితపార్శ్వద్వయుం
డరుణ సువర్ణ భాస్వరతనుండు
లోహిత మహితవిలోచనుఁ డాజ్యపా
త్రస్రుక్స్రువాదికో ద్యతకరుండు
గీ. అఖిలపితృదేవతార్పితహవ్యకవ్య
ధరుఁడు సర్వతోముఖుఁడు నిత్యశుచి యనలుఁ
డిహపరానందముల నిచ్చి యెల్లవేళ
నంచితోన్నతి మిమ్ము రక్షించుఁగాత.

యముఁడు.

సీ. మహిషవాహనుఁడు సమ్యగ్ధర్మపాలుండు
దారుణతర దీర్ఘ దండపాణి
దివ్యకాళిందీనదీ సోదరుఁడు నీల
వర్ణుండు కమలినీ వరసుతుండు
గతజన్మ కర్మసంచితఫలదుఁడు యుధి
ష్ఠిరగురుఁ డమృతనిషేచణుండు
గంధవతీ మనఃకాసార సంచార
సంగతానంద చక్రాంగవిభుఁడు

గీ. విష్ణురుద్రాది భక్తి వర్ధిష్ణుహితుఁడు
దక్షిణేశుండు ధర్మవివిచక్షణుండు
శమనుఁ డనురక్తచిత్తుఁడై యమర మమ్ము
నాయురారోగ్య యుక్తులఁ జేయుఁగాత!

నిరృతి.

సీ. నరవాహనుండు బంధురఖడ్గహస్తుండు
వరచర్మధరుఁడు కర్బురశరీరుఁ
డతులజగద్రక్షణాంచత్కృపానిధి
చటులోగ్రయామినీ సంచరుండు
సన్మార్గరోధిదుష్టనిశాచరవ్రాత
వారకుం డురుబలాధారకుండు
సురుతరకుటిల నీలోన్నత కేశుండు
నికషావధూమణీ నిత్యరతుఁడు

గీ. మహితబలవైభవోద్దండమండితుండు
కింకిణీరవ భూషణాలంకృతుండు
మృదులవచనుండు నైరృతి మీకు నొసఁగు
చిరతరారూఢ భోగ విశేషములను.

వరుణుఁడు.

సీ. మహనీయ సముదగ్ర మకరవాహనుఁడు క
చ్ఛపమీనన్రకాది జంతువిభుఁడు
పద్మినీమానస పంజరకీరంబు
ఫణగణాంచిత నాగ పాశధరుఁడు
భీకరాకార గుంభితకనత్కల్లోల
వారిసంభృత వార్ధి వల్లభుండు
నూత్నతృణగ్రాహి రత్న విభూషితుం
డఖిల జగద్వర్ష హర్షదాత

గీ. దుష్టనిగ్రహకారి యుత్కృష్ట మహిముఁ
డభయహస్తుఁడు కరుణార సార్ద్రహృదయుఁ
డమృతజీవన మొనగూర్చి యన్వహంబు
వరుణదేవుండు మిమ్ముఁ గాపాడుఁగాత.

వా యు వు.

సీ. సకలభూత వ్రాత సంజీవనఖ్యాత
        ముఖ్య మహాప్రాణ మూర్తిధరుఁడు
కర్పూర కస్తూరి కాచందనాగరు
        ధూపాది పరిమళ వ్యాపకుండు
ఆత్మానుకూల మహావేగ మృగవాహ
        నారూఢుఁ డఖిల విశ్వాభియాయి
వైశ్వానరప్రభుశాశ్వతసహవాసి
        భీమాంజనేయుల ప్రియజనకుఁడు

గీ. పశ్చిమోత్తరమధ్య దిగ్భాగ నిరత
పాలనోద్యోగి దేవతాప్రముఖుఁ డెపుడు
వాయుదేవుండు చిరముగా నాయు విచ్చి
మంచి యారోగ్యమున మిమ్ము మంచుఁగాత.

కు బే రుఁ డు.

చ. ఉనికట వెండికొండఁ దనయుండట రంభకు యక్షరాజు నా
ధనపుఁ డనఁ బ్రసిద్ధుఁడట దానవిభుండట పుష్పకంబుపైఁ
జనునట పార్వతీపతికి సంగడికాఁడట యాత్మసంపదల్
పెనుపుగ నిచ్చి హెచ్చుగఁ గుబేరుఁడు మిమ్ము ననుగ్రహించుతన్

ఈ శా నుఁ డు.

సీ. హిమశైల శిఖరోన్నత మహా వృషభ వాహ
నాధిరోహణుఁడు విశ్వాధి నేత
నిరతార్ధగాత్ర సన్నిహిత పర్వతరాజ
పుత్రీద్వితీయాను భూతిరతుఁడు
కైలాస పర్వతాగ్రనివాస పరితోషి
వరవీరగణవార పరివృతుండు
సర్వభూతవ్రాత సర్వవిద్యాజాత
నిర్ణేత మహిత దృక్కర్ణభూషుఁ

గీ. డిష్టసఖుఁడు కుబేరుని కిందుధరుఁడు
గగనకేశుఁ డతిస్వచ్ఛ కాంతితనుఁడు
ఈశ్వరుండు మహానటుం డెల్లవేళ
సర్వసౌఖ్యంబు లిడి మమ్ము సాఁకుఁగాక!

మ రి డీ దే వ త.

మ. హరియైనా హరుఁడైన నింద్రుఁ డయినా అబ్జాసనుండైన ని
న్నెఱుఁగంజాలరు నీ మహామహిమ మా కెంచంగ శక్యంబటే
పరదేవీ విషజాతమారుతవల త్పాదద్వయా దూరమై
మరిడీదేవత! మమ్ముఁ బ్రోవఁగదవమ్మా 'పొమ్మ' మాయమ్మవై.

వటమూల మందిరా.

ఉ. చూపులు రెండు ముక్కుతుదఁ జొన్పియుఁ జూచినచూపు వెంటనే
లోపలఁ జూచి చండకరులో శశిఁగూర్చి చతుర్దళంబుపై
దీపము వెట్టి దానితుది తేజము దానయి విశ్వమంతయుఁ
వ్యాపకుఁడైనపుణ్యుఁడు మహాత్ముఁడగుఁ వటమూలమందిరా!

ఉ. కన్నులు మూసి నాదుమది కన్నుత్రికోణమునందుఁ జొన్పి లో
నన్నపు దిడ్డి దూర్చి జలజంబులనిచ్చెన యెక్కి మింటిపై
వెన్నెలరాజుఁ జేరి సుఖవేళలయందును నీవు నేనయై
యున్ననుగాని నాహృదయ ముబ్బదయా వటమూలమందిరా !

ఉ. గట్టిగ వేధలార్గురను ఖండనసేయక యేడుచింతలన్
గొట్టక మూడ్గురిండ్లు చెడఁగూల్పక (నీపద) మబ్బునాభువిన్
బొట్టునుబోనముల్ దపము పోకులుబూడిదపూఁత లూరకే
పెట్టును గాని నీదుదయఁ బేర్పడునా వటమూలమందిరా !

ఉ. వాలినయింద్రియాలయకవాటము లన్నియు మూసి నెమ్మదిన్
దాళము వెట్టి లోవెలుఁగు తత్త్వము గన్గొని తట్టి సుందరిన్
లాలిత నాగకన్య నుపలాలనచేసినవాఁడె యోగియా
మాలిన వేషముల్ జముని మార్కొనునే వటమూలమందిరా !

ఉ. సాగినకోపవహ్ని నిజశాంతిజలంబునఁ జల్లనార్చి యా
శాగిరులన్ నివృత్తికులిశాహతి నుగ్గుగఁ జేసి యుత్తమో
నాగవిభున్ వివేకమృగనాయకుచే నణఁగించి లోన సం
యోగవియోగముల్ విడువ యోగియగున్ వటమూలమందిరా !

ఉ. వాలిన యింద్రియంపుఁ బెనువాతులకున్ మృదుగానమందవా
తూలవిలాసి నీకుసుమతోయగుణంబులు వచ్చి చొచ్చినన్
గ్రోలఁగనీక నెమ్మనము కుత్తుకవట్టి నినుం దలంచి యీఁ
జాలినఁగాక మాటలఁ బ్రసాదములే వటమూలమందిరా.

రామా ! ఆర్త రక్షామణీ.

మ. శర ణన్నన్ గరుణింతు వన్నబిరుదుల్ జాలంబులే చాలునో
శర ణోహో యన రా వదేమి వినవో సంసారతాపత్రయం

బెరుగన్నీయదో యిందు లేవో చెపుమా యీనిర్దయాబుద్ధి నే
మఱితే ముందు విభీషణాదులకు రామా ఆర్త రక్షామణీ.

మ. పరులన్ శిష్యులఁ దల్లిఁ దండ్రి గురులన్ భ్రాత్రాదులన్ మిత్రులన్
శరణన్నంతనె యాపదల్ పరిహరించన్ రాముఁ డుండంగ నే
వెర వేలంచును బిన్నపెద్దలు బుధుల్ వేదాంతశాస్త్రంబులన్
మఱియుం బల్కెడుపల్కు నమ్మితిని రామా ఆర్త రక్షామణీ!

మ. పరుగై రావదె త్రోవ గానవో సురల్ ప్రార్థించిరో సామగా
నరుచిం జొక్కితో యాంజనేయుని వడిన్ రావించితో జానకీ
చరణాబ్జంబులు నొచ్చెనో యితరదేశప్రాణిసంరక్ష నే
మఱితో జాల మిదేలనయ్య రఘురామా ఆర్త రక్షామణీ.

మ. శరణన్న క్షణమే విభీషణున కాచంద్రార్క మైనట్టి దే
వర లంకాపురి ధారవోసి తనుచున్ వాల్మీకి రామాయణా
ది రహస్యంబులు తెల్పుటల్ నిజములై తే నన్ను రక్షింపుమీ
మఱుమాటాడగ నింక నానసుమి రామా ఆర్త రక్షామణీ.

అంబికా!

ఉ. భారతివై సరోజభవుపాల వసించి రమావధూటివై
నీరజనాభుఁ జెంది ధరణీధరనందనవై మహేశ్వరుం
గోరి వరించితమ్మ నినుఁ గొల్వక యూరక యేలకల్గు సం
సారసుఖంబు లీమనుజసంతతికిం దలపోయ నంబికా.

ఉ. కూడెడివెండ్రుకల్ నిడుదకూఁకటఁ బ్రోవుగ బొడ్డుపై వళుల్
జాడలు దోపఁ గ్రొమ్ములకచన్నులు మించుదొలంక సిగ్గునం
జూడఁగ నేరముల్ మెఱుఁగుఁజూపుల నీన హిమాద్రియింట నీ
వాడుట శూలికిన్ మనము వాడుట గాదె తలంప నంబికా!

ఉ. వాలికకన్ను ముంగురులు వాతెఱకెంపు మెఱుంగుఁ జంటిపైఁ
గ్రాలెడుతారహారమును గంకణచారుకరంబు డాపలం
దూలుచునున్న పయ్యెదయుఁ దోఁచినకన్నులు మోడ్చి మోడ్చి నీ
పాలగునీశుమేను సగపాలు మనంబునఁ జేర్తు నంబికా!

ఉ. లాచి పరాంగనల్ వరవిలాసమనోహర విభ్రమంబులన్
జూచినఁ జూడఁ డుత్తముఁడు చూచినఁ జూచును మధ్యముండు దాఁ
జూచినఁ జూడకుండిననుఁ జూచును నీచుఁడు, నన్ను వీరిలో
జూచినఁ జూడకుండుగుణిఁ జూచిన చూపునఁ జూడు మంబికా!

చ. బెడఁ గగురత్నదర్పణముఁ బేరినవెన్నెల వోసి నిచ్చలుం
దుడుపఁగఁ బాలసంద్రమునఁ దోఁచి సుధాకరుమేనికందు వోఁ
గడుగఁగ, నేరెటేట సితకంజము ముంపఁగ, నైజకాంతితోఁ
దొడరినతల్లి! నీమొగముతో సరివోల్పఁగఁ జాలు నంబికా!

ఉ. భారతివై సరోజభవుపాల వసించి రమావధూటివై
నీరజనాభుఁ శెంది ధరణీధరనందనవై మహేశ్వరుం
గోరి వరించితమ్మ? నినుఁ గొల్వక యూరక యేల కల్గుసం
సారసుఖంబు లీమనుజసంతతికిం దలపోయ నంబికా!

ఉ. ఆదిమశక్తి యాతరుణి యాద్యకుటుంబిని యాకుమారి ము
త్తైదువ యాతలోదరి చిదాత్మక యాసతి విశ్వమాత యా
ప్పైదలి సర్వలోకగురుభామిని యాచపలాక్షి యంచు బ్ర
హ్మాదులు వచ్చి నిచ్చలు హిమాద్రికి నిన్నెఱిఁగింతు రంబికా!

సీ. బల్ జరీయంచు చల్వానఫేదు చీరపై
లాల్ పావడా డాల్ విలాస మెసఁగ
ఒనరు నీరా నమో జూదాబగస్తు కం
చుకముపై గుబ్బచ నొ్సగను లొల్క
వగగుల్కు తగజల్కు జిగితళ్కు కరినహా
సొగసుకీల్జడకుచ్చు లొంగి నటింప
నిగనిగ దగుమోము నొగిబాగు కస్తురి
వగచుక్కబొట్టు గీవై చెలంగ

గీ. సరస మలరంగ తొలకరి మెఱు పనంగ
నలరు సీతాంగనను గూడి తౌననంగ
పృథ్విజారామ బుట్టయపేట హేమ
సౌధనిజధామ రఘురామసార్వభౌమ.

చ. గరుడని నెక్కి హేమపటకంకణరత్నకిరీటకుండలా
భరణము లెల్లఁ దాల్చి కరపద్మయుగంబున శంఖచక్రముల్
మెఱయఁగ నింద్రనీలమణిమేచకకాంతుల దివ్యమూర్తితోఁ
బరగెడివేల్పు రామజనపాలుఁడు మాకు సహాయ మయ్యెడిన్.

శా. శ్రీనాథాంబుజ సంభవార్చిత నిజ శ్రీపాదపద్మద్వయున్
నానాదేవమునీంద్ర బృందకృతపుణ్య స్తోత్రపాత్రక్రియా
నూనైశ్వర్యవిరాజితున్ భుజగకేయూరాంకితున్ భక్తకలో
కానీకైకశరణ్యుఁ గొల్తు నిను దాక్షారామ భీమేశ్వరా!
భీమేశ్వర శతకము.

ఉ. గుండయ నుత్తమోత్తమునిఁ గూటికిఁ గప్పెర మైకడంగి యొం
డొండుగ నాటియంగడికి నూరక తెచ్చితి తెచ్చియత్తఱిన్
నిండినవారిలోన నతనిన్ గడుఁబిన్నఁదనంబు సేర్చితే
మండుము నీదుపెద్దతనమా యిది కొట్టయుశంకరేశ్వరా!
కస్తూరి భట్టురాజు.

మ. ధరలో నుద్ధురలోభులన్ ధనముచింతం గాంచి కాసంత వే
నరితిం గేసరి తీవ్రరోగహతి నష్టంబై నరీతిన్ మదు
ద్ధురణం బాదరణంబున న్నిలుపవే తాపత్రయాగ్నిస్ఫుర
ద్గరిమార్చిన్ బరిమార్చి భక్తసులభా గౌరీమనోవల్లభా!

గౌరీమనోవల్లభ శతకము.

ఉ. ప్రాణు నపానుఁ గూర్చి యలపాము గదల్చి తదూర్ధ్వకీలితో
ద్యాణము నొత్తి మేను దృఢమై నిగుడన్ బిగియించి దృష్టులన్
ఘోణముఁ జేర్చి యాప్రణవఘోషణమున్ విని యందు మానస
క్షీణము చేసినన్ బవనసిద్ధుఁ డనా శివదేవధీమణీ!

శివదేవ శతకము.

ఉ. వారక కాశిలో నిలిచి వర్ధిలుపుణ్యులు చచ్చి పుట్టఁగా
నేరరుగాని నేరుతురు నెన్నుదుటం గనుచూపనైన దు
ర్వారవిషోరగేంద్రము శిరంబునఁ జుట్టఁగనైన మ్రింగి సాం
పారఁ గళప్రదేశమున నాగఁగ నైనను గాలకూటమున్.

కాశీ శతకము.

చెలువార గజాజినచేలముతో
గళనీలిమతో నహికంకణుఁడై
తలఁ జంద్రకళం గలదైవము మా
కులదైవము దైవతకోటులలోన్.

ఉపవాసము లెల్లను నుండుట నీ
కృప వచ్చుటకా యిది రిత్త సుమీ
అపవిత్రుని పుల్లని యంబలికై
సుపవిత్రునిఁ జేయుట శుద్ధి గదా.

రంగనాథుని తోటకములు.

ఉ. లోకము లెల్ల నీతనువులోనివ నీవట యెంతగల్గుదో
నాకపపద్మసంభవజనార్దను లాదిగ నెల్లవారలుఁ
నీకొలఁ దింతయంత యననేరక మ్రొక్కఁ దొడంగి రన్న ?
స్నేకరణిఁ నుతింతుఁ బరమేశ్వర ! శ్రీగిరిమల్లికార్జునా !
(పండితారాధ్య దేవర.)

మ. నిను సేవించినఁ గల్గుమానవులకుఁ పీటీవధూటీ ఘటీ
ఘనకోటీ శకటీ కటీతటిపటీ గంధేభవాటీపటీ
ర నటీహారిపటీ సువర్ణమకుటీ ప్రచ్ఛోటికాపేటికల్
కనదామ్నాయమహాతురంగ శివలింగా నీలకంఠేశ్వరా !
(ఎఱ్ఱప్రెగ్గడ)

ఉ. తల్లి సతీమతల్లి పదతామరసాశ్రితకల్పవల్లి భా
స్వల్లలితాంగవల్లి రతివల్లభుతల్లి కృపారసంబు పైఁ
జల్లి నిరంతరంబు మముఁ జల్లనిచూపులఁ జూచి నీవు మా
యిల్లను పాలవెల్లివసియింపఁగదే జగదంబ భార్గవీ.
గొట్టిముక్కుల. నరసింహరాజు గారు

కార్తవీర్యార్జునా

శా. శ్రీరాజిల్లఁగఁ బ్రోజ్జ్వలన్మణిగణశ్రీ మించు సింహాసనం
బారూఢస్థితిచే వహించి ఘనభూపాలంకరిష్ణుండవై
రారాజుల్ వినుతింపఁగా భువనముల్ రక్షించుమీరాజసం
బారాధించి నుతింతు మేరునగధైర్యా ! కార్తవీర్యార్జునా !

మ. లలితేంద్రోపలనీల భక్తజనపాలా సద్దయావాల ని
శ్చలసంధ్యారుణచేల సుందరతరశ్యామాయుతాలోల ని
స్తులశుంభద్గుణజాల సంతతఘనస్తుత్యైకభూపాల య
త్యలఘుప్రాభవశీల మేరునగధైర్యా ! కార్తవీర్యార్జునా !

మ. నవరత్నోజ్జ్వలదివ్యభూష నతనానాభక్తపోషా మహా
హవసంరంభవిజృంభమాణరిపుబాహాటోపశోషా జన
స్తవనీయోజ్జ్వలభాష దీనజనదోషద్వేష లావణ్యగా
రవసంమోహనవేష మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

మ. గ్రహసందర్శనమైనచోట భయముల్ కన్పించుచోటన్ దురా
గ్రహవృత్తిన్ రిపు లేచుచోట నిడుమల్ గారించుచోటన్ నవ
గ్రహవేధల్ ఘనమైనచో దమనమంత్రంబే సదా ద్రవ్యసం
గ్రహమై భక్తులఁ బ్రోచు మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

శా. నీలేందీవరదివ్యకాయ సురమౌనిశ్రేణిసంస్తూయ భ
క్తాళీమానవసంవిధేయ కరుణాధౌరేయ విద్విణ్మదో
త్తాలస్తంభనసాంపరాయ విలసద్గ్రైవేయకళ్యాణభ
వ్యాలంకారనికాయ మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

మ. కరుణాపాంగ నవాతసీకుసుమరంగత్కోమలాంగ ప్రభా
కరనీకాశకనద్రథాంగ రణరంగస్థైర్య శౌర్యక్షపా
చరసందోహతమఃపతంగ మకుటస్ఫారోత్తమాంగారి సం
హారదోర్దండభుజంగ మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

మ. సరసీజాక్ష విశాలవక్ష భవశిక్షాదుష్టచోరారికుం
జరహర్యక్ష కృపాకటాక్ష బలదక్షా చక్రసంరక్ష భూ
భరణాధ్యక్ష మహోరగాది మృగకృద్వ్యాధాపహారేక్ష ని
ర్జరమౌనివ్రజపక్ష మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

మ. పటుదీర్ఘాంచితబాహుదండ సమరప్రారంభ శుంభన్మదో
త్కటకోదండ ప్రచండకాండనతహృత్కంజాతమార్తాండ
క్తటవిద్యోతితదానశౌండ హిమరుద్గండద్వయోద్దండ దు
ర్ఘటదేవారివిఖండ మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

మ. గిరిదుర్గాటవి దుర్గమస్థల జలాగ్ని క్రూరపైశాచచో
రరిపువ్యాఘ్రములాయ సూకరమృగేంద్ర వ్యాళవైహంగ వా
శ్చరవర్షాతపశీతవాత ఘనవాశం బిష్టసంధాన ము
ర్వర నీమంత్రబలంబు మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

మ. గరిమ న్నీదుషికారు వైభవము వక్కాణించగా శక్యమా
వరభేరీపటహాది ధంధణధణధ్వానంబులుఁ డిండిమో
త్కరడిండిండిమ డిండిమారవము లుద్యత్తూర్యనాదంబులు
ర్వరలోఁ దుర్భరమౌర మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

మ. తురికీరాణి తురాణ్యరబ్బిహయముల్ దూకించి శాబాసు బా
పురేయంచుఁ మెడలప్పళించి హావుసింపొందంగ తేగాసురే
తరవారుల్ ఝుళిపించగఁ బగలు సర్దార్ ఘూర్ణిషుల్ సేయునీ
హరువా దాలతునెంతు మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

శా. దాటుఁగుల్లెక్కుడు కళ్లెముఁ పసిఁడిగండాపట్టు కింఖాపు చే
వాటంబై తగుజీనుపోషు మణిరవ్వల్ జుగ్గగాయించుదు
చ్ఛీటంగుఁ బిరుదందియల్ కలుగు తేజిఁస్వారివై లీలఁ జె
ల్లాటం బాడెద వౌర మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

శా. జంగోష్బేషు జగా జిరాసరి ఫైనల్ జామాతుమాంపట్టుక
మ్మిరుపేటీమొకమాలు రంచికిలిదమ్మీకామోరు షంషేఁడుదు
స్తురుమాల్ కస్తురిబొట్టు సిస్తుగులుకఁ తుర్కీహయంబెక్కి వా
హ్వా రెనీవేఁగదుస్వారి మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

బ్రహ్మబిల పంచరత్నములు

సీ. నీలతోయదమధ్య నీవారశూకవ
  త్పరిపూర్ణకాంతితోఁ బ్రబలుచుండు
శంపాలతలభాతిఁ జటులప్రకాశమై
  చంచరీకమురీతి జరగుచుండు
కరికుంభమధ్యస్థ ఘనమౌక్తికద్యుతి
  ప్రబలప్రకాశమై పరగుచుండు
శరదిందుచంద్రి కాస్వచ్ఛవిద్యోతమై
  యాహ్లాదజనకమై యలరుచుండు

గీ. పద్మగర్భోద్భవముగొల్వ భానుపగిదిఁ
బటిమదీపించుఁ జటులహృత్పద్మమందుఁ
బరమహంసవిహార చిత్ప్రణవధార
పదుల నై దింట శోభిల్లు బ్రహ్మబిలము.

సీ. కరతలంబున నొప్పలరు నిష్టలింగంబు
  నయనస్థలంబున ననువుపఱచి
నయనస్థలంబున నలరునత్ప్రాణంబు
  హృదయస్థలంబున గుదురుపఱచి
హృదయస్థలంబునఁ బొదలుసద్భావంబు
  మంత్రస్థలంబున మరులుకొలిపి
మంత్రస్థలంబున మరులందు చిద్బిందు
  కూటత్రయంబునఁ బాటుపఱచి

గీ. పాటకూటత్రయంబులో ప్రణవతేజ
తేజతేజోలయవ్యాప్త తేజమగుచు
మర్మవర్మాదికర్మముల్ మర్మమగుచుఁ
బదులనై దింట శోభిల్లు బ్రహ్మబిలము.

సీ. ప్రణవకుండలిశిరోమణి మండలంబున
మండలత్రయమున మాటుపఱిచి
మండలత్రయమున మాటుపడున్నట్టి
అఉమక్షరత్రయం బనువు తెలిసి
అఉమక్షరత్రయం బనువు తెల్సినచోట
సంగలింగజ్ఞానసంగ మెఱిగి
యంగలింగజ్ఞానసంగ స్థలంబున
నలబిందుపంచకం బైక్యపఱచి

గీ. పరచిదానందషట్కోశపద్మ మొంది
మందిరాంతరచిత్కళా మండలముల
నంబుజానంద మణితేజకంద మగుచు
పదులనైదింట శోభిల్లు బ్రహ్మబిలము.

సీ. పద్మకాశద్యుతిప్రతికాశమై చన
పావకస్థానంబు పైఁ దనర్చు
ప్రాణలీలాపాన పరిపూర్ణసంచార
కుంభకస్థాన తత్కుహరమందు
తాలుమూలాంతర ద్వాదశస్థానమౌ
పరనాళవీథుల ప్రబలఁ దెలిసి
లింగాంగసంధాన లీలానుకూలమౌ
హంసాక్షరద్వయం బాశ్రయించి

గీ. ఉర్వివర్ణద్వయంబున కూర్ధ్వమైన
వర్ణభేదంబు లన లేనివనిత గనుచు
వనితకనుచూపులో నున్న వర్ణమగుచుఁ
బదులనైదింట శోభిల్లు బ్రహ్మబిలము.

సీ. కదలకాధారకమలంబులోనున్న
భుజగకన్యకఁ గూర్చి పాదలఁదీర్చి
సమమైన మలకలు చక్కఁగా సవరించి
షణ్మండలంబులు సంధిపఱచి
పరిమిత షట్చక్ర పద్మాంతములయందు
పరిపూర్ణ బంధముల్ పరగ నునిచి
ప్రాణవాయుస్థానపటుకళాసంపూర్ణ
ఘంటానినాదంబు కలయఁదెలిసి

గీ. తెలిసి విధుమండలంబులఁ దేటపడగ
పడగలాఱింటఁ బవనంబు ప్రణవనాద
నాదపరిపూర్ణచిత్కళానంద మగుచు
పదులనైదింట శోభిల్లు బ్రహ్మబిలము.

షట్చక్ర నిర్ణయము

సీ. ఆధారచక్రంబునందు భక్త్యంగంబు
వసుధాంశ చౌదళవారిజంబు
పీతవర్ణము క్రియాభిధ కలిగినది శక్తి
ధాత పూజారియై తనరు నచట
నాల్గక్షరంబులు నమరుబీజంబులై
పరమును జిత్తంబు పరగెనందు
నాసంబుముఖము నౌవాసనద్రవ్యంబు
పదపదార్థంబుగాఁ బక్వశుద్ధి

గీ. యొనర నైష్ఠికసద్భక్తి యుక్తముగను
లీలనర్ధిల్లు నాచారలింగమునకుఁ
గోరి యర్పించి క్షేమంబుఁ గొన్నయట్టి
భక్తలింగంబు నిరతంబు ప్రస్తుతింతు.

సీ. స్వాధిష్ఠచక్రాన సలిలాంశమగునాఱు
దళముల పద్మంబు దనరుచుండు
నందుఁ బాయకయుండు నాఱక్షరంబులు
శ్వేతవర్ణంబని చెప్పనొప్పు
పూని మహేశ్వర స్థానంబు నిజమది
పూజారి విష్ణుండు పొదలు జ్ఞాన
శక్తి యటమెలంగు చామముఖంబగు
పాణిసుబుద్ధియై పరగుచుండు
గీ. చాల యవధానభక్తిచే మేలురసము
లలమి చేకూర్చి సుగురులింగార్పితంబు
చేసి శేషంబుభోగించి చెలగునట్టి
పరమమాహేశ్వరుల నేనుబ్రస్తుతింతు.

సీ. మణిపూరమను చక్రమం దనలాంశంబు
పరికింప దశదళ పద్మమచట
నరుణవర్ణము పదియక్షరంబులునందు
రుద్రుండు పూజారి రూఢినిచ్ఛ
శక్తినివాసంబు చక్షులే వదనంబు
యదిప్రసాదిక మార్గ మనగనొప్పె
నల నిరహంకారహస్త పద్మంబున
రూపద్రవ్యంబు లారూఢముగను
గీ. పక్వమొనరించి యవధానభక్తియుక్తి
యరయఁ జేకూర్చి లింగసమర్పితంబుఁ
గొన్న శేషంబుభోగించి కుశలుఁడైన
యాప్రసాదిని వినుతింతు ననుదినంబు.

సీ. సత్య మనాహతచక్ర ప్రభావంబు
పదిరెండురేకుల పద్మమునికి
యనిలాంశ మగుద్వాదశాక్షరంబులుకూడి
హరితవర్ణంబుచే నలరియుండు
నరయనీశ్వరుఁడు పూజారియై చెలువొందు
నాదిశక్తియు నందు మోదమలరు
సరవి ముఖమును త్వక్స్పర్శయే ద్రవ్యంబు
నిత్యమానసహస్త నియతిఁబూని
గీ. లీల శోభించి సుచరాఖ్య లింగమునకు
యుక్తమొనగూడ ననుభావ భక్తికతన
నర్పితముచేసి స్వీకార మందినట్టి
ప్రాణలింగిని నిరతంబు ప్రణుతిఁజేతు.

సీ. స్వచ్ఛమైనవిశుద్ధ చక్రంబునందున
పదియాఱు దళములపద్మ మరయ
నందు పదాఱవు నక్షరంబులు గల్గి
యంబరాంశంబందు నతిశయిల్లు
నింద్రనీలచ్ఛాయనెనయు పరాశక్తి
యలసదాశివుఁడు పూజారిఁ దలఁప
కర్ణదేశంబును వర్ణింప ముఖసీమ
జ్ఞానహస్తంబును పూనిశబ్ద
గీ. పదపదార్థము నానందభక్తిగూర్చి
సారమైనట్టి నిత్యప్రసాదనామ
లింగమున కిచ్చి శేషంబులెస్సగొన్న
శరణులగునట్టి ఘనులనే సన్నుతింతు.

సీ. సలలితమాజ్ఞేయ చక్రధర్మంబది
ద్విదళపద్మముకాంతి తేజరిల్లు
ప్రణవాంశమగు దాన ప్రకటింపశక్యమే
అందులరెండు బీజాక్షరములు
యందుబాయకయుండు నమ్మహాచిచ్ఛక్తి
పూజారిపరశివుఁ డూర్జితముగ
నిర్ణయింపఁ గపోతవర్ణ మచ్చోటను
హృదయంబు ముఖపద్మ మది దలంప

గీ. పరిణయంబనుద్రవ్యమే భావహస్త
మునను జేకూర్చి మహాలింగమునకుఁ దృప్తి
యవును సమరస భక్తిచే నలరి లింగ
మైక్య సుస్థలవర్తుల నభినుతింతు.

యోగపంచరత్నాలు

సీ. అష్టాంగ యోగరహస్యంబు లొనఁగూర్చి
బంధత్రయంబు నభ్యాసపఱిచి
కేవలకుంభకక్రియఁ బవను మరల్చి
కుండలీశక్తిమేల్కొనఁగదల్చి
నాదంబుబ్రహ్మరంధ్రమున మ్రోవఁగఁజేసి
ముక్తి సింహాసనమునకు వచ్చి
పాంచభౌతికమైన బ్రహ్మాండ పిండాండ
కరణముల్ సాంఖ్య మార్గమునఁదెలిసి

గీ. ఆత్మలింగంబు నేత్రమధ్యమునఁ జూచి
రాజయోగంబు గన్నట్టిధీరాగ్రగణ్య
ప్రణవ సంధానతారకపదనిధాన
యోగబలసాంద్ర శ్రీగురుయోగిచంద్ర !

సీ. అంఘ్రిమూలం బొకటడ్డము పదము మ
ధ్యమునఁ గట్టిగ బిగియంగఁ బన్ని
కడమపాద మవలితొడ పిక్కసందుగా
నునిచి యాకుంచనంబునను మెఱసి
కడు పక్కలించి శీఘ్రంబుగా రొమ్మున
గడ్డ మానించి వే కరయుగంబు
ఊరుద్వయంబున నూనిచి కాయంబు
నివిడి ప్రాణు నపాను నెయ్యపఱిచి
గీ. మనసుపవనంబు గూర్చి భ్రూమధ్యదృష్టి
నిలుపుబంధత్రయాభ్యాస నిరుపమాఢ్య
ప్రణవసంధాన తారకపథనిధాన
యోగబలసాంద్ర! శ్రీగురుయోగిచంద్ర!

సీ. ఆధారముననుండి యాకుంచనంబున
బ్రహ్మనాళంబులో బాటపఱిచి
వదనం బొకించుక వంచి దంతంబుల
మధ్యస్థరసనంబు మాటు సేసి
నడుము నిక్కించుక కడు పక్కలించుక
యోష్ఠముల్ రెండును నొయ్యమూసి
యంగుళద్వయమునఁ బింగళాశశినాడు
లంటి పూరకగతి నంటఁబట్టె
గీ. గంధవహుని సహస్రారకమలమందుఁ
గూర్చితిరి కేవలంబైన కుంభకమున
ప్రణవసంధాన తారకపథనిధాన
యోగబలసాంద్ర! శ్రీగురుయోగిచంద్ర!

సీ. తారకయోగవిద్యారహస్యంబు శీ
లించి శిరంబు నిల్లింతవంచి
పూర్ణిమాదృష్టిని బొమలు మీఁదికి నెత్తి
మనసుచేతను బిందు వనుసరించి
మండలత్రయములమధ్య నంతర్లక్ష్య
ముద్రనీలజ్యోతి మొనకుఁ జేర్చి
కంటిరెప్పలు రెండు నంటకుండఁగ వ్రాల్చి
లోచూపుకనుగంట లోనుపఱచి

గీ. దివ్యతేజంబు చూచి మూర్తీభవించి
యాత్మలింగంబు గనుఁగొంటి వనుభవమున
ప్రణవసంధాన తారకపథనిధాన
యోగబలసాంద్ర ! శ్రీగురుయోగిచంద్ర !

సీ. పంచీకృతంబైన పంచమహాభూత
కార్యముల్ కల్లలుగాఁగఁ జేసి
కామంబు క్రోధంబు కడు లోభమోహంబు
మదము మత్సరమును వదలఁజేసి
సంసారముననుండి సంగి యయ్యెనుగాక
బురుదలో కుమ్మరపురువు వలెను
శమదమంబులఁ జిత్తమమలత గాలించి
బ్రహ్మంబు నిలుకడ పఱిచి వేగ

గీ. సత్తుచిత్తును నానందసరళి నగుచు
లోనవెలిఁ బూర్ణముననుంటి లీనమునను
ప్రణవసంధాన తారకపథనిధాన
యోగబలసాంద్ర! శ్రీగురుయోగిచంద్ర !

సీ. శ్రుతులుదెమ్మని వేఁడఁ జతురాననుఁడఁగాను
నమృత మిమ్మన హరిహయుఁడఁగాను
తనునెత్తుకొను మన ధాత్రినిగాను గం
బమునఁ బుట్టుమన డింభకుఁడఁగాను
ఆత్మజుఁగాఁ గోర నదితినిగాను భూ
స్థలి దానమడుగఁ గశ్యపుఁడఁగాను
బ్రహ్మత్వ మర్థింపఁ బవనాత్మజుఁడఁగాను
హరులఁ ద్రోలుమనంగ నరుఁడఁగాను
శరరూప మగుమనఁ బురదాహకుఁడఁగాను
కలి ద్రుంచుమన మౌనిగణముగాను

గీ. పదవులనుగోర నీపదపంకజాత
జాతమకరందపాన ప్రశాంతచిత్త
బింబిత స్వప్రకాశకాభిన్నరూప
తత్పదార్థైక సుజ్ఞానధారదక్ష.

సీ. శరధిఁ జొచ్చుటగాదు గిరిధరించుటగాదు
ధరణినెత్తుటగాదు నరమృగేంద్ర
తనువుదాల్చుటగాదు దైత్యు వేఁడుటగాదు
రాజవీరుల రణరంగమందు
దునిమివైచుటగాదు వనధిఁ గట్టుటగాదు
హలముఁబూనుటగాదు హరిమహీజ
మవనిఁజేర్చుటగాదు హరశరం బగుటగా
దశ్వవాహనముగాదస్మదీయ

గీ. మానసాంభోజకర్ణికా మధ్యసీమ
నిరుపమానందసంస దున్మేష వేష
తరుణతావక దాంపత్య చిరవిలాస
గరిమ కరుణించుటెంతటి కార్య మభవ!

రామ నవరత్నములు.

సీ. శ్రీజానకీదేవి చెలువుగా వామాంక
తలమున ముద్దులు గులుకుచుండ
నగ్రభాగంబున నాంజనేయుఁడు నిల్చి
పాదంబు లొత్తుచు భక్తి నెఱప
వెనుక నెమ్మనమున వినయంబు తనరార
సౌమిత్రి మౌక్తికచ్ఛత్ర మూన
నుభయపార్శ్వంబుల నొదిఁగి వింజామరల్
భరతశత్రుఘ్నులు పట్టి కొలువ

గీ. దండ సుగ్రీవుఁడు విభీషణుండు నవల
నంగదుండును జాంబవదాదు లుండఁ
దల్లి చల్లగఁ జూడఁగ నల్లనికళ
లలరునిను గొల్తు నెపుడుఁ బట్టాభిరామ!

సీ. శ్రీవసిష్ఠాదు లాశీర్వాదములు సేయఁ
గల్యాణవాద్యముల్ కదిసి మ్రోయ
సరసపుణ్యాంగనాజనము పాటలు పాడ
నప్సరస్త్రీలు నృత్యంబు లాడ
దశరథజనకాదిధరణీశు లలరంగ
బాంధవుల్ మోదసంపదఁ దగంగ
కౌసల్యమొదలగు కాంత లానందింప
నిరువైపులను జెలు లెచ్చరింప

గీ. మిథిల శుభవేది నొండొరుమీఁదఁ గదిసి
పొసఁగి ముత్యాల తలఁబ్రాలు పోసికొనెడు
రమ్యమూర్తులు జానకీరామచంద్రు
లాత్మలో నుండి నను బ్రోతు రనుదినంబు.

సీ. కౌశికుయజ్ఞంబు గాచిన జయశాలి
యలయహల్యను బ్రోచినట్టి ఘనుఁడు
కాకాసురుని తప్పు గాచిన సదయుండు
మానిరతప్రతిజ్ఞానిపుణుఁడు
శబరికోరికఁ దీర్చు చల్లనిదేవుండు
హనుమంతు నేలిన ఘనయశుండు
సుగ్రీవు వేగ ననుగ్రహించిన మేటి
దయ విభీషణుఁ బ్రోచు ధర్మమూర్తి
గీ. ఆర్తరక్షణబిరుదాంకుఁ డైనస్వామి
వేడుకలు మీఱ సీతమ్మతోడఁ గూడి
రామచంద్రుఁడు మమ్ము నిరంతరమ్ము
చింత లెడఁబాపి కరుణ రక్షించుఁ గాత.

సీ. శ్యామలకోమలజలదకాయమువాని
కమలసుందర లోచనములవాని
భానుకోటిప్రభాభరిత తేజమువాని
జిలుఁగుబంగరువల్వ గలుగువాని
నవ్యకిరీటసుందరహారములవాని
నునుమానికపు మొలనూలువాని
మణికంకణాంకితమంజీరములవాని
ఘనదీర్ఘబాహుయుగంబువాని
గీ. మందహాసంబువాని సమగ్రవేద
శాస్త్రముఖసర్వవిద్యలు చదువువాని
ఘనతపోజ్ఞేయమాహాత్మ్యకళలవాని
నిఖలయోగీంద్రుఁడగువాని నేఁ దలంతు.

సీ. శ్రీకరంబై నట్టి సాకేతపురములో
మాణిక్యమండపమధ్యసీమ
మందారతరుమూల సుందరమణిజాల
సింహాసనంబున జీవరత్న
కలితమౌ దివ్యాష్టదళపద్మమునఁ దండ్రి
తొడను గూర్చుండి ముద్దుగను వాని
లలితేంద్రనీలకోమలశరీరమువాని
కమలవిశాలనేత్రములవాని

గీ. సోదరత్రయసహవాససుఖమువాని
నతుల మకుటాదిభూషితుండై నవాని
కనకమయచేలుఁ గౌసల్యకన్నకొడుకు
ధ్యాన మొనరింతు సేవింతు నభినుతింతు.

సీ. అందంపుఁజుంచుతో నాణిము త్తెమ్ముల
జోకైన నెఱరావిరేకతోడ
నిద్దంపువజ్రాలమద్దికాయలతోడ
ముదనైన చిఱునవ్వు మొగముతోడ
బొజ్జపై నటియించు పులిగోరుతాళితో
రమణీయమణికంకణములతోడ
నవరత్నఖచితఘంటలమొలనూలితో
నీటైన గిలుకుటందియలతోడ

గీ. తోడలక్ష్మణభరతశత్రుఘ్నులాడఁ
బరుగులెత్తఁగ వెనువెంటఁ బరుగులెత్తి
తల్లి కౌసల్య రార నాతండ్రి యనుచు
నెత్తిముద్దాడు శ్రీరాము నే భజింతు.

సీ. దశరథసుతుడవై తాటకఁ బరిమార్చి
మఖపోషివై శిల మగువఁ జేసి
శర్వునివిల్లుద్రుంచి జానకిఁ బెండ్లాడి
పరశురాము జయించి గురువునాజ్ఞ
వని కేఁగి ఖరుఁ ద్రుంచి కనకమృగం బేసి
యినజుని గూడి వాలిని వధించి
వనధి బంధించి రావణుఁ గీటడంగించి
సీతతోడ నయోధ్యఁ జెలగుచుండి

గీ. తల్లులును దమ్ములును బ్రమోదమునఁ బొదల
నాంజనేయాదిసహితుఁడవై సమస్త
రాజ్యమేలెడు పట్టాభిరామమూర్తి!
క్షేమ మొనగూర్చి మమ్ము రక్షింపవయ్య.

సీ. దశరథరామ నీదయకుఁ బాత్రుఁడ నయ్య
రక్షించు జానకీరామచంద్ర
కౌసల్యరామ చక్కఁగ నేలుకోవయ్య
దరిఁ జేర్చవయ్య కోదండరామ
జయరామ నేను నీశరణొందినా నయ్య
రఘురామ నాపైఁ బరాకటయ్య
సాకేతరామ నానన్నుతి వినవయ్య
పట్టాభిరామ చేపట్టవయ్య

గీ. అన్నమన్నించు చిన్నరామన్న నన్నుఁ
గన్నతండ్రివి మాకునీకన్న నెవరు?
శీఘ్రముగ మాకభీష్టసంసిద్ధిఁ జేయు
రామ శ్రీరామ కల్యాణరామ రామ.

సీ. నాచిన్నరామన్న ననుఁగన్నతండ్రి రా
నన్నేలునయ్య నాయన్న రార
నాముద్దులయ్య నాసామి రాఁగదవోయి
అప్ప చక్కఁదనాలకుప్ప రార
నాపెన్నిధానమా నాపుణ్యమూర్తి రా
నాయింద్రనీలరత్నంబ రార
బంగారుకొండ నాపాలిభాగ్యమ రార
అమృతంపుఁ జెలమ రా యయ్య రార

గీ. చూత మెవ్వరు వత్తురో చూత మనుచుఁ
దల్లి పిలువంగ నందియల్ ఘల్లు మనఁగ
నవ్వి చెలరేఁగి గునగున నడచివచ్చు
నట్టికౌసల్యగారాపుఁబట్టిఁ దలఁతు.

సీ. శ్రీరామచంద్రుని పేర నంకితమయి
నవరత్ననామసుందరము నయిన
నవపద్యనవక మేనరుఁడైన భక్తితో
వ్రాసినఁ జదివిన వరుసతోడ
సంగ్రహించిన విన్న సకలఫలంబులు
శ్రీరాము లిచ్చును సిద్ధమెప్పు
డాయురారోగ్యంబు లైశ్వర్యమును గల్గు
నిష్టసంసిద్ధియు నెల్లవేళ

గీ. ప్రతిదినంబును మానక పరమనియతి
వినెడు పురుషుఁడు ధర సర్వజనులలోన
నుత్తమోత్తముఁ డగు వేదవేత్తలయిన
వానితో సాటిగారు భూవలయమునను.

దశసీసములు

సీ. పాలమున్నీటిలో ఫణిరాజశయ్యపై
యోగనిద్రాసక్తి నున్నవాని
కోటిసూర్యప్రభల్ మీటుకిరీటముల్
వేయుమస్తకముల వెలయువాని
కౌస్తుభమణియును గర్ణకుండలములుఁ
గమలనేత్రంబులుఁ గలుగువాని
సిరియును భూదేవిచరణంబు లొత్తంగఁ
గరుణారసము చాలఁ గలుగువాని

గీ. దలఁతు నుతియింతు ధ్యానింతుఁ దగ భజింతు
నన్నుఁ గృపతోడఁ బ్రోవు మనాథనాథ!
శ్రీమనోనాథ! మాధవ! శ్రీయనంత
పద్మనాభ! దయానిధీ! పరమపురుష!

సీ. కౌండిన్యసతినోము కానుక సోలెఁడు
నూకలిచ్చిన మెచ్చిసాకినావు
కోరి కుచేలుఁడు కొణిదెఁ డటుకులు దెచ్చి
యిచ్చిన సంపద లిచ్చినావు
పాంచాలియును మీకు బలుసుకూరయు నీళ్లు
బోసినఁ గృపతోడఁ బ్రోచినావు
సగ మొగిఁ గొఱికి యాశబరియిచ్చినపండ్లు
భక్షించి యామెఁ గాపాడినావు

గీ. భక్తవత్సల వరపంచభక్ష్యములను
నాకొసంగిన నర్పింతు నీకు నెపుడు—శ్రీమనో.

సీ. ఆదినారాయణ! ఆత్మపరాయణ!
        కేశవాచ్యుత! హరి! వాసుదేవ!
శ్యామలాంబుదవర్ణ! కామితార్థప్రద!
        సామగానప్రియ! సదయహృదయ!
భక్తరక్షామణీ! పరమాత్మ! పరమేశ!
        దేవ! జగన్నాథ! దేవవంద్య!
శర్వాణిసన్నుత! గీర్వాణవందిత!
        నీరజలోచన! నిగమవినుత!

గీ. లోకనాయక సద్భక్తలోకవరద!
పుండరీకాక్ష మము వేగఁ బ్రోవుమయ్య — శ్రీమనో

సీ. గ్రాహంబుచేఁ జిక్కి కరి డస్సి మొఱపెట్ట
        గజరాజునాపదఁ గడపినావు
తండ్రిబాధకునోపి తగమిమ్ము నుతియింపఁ
        గరుణతోఁ బ్రహ్లాదుఁ గాచినావు
ఆపన్నుఁడై వేఁడ నావిభీషణునకు
        మెచ్చి లంకారాజ్య మిచ్చినావు
కట్టినపుట్టముల్ కౌరవు లొల్వంగఁ
        బాంచాలి దురవస్థఁ బాపినావు

గీ. కాన శరణంబు వేఁడెదఁ గమలనాభ
అభయదానమ్ము మాకిమ్ము సుభగచరిత — శ్రీమనో

సీ. దేవ జనార్దన దివ్యగోవర్ధన
ఖగరాజవాహన కలుషదహన
వసుదేవనందన వాణీశవందన
కాళియమర్దన కంసహరణ
పంకజలోచన భవబంధమోచన
దారిద్ర్యభంజన దైత్యదమన
సన్మునిపాలన సద్ధర్మశీలన
కరిశాపనాశన యురగశయన

గీ. పరమపావన త్రిభువనపారిజాత
దీనమందార నను(బ్రోవ దిక్కు నీవె—శ్రీమనో.

సీ. దాతవు తల్లివి తండ్రివి భ్రాతవు
హితుఁడవు బంధుఁడ వీవ మాకు
కావంగఁ బ్రోవంగఁ గర్తవు భోక్తవు
పెన్నిధి వని నమ్మియున్నవాఁడ
నను నేరమెంచక యనుకంప గనుపింప,
దినరత్నమణి దిక్కుసూపు
వేయి మోములు రెండువేలు జిహ్వలుగల
శేషుండు మిము నుతి సేయలేఁడు

గీ. ఇట్టి మిమ్ము నుతింప నే నెంతవాఁడఁ
బాపకర్ముండఁ బాపుండఁ బాపమతిని—శ్రీమనో.

సీ. ఉదయాస్తమనముల నుడుగక నెఱనాడు
మాటలే మీనామమంత్రజపము
బాహుయుగ్మంబున బహువిధంబులఁ జేయు
పనులె మీశ్రీదివ్యపాదపూజ
ఎడపక పుడమిపై నిడెడునాయడుగులు
తగ మీకుఁ జేయు ప్రదక్షిణములు
శయ్యపై వేడ్కల శయనించు టెల్లను
ధరఁ జాగి సాష్టాంగదండ మిడుట

గీ. గాఁ దలంపుము నన్నుఁ జాలఁ గరుణఁ బ్రోవు
నాదుకోర్కుల నీడేర్చు యాదవేంద్ర—శ్రీమనో.

సీ. విన్నపం బవధారు విశ్వేశ యీపది
సీసముల్ చెప్పితిఁ జిత్తగించు
మిది కడుభక్తితో నేప్రొద్దు నుతిసేయు
పరనసేయు మహానుభావులకును
నాయురైశ్వర్యంబు లతిశుభప్రదములు
విష్ణుకీర్తనములు వినుట బుద్ధి
కోరినకోరికల్ కొనసాగఁగాఁ జేసి
ధనధాన్యపుత్త్రపౌత్త్రాభివృద్ధి

గీ. సకలసంపద్విశేషముల్ సౌఖ్యములును
గలుగఁజేసి దృఢాంగులుగానొనర్చు—శ్రీమనో.

సీ. మాధవ! మీకథామాధురిఁ గ్రోలునా
నాల్క దుష్కథల ననంగ నియకు
వైకుంఠనిలయ! మీవర్ణనల్ వినునాదు
వీనులఁ బెఱకథల్ వినఁగనియకు
కమలాక్ష! మీపాదకమలంబు సూచునా
కన్నులఁ బరసతికాంక్ష యిడకు
శౌరి! నీనిలయంబు చేరఁగోరెడునాదు
చిత్తంబునకుఁ బరచింత యిడకు

గీ. ఘోరదురితంబు లెటునన్నుఁ జేరనియకు
మాయురభివృద్ధికృప సేయుమయ్య నాకు — శ్రీమనో.

సీ. ప్రహ్లాద నారద బక దాల్భ్య శ్రీశుక
కశ్యప గౌతమ కణ్వ కుత్స
కపిల వేదవ్యాస కౌశిక మాండవ్య
బలి విభీషణ భృగు పరశురామ
జాంబవ ద్రుక్మాంగ దాంబరీషార్జున
వామదేవ వసిష్ఠ వైనతేయ
మాండవ్య విదుర మార్కండేయ గాంగేయ
శౌనకబృహదశ్వ సదృశులైన

గీ. నిన్ను వర్ణింపనేర్తురే నీరజాక్ష
నన్నుఁ గృపతోడఁ జూడు మనాథనాథ!
శ్రీమనోనాథ! మాధవ! శ్రీయనంత
పద్మనాభ దయానిధీ పరమపురుష.

కంచివరదరాజస్వామి.

సీ. చేతిలో వెనముద్ద చెంగల్వపూబంతి
రంగైనముత్యాలరావిరేక
పచ్చలుదాఁపినపతకంబు పులిగోరు
మేలైనముత్యాలమేలుసరము
నీలాలప్రోఁగులు నిగ్గులు మెఱయంగఁ
దీరుగైకొన్నకస్తూరిబొట్టు
ధగధగద్ధగకాంతి మిగులురత్నకిరీట
మలరారు పసిఁడిదువ్వలువచెలువ

గీ. మూస లూరింప వైశాఖమాసమందు
బసిఁడిరథ మెక్కి తిరువీథి బయలువెడలు
నిన్నుఁ గంటి నాకోర్కు లన్నియును గంటి
వరగుణసమాజ! శ్రీకంచివరదరాజ!

కావేటిరంగఁడు.

సీ. మంచినీలపుఁజాయ మించుదేహమువానిఁ
గాచుచల్లనిచూడ్కిఁ జూచువాని
ఉరగేంద్రశయనుఁడై యొప్పుచుండెడువాని
మేలైనపచ్చలతాళివాని
కులుకునెమ్మోమున మొలకనవ్వులవాని
డంబైన మణికిరీటంబువాని
గుఱుతైన నవరత్నకుండలంబులవాని
పొసగిన కస్తూరిబొట్టువాని

గీ. ఆదిలక్ష్మికిఁ బ్రాణేశుఁడైనవాని
మీనకేతనజనకుఁడై మెఱయువాని
నుభయకావేరి మధ్యమం దున్నవాని
రంగధాముని బొడగంటిఁ బొంగుచుంటి.

సీ. శ్రీరమా హృత్సంగ చిరకౌతుకోత్తుంగ
హస్తాగ్రకలిత రథాంగ రంగ
కవిహృద్వనజభృంగ కలుష తమ పతంగ
కనదంఘ్రి సంభూత గంగ రంగ
అక్షయోగ్రనిషంగ రాక్షసమదభంగ
అంగజకోటి సమాంగ రంగ
విమలకీర్తితరంగ విహగరాజతురంగ
మకుటసంఘటితోత్త మాంగ రంగ!

గీ. చిరతరామ్నాయ పర్వత శృంగరంగ
పరమకారుణ్య రసమయాపాంగ రంగ
రక్షితానూన భద్ర సారంగ రంగ
భూరి నిగమాంతరంగ! కస్తూరిరంగ!

"కలగంటి నంతట మేలుకొంటి"

సీ. పానుపు పెనుబాము పడగలు నిగిడించి
చల్లనిగాడ్పులచవులుగ్రోల
కౌస్తుభరోచులు కల్లోలపరిధూత
విద్రుమలతలతో వియ్యమంద
కదలుచున్నప్పుడు కనువిచ్చి చనువిచ్చి
యిందిర తనవక్షమందు నొదుఁగ
నాభిపద్మములోనినలువ యొక్కొకమాఱు
జలపక్షిరవముల కులికిపడఁగ

గీ. కన్నుమోడ్చినయపుడ పాల్కడలిలోన
నుల్లమున లోకములఁ జూచుచున్నవాని
వారిజోదరు నీరజచారునయను
మెలఁత కలఁగంటి నంతట మేలుకొంటి.

సీ. తనకుఫణావళి తలయంపిగాఁ జేసి
పాన్పైనవాఁ డొక్కపాఁపఱేఁడు
తననాభిఁబూచినతామరఁ జదువులు
చదివెడునొకముది చదువువాఁడు
తనవక్షమున మనోజయంబునఁ (?) గ్రాలెడు
పుణ్యంపుఁ జూడ్కులపువ్వుఁ బోణి
తనమ్రోలమత్స్యావతారాదిలీలలు
తగిలిపాడెడు నొక్కదండె తపసి

గీ. సకలవేదాంతములుఁ దనజాడ వెదక
నుదధి పెన్నిఁటిపైఁ దేలుచున్నవాని
మేఘసంకాశరుచిగలమేనివాని
మెలఁత కలఁగంటి నంతట మేలుకొంటి.

సీ. కాటుకకొండపైఁ గాయు రేయెండకుఁ
జెలువైన పచ్చనివలువవాని
గగనోదరంబున నెగడుచందురునకుఁ
గవయైననాభిపంకజమువాని
పొడుపుగుబ్బలిమీఁదిప్రొద్దుచందంబున
బొడవైనరత్నంపుఁ దొడవువాని
తరఁగలఁదోతెంచు నురుగులకాంతికి
గరుసైనధవళశంఖంబువాని

గీ. తెల్లదామరవిరిమీఁదఁ దేఁటివోలెఁ
బాలమున్నీటిలోపలఁ బవ్వళించి
యోగనిద్రావిలోలుఁడై యున్నవాని
మెలఁత కలఁగంటి నంతటమెలుకొంటి.

సీ. శ్రీరామచంద్రుచేఁ జెలఁగి పూజలుగొన్న
పరమేశుఁ డారంగపతి యితండు
ఏడుకోటలలోన వేడుక విహరించు
కపటనాటకుఁడై నఘనుఁ డితండు
బ్రహ్మరుద్రామర ప్రముఖులకెల్లను
నాదిమూలంబై నయతఁ డితండు
వైనతేయుని నెక్కి వరుసదానవకోటిఁ
బరిమార్చు శ్రీజగత్పతి యితండు
గీ. విశ్వరూపంబు చూపిన వేల్పితండు
విశ్వ ముదరంబునం గలవిభుఁ డితండు
అట్టి శ్రీరంగశాయి నాయాత్మయందు
మెలఁత కలఁగంటి నంతట మేలుకొంటి.

సీ. మున్నీఁటితరగలు మోచినచాడ్పునఁ
బులకాంకురంబులు మొలకలెత్త
ప్రిదిలినకౌఁగిలి బిగియించు సిరిచేతి
కంకణఝుణఝుణాత్కార మెసఁగ
జలజాసనుఁడు లోనమెలఁగెడుపొక్కిలి
తమ్మిపైఁ దేంట్లు జుంజుమ్మ రనఁగ
గంధర్వగానంబు కన్నులఁ జిలికినఁ
బర్యంకనాగంబు పడగలెత్త
గీ. అల్ల నరకన్నువిచ్చి యింద్రాదిసురుల
విన్నపము లోలి నాలించుచున్నవాని
వెడఁదకన్నుల నల్లనియొడలివాని
మెలఁత కలఁగంటి నంతట మేలుకొంటి.

సీ. శ్రీకరరత్నశింజితనూపురస్ఫుర
త్పాదపద్మంబులు పరగువాని
కాంచీకలాపసంఘటితదుకూలంబు
కాంచనచేలంబు గలుగువాని
గ్రైవేయకంబులు కమనీయహారముల్
కంకణాంగదములు గలుగువాని
మకరకుండలరత్నమహనీయమకుట స
న్మందహాసవిలాసమహిమవాని

గీ. భరతలక్ష్మణశత్రుఘ్నపవనసుతులు
గొలువ జానకితోఁ గూడి కొమరుమిగులు
నట్టియాయోధ్యరాము నే నాత్మలోన
మెలఁత కలఁగంటి నంతట మేలుకొంటి.

సీ. ఇంద్రనీలసమూహసాంద్రఘనాఘనో
జ్జ్వలమైన దేహంబు గలుగువాని
సత్యప్రధానమౌ సాధుభావంబున
సజ్జనరక్షణ సలుపువాని
మేరుమహీధరభూరిధైర్యంబున
నబ్ధిగభీరత నలరువాని

గీ. భరతలక్ష్మణశత్రుఘ్నపవనసుతులు
గొలువ జానకితోఁగూడి కొమరుమిగులు
నట్టియాయోధ్యరాము నే నాత్మలోన
మెలఁత కలఁగంటి నంతట మేలుకొంటి.

సీ. శతకోటికందర్పసమజగన్మోహన
భూరిసౌందర్యవిస్ఫూర్తివాని
త్రిభువనకోదండదీక్షాగురుం డన
బిరుదువిఖ్యాతిఁ బెంపెసఁగువాని
చండభండనధరాస్థలి దివ్యమేఘంబు
వలె శరలాఘవం బలరువాని
సింధుబంధురగర్వసింధురక్రమకళా
సింహవిక్రమకేళిఁ జెలఁగువాని

గీ. భరతలక్ష్మణశత్రుఘ్న పవనసుతులు
గొలువఁ బేరోలగంబునఁ జెలువ మలరు
నట్టి పట్టాభిరాము నే నాత్మలోన
మొలఁత కలఁగంటి నంతట మేలుకొంటి.

సీ. ఆలోలకల్లోల మగుమాలికావలి
విలసితం బగుపాలవెల్లిఁ గంటి
నందు రత్నాంకితం బౌపెక్కుపడగలఁ
బ్రజ్వరిల్లెడు పెనుఁబాముఁ గంటి
దానిపై సుఖలీలఁ దగిలి నిద్రించెడు
పరమాత్ము నొకదివ్యపురుషుఁ గంటి
నాభవ్యు నురమున ననిశంబు రత్నంపుఁ
బ్రతిమఁ బోలెడు దివ్యభామఁ గంటి

తే. నాలతాంగిమేని యందొక్కకళయు నా
సొబగువక్త్రిమందుఁ జొరఁగఁ గంటి
నంతఁ బుణ్యాపారశాకీర్ణనాదన
మ్మిళితవిహగరుతుల మేలుకొంటి.

సీ. నీలమేఘచ్ఛాయ నెగడెడుతిరుమేన
మెండుగాఁ గస్తురి మెత్తినాఁడు
ధగధగద్ధగఁయనుతళుకుబిళ్లయు లెస్స
కటితటి దిండుగాఁ గట్టినాఁడు
కోటిసూర్యులకాంతి కుదురైనరత్నంబు
ఘనకిరీటము తలఁ గలిగినాఁడు
కలుముల నీనెడుకాంతిచే నొఱపైన
యురమునఁ గౌస్తుభ మూనినాఁడు

గీ. విరజ కావేరి మధ్యను వెలసినాఁడు
ఎలమి భక్తులకోర్కుల నిచ్చినాఁడు
అట్టిశ్రీరంగశాయి నే నాత్మలోన
మెలఁత కలఁగంటి నంతట మేలుకొంటి.

ఆర్తజన రక్షణోపాయ! యాంజనేయ!

సీ. శరనిధి లంఘించి దాశరథి యిచ్చినభూష
ణము సీత కొసఁగిననాఁటిరూపు
లంకారమాముఖాలంకార మాగ్రహో
న్నతి నీఱుచేసిననాఁటిరూపు
నీవాలమునఁ జుట్టి నీ వాలమున దైత్య
నాథులఁ బొరిగొన్న నాటిరూపు
మరుగీశసుతు డనా మరుదీశసుతుకేత
నంబెక్కి తోడైననాఁటిరూపు

గీ. తలఁచువారికి నాపదల్ తలఁగు టరుదె
నీకృపాస్ఫూర్తి నీకీర్తి నిస్సమములు
మహితశ్రీరామపదభక్తిమద్విధేయ
ఆర్తజనరక్షణోపాయ! ఆంజనేయ!

సీ. శ్రీరాము నాత్మలోఁ జేర్చుకొన్న మహాత్మ!
చిత్తంబులోన వసింపు మయ్య
కడులావుమైఁ జౌటికడలి దాటినధీర
కడలేనిభవవార్ధిఁ గడపు మయ్య
ధవుని సేమంబు సీతకు నొసంగినమేటి
పరిణామ మొసగి చేపట్టు మయ్య
ధట్టించి మందులగట్టుఁ దెచ్చినదేవ
జీవనౌషధ మిచ్చి ప్రోవు మయ్య
గీ. హనుమ నీవు సమర్థుఁడ వయ్య యిపుడు
నింత నన్ను నుపేక్ష సేయింపఁదగునె—మహిత.

సీ. లవణవారాశి కోలుకుఁ దెచ్చె నీరాజు
నగుమ నంబుధి దాఁటినాఁడ వీవు
రాతి నాతిగఁ జేసి రక్షించె నీరాజు
మకరి నంగనఁ జేసి మంచి తీవు
మాయలమారీచు మడియించె నీరాజు
చెడుకాలనేమి నుక్కడఁచి తీవు
లంకేశుఁ ద్రుంచె నాలములోన నీరాజు
వెస లంక నీఱుగావించి తీవు
గీ. ఆశ్రితావనుఁ డగురాము నంతరాజు
పతిహితుం డగు నీవంటిబంటు గలఁడె—మహిత.

సీ. పుట్టినాఁ డితఁడు శంభునియమోఘం బైన
శక్తిచేఁ బార్వతీజఠరమునను
పట్టినాఁ డితఁడు చేపట్టుఁగొమ్మగఁ బంటి
చవిఁ జిన్ననాఁడె హస్తముల రవిని
కొట్టినాఁ డితఁడు గగ్గోలుగా లంకలో
వెన్నాడి యక్షాదివీరవరుల
చుట్టినాఁ డితఁ డాజిఁ బెట్టని కోటగా
వాలంబు కపిసేన వలగొనంగ

గీ. ఇతఁడు దైవంబు పటుతేజుఁ డితఁడు సరస
బాహుబలవంతుఁ డితఁడు నాఁ బరగి తౌర—మహిత.

సీ. రాలవే యుడులు ప్రేలాలపోలిక న్నీవు
వాల మల్లార్చిన వానరేంద్ర!
తూలవే గిరులు బంతులతెఱంగున నీవు
హస్తముల్ సాచిన నలఘుతేజ!
పగులదే మి న్నంటిపంటికై వడి నీవు
పెళపెళ నార్చిన భీతిరహిత!
తిరుగదే ధరణి కుమ్మరిసారెవలె నీవు
కుప్పించి యెగసినఁ గులిశదేహ!

గీ. దేవదానవమానవాధిపులలోన
నిన్ను వర్ణింపఁ దరమె నిర్నిద్రశౌర్య!—మహిత.

సీ. స్తంభసంభూతావసరఘోరతరనర
పంచాస్యకహకహార్భటులఁ దెగడి
శాకినీడాకినీసంతతలయకాల
భైరవకిలకిలార్భటులఁ దెగడి
సంవర్తసమయప్రచండ దండధరారి
భర్గకోలాహలార్భటులఁ దెగడి
దక్షాధ్వరధ్వంసకాక్షుద్రబలవీర
భద్రహూహూక్రియార్భటులఁ దెగడి

గీ. పొలుచు భవదట్టహాసంబు చెలఁగఁ బంక్తి
ముఖుని రొమ్ము పగుల్పవే ముష్టిహతిని,— మహిత.

సీ. నిడుదవాలంబుతో నిలువునామంబుతో
నిగనిగ మెఱయు నెమ్మొగముతోడ
సహజవర్ణంబుతో సవరనిమౌంజితో
సలిలపూరితకమండలముతోడ
పసిఁడియందియలతోఁ బట్టుజన్నిదముతోఁ
బాటలలోచనాబ్జములతోడ
కరములమోడ్పుతోఁ గటిహేమపటముతోఁ
గమనీయకుండలకాంతితోడ

గీ. కరుణగలమూర్తితోడ సాక్షాత్కరించి
నిండువేడుక నామది నుండు మెపుడు
మహితశ్రీరామపదభక్తిమద్విధేయ
ఆర్తజనరక్షణోపాయ! ఆంజనేయ!

ధరణి.

సీ. కుహనాకిటీంద్రునికోఱ సోఁకినభామ
కలిమిచూపులసింధుకన్యసవతి
అంభోజవర్ణున కైనశృంగారిణి
తాలిమికెల్లను దానకంబు
గజకుంభములమీఁదఁ గాపున్న దేవత
రాజశేఖరుమనోరథము రథము
పెనువేల్పుఁ గోర్కులఁ బిదికెడిధేనువు
మెట్టపట్టులకును బుట్టినిల్లు

గీ. హరునియష్టాంగములకును నాదివేల్పు
కడఁగి రత్నాదివస్తువుల్ గలుగుపెట్టె
యల్లవలయాద్రిక్రిందటి యంటుబిళ్ల
భవ్యగంధాదిగుణముల భరణి ధరణి.

(నయనరగడ)

శ్రీ పార్వతీశుఁ జూడక
పాపాత్ముఁడ నగుచుఁ బోవఁ బథమునఁ జనుల్
దీపించు దృష్టి తొలఁగిన
శ్రీపతి నడుగంగఁ గర్త శివుఁడని చెప్పెఁ.
శ్రీశైలవల్లభుని శిఖరంబుఁ బొడగంటి
కాశీపురాధీశు గౌరీశుఁ బొడగంటి
సర్వలోకేశ్వరుని సర్వేశుఁ బొడగంటి
సర్వసంరక్షకుని సర్వంబుఁ బొడగంటి
పరమాత్ము నీశానుఁ బరమేశుఁ బొడగంటి।
పరమ యోగీంద్ర హృత్పద్మనిలయుఁ బొడగంటి

చంద్రార్క శతకోటి సంకాశుఁ బొడగంటి
చంద్రార్క శిఖినేత్రు శంకరునిఁ బొడగంటి
రూపింపఁ బ్రకటస్వరూపంబుఁ బొడగంటి
నాపరంజ్యోతియై యమరుదేవునిఁ గంటి
వేదంబు లీశ్వరుని వినుతింపఁ బొడగంటి
నాదిదేవుఁడు రుద్రుఁడని శ్రుతులఁ బొడగంటి
శ్రుతి 'యేక ఏవ రుద్రో' యనఁగఁ బొడగంటి
శ్రుతి 'పరంబ్రహ్మ' మని శూలిఁబల్కుటఁగంటి
ముక్కంటికై శ్రుతుల్ మ్రొక్కఁగాఁ బొడగంటి
ముక్కంటిలీలచే మ్రోయుచుండఁగఁ గంటి
భర్గుఁడే తత్పరాత్పరుఁడనఁగఁ బొడగంటి
భర్గుఁ డర్కునిలోనఁ బ్రభ వెలుంగుటఁగంటి
బ్రహ్మాండములకోట్లు భర్గులోఁ బొడగంటి
బ్రహ్మాండమాలికా భరణభూషితుఁ గంటి
విశ్వరూపంబైన విశ్వేశుఁ బొడగంటి
విశ్వచక్షుని విశ్వవేద్యు నభవునిఁ గంటి
మూఁడు మూర్తుల కాదిమూర్తి దేవునిఁగంటి
మూఁడు మూర్తులలోన ముక్కంటిఁ బొడగంటి
నష్టమూర్తుల కీర్తు లమరంగఁ బొడగంటి
నిష్టభోగములెల్ల నిచ్చు వేల్పని కంటి
నజ్ఞానతిమిరసంహారసూర్యునిఁ గంటి
సుజ్ఞాన సంశీల సులభ మోక్షముఁ గంటి
నక్షరత్రయరూప మక్షయునిఁ బొడగంటి
దక్షాధ్వరధ్వంసధన్యవేషునిఁ గంటి
విమలాత్ము నాద్యంత విరహితునిఁ బొడగంటి

గమలలోచన నయనకమల పూజితుఁ గంటి
వృషభేంద్రవాహనుని విషకంఠుఁ బొడగంటి
వృషభధ్వజుండైన వేదవేద్యునిఁ గంటి
ధవళసంకాశంబు దశబాహుఁ బొడగంటి
భవదుఃఖ సంహారుఁ బంచవదనునిఁ గంటి
పురవైరి నంధకాసురవైరిఁ బొడగంటి
కరివైరిఁ గంకాళకరధాముఁ బొడగంటిఁ
గారుణ్య సాగరునిఁ గల్యాణుఁ బొడగంటి
నారాయణప్రియుని నాగకంకణుఁ గంటి
మహినొప్పు శ్రీశైల మహిమ నేఁ బొడగంటి
బహువేదశాస్త్రముల్ ప్రణుతి సేయుటఁగంటి
భూలోకకైలాస పుర మనఁగఁ బొడగంటి
ఫాలాక్షుఁడచ్చోటఁ బాయకుండుటఁగంటి
గృతిఁ దూర్పు మొగసాల త్రిపురాంతకముఁ గంటి
నతులజ్యోతిర్లింగ మట యామ్యమునఁ గంటి
బలు పశ్చిమద్వార బ్రహ్మేశ్వరముఁ గంటి
జెలువొందు నుత్తర శ్రీమహేశ్వరుఁ గంటి
క్షితి లక్షకోట్లకును శివతీర్థములు గంటి
చతురొప్పఁ బదికోట్ల శక్తిరూపులఁ గంటి
దివ్యస్థలంబులను దివ్యులను బొడగంటి
దివ్యయోగీంద్రులను దివ్యమహిమలఁ గంటి
రంగొందు పాతాళగంగ నేఁ బొడగంటి
గంగపాతాళంబు గంగఁ గలియుటఁ గంటి
గంగలోఁ ద్రిజగముల్ గదలకుంకుటఁ గంటి
గంగలో సురమునులు గదలకుండుటఁ గంటి

బుణ్య కుండము లెల్లఁ బొలుపారు నని కంటిఁ
బుణ్యజలములతోడఁ బొసఁగ ధారలు గంటి
సరి నొప్పు బంగారు శైలంబుఁ బొడగంటిఁ
బరికింప నవరత్న పర్వతంబులు గంటి
నెనసి యోగస్థలము లెల్లచోఁ బొడగంటి
ఘనబిలంబులు గుహలు గహ్వరంబులు గంటి
కామరూపుల గిరులఁ గణఁకతోఁ బొడగంటి
కామరూపుల నున్న కల్పతరువులఁ గంటిఁ
జరపర్వతంబులును జరవృక్షములు గంటి
ధరణిఁ బ్రొద్దొకచాయ తరులు గిరులును గంటి
గిరులు నీడలులేక క్రిక్కిఱియఁ బొడగంటి
తరులు నీడలులేక తనరుచుండుటఁ గంటి
నీడ దిరుగని శైలనికరంబుఁ బొడగంటి
వృక్షమొక్కటి సర్వ వృక్ష ఫలములు గంటి
వృక్షమొక్కటి సర్వ వృక్షజాతులు గంటి
నగపక్షి మృగతరులు నాట్యమాడుటఁ గంటి
నగపక్షి మృగతరులు నాథుఁ గొల్చుటఁ గంటి
నరసురాసురు లుమానాథుఁ గొల్చుటఁ గంటి
హరివిధీంద్రాదు లట నభవుఁ గొల్చుటఁ గంటి
రుద్రుఁ గొల్చినపెక్కు రుద్రులను బొడగంటి
రుద్రగణముల వివిధరూపధారులఁ గంటి
రూఢి తపములు సేయు ఋషులనేఁ బొడగంటి
కూడి మ్రోసెడు వేదఘోషంబుఁ బొడగంటి
సురదుందుభుల మ్రోఁత సొంపారఁ బొడగంటి
సురసతులు నాట్యంబు సొరిది నాడుటఁ గంటి

నాంగికమ్మెగ నాడు భృంగీశుఁ బొడగంటి
సంగీతనాదములు సకలదిక్కులఁ గంటిఁ
బరగ శ్రీశైలంబు భావమునఁ బొడగంటి
దురితంబు లన్నియును దొలఁగి పోవుటఁ గంటి
శ్రీపర్వతేంద్రంబు శిఖరంబుఁ బొడగంటి
శ్రీపార్వతీనాథుఁ జేరికొల్చుటఁ గంటి
నాదివ్యలింగంబు నర్చింపఁ బొడగంటి
మోదమున సాయుజ్య ముక్తి నీయఁగఁ గంటిఁ
బర్వతలింగంబుఁ బ్రాణేశుఁ డని కంటిఁ
బర్వతేశ్వరుహృదయ పద్మనిలయునిఁ గంటి
శ్రీకంఠు శ్రుతివచ శ్శితికంఠుఁ బొడగంటి
లోకేశు నిజభక్త లోకేశుఁ బొడగంటి
నజు నజరు నమరు నవ్యయు నీశుఁ బొడగంటి
గజకృత్తిధరు దయాకరు జగద్గురుఁ గంటిఁ
గ్రతువైరిఁ బురవైరిఁ గామారిఁ బొడగంటిఁ
బతి నుమాపతి నాదిపతి లోకపతిఁ గంటిఁ
బతి సర్వపతి దేవపతి యీశుఁ డని కంటిఁ
బతిభక్తులకు నాదిపతి శంభుఁడని కంటి
నతికాముఁ బ్రతికాము ననిలోముఁ బొడగంటి
నతిశుద్ధు నతిబుద్ధు నతిబొద్ధుఁ బొడగంటి
శివకథామర్మములు శివధర్మములు గంటి
శివమూల మంత్రములు శివతంత్రములు గంటి
తారకబ్రహ్మంబు తత్త్వంబుఁ బొడగంటి
హారకర్పూర నీహారాద్రి నిభుఁ గంటి
నిర్వాణ నిస్సీమ నిష్ప్రపరుచిఁ గంటి

దుర్వార దుస్సార దుర్భేదహారుఁ గంటి
ప్రణవాది మంత్రప్రపంచంబుఁ బొడగంటి
నణిమాది గుణదూర మగువీథిఁ బొడగంటి
షట్తర్క షట్కర్మ షట్చక్ర గతిఁ గంటి
షట్త్రింశ దుత్తర స్థలలక్షణముఁ గంటి
అక్షరత్రయరూప మగునబ్ధిఁ బొడగంటి
నక్షరాంబుధిలోన నమృతంబుఁ బొడగంటి
నక్షరగ్రామంబు లందైదు పొడగంటి
నక్షరపు లక్షణము లన్నియును బొడగంటి
నమితశబ్దబ్రహ్మమంతయును బొడగంటి
విమలశబ్దబ్రహ్మ విభవ మేర్పడఁగంటి
చొర నవసరములేక శ్రుతు లునికిఁ బొడగంటి
హరతత్త్వ నిరతులై యతు లునికిఁ బొడగంటిఁ
గర్మంబు లందు దగ్గఱరామిఁ బొడగంటి
ధర్మముల్ తమత్రోవ తెలపింపఁ బొడగంటి
శివభక్తి సంసార సీమ దాఁటుటఁ గంటి
నవివేకులకు భక్తి యలవికా దని కంటి
నొగి నభవులో లోక ముదయింపఁ బొడగంటి
నగణిత క్రమశైవ మది దైవమని కంటి
నిరవొప్ప హరతత్త్వమే యంద మని కంటి
హరతత్త్వ మక్షీణ మానంద మని కంటి
రుసులెల్ల శైవస్వరూపులని పొడగంటి
విస మమృతమును జేయు విమలచిత్తులఁ గంటి
బసవన్న నన్నేలుభర్తగాఁ బొడగంటి
బసవన్న మాపాలిపరమేశుఁ డని కంటి

బసవాక్షరత్రయము పావనం బని కంటి
బసవన్న భక్తులకుఁ బరుసవే దని కంటి
బసవా యనినఁ బాయుఁ బాపంబు లని కంటి
బసవా యనిన మోక్షపద మబ్బునని కంటి
కడఁగి కన్నపఁ డీశుఁ గాలఁ దన్నుటఁ గంటి
జడలతో గండూషజలము లుమియుటఁ గంటి
మిఱుమిండఁ డెంతయును మేటియని పొడగంటి
గఱకంఠుపైఁ గినిసి గంటివేయుట గంటి
ధరణి వేశ్యయు నంబి తర్కింపఁ బొడగంటి
నిరుపురకుఁ బరమేశుఁ డెదుర నిల్చుటఁ గంటి
గొడుకుఁ జంపినఁ గాని కుడువ నను పతిఁ గంటి
నెడరు దిరిగిన కంచి యేడు వాడలు గంటిఁ
గొడుకుతోడనె కూడి కొని పోవఁ బొడగంటి
భల్లాణుపత్నిఁ దాపసుఁడు వేఁడుటఁ గంటి
నిల్లాలి భల్లాణుఁ డిచ్చి మ్రొక్కుటఁ గంటి
గఱకంఠునకు నక్కగారు దక్కుటఁ గంటి
నెఱుకమై శ్రీశైల మెక్కుడిగ్గమిఁ గంటి
మతిమంతు మడివాలు మాచధీమణిఁ గంటిఁ
జతురుఁడై యేనుఁగును జావ నుదుకుటఁ గంటి
భక్తు లప్రతిహత ప్రథిత మతులని కంటి
భక్తులకుఁ బ్రత్యర్థిపరులు లేరని కంటి
భక్తులకు నెందు నాపదలు లేవని కంటి।
భక్తు లాపదలచేఁ బట్టువడ రని కంటి
భక్తు లహికేయూర పద బద్ధు లని కంటి
భక్తు లతి నిర్వాణ పదసిద్ధులని కంటి

భక్తులు జగత్త్రాణ పదలోలు రని కంటి
భక్తులు సదానంద పదశీలు రని కంటి
భక్తు లేపదవులును బడయ నొల్లమిఁ గంటి
భక్తులకు నేరుచుల్ భక్తిఁ బోలమిఁ గంటి
భక్తు లద్భుతకర్మ పారీణు లని కంటి
భక్తు లద్భుత పుణ్యఫలభాగులని కంటి
భక్తుల కుమాభర్త ప్రాణంబులని కంటి
భక్తు లుద్భట దోషభవ ముక్తు లని కంటి
భక్తు లసదృశభోగ భాగ్యైకు లని కంటి
భక్తు లిహపరభోగ భాగ్యైకు లని కంటి
శివభక్తు లక్షర శ్రీకరము లని కంటి
శివభక్తు లాచారశేఖరము లని కంటి
శివభక్తి దూషకులు చిరపాపు లని కంటి
శివభక్తి దూషకులు చెడిపోదు రని కంటి
శివభక్తి కల్యాణసీమ దాఁటుట గంటి
శివభక్తి యభిమత స్థితికర్త యని కంటి
శివభక్తి శత్రులకు శివము లేదని కంటి
శివభక్తి మిత్రులకు శివసౌఖ్య మని కంటి
నిశ్చలము భక్తులకు నెఱయఁ జేకుఱఁ గంటి
దుశ్చరిత భక్తులకుఁ దొలఁగించు నని కంటి
త్రిభువనము భక్తులకుఁ దృణకణము లని కంటి
సభలందు భక్తులకు జయవాద మని కంటి
భక్తి యేవేదములు పడయలే వని కంటి
భక్తి యేవాదముల్ పడయలే వని కంటి
భక్తి యింద్రాదులును బడయలేరని కంటి

భక్తి సూర్యాదులును బడయలేరని కంటి
భక్తి బ్రహ్మాదులును బడయలేరని కంటి
భక్తి విష్ణ్వాదులును బడయ లేరని కంటి
భక్తి సత్యముచేతఁ బ్రభవించు నని కంటి
భక్తిరుచి సద్ గుణప్రారంభ మని కంటి
భక్తి గురుకారుణ్య ఫలమూల మని కంటి
భక్తి చాతుర్వర్గ ఫలదాయి యని కంటి
భస్మధారికిఁగాని భక్తి లే దని కంటి
భస్మంబు భక్తియును బావనం బని కంటి
భస్మ ముత్తమలోక పాథేయ మని కంటి
భస్మ త్రిపుండ్రంబు పరమార్థ మని కంటి
భస్మంబు శ్రుతులెల్లఁ బాటించు నని కంటి
భస్మంబు యోగసంపద మూల మని కంటి
భస్మంబు సర్వసంపత్కరం బని కంటి
భస్మంబు శివయోగ ఫలవృక్ష మని కంటి
భస్మ మిహపరములకుఁ బట్టుఁగొమ్మని కంటి
భస్మంబు మాపాలి పరమేశుఁ డని కంటి
భస్మంబు త్రైలోక్య పావనం బని కంటి
భస్మంబు కర్మాబ్ధి బాడబం బని కంటి
భస్మంబు ఋషులెల్ల భక్తిఁదాల్చుటఁ గంటి
భస్మంబు హార్యజులు భక్తిదాల్చుటఁ గంటి
రుద్రాక్ష రుద్రనేత్రోద్భవంబని కంటి
రుద్రాక్ష రుద్రస్వరూప మని పొడగంటి
రుద్రాక్ష వేదముల రూపు బల్కుటఁ గంటి
రుద్రాక్ష బ్రహ్మాది ఋషులు గట్టుటఁగంటి

రుద్రాక్ష భవగజముద్రుంచునని పొడగంటి
రుద్రాక్ష పాపములు రోలఁ దోలుటఁ గంటి
రుద్రాక్ష పుణ్యములు రొక్క మిచ్చుటఁ గంటి
రుద్రాక్ష జపమునకు రుద్రుఁ డౌనని కంటి
రుద్రాక్ష ధరుఁడు శ్రీరుద్రుఁ డౌనని కంటి
రుద్రాక్ష ఫలమహిమ రుద్రుఁ డిచ్చుట గంటి
సకల నిష్కళమంత్ర సంబంధ మని కంటి
సకలంక మగుమంత్ర మపవర్గ మని కంటి
పాదతీర్థముఁ ద్రావఁ బాపహర మని కంటి
బాదతీర్థముఁ ద్రావ ఫల మెక్కుడని కంటి
బాదతీర్థము వేదభక్తిరస మని కంటిఁ
బాదతీర్థము తీర్థ ఫలసార మని కంటిఁ
బాదతీర్థముఁ ద్రావ భవహరంబని కంటి
ధరఁ బ్రసాదస్థలము తలఁపలేనని కంటి
సరిఁ బ్రసాదస్థలము చవి యెఱుంగుటఁ గంటి
నెలకొని ప్రసాదంబు నిలుప రాదని కంటి
మలసి ప్రసాదంబు మలహరం బని కంటి
గొనకొని ప్రసాదంబు కుడువవలె నని కంటి
పనిగొని ప్రసాదంబు భవహరంబని కంటిఁ
గుమతి ప్రసాదంబు కుడువరా దని కంటి
విమల ప్రసాదంబు విడువరా దని కంటిఁ
దెలియరు ప్రసాదంబు తెఱఁగజ్ఞులని కంటి
మలదేహికిఁ బ్రసాద మలవి కాదని కంటి
మునుకొని ప్రసాదంబు ముట్టరా దని కంటి
దనియరు ప్రసాదంబు తత్త్వజ్ఞు లని కంటి

నెనయ రుచు లీశునకు నీవలయు నని కంటి
గొనకొనక నిల్చి మఱి కొనవలయు నని కంటి
ననుదినము నర్పించు నాతఁ డతఁ డని కంటిఁ
బెనఁగి ప్రసాదంబుఁ బెట్టరా దని కంటి
భర్గోపకృతులు సద్భక్తులని పొడగంటి
స్వర్గాది భోగముల్ సరకుగా వని కంటిఁ
గలదు లే దనరాదు కైవల్యమని కంటిఁ
గలదన్న చోటనే కలఁ డీశుఁ డని కంటి
తత్త్వంబు లారుద్రుఁ దడవలే వని కంటి
సత్త్వాది గుణకోటి సంఖ్యకేమని కంటి
నఖిలేశునకు నాది యరయరా దని కంటి
నఖిలైక్యునకు నంత్య మరయరాదని కంటి
నఖిలేశునకు నెక్కు డరయలే దని కంటి
నఖిలాండనాయకుం డాదియని పొడగంటి
నఖిలంబుఁ బుట్టించు నభవుఁ డని పొడగంటి
నఖిలంబు హరునందు నణఁగునని పొడగంటి
సంసార హరమైన సర్వేశుఁ బొడగంటి
హింసకులు వడయలే రిహపరము లని కంటి
సచరాచరానేక జగదుద్భవముఁ గంటి
నచరంబున జగమ్ములన్నియును బొడగంటి
శా దహంకారమమకారంబుఁ బొడగంటి
లే దితర పరతత్త్వ లేశంబుఁ బొడగంటి
నత్యద్భుతాకార మాకార మని కంటి
ప్రత్యక్ష మానంద పాకంబుఁ బొడగంటిఁ
బుణ్యపాపము లీశుఁ బొందనేరమిఁ గంటి

గణ్యముల్ శ్రుతు లీశుఁ గాననేరమిఁ గంటి
వేదము లుమానాథు వెదకి కానమిఁ గంటి
నాదిదేవుఁడు శంభుఁడని శ్రుతులఁ బొడగంటి
బంచవింశతిమీఁదఁ బతి రుద్రుఁడని కంటిఁ
బంచాశదక్షర ప్రభవంబుఁ బొడగంటి
నీలోకనిర్వాహ మీశానుఁ డని కంటి
నీలోకసన్నాహ మీశానుఁ డని కంటి
నీలోకనిస్తార మీశానుఁ డని కంటి
నీలోకనిర్వాణ మీశానుఁ డని కంటి
బ్రహ్మాది సురలెల్లఁ బశువు లని పొడగంటి
బ్రహ్మ విష్ణ్వాదులకుఁ బతి రుద్రుఁ డని కంటి
బ్రహ్మ విష్ణువుల కా వాదంబుఁ బొడగంటి
బ్రహ్మపద మిద్దఱును బడసి కానమిఁ గంటి
నంత లోకప్రభువు నరచేతిలోఁ గంటి
జింతించు భక్తులకు శివుఁడు లోనని కంటి
శివభక్తి తుదముట్టఁ జేరఁగాదని కంటి
శివభక్తి తుదిముట్టఁ జేరలేనని కంటి
శివభక్తి శ్రుతుల కాశ్రితమగుట పొడగంటి
శివభక్తి నతుల కాశీర్వాదమని కంటి
నాసనన్యాస కరణాతీతుఁ బొడగంటి
దాసోహ మనుత్రోవ తలనున్న శివుఁ గంటి
ద్రోహు లద్వైతులకుఁ దొలఁగి పోవుటఁ గంటి
దేహదోషాతీత దివ్యభోగముఁ గంటి
సుఖదుఃఖములు శివుని సోఁకనేరమిఁ గంటి
నఖిలబీజములు సోమాదిత్యులని కంటి

నా రెండు వెలుఁగులే హరుకన్ను లని కంటి
గౌరీశుఁడే సర్వకర్త యనఁగాఁ గంటి
గారుణ్యమున శివుఁడు కనుపించె నని కంటి
కఱకుమాటల భక్తిగలుగ నేరమిఁ గంటి
నెఱుఁగరా దెవ్వరికి నీశాను నని కంటి
మనదధీచుని దక్ష మఖమునను బొడగంటిఁ
బెనుపొంద శ్రుతుల శాపించి విడుచుటఁ గంటిఁ
బరగ శివమంత్రంబు ప్రబలిపొందుటఁ గంటిఁ
బరికింప శివభక్తి పదమెక్కు డని కంటి
శరధిఁ దరువఁగ సద్విషాగ్ని పొంగుటఁ గంటి
సురలెల్ల గరళంబుఁ జూచి పాఱుటఁ గంటి
గరళ మప్పుడు లోకకర్త మ్రింగుటఁ గంటి
గరకంఠనామంబు గణుతి కెక్కఁగఁ గంటి
క్షేమదస్ఫుట సౌఖ్యఖేటంబుఁ బొడగంటి
సోమ ఖండాఖండ జూటంబుఁ బొడగంటి
భరిత నయనాభీల ఫాలంబుఁ బొడగంటి
సురచిర స్ఫుటజైత్ర శూలంబుఁ బొడగంటి
క్రతుహరుని శుద్ధ కంకాళంబుఁ బొడగంటి
జితగజాజిన మహాచేలంబుఁ బొడగంటి
గురువాళి సురసరిత్కూలంబుఁ బొడగంటి
గిరిసుతా తనుభాగకీలంబుఁ బొడగంటి
నతిసుందరాకార మాది వృషభునిఁ గంటి
రతిరాగ భస్మాంగరాగంబుఁ బొడగంటి
గురుకుచము కచము ననుకూలంబుఁ బొడగంటి
హరినేత్ర పూజితుని నాదిమూలముఁ గంటిఁ

బరికింప నాలోని పాపంబు కడ గంటి
నరసిపాపము నన్ను నంటరా దని కంటి
బహుపాపధరుఁ డేల భక్తుఁడౌనని కంటి
బహుపాపములు నన్నుఁ బట్టి విడుచుటఁ గంటి
నయముగా నయనములు నాకీయఁ బొడగంటి
భయభక్తు లీ భర్గు పాదములు పొడగంటి
నిది పుణ్య మనికంటి నిది గణ్యమని కంటి
నిది యోగ మనికంటి నిది భోగమని కంటి
నిది ధర్మ మనికంటి నిది మర్మ మని కంటి
నిది నిత్య మనికంటి నిది సత్య మని కంటి
నిది పుణ్యములకెల్ల నెక్కుడని పొడగంటి
నిది గణ్యముల కెల్ల నెక్కుడని పొడగంటి
నిది యోగముల కెల్ల నెక్కుడని పొడగంటి
నిది భోగములకెల్ల నెక్కుడని పొడగంటి
నిది ధర్మములకెల్ల నెక్కుడని పొడగంటి
నిది మర్మములకెల్ల నెక్కుడని పొడగంటి
నిది నిత్యములకెల్ల నెక్కుడని పొడగంటి
నిది సత్యముల కెల్ల నెక్కుడని పొడగంటిఁ
గణఁగి సంసారంబు కడగంటి నని కంటిఁ
గణఁగి శ్రీగిరి చెన్న కారుణ్య మని కంటి
ఘనుఁడు రంగన దూషకరగండఁ డని కంటి
జనకల్ప తరులలో జయశాలి యని కంటిఁ
దవిలి రంగనమంత్రి ధన్యకృతి యని కంటి
భువిలోనఁ బ్రోలాంబ పుణ్యవతి యని కంటి
నింక శ్రీగిరిఁ జేర నేఁ గందు నని కంటి

శంకరుని కృప వడయు సమయమిది యని కంటి
నీఁకను నాయెత్తు కృతు లిత్తు నని పొడగంటి
నీఁకఁగృతుల్ చెప్ప నాకేమి భయమని కంటి
వడిఁగృతుల్ నాయెత్తు వచ్చునని పొడగంటి
మృడుఁ డింక నాకృతుల్ మెచ్చునని పొడగంటిఁ
దనర శ్రీరంగకవి దాత యని పొడగంటి
భువిలోపలఁ బ్రసిద్ధ పుణ్యుఁ డనఁగాఁ గంటి
శివభక్తి దీపి కాశీతాంశువని కంటి
శ్రీగిరీశునకు నర్పింతు నని పొడగంటి
శ్రీగిరీశ్వరునికృప చెన్నలరు నని కంటి.

---

*శివమంత్రవర్ణనము

(నమశ్శివాయ రగడ)

క॥ శ్రీకాము లతులకీర్తి
శ్రీకాము లుమాధినాథచిత్తానంద
శ్రీకాములు సద్భక్తిం
జేకొనుఁడు 'నమశ్శివాయ' చెప్పెద మీకున్.

నమశ్శివాయ

శ్రీగిరీశ వశ్యమంత్ర సేకరము నమశ్శివాయ
ఆగమోపదిష్ట విధి మహాకరము నమశ్శివాయ
పంచవర్ణ పంచరూప భాసురము నమశ్శివాయ

అంచితానురక్త జిత గజాసురము నమశ్శివాయ
సునిశితోపనిష దధీత సుస్వరము నమశ్శివాయ
కనదనూన భక్తిరస వికస్వరము నమశ్శివాయ
పారలౌకిక ప్రధాన భాషణము నమశ్శివాయ
భూరిపుణ్య హేతుభూత భూషణము నమశ్శివాయ
సతత జన్మ దాహ దగ్ధ చందనము నమశ్శివాయ
నత విశిష్ట భక్తబృంద నందనము నమశ్శివాయ
శ్రుతిశిర స్సహస్ర రత్న సుందరము నమశ్శివాయ
మత కుతర్క శరధి మధన మందరము నమశ్శివాయ
దారువన మునీంద్ర ముఖ్యధర్మదము నమశ్శివాయ
దూర దూర హత నికృష్ట దుర్మదము నమశ్శివాయ
తరుణ చంద్ర జూట సర్ప దర్పణము నమశ్శివాయ
హరణ భరణ శక్తి కృత సమర్పణము నమశ్శివాయ
పరమభక్త మహిత హిత విభావనము నమశ్శివాయ
చిరతర ప్రభావ భావజీవనము నమశ్శివాయ
వామదేవ తత్త్వ లేశ వాచకము నమశ్శివాయ
సోమపాన ఫల సహస్ర సూచకము నమశ్శివాయ
నరకహర విశిష్టమంత్ర నాయకము నమశ్శివాయ
ధరణిసుర సుధీ విధా విధాయకము నమశ్శివాయ
దారుణాని జలనిమగ్న తారకము నమశ్శివాయ
కారణ ప్రధాన వస్తుకారకము నమశ్శివాయ
బాఢపాప ఘోరకృత్య పాచకము నమశ్శివాయ
మూఢ గూఢ మోహబంధ మోచకము నమశ్శివాయ
కర్మదోష హరవిచార కారణము నమశ్శివాయ
ధర్మ మర్మ మూలమంత్ర ధారణము నమశ్శివాయ

ప్రస్తవ ప్రశస్త భరణ పండితము నమశ్శివాయ
మస్తకాయమాన విభవమండితము నమశ్శివాయ
రక్త భక్త నిత్య సత్య రక్షణము నమశ్శివాయ
భక్తలోక హృదయశోక భక్షణము నమశ్శివాయ
భజనధన్య సుజన వజ్రపంజరము నమశ్శివాయ
కుజనదృష్టి దోషకంజ కుంజరము నమశ్శివాయ
సర్గదుష్ట దుష్టచిత్తశాసకము నమశ్శివాయ
భర్గరూప దుర్గలసదుపాసకము నమశ్శివాయ
సురభి దభిమతానురక్త పోషకము నమశ్శివాయ
సురభవన కళంకపంక శోషకము నమశ్శివాయ
పాశుపత పథ ప్రవృద్ధ పాలనము నమశ్శివాయ
క్లేశ పాశ వలన దళన ఖేలనము నమశ్శివాయ
యోగిహృదయ సదయ జల పయోధరము నమశ్శివాయ
భోగిభూష పక్షవిభవ భూధరము నమశ్శివాయ
దురితహాత నికృష్టదుష్ట దుర్భరము నమశ్శివాయ
నిరతిశయ దయాశమాది నిర్భరము నమశ్శివాయ
భవవిపినాపాక్ష దహన పాటవము నమశ్శివాయ
కవిముఖప్రసిద్ధ నియమ కాటవము నమశ్శివాయ
నికటపుణ్య తంత్రనిచయ నిశ్చయము నమశ్శివాయ
ప్రకటధీర భావభర తపశ్చయము నమశ్శివాయ
భూతనాథ చరణకమల పూజనము నమశ్శివాయ
ప్రాతప్రశస్త వస్తుభాజనము నమశ్శివాయ
శోషణాది శుద్ధికరణ శోధితము నమశ్శివాయ
పోషితాగమ ప్రమేయ బోధితము నమశ్శివాయ
ప్రసవశరవికార భావభంజనము నమశ్శివాయ

రసికభక్త రాజలోకరంజనము నమశ్శివాయ
కలుషగజనికాయ సింహగర్జనము నమశ్శివాయ
వలభిదాది చపలభజన వర్జనము నమశ్శివాయ
శరణగణ గణాధినాథ శాతనము నమశ్శివాయ
సరసురేశవినుతనత సనాతనము నమశ్శివాయ
ఘనఘనాఘచండ విపినఖండనము నమశ్శివాయ
మననమధిత శివరహస్యమండనము నమశ్శివాయ
కుతలజాత భర్గరూపగురువనము నమశ్శివాయ
తతఫలప్రదాన కల్పతరువనము నమశ్శివాయ
మారమథన పరులలోని మంతనము నమశ్శివాయ
చేరి శివునిఁగొలుచువారి చింతనము నమశ్శివాయ
కలయ వెదకి శ్రుతులు దొలుతఁ గన్నయది నమశ్శివాయ
ఒలసి మంత్రకోటి గొలువ నున్నయది నమశ్శివాయ
నరకలోకవాసికైన నాకదము నమశ్శివాయ
విరసమతికినైన నురువివేకదము నమశ్శివాయ
అల్పపుణ్యమతుల కెందు నందనిది నమశ్శివాయ
కల్పకోటిశతములందుఁ గందనిది నమశ్శివాయ
పురహరునకు మొదలఁ మొదలఁ బుట్టినది నమశ్శివాయ
పరమధర్మ నిరతు లర్థిఁ బట్టినది నమశ్శివాయ
శివుఁ డజాది సురలకెల్లఁ జెప్పినది నమశ్శివాయ
కవసి వాసవాది సతులఁ గప్పినది నమశ్శివాయ
దురితహారుఁడు దొడవుగాఁగఁ దొడిగెడిది నమశ్శివాయ
కరణదుఃఖ మలిన హేతులఁ గడిగెడిది నమశ్శివాయ
ఓరవోక సర్పసమితి నుండెడిది నమశ్శివాయ
పారిజాతఫల సమృద్ధిఁ బండెడిది నమశ్శివాయ

దురితవితతిఁ దూరుపాఱఁ దోలెడిది నమశ్శివాయ
వరము లోలి నిచ్చుచోట వ్రాలెడిది నమశ్శివాయ
మునులు ఘనులు మించి తలఁచి మ్రొక్కెడిది నమశ్శివాయ
ఇనశశిశిఖినయనవీథి నెక్కెడిగి నమశ్శివాయ
ఓటలేక పుణ్యపథము లూఱెడిది నమశ్శివాయ
మేటిసుకృతకోటి నెల్ల మీఱెడిది నమశ్శివాయ
తిర మిఁకుకొని విబుధవరులఁ ద్రిప్పెడిది నమశ్శివాయ
గురుముఖప్రదత్తమగుచుఁ గ్రొప్పెడిది నమశ్శివాయ
బహువిధప్రమాదములను బాపెడిది నమశ్శివాయ
సుహితపుణ్య భోగపంక్తిఁ జూపెడిది నమశ్శివాయ
మూల మీ నమశ్శివాయ ముఖ్య మీ నమశ్శివాయ
శీల మీ నమశ్శివాయ శిఖర మీ నమశ్శివాయ
సుపథ మీనమశ్శివాయ శుద్ధ మీనమశ్శివాయ
నిపుణ మీనమశ్శివాయ నిత్య మీనమశ్శివాయ
గగన మీనమశ్శివాయ గర్త మీనమశ్శివాయ
నిగమ మీనమశ్శివాయ నిఖిల మీనమశ్శివాయ
వీర మీనమశ్శివాయ విమల మీనమశ్శివాయ
సార మీనమశ్శివాయ సౌఖ్య మీనమశ్శివాయ
ధనద మీనమశ్శివాయ ధన్య మీనమశ్శివాయ
జనన మీనమశ్శివాయ జన్య మీనమశ్శివాయ
యోగ మీనమశ్శివాయ యోగ్య మీనమశ్శివాయ
భోగ మీనమశ్శివాయ భోగ్య మీనమశ్శివాయ
సరస మీనమశ్శివాయ సత్య మీనమశ్శివాయ
పరమ మీనమశ్శివాయ బ్రహ్మ మీనమశ్శివాయ

కం. ఈయష్టోత్తరశతముం
బాయక పఠియించునతఁడు పరమానంద
శ్రీయుక్తుఁడు రైయుక్తుఁడు
ధీయుక్తుఁడు నై తనర్చు దివ్యమహాత్మా.

చం. అనిమనరంగనాథుఁడు దయానిధి శ్రీగిరినాథుమీఁదఁ జె
ప్పిన శివమంత్రవర్ణనము చిత్తసముద్గత భక్తియుక్తి వ్రా
సినఁ గొనియాడినన్ వినినఁ జెల్వొసలారఁ బఠించినన్ జగ
జ్జనులకుఁబుణ్యసంపద లసంఖ్యములై సమకూరు నిమ్మహిన్.

రంగనాథుని శివకవిత్వము.

రంగనాథుఁడను కవీశ్వరునిఁగూర్చి యిటీవల చెలరేగిన వాద దావాగ్నిలోఁ జిక్కువడి నే నొడలు కాల్చుకొనఁజాలను. ప్రాచీన కావ్య లక్షణ శాస్త్ర కవిచరిత్రాది పరిజ్ఞానము గొల్పుటలో నాకుఁ బ్రాచీన లక్షణ గ్రంథకర్తలు పితృ తుల్యులు. ఉహ్వాని యువ్వొత్తున వారి పరిజ్ఞానము నుత్తుత్తి దానిఁగా నే నూఁదివేయఁ జాలను. వారు భ్రమ ప్రమాదములు లేనివారనఁ గాదు. ప్రబల ప్రమాణములచే నట్టి వట్టిసరకును నిరూపించి కొట్టివేయుట లగ్గు. రంగనాథునిఁ గూర్చి యుపలబ్ధాంశముల నెత్తి చూపుటకే నాయీ యుపక్రమము. ఇందు ప్రామాణ్య చర్చను ప్రాజ్ఞులు కావింపఁగలరు గాక!

1

కర్ణాటక కవియగు తోంటదార్యకవి 'పాల్కురికి సోమేశ్వర పురాణము'న రంగనాథుని విషయము నిట్లు చెప్పినాఁడు. చక్రపాణి రంగనాథుఁడను వైష్ణవునితో సోమనాథునకు మతవిషయమునఁ దగవు

వాటిల్లెను. ఆ శైవుని దర్శింపఁడుగాన సోమనాథుఁడు తెరచాటున నుండి వాదముచేయ నంగీకరించెను. కాని యా వైష్ణవుని జయించుటకు సోమనాథుని పుత్త్రుఁడగు చతుర్ముఖ బసవేశ్వరుఁడే తలపడెను. వారిర్వురకు గొప్ప వాదము జరిగెను. రంగనాథుఁ డోడిపోయెను. పరాజయదుఃఖముతో నారంగనాథుఁడు శ్రీశైలమార్గముననే తిరిగి పోయెను. శ్రీశైల మల్లికార్జునిఁజూడక ద్వేషబుద్ధితోనే యరిగెను. ఆ శివద్వేషముచే నాతనికిఁ గన్నులు గ్రుడ్డివయ్యెను. అహోబలమున కరిగి యాతఁడు నరసింహస్వామిని బ్రార్థించెను. ఆ స్వామివలన స్వప్నమున శివాధిక్యబోధమును బడసి లజ్జితుఁడై తిరిగి శ్రీశైలమునకు వచ్చి మల్లికార్జుని బహువిధములఁ బ్రస్తుతించెను. ఒక కన్ను వచ్చెను. పదపడి పాలుకురికికి వచ్చి సోమనాథుని దర్శించి యపచారము క్షమింపఁ బ్రార్థించెను. సోమనాథుఁ డనుగ్రహించెను. రెండవ కన్నును వచ్చెను. రంగనాథుఁడు శైవదీక్ష నొసఁగుమని సోమనాథునిఁ బ్రార్థించెను. పుత్త్రుఁడగు చతుర్ముఖ బసవేశ్వరునిచేత సోమనాథుఁ డాతని శివదీక్షితుని జేయించెను. రంగనాథుఁ డప్పుడు వీరభద్రవిజయ శరభచరిత్రాదులను రచియించి గురుపాదముల కర్పించెను.”

11

పాల్కురికి సోమనాథపురాణమే కాక కర్ణాటకకృతి యగు గురురాజచరిత్రముగూడ నీ చక్రపాణి రంగనాథుని చరిత్రమును జెప్పుచున్నది. తోంటదార్యకవి చెప్పినట్టే యా గురురాజ చరిత్రకర్త సిద్ధనంజేశకవియు రంగనాథుని హోటమిని జెప్పినాఁడు. ‘వీరభద్ర విజయము’ ‘శరభలీల’ యను గ్రంథములనే కాక యాతఁడు శ్రీగిరినాథవిక్రమ మని యేనూఱు సీసపద్యముల తెలుఁగు గ్రంథమును గూడ రచించెనట! దానినే సంస్కృతమునఁగూడ రచించెనట! ఆ కవి యిట్లు చెప్పుచున్నాఁడు.

'శ్రీశైలభక్తను సీసంగళేనూఱు
లే సప్ప పద్యంగళెంటు సావిరగళుం
భాసురద దండకం సాహస్ర తారావళియు నాల్కు లయగ్రాహియు
ఆశతక వృత్తగళు దోధకం సావిరవు
భాసురద తోటకం నూఱు రగళెగళేడు
భాషిసిద మత్తకోకిల మూఱుసాసిరం గీతియం ఱాఱునూఱు
సరస మంజెర వెంటు కందంగళైనూఱు
విరచిసిద కృతియు మూవత్తాఱు గద్యగళు
నిరువ మూవత్తాఱు వుభయశతకం వొప్పమిగిలు సర్వేశనిమగె'

ఇందు 'శ్రీగిరినాథ విక్రమము' అనుపేర శ్రీశైల మల్లికార్జునిపై నైదువందల సీసపద్యములను, నెనిమిదివేల పద్యములుగల మఱొక గ్రంథమును, వేయిపాదములు గల దండకమును, నొక తారావళిని, నాలుగు లయగ్రాహులను, నొకవృత్త శతకమును, వేయి దోదక వృత్తములను, నూఱు తోటక వృత్తములను, నేఁడు రగడలను, మూఁడువేల మత్తకోకిలలను, నాఱువందల గీతపద్యములను, నెనిమిది మంజరులను, నైనూఱు కందములను, ముప్పదియాఱు గద్యములను, ముప్పదియాఱు ఉభయశతకములను చెప్పినట్లు ఈ పద్యమునం దున్నది. ఇతని యీ కృతులెల్ల నిప్పుడు మనకు గానరావు.

111

కాని శివదూషణచేఁ గన్నులుపోఁగా శివస్తుతిచేఁ గన్నులు తెచ్చికొన్నట్లుగా రంగనకవి రచించినట్లుగా శ్రీగిరిమల్లికార్జునినిమీఁద రగడ యొకటియున్నది. 'శివభక్తిదీపిక' యని దానికిఁ బేరు. దానికే 'నయనరగడ' యని నామాంతరము.

IV

నేఁడు శివమంత్రవర్ణనము అనుపేర మఱియొక రగడ రంగ నాథుఁడు రచించినదిగానే దొరకినది. నమశ్శివాయరగడయని దీనికి నామాంతరము. దీని కడపట నీక్రింది పద్యమున్నది.

'అని మన? (మును?) రంగనాథుఁడు దయానిధి శ్రీగిరినాథుమీఁదఁ జె
ప్పినశివమంత్రవర్ణనము చిత్తసముద్గత భక్తియుక్తి వ్రా
సినఁ గొనియాడినన్ వినినఁ జెల్వెసలారఁ బఠించినన్ జగ
జ్జనులకుఁ బుణ్యసంపద లసంఖ్యములై నమకూఱు నిమ్మహిన్.

ఈ పద్యమును రంగనాథుఁడే రచించెనో లేక తర్వాతికాల మున నితరుఁడే రచించెనో! ఈ రెండు రగడల నిప్పు డిక్కడఁ బ్రకటించినాఁడను. సిద్ధనంజేశ కవి పద్యములో లెక్కింపఁబడిన రంగనాథుని రగడ లేడింటిలో నిప్పటికి రెండు రగడలు దొరకినవన వచ్చును. 1. శివభక్తిదీపిక యను నయనరగడ 2. శివమంత్ర వర్ణన మను నీ నమశ్శివాయరగడ.

V

శివభక్తిదీపిక వ్రాఁతప్రతిలో కడపట నిట్లున్నది.

'వైష్ణవ చక్రపాణి రంగనాథుడు శైవ దీక్షాధారణమైన తర్వాతను చేసిన నయనరగళ'

VI

'ఏకశిలానగర వృత్తాంతము'లో రంగనాథునిగూర్చి యిట్లున్నది.

'రంగనాథుడు ఆందోళికపై నెక్కి చనుదెంచునప్పుడు త్రిపు రాంతక దేవుని గోపురంబు జూచి 'అదియేమి?' యని యడిగిన నావివరాలు త్రిపురాంతక గోపురంబని పలుకుటయు నా శివభవనంబు

జూడనొల్లక మైనపుజడ్డు కప్పించుకొనియె. అప్పుడు రంగనాథుని నేత్రంబులు గానరాక జాత్యంధుని వలెనే మగిడి శ్రీరంగానకు పోయి యద్దేవుని బ్రసన్నుని జేసికొని నేత్రంబులు పోయెనని మొఱయాడు టయు, నద్దేవుండు కరుణించి త్రిపురాంతక దేవుణ్ణి వేడుకొమ్మను టయు రంగనాథుండు మళ్లీ త్రిపురాంతకమున కేతెంచి యద్దేవునకు నమస్కరించి తనమొత్తుకృతులు సమర్పింతునని వ్రతంబుచేసి భక్తి మయంబగు రగడచెప్పిన నద్దేవుండు ప్రసన్నుండై రంగనాథునకు నిరుకన్నుల నొసగుటయు రంగనాథుడు పాలకూర్తికింజని సోమ నాథునిచే శివదీక్షగైకొనియె. ఆయయ్యవద్ద శైవరహస్యంబులు తెలిసికొనుచుండె. అంత నిక్కడ ప్రతాపరుద్రుండు రంగనాథుని ప్రభావంబువిని యాశ్చర్యంబు నొందెను.' రంగనాథుని గూర్చిన పైకథ నిన్ననో నేఁడో యెవరో సృష్టించిరని యుజ్జగింప వీలులేనిది.

vii

శ్రీనాథుని సమకాలపువాఁడగు కొలని గణపతి దేవుఁడు తన 'శివయోగ సారము' న చక్రపాణి రంగనకవి నిట్లు స్తుతించినాఁడు.

'అనమశివభక్తిరసమా
ననునిం బాల్కురికి సోమనాథుని, గవిరా
జనమున్నతయశు సద్యః
ప్రసాది యగు చక్రపాణి రంగనఁ గొలుతుఁ

viii

గురురాజకవి పద్యమున రంగనాథుఁడు నూఱు తోటక వృత్త ములనుగూడ రచించినట్లు కలదు. ఛందో గ్రంథములలో రంగ నాథుని తోటకము లివి రెండు కానవచ్చినవి.

బాలబోధచ్ఛందస్సులో —

తోటకము. ఉపవాసము లెల్లను నుండుట నీ
కృప వచ్చుటకా యది రిత్త సుమీ
యపవిత్రునిఁ బుల్లని యంబలికై
సుపవిత్రునిఁ జేయుట సుద్ది గదే.

హనుమచ్ఛందస్సులో —

తోటకము. చెలువార గజాజినచేలముతో
గళనీలిమతో నహికంకణుఁడై
తలఁ జంద్రకళం గల దైవము మా
కులదైవము దైవతకోటులలోః

వీనినిబట్టి సిద్ధనంజేశకవి చెప్పిన తోటకవృత్తములను రంగనాథుఁడు రచించుట సమర్థిత మగుచున్నది.

రంగనాథుని యనుకరణము కావచ్చును. కాశీఖండమున శ్రీనాథుఁడు కూడ తోటకవృత్తరచనము చేసినాఁడు.

IX

బాలబోధచ్ఛందమున రంగనాథునిదిగా నీక్రింది కందపద్యము కలదు.

క॥ ఫాల తలభస్మ రేఖలు -

ఇది సమగ్రముగా లేదు. ఇది సిద్ధ నంజేశకవి పేర్కొన్న నూఱు కందములలోఁ జేరినదేమో!

X

ప్రయోగరత్నాకరములో రంగనాథుని మిత్రవిందాపరిణయము లోనిదిగా నీక్రింది పద్యభాగ మున్నది.

"వనమాలి గొలుచు నందునని యొల్లప్పుడు"

XI

పలువురు శివకవులు కవిస్తుతిలో రంగనాథుని శివకవినిగా స్తుతించినారు. మచ్చుకు ఒకటి.

భద్రకవి లింగకవి రంగనాథ ప్రశంస.

'దండితోఁ బండితత్రయముఁ గీర్తించి
సకలవేదపురాణశాస్త్రేతిహాస
నికరార్థములు ప్రమాణించి సద్భక్తి
శ్రీమతి నుద్ధరించిన పాలకుఱికి
సోమనాథేశ్వరు సొంపుతోఁ గొలిచి
రంగద్విశాలాంతరంగంబునందు
రంగనాథునిఁ గవిరాజన్యుఁ దలఁచి
యసమానచరితుఁ బ్రత్యగ్రకల్యాణ
బసవేశుఁ బిడుపర్తి బసవేశుఁ గొలిచి'

(సానందోపాఖ్యానము)

XII

వైష్ణవుఁడైన చక్రపాణి రంగనాథుడు శైవుఁడై రంగనకవి యయినాఁడు. ఇట్లే శైవుఁడైన తెనాలిరామలింగకవి వైష్ణవుఁడై రామకృష్ణుఁ డయినాఁడు.

XIII

రంగనాథుని పద్యములుగా ప్రబంధ రత్నావళిలో నీపద్యము లున్నవి. ఇవికూడ (శ్రీశైలమల్లికార్జున) శివస్తవపరములే కాన, వయి రంగనాథుని రచనములే యగుట సుస్పష్ట మయినది.

అదలని తేరు తేరికిని నాదరువై తగు విల్లు వింటికిం
గుదురగు నారి నారిపయిఁ గూన్కి శరంబు శరంబు బొడ్డునం

బొదలిన యంత యంతముఖముల్ నిజవాసములైన గుబ్బముల్
చెదరక నీకు నెట్టి పని సేయు నయా! గిరిజాధినాయకా!

ఓజు చేముట్టక యొగ్గానఁ బట్టక
చక్కఁగా దివిఁ బాఱు చక్రములును
లాయానఁ గట్టక లలి మేఁత వెట్టక
వర్ణహీనంబైన వారువములు
తవన వెట్టక జీవితము కాసు ముట్టక
సత్త్వసంపదఁ జూపు సారథియును
కడచీలఁ దట్టక ఘనముగా మెట్టక
గంభీరసంపద గలుగునిరుసుఁ

గలిగి తనరారునరదంబుఁ గడఁక నెక్కి
త్రిపురవిజయంబుఁ జేకొన్న దేవదేవుఁ
డిందుశేఖరుఁ డానందమందిరుండు
మనలఁ గరుణావిధేయుఁడై మనుచుఁగాత!

గోశతపంచవార్ధులును గోయుగవార్ధులు గోత్రివార్ధులున్
గోశరవార్ధులున్ విదితగోశర (వార్ధులు) పంచవార్ధులా
కేశవతల్ప పద్మభవ కేకిపవాహన దానవేశ దే
వేశుల కిచ్చునట్టి పరమేశ్వరుఁ డీవుత మా కభీష్టముల్.

XIV

పొత్తపి వెంకటరమణకవి రచించిన లక్షణశిరోమణి యను లక్షణ గ్రంథములో 'అచ్చవెల్లి రంగన్నగారు' అనుపేర రంగనాథ రామాయణ ద్విపద లుదాహరింపఁబడినవి. 'అచ్చవెల్లి' యను గ్రామము నేఁడు కడపజిల్లా పులివెందల తాలూకాలో నున్నది.

XV

ఒకానొక లక్షణగ్రంథమున నిట్లున్నది.

రంగనాథయ పద్యము :—

ఉ. మంచెన చూచితే శివసమాహితచిత్తులు పద్మవాసనా
కుంచనచంచదున్మిషితకోమలమూల సరోజకర్ణికా
భ్యంచితబిందునాదరసభవ్యనిరంతరశబ్దవల్లి శీ
లించు తెఱంగు శ్రీగిరిం జరింపనిమర్త్యునిలింపు లింపునన్.

చాటుపద్యమణిమంజరి

కవిప్రశంసాస్తబకము.

సంస్కృతకవులు.

బిల్హణుఁడు

ఈతఁడు కాశ్మీరదేశమువాఁడు. ఆంధ్రదేశమున క్రీ॥ పదవ శతాబ్దినాఁట చాళుక్యరాజగు సోమేశ్వరుని యాస్థానమునఁ బెక్కేండ్లు కవీశ్వరుఁడుగా నుండి యా రాజు చరిత్రమునే విక్రమాంకదేవ చరిత్ర మను పేరఁ బ్రశస్తకావ్యముగా రచించినాఁడు. ఏదో కోపమువచ్చి తుదకు విక్రమాంకదేవుఁ డీతని సర్వస్వమును హరించి దేశమునుండి వెడలఁగొట్టఁగాఁ జెప్పిన శ్లోకము:-

శ్లో॥ సర్వస్వం గృహవర్తి కుంతలపతి ర్గృహ్ణాతు తన్మే పున
ర్భాండాగార మఖండ మేవ హృదయే జాగర్తి సారస్వతమ్
రే! క్షుద్రాః! త్యజత ప్రమోద మచిరా ద్యాస్యాంతి మన్మందిరం
హేలాందోళిత కర్ణతాళకరటి స్కంధాధిరూఢాః శ్రియః.

తొలుత రాజాస్థానమునఁ బ్రవేశము కలుగకపోఁగా నందుకై పండితులవెంట రాజద్వారాశ్రయము జరుపునాళ్లలో నాతఁడు చెప్పికొన్నది.

శ్లో॥ రాజద్వారే స్మరాగారే విశంతి ప్రవిశంతి చ
దండవత్పండితా స్సర్వే బిల్హణో వృషణాయతే.

ఆతని వైదుష్యదర్పము:-

శ్లో॥ బిందుద్వంద్వతరంగితాగ్రసరణిః కర్తా శిరోబిందుకం
కర్మేతి క్రమశిక్షితాన్వయకలా యే కేపి తేభ్యోంజలిః
యే తు గ్రన్థసహస్రశాణకషణత్రుట్యత్కలంకై ర్గిరా
ముల్లాసైః కవయంతి బిల్హణకవి స్తేష్వేవ సన్నహ్యతి.

రాజద్వారము నాశ్రయించి చెడిన బిల్హణాదులఁగూర్చి యెవరో చెప్పిన శ్లోకము:-

శ్లో॥ జీవన్నేవ పిశాచతా ముపగతఃఖ్యాతః కవి ర్బిల్హణః
ఛందోగోయ మితి ప్రభాకరగురు ర్దేశా త్సముత్సారితః
మాతంగత్వ ముపేయివాన్ వరరుచిః ప్రఖ్యాతనామాపిసన్
రాజద్వార ముపాశ్రితైః ఖలు జనైః కిం కిం న సంభావ్యతే॥

పెద్దిభట్టు

ఈతఁడు వెలుగోటి సింగభూపాలునినాఁటివాఁడు. మల్లినాథునిపేర సీతడే గ్రంథములు రచించెనని ప్రతీతి. అందు కీ యైతిహ్య మున్నది. మల్లినాథుఁడును పెద్దిభట్టు నన్నదమ్ములు. మల్లినాథుఁడు మందబుద్ధి గలవాఁడు. పెద్దిభట్టు పెద్దబుద్ధి గలవాఁడు. వీరు నివసించు గ్రామము చేరువ నడవిలో నొక యోగీశ్వరుఁడు తపస్సు చేసికొనుచుండెను. మందబుద్ధి యగుమల్లినాథుఁడు తత్పరతతో నా యోగీశ్వరుని శుశ్రూషించుచుండెను. పెద్దిభట్టును సకృత్తుగా సందర్శించుచుండెడివాఁడు. మల్లినాథుఁ డొకప్పుడు కార్యవశమున గ్రామాంతరమున కరిగెను. అన్నగారిచే నాజ్ఞప్తుఁడై యప్పుడు పెద్దిభట్టా యోగి నారాధించుచుండెను. అది యా యోగికి నిర్యాణకాల మయ్యెను. మల్లినాథుఁడు దగ్గఱ లేఁడయ్యెను. తన కిన్నినాళ్లు చేసిన శుశ్రూషకై యా యోగి

మల్లినాథునకు సారస్వతము నుపదేశించి యుద్ధరింపఁదలఁచెను. కాని యట్లు తటస్థింపదయ్యెను. అప్పుడు సేవించుచుఁ జెంతనున్న పెద్దిభట్టును జూచి మీయన్నకుఁ జేయఁదలంచుకొన్న యుపదేశము నాతనియసన్నిధిచే నీకుఁ జేయుచున్నాను. దీని ఫలము మీ యన్నగారికే చెందఁజేయుదువు గాక యని యొక మంత్రముపదేశించి యా యోగి సిద్ధిపొందెను. పెద్దిభట్టంతతో మహోపాధ్యాయుఁడయ్యెను. గురుాజ్ఞ చొప్పున నాతఁడు తాను రచించిన గ్రంథముల నన్నింటిని నన్నగారగు మల్లినాథుని పేరనే ప్రకటించెను.

మల్లినాథుని వైదుష్యము.

గ్రంథములందు మల్లినాథుఁడని పేరున్నది. కావున నా పేరే పేర్కొనియెదను. ఈయన స్వతంత్ర గ్రంథము లంతగా రచించినట్లు కానరాదు. హెచ్చుగా వ్యాఖ్యాన గ్రంథములే యగపడుచున్నవి. రఘువంశ కుమారసంభవ మేఘసందేశ కిరాతార్జునీయ శిశుపాలవధములకుఁ బంచకావ్యములన్న పేరు కల్గుటయును, సంస్కృత భాష నభ్యసించు విద్యార్థులీ గ్రంథములనే ప్రధానముగా నారంభించి చదువుటయును, సుగమములైన మల్లినాథ వ్యాఖ్యలు వెలసిన తర్వాతనే యేర్పడిన దని కొందఱు తలంచుట కలదు. కాని తార్కికరక్షటీకలో మల్లినాథుడే "స్ఫుటీకృతం చైత దస్మాభిః పంచకావ్యటీకాసు" అనుటవలన నాయననాఁటికే యా గ్రంథములకుఁ బంచకావ్యసంజ్ఞ కలదని యేర్పడుచున్నది. ప్రధానముగా విద్యార్థులా గ్రంథములనే చదువుటకుఁ గారణము మల్లినాథ వ్యాఖ్యలు కావచ్చును. రఘువంశాది కావ్యములకు మల్లినాథునకుఁ బూర్వకాలమందే పదులకొలఁది వ్యాఖ్య లున్నవి. కాని ఈయన వ్యాఖ్యలు వెలసిన తర్వాత వానికిఁ బ్రచారము తగ్గినది. ముద్ర

ణాది సౌకర్యము లేని యాకాలముననే మన మల్లినాథుని గ్రంథము లాసేతుశీతాచలము వ్యాపించినవి. ఇట్టి వ్యాప్తికి వాని ఘనతయే కారణము.

మల్లినాథుఁడు రచియించిన గ్రంథము లివి తెలియవచ్చుచున్నవి. రఘువంశ, కుమారసంభవ, మేఘసందేశ, కిరాతార్జునీయ, శిశుపాలవధము లనుపంచకావ్యములకు వ్యాఖ్యలు; నైషధవ్యాఖ్య, భట్టికావ్యవ్యాఖ్య, ఏకావళివ్యాఖ్య, తంత్రవార్త్తికటీక, స్వరమంజరీవ్యాఖ్య (పరిమళము), తార్కికరక్షటీక, జ్యౌతిషగ్రంథము. రఘువీరచరితము— ఇది మల్లినాథకృతి యగునో కాదో !

పెద్దిభట్టు సింగభూపతి కాలమున నున్నవాఁ డనుటకు సాధకముగా నీ క్రింది శ్లోకము దొరకినది. తర్వాత దీనిని చమత్కారచంద్రికలో చూచితిని.

శ్లో॥ కిం వాససా చీకిరిబాకిరేణ కిం దారుణా వంకరటింకరేణ
శ్రీసింగభూపాల విలోకనార్థం వైదుష్య మేకం విదుషాం
సహాయమ్.

పెద్దిభట్టొకనాఁడు చీఁకిరి బాఁకిరి చినుఁగులప్రాఁత కట్టుకొని, వంకర టింకర కఱ్ఱ చేతఁ బట్టుకొని సింగభూపతి విద్వత్సభకుఁ బోవుచుండఁ ద్రోవలో నెవరో యడిగిరఁట. "తాతగారూ! రాజసభ కిట్టి వేషముతోఁ బోవుచున్నారే"మని. అప్పుడాయన పై శ్లోకము చెప్పెనట!

రెండవయర్థము:-పల్లకీ లేకపోయిన నేమి యని; పల్లకికి చీకిరి బాకిరి కుచ్చులు, వంకర టింకర బొంగు ఉండును. మఱియుఁ బెద్దిభట్టు గణాధిప ప్రసాదము గలవాఁడని చంపూరామాయణవ్యాఖ్యాది

శ్లోకములం దున్నది. రఘువంశాది వ్యాఖ్యలందుఁ బ్రథావముగాఁ జేసిన గణపతి స్తుతిశ్లోకము లున్నవి.

పెద్దిభట్టుపేర నీ క్రింది కథలను గొందఱు చెప్పుచున్నారు. "పెద్దిభట్టు తోడల్లుఁడు ఘనాంతము వేదవిద్య నేర్చినవాఁడు. మంచి కంఠపుష్టి కలవాఁడు. పెద్దిభట్టు మంచి సంస్కృత సాహిత్యము, శాస్త్రపాండిత్యముఁ గలవాఁడుగదా! పెద్దయల్లుఁ డగు నా వేదముగుఁ డును, చిన్న యల్లుఁడగు నీ శాస్త్రచతురుఁడును న త్తవారింటి కేక కాలమున నొకప్పు డేతెంచిరి. అత్తమామ లా పెద్దయల్లు నలక్ష్య ముతో నగౌరవముతోను, నీ పిన్నయల్లుని మన్నన మర్యాదలతోను జూడసాగిరి. అతని వేదవైదుష్యమును వెక్కిరించి యీతని శాస్త్ర చాతుర్యమును సన్నుతించిరి. అతనికి నడవలోఁ జాఁపమీఁదను, నీత నికిఁ బడుకగదిలోఁ బట్టెమంచముమీఁదను శయనవిధాన మేర్పఱచిరి. పెద్దాతఁడు కోపమునఁ గుములుచుండెను. పిన్నాతఁ డుత్సాహమున నుప్పొంగుచుండెను. పడుక గదినుండి రాత్రి లఘుశంకకు బయలి కేఁగుచు నీ పిన్నాతఁడు త్రోవలో నడవలోఁ బండుకొనియున్న తోడి యల్లు నొకతన్ను తన్ని యెఱుఁగక ప్రమాదమునఁ దన్నినట్లు నటించి "క్షమధ్వమ్" అని బుజ్జగించి పోవుచుండెను. ఒకనాఁడాయెను. రెణ్ణా ళ్లాయెను. అనుదినము నట్లే తన్నుచు "క్షమధ్వమ్" చెప్పుచుండ సాగించెను. ఒకనాఁడు రెణ్ణాళ్లోర్చుకొనెను. కాని పెద్దయాతఁ డా మీఁద నాఁగఁజాలఁడయ్యెను. మూఁడవనాఁడు నట్లే యాతఁడు తన్ని "క్షమధ్వము" చెప్పెను. కోపాటోపముతో లేచి యా పెద్దయాతఁ డీ చిన్నయాతని సిగ పట్టుకొని వంగలాగి "పొగరుబోతా! ప్రతిదినముఁ దన్నుచు నొకటే క్షమధ్వము చెప్పసాగించితివి. నీకొక క్షమధ్వము వచ్చిన నాకు ముప్పది రెండు శ్రయధ్వములు వచ్చును. ఏ మనుకొ

న్నావో నా దెబ్బ చూచికొమ్మ"ని ప్రథమా ద్వితీయేషు శ్రయధ్వం, ద్వితీయా స్తృతీయేషు శ్రయధ్వం, తృతీయా శ్చతుర్థేషు శ్రయధ్వం (ఇట్లు ముప్పదిరెండు శ్రయధ్వములు గల వేదమంత్ర మున్నది) అని సస్వరముగాఁ జదువుచు నొక్కొక గ్రుద్దు చొప్పున ముప్పదిరెండు గ్రుద్దులు వెన్నెముకలు విఱుగునట్లు వీఁపుమీఁదఁ దగిలించెను. అవమానితుఁడై పిన్నయల్లు డడఁగి యుండెను. అనేకు లీకథను బెద్దిభట్టు పేరఁ జెప్పుదురు. తన్నులు తగిలినవనుటకు శ్రయధ్వములయిన వనుట పారిభాషికముగా వైదికుల వాడుకలో నున్నది.

ఎల్లప్పుడును సుకవి సూక్తి రసాస్వాదన తత్పరుఁడుగా నుండు నీ పెద్దిభట్టు స్త్రీవర్ణనమున మంచి మంచి శ్లోకములను జదువుచుండఁగా వినుచున్నదై యాతని యిల్లాలొకనాఁ డిట్లు వేఁడికొన్నదట. "వారిని వారిని వర్ణించిన శ్లోకములను జదువుదురే గాని నన్నొకనాఁడైన వర్ణింపరైతిరి గదా!" యని. నాఁ డిట్లు వర్ణించినాఁడు పెద్దిభట్టు.

శ్లో॥ మేరుమందరసమానమధ్యమా తింత్రిణీదళవిశాలలోచనా
అర్కశుష్కఫలకోమల స్తనీ పెద్దిభట్ట గృహిణీ విరాజతే.

గ్రంథ వ్యాఖ్యానదీక్షతోఁ గాలమెల్లఁ గడపుచుఁ బెద్దిభట్టింటి పని నంటించుకొనకుండెను. ఇత్యర్థః, ఇతిభావః అనుచు నీయన కూరుచుండుట వలన నిల్లాలికి గృహనిర్వాహము దుష్కరమగుచుండెను. ఒకనాఁ డొక యాప్తవిద్వాంసుఁ డతిథియై యింటికి రాఁగా నేఁడేమి కూరగాయలు వండెదవని పెద్దిభట్టు భార్య నడిగెను ఆమె యిట్లు బదులు చెప్పెను. "ఇత్యర్థముల కూర - ఇతిభావముల పులుసు - వండెదను. మీ యింటి నిండ నించుచున్న పదార్థము లివే కదా!"

ఈతఁడు శ్రీహర్షనైషధమునకు వార్ధక్యమున వ్యాఖ్య గావింప నారంభించెను. జీవిత సంశయముచేఁ దొందర తొందరగా రచించుట

చేత నా వ్యాఖ్య యపర్యాప్తకముగా నుండెను. అది చూచి యొక పండితుఁ డింత లఘువుగా రచించుచున్నా రేమని యడుఁగగా "మాఘే మేఘే గతం వయః" (మాఘమున, మేఘ సందేశమున వయస్సు కడచెను) అని పెద్దిభట్టు బదులు చెప్పెను. ఇట్టి కథలు మఱికొన్ని యున్నవి.

బాణుఁడు.

ఈతఁడు క్రీ॥ 6-వ శతాబ్దినాఁడు హర్షవర్ధనుఁ డను రాజునాస్థానమున నుండి కాదంబర్యాది దివ్యగ్రంథముల రచించిన మహాకవి. ఈతఁడు మరణింపఁగా నీతని మిత్రుఁ డింకొక కవీశ్వరుఁడు చెప్పిన శ్లోకము.

శ్లో॥ ధ్వస్తః కావ్యోరుమేరుః కవివిపణిమహారత్నరాశి ర్విశీర్ణః
శుష్కశ్శబ్దౌఘసింధుః ప్రళయ ముపగతో వాక్యమాణిక్యకోశః
దివ్యోక్తీనాం నిధానం నిధన ముపగతం హా హతా దివ్యవాణీ
బాణే గీర్వాణవాణీ ప్రణయిని విధినా శాయితే దీర్ఘనిద్రామ్.

కపర్ది స్వామి

ఈతడు మల్లినాథుని వంశమునఁ బూర్వుడట.

శ్లో॥ అంబా కుప్యతి నమయా
నస్నుషయా సాపి నాంబయా నమయా
అహమపి నతయా నతయా
వద రాజన్ కస్య దోషోయమ్.

శాకల్య మల్లుభట్టు:

ఈతఁడు రామాయణ యుద్ధకాండ శేషమును పూరించిన యయ్యలార్యుని బంధువు. విద్యానగరపు హరిహరరాయల సమకాలపువాఁడు.

శ్లో॥ ఏకోఽభూ త్పులినా త్తతస్తు నలినా చ్చాన్యేఽపి నాకోరభూత్
ప్రాచ్యాస్తే త్రయఏవ దివ్యకవయో దీవ్యన్తు దేవ్యా గిరా
అర్వాంచో యది గద్యపద్యరచనా చాతుర్యవాగుద్ధతా
స్తాన్సర్వా నతిశయ్య ఖేలతితరాం శాకల్యమల్లః కవిః

ఆహో నారద శక్ర కిం క్వను గతో భూలోక మాలోకితుం
కో రాజా భువి విక్రమీ హరిహరో ధత్తే కియన్మండలమ్
ఆపూర్వార్ణవ మాపరార్ణవ ... ...
పూర్ణ స్తత్కవయో గజేంద్రవిజయీ శాకల్యమల్లః కవిః.

అభ్యుద్ధృతా వసుమతీ దళితోరివర్గః
క్రోడీకృతా బలవతా బలిరాజలక్ష్మీః
ఏకత్ర జన్మనికృతం యదనేన యూనా
జన్మత్రయే తదకరోత్ పురుషః పురాణః

లొల్లవారు

వీరిలోఁ గడపటివాఁడగు లక్ష్మీధరుఁడు బహు మహా గ్రంథకర్త. గజపతి ప్రతాపరుద్రునియు శ్రీకృష్ణ దేవరాయలయు నాస్థానములలో విద్వత్కవిగా నుండినవాఁడు.

శ్లో॥ శేషాశేషోక్తిభూషాః కణచరణ చణగ్రంథ సౌగంధ్య జిఘ్రా
భట్టోక్తి ప్రౌఢిలీఢా గురుగురుతరగీ ర్గుంభశుంభ ద్విజృంభాః
నిశ్శంకా శ్శంకరోక్త్యా పశుపతిమతనిర్వాహకా స్సాంఖ్యసఖ్యా
యస్య శ్రీలొల్లలక్ష్మీధర విబుధమణే ర్భాంతి వాచాం నిగుంభాః

శ్లో॥ వయమిహ పదవిద్యాం మంత్ర మాన్వీక్షకీం వా
యది పథి విపథే వా వర్తయామ స్సపంథాః
ఉదయతి దిశి యస్యాం భానుమాన్ సైవ పూర్వా
నహి తరణి రుదీతే దిక్పరాధీనవృత్తిః

శ్లో॥ సాయం సంఫుల్ల మల్లీ సుమసురభిసుధా మాధురీ సాధురీతిః
ప్రేంఖత్పుంఖానుపుంఖ స్ఫురదమరసరి ద్వీచివాచాలవాచః
లోల్ల శ్రీలక్ష్మణాఖ్యో గుణమణిజలధి ర్భాసతే భూసురాళీ
కేళీనాళీకపాళీ దశశతకిరణో విద్వదగ్రేసరోఽసౌ.

శ్లో॥ యః కర్ణాటవసుంధరాధిపమహాస్థానే సువర్ణాయితో
యో విద్వన్నికషాయితో నృపగృహే వేమాఖ్య పృథ్వీశితుః
శ్రీమల్లోల్లటభట్టశిష్య యితి యో లోల్లాఖ్యయా శ్రూయతే
శ్రీశేషాన్వయశేఖర స్స హి మహాదేవో విపశ్చి న్మహాః

శ్లో॥ నికషాయితు మీహే వా సువర్ణాయితు మేవ వా
సువర్ణాయితు మేవే హే నికషో న హ్యలంక్రియా

శ్లో॥ తర్కన్యక్కృత వావదూకనిచయం వాదిత్వ మాస్తాం మమ
వ్యాఖ్యాతృత్వ ముదారశిష్యనివహ శ్లాఘ్యం తథా తిష్ఠతు
స్వర్లోకాచ్చ్యవమానసిద్ధశటినీ కల్లోలసల్లాపినా
ముల్లాసావచసాం న కస్య మనసాం మత్కా శ్చమత్కారిణః

శ్లో॥ గతోఽయం శంకరాచార్యో వీరమాహేశ్వరో గతః
షట్చక్రభేదనే కో వా జానీతే మత్పరిశ్రమమ్.

జగన్నాథపండితరాయలు

ఈతఁడు క్రీ. 1650 ప్రాంతము వాఁడు.

శ్లో॥ కవయతి పండితరాజే కవయ స్త్వన్యేఽపి విద్వాంస,
నృత్యతి పినాకపాణౌ నృత్య న్త్యన్యేపి భూతవేతాళాః

శ్లో॥ మాధుర్యై రపి ధుర్యై ర్ద్రాక్షాక్షీరేక్షుమాక్షికాదీనామ్
వన్యైవ మాధురీయం పండితరాజస్య కవితాయాః

శ్లో॥ గిరాం దేవీ వీణాగుణరణనహీనాదరకరా
యదీయానాం వాచా మమృతమయమాచామతి రసమ్
వచ స్తస్యాకర్ణ్య శ్రవణసుభగం పండితప తే
రధున్వ న్మూర్ధానం నృపశు రథ వాయం పశుపతిః॥

శ్లో॥ మధు ద్రాక్షా సాక్షాదమృత మథ వామాధరసుధా
కదాచి త్కేషాంచి త్ఖలు హి విదధీరన్నపి ముదమ్
ధ్రువం తే జీవన్తో౽ప్యహహ మృతకా మన్దమతయో
న యేషా మానన్దం జనయతి జగన్నాథ భణితిః॥

శ్లో॥ ఢిల్లీశ్వరో వా జగదీశ్వరో వా
మనోరథాన్ పూరయితుం సమర్థః
అన్యై ర్నృపాలైః పరిదీయమానం
శాకాయ వా స్యాత్ లవణాయ వా స్యాత్॥

శ్లో॥ నిర్మాణే యది మార్మికో౽సి నితరా మత్యంతపాకద్రవ
న్మృద్వీకా మధుమాధురీ మధుపరీ హారోద్ధురాణాం గిరామ్
కావ్యం తర్హి సఖే సుఖేన కథయ త్వం సమ్ముఖే మాదృశాం
నోచే ద్దుష్కృత మాత్మ నాకృతమివ స్వాంతాద్బహి ర్మాకృథాః॥

శ్లో॥ యవనీ నవనీతకోమలాంగీ
శయనీయం యది యాతి చే త్కదాచిత్
అవనీతల మేవ సాధు మన్యే
నవనీ మాఘవనీ వినోదహేతుః॥

శ్లో॥ న యాచే గజాళిం న వా వాజిరాజిం
నవి త్తేషు చిత్తం న మే కించిద స్తి
ఇయం సు స్తనీ మ స్తకన్య స్తహస్తా
లవంగీ కురంగీ దృగంగీకరోతు.

సుసర్ల బ్రహ్మన్నశాస్త్రి.

ఈతఁడు కృష్ణామండలమున పెదకళ్లేపల్లి వాస్తవ్యుఁడు.

శ్లో॥ క్షేత్రం దాశరథేః ఖిలం నిజపదస్పర్శేన దోషోజ్ఝితం
తర్కజ్ఞస్య హి గౌతమీతటజుషో విప్రస్య స ప్రత్యదాత్
గోదాన ప్రకటీరసంస్థితిజుషాం షడ్దర్శనీదర్శినాం
శ్రీతిమ్మక్షితిపోఽఖిలం తదకర స్పర్శం విధత్తేఽధునా॥

శ్లో॥ తద్ధిత స్తద్ధిత స్త్వద్ధిత స్త్వద్ధితః
సద్ధిత స్సద్ధితో మద్ధితో మద్ధితః
ఏక ఏవ హ్యసౌ తిమ్మ రాజప్రభు
స్తద్ధిత స్త్వద్ధిత స్సద్ధితో మద్ధితః॥

నడిమింటి మంగళేశ్వరశాస్త్రిలు.

విశాఖపట్టణంజిల్లా పార్వతీపురము తాలూకాలోని నాగూరను నగ్రహారమున మీఁదఁ బేరొకన్న నడిమింటి మంగళేశ్వర శాస్త్రిలను నుద్దండవిద్వాంసుఁడు జన్మించెను. ఇప్పటికి నెనుబది యేండ్లక్రిందటివఱకు నీతఁడు జీవించియుండెను. విశాఖపట్టణ మండలమందేగాక సర్వాంధ్రదేశమందును నీపండితప్రకాండునిపేరు ప్రఖ్యాతమయినది. వ్యాకరణశాస్త్రమం దీయన మహాపండితుఁడు. తెనాలి రామలింగనివిధము వాఁడు. సుకవి. సంస్కృతభాషాపరిచయము గోరు బాలురకయి సమాసకుసుమావళి యనుపేర నీయన రచియించిన లఘుగ్రంథము మనదేశమున బహువ్యాప్తికలది. సంస్కృతభాషాభ్యాసము నేయు ప్రతివిద్యార్థియు నాగ్రంథప్రతిని జదువుచున్నాఁడు.

1. బొబ్బిలి సంస్థానమునకు వీరి యగ్రహారము చేరువనున్నది. ఆ కారణమున బొబ్బిలిప్రభువులతో నీయనకుఁ దఱచుగా సమాగమము కల్గుచుండెడిది. నక్క యెడమవైపునుండి కుడివైపునకుఁ బోయిన మంచిదా కుడివైపునుండి యెడమవైపునకుఁబోయిన మంచిదాయని యొక నాఁడు బొబ్బిలిరాజుగారు విద్వద్గోష్ఠిలో మంగళేశ్వరశాస్త్రిలుగారి నడిగిరి. శాస్త్రిలుగా రిట్లు బదులుచెప్పిరి! అది కఱవలేదుగదా!! కఱవకుండ నెటుపోయినను మంచిదే.

2. బొబ్బిలిరాజుగారు మీకు ఊరు+ఇచ్చెదమనుచున్నారని తదాస్థానోద్యోగియగు తనమిత్రుఁడొకఁడు చెప్పఁగా దానితత్త్వమెఱిఁగిన యీాయన యిట్లు బదులుచెప్పెను. "మీారాజుగారెప్పుడూ ఊరిస్తూనే వుంటారులెండి"...

3. బొబ్బిలిరాజుగారు సీతారామపురమను పేరుగల తమ సంస్థానగ్రామమున వేంచేసియున్న గోపాలస్వామియే యజమానుడుగా నొకప్పుడు యజ్ఞము చేయించినారట. ఆ యజ్ఞమునకు విచ్చేయను మన మంగళేశ్వరశాస్త్రిలుగారికిని ఆహ్వానపత్రిక వచ్చెను. దానికీయన యిట్లు బదులు వ్రాసిపుచ్చెను. 'ప్రభూ! శ్రీవేణుగోపాలస్వామివారు స్వయముగాఁజేయుచున్న యజ్ఞమును దర్శింప నేను దప్పక రావలసినవాఁడనే కాని నాకిక్కడ నొక్క చిక్కు తటస్థించినది. మాగ్రామమున రేగాలమ్మయని గ్రామదేవతకలదు. ఆమెను మాయూరనే నెలకొనియున్న పోతురాజను దేవరకిచ్చి పెద్దలు పెండ్లిచేసినారు. రేగాలమ్మ యెన్నాళ్లకును సమర్తాడదయ్యెను. పోతురాజు బ్రహ్మచర్యమున నిల్వఁజాలక తనకిట్టి యసందర్భవివాహ మేల చేయవలెనని మాగ్రామమువారిమీఁద మహాగ్రహావిష్టుఁడై యున్నాఁడు. మేమం దఱము పోతురాజుగారివలన భీతిగొనియున్నాము. మా యదృష్టవశ

మున నీనాటికి రేగాలమ్మ పెద్దమనుష్యురాలయినది. మీరు శ్రీవేణుగోపాలస్వామివారియజ్ఞమునకుఁ బెట్టించిన సుముహూర్తము చాల దొడ్డదగుటచే మేము నదే సుముహూర్తమున సౌభాగ్యవతియగు రేగాలమ్మకు గర్భాధానమంగళము జరిపింపనిదివఱకే నిర్ణయించి పోతురాజుగారి నాశ్వాసపఱచి ప్రయత్నములు జరుపుచున్నాము. గ్రామమునఁ బెద్దవాఁడనగుటచే నేనాశుభకార్యమున కుండితీఱవలయును. అప్పుడుండకున్నను, సుముహూర్తముమార్చినను బోతురాజుగారికి మహాగ్రహము వచ్చును. ఈకారణమున శ్రీస్వామివారి యజ్ఞమునకు రాజాలనందుకు నన్ను క్షమింపవేఁడెదను.'

4. బొబ్బిలిసంస్థాన గ్రామవాస్తవ్యులగు నొకరియింటఁ గొంత సొమ్ము దొంగలు దోచుకొనిపోయిరట. దానిని విచారింప రాజుగారి కాయింటియతఁడు విన్నవించుకొనెను. కన్నముత్రవ్వక చేసిన దొంగతికము విచారింప సాధ్యముకానిదనియు నట్టి దొంగతికములనుగూర్చి యింకమీఁద దమకు విన్నపము లంపుకొనరాదనియు ద్రోసిపుచ్చి యట్లే దండూరా వేయించిరట. దానిమీఁద నీకవిచెప్పిన శ్లోకము:

శ్లో॥ చోరస్సన్ధిర్వ్యథేదాదర రవిఘటనాత్తత్ప్రఘాణాప్రఘానా,
చేడూకచ్ఛేదనాద్వావిశతి యదిగృహాంతత్రనో నోవిచారః,
కింత్వస్మాకంసురంగాకలనయితి పురే ఘోషయామాసయస్మా
త్తస్మాదేతత్సురంగాధిపఇతి బిరుదం ప్రోచురేతత్పురస్థాః.

5. తురుష్కులనుగూర్చి యీయన యీ క్రింది శ్లోకము చెప్పెనట!

శ్లో॥ తురకః కరకశ్చైవ ద్వావేతౌ మలమోచకౌ,
తురకోదర్శనాదేవ కరకస్తునిషేవణాత్.

6. ఈయనకు రుక్మేశ్వరశాస్త్రిలను అన్నగారు గొప్పవిద్వాంసుడుండెను. వీరిరువురును రాజకార్యవశమున నొకప్పుడు విశాఖపట్టణమువచ్చి యక్కడ శిష్యులతో స్వయంపాకము చేసికొనుచుండిరి. ఒకనాఁడు రుక్మేశ్వరశాస్త్రిలు తమ్మునితో నిట్లనియె. "అబ్బి, కూరగాయలకై బాజారునకు వెళ్లుచున్నాను. నే నేకూర తెచ్చినను యేదో యాక్షేపముచేయుచుందువు. నీకు సరిపడు పదార్థములు నాకు తెలియకున్నవి; నేడేమి తెమ్మందువో చెప్పుము" అనెను. మంగళేశ్వరశాస్త్రిలు కోపముతో నే తెమ్మన్నది తెచ్చెదరేని మాణిక్యము తెండు, అనెను. రుక్మేశ్వరశాస్త్రిలు చెప్పిన శ్లోకము:—

శ్లో॥ మాణిక్యక్రయణంలోకే మంగళాయభవేత్కిల,

మంగళేసహజేఽస్మాకం మాణిక్యాత్కింప్రయోజనమ్.

7. మంగళేశ్వరశాస్త్రిగారికి గోపాలశాస్త్రి యను కుమారుడు ప్రయోజకుడు విద్వాంసుడుండెను. తండ్రి జీవించియుండగానే యాతడు చనిపోయెను. ఎప్పుడును ఎల్లరను వెక్కిరించు స్వభావమే కలవాడగుటచేత గ్రామస్థులందరు నీయనను లోలోన ద్వేషించుచుండిరి. ఈయనను సాధింప వారికెన్నడును తటిదొరకకుండెను. ఇప్పుడురా సమయమనుకొని వారెవ్వరును శవమును మోయరారైరి. అట్టి దుఃఖసమయమందుకూడ యీతని చాతుర్యము కుంఠితము కాలేదు. ఇట్లనెనట:—కొడుకు గోపాలశాస్త్రి బ్రతికి నిర్వాహకుడే. చచ్చి నిర్వాహకుడేయైనాడే:—ఈ కథను విశ్వగుణాదర్శాది గ్రంథకర్త శ్లేషయమక చక్రవర్తి అర్వాణిపాలెం వేంకటాచార్యులపేరఁ గొందరు చెప్పుచున్నారు.

8. విజయనగర ప్రభువైన నారాయణగజపతి సన్నిధానమునకు సమ్మానము వడయుటకై యొకప్పు డొక మాధ్వ పండితుఁడు

వచ్చెనట. రాజుగా రాయనవై దుష్యోన్మేషమును బరీక్షింపను బండిత సభ కూర్పించిరి. ఎందరో పండితు లందు వచ్చియుండిరి. మంగళే శ్వరశాస్త్రిలును బ్రచ్ఛన్నముగా నచ్చటికి వచ్చియుండెను. మాధ్వ పండితుఁడు మతవిషయోపన్యాసముచేయ ననుజ్ఞగొని యద్వైతవిశిష్టా ద్వైతములను ఖండింప నారంభించెను. అద్వైతము శాబ్దప్రమాణ బాధితమని చెప్పుచు "భిదాసత్యం భిదాసత్యం భిదాసత్యమ్"అని శ్రుతివాక్యమున్నట్టు వైదికస్వరముతోఁ బల్కెనట. తోడనే మంగ ళేశ్వరశాస్త్రిలు "భిదాసత్య మితియోవదతి స చండాలోభవతి స చండాలోభవతి స చండాలోభవతి" యని యంతకంటె రంజకముగా నుచ్చస్వరముతో శ్రుతిరీతిని బఠించెనట! అందఱు న్యబ్రపడి యీయన కేసిచూచిరి. రాజుగా రభిముఖులై రి. ఎక్కడిదీ శ్రుతివాక్య మని యడి గిరి. మంగళేశ్వరశాస్త్రి లిట్లు పలికెను: 'ప్రభూ! మన మాధ్వాచా ర్యులుగారు సెలవిచ్చిన శ్రుతివాక్యము పూర్వపక్షవాక్యము. ఇది సిద్ధాంతవాక్యము. రెండును ఒక యనువాకమందలివే. తొమ్మిదవ యత్నముననున్నవి. వారు పూర్వపక్షగ్రంథమువఱకే చదువుకొన్నారు కాఁబోలును! కనుక నీ గ్రంథము వారుదహరింపఁజాలక పోయినారు. నేను తొమ్మిదవ యత్నమును బూర్ణముగా నేకరువుపెట్టఁగల్గుదును, అనెను. మాధ్వాచార్యులుగారి ముఖము మకమక లాడెను. అంతఋ ముందు ప్రఖ్యాతినిబట్టి వినుకలిమాత్రమే కలిగియున్న మంగళేశ్వర శాస్త్రిల నప్పుడు కనుకలికలిగినందులకు సంతోషించి నారాయణగజ పతి చేరికయొసఁగి గౌరవించెను. అప్పుడు మంళేశ్వరశాస్త్రి లీ శ్లోక ముతో రాజు నాశీర్వదించెను.

శ్లో॥ పూషవాడాన్వయాబ్ధీందో। స్వస్తినారాయణ ప్రభో।
నేత్రేగాత్రే తదాశ్రోత్రే। వక్త్రేపుష్పేషు శోభతే.

9. ఈ శ్లోకమందలి గుట్టును చక్కని సంస్కృత సాహిత్యము గలవారు గుర్తింపఁగల్గుదురు. శ్లోకచాతుర్యమునకు మెచ్చి రాజీయ నను మిక్కిలి సమ్మానించెను. ఆ సందర్భమందే "శాస్త్రిలుగారూ మీపాండిత్యమునకును, జాతుర్యమునకును దగినట్లుగా లేదండీ ఇంటి పేరు, నడిమింటివారు. మొదటింటివారుగాక నడిమింటివారయితిరి" అనెనట. రాజుకు ఈయనపల్కిన బదులు: "ప్రభూ! ఏ యిల్లయినను బూసపాటి చేయదా ?"

10. మంగళేశ్వరశాస్త్రి లొకప్పుడు తమయూర నొకరియింట వివాహముహూర్తము జరుగుచుండఁగాఁ దాంబూలమునకు వెళ్లెను. మంగళసూత్రధారణ సమయమునఁ బురోహితుఁడు వరునిచే "మాంగల్యతంతునా నేనమమజీవన హేతునా! కంఠేబధ్నామిసుభగేత్వం జీవశరదాంశతమ్" అన్న శ్లోకమును బఠింపించుచుండెను. మంగళేశ్వరశాస్త్రిలు పెడదిరిగి యక్కడ నున్నవారితో మీకీశ్లోకమున కర్థము తెలిసినదా యనెను. ఏదో కొంటెతనముండుననుకొని వారు తెలియలేదు సెలవిండని కోరిరి. శాస్త్రిలుగారుచేసిన యనర్థ మిది-మాంగల్యతంతు-న ఇది మాంగల్యతంతువుకాదు, నేను ముసలి ముండకొడుకను. ఇట్టినాకింక నెక్కడిమాంగల్యమనిభావము. అనేన మమ-జీవనహేతు. న (నా?) దీనిచే నాబ్రతుకుఁదెరువును జెడినది. రెండేకరాలో మూఁడేకరాలో ఉన్నయాస్తి కాస్త తెగ నమ్ముకొన్నాను. జీవనోపాధిపోయినదనిభావము. కంఠే-బధ్నామి. నీకుత్తికకు త్రాడుకట్టుచున్నాను. నావల్ల నీకు సౌఖ్యములేదు సరికదా ఇదొక నిర్బంధముకూడ నీకు కల్గినది అని భావము. సుభగే-సుభగురాలా! (పరికరాలంకారము) త్వం-నీవు. సుభగురాలవు గనుక, శరదాం శతమ్=నూఱేండ్లపాటు, జీవ=జీవించుము.

11. విజయనగరసంస్థానమున ననంతరావను దుబాసియుండెను. ఏదోపనియుండి మంగళేశ్వరశాస్త్రి లాయనదగ్గఱ కేఁగెను. కుమారసంభవము చదువుచున్న శిష్యుఁడు వెంటనుండెను. అనంతరావుగారు పండితులచేఁ బొగడించుకొనఁ గోరికకలవాఁడని యీయన యెఱిఁగెను. ప్రాచీనశ్లోకములకు సందర్భానుసారముగా నానార్థములను జెప్పు చాతుర్యము మంగళేశ్వరశాస్త్రిలుగారికిఁ గలదని విని యనంతరావుగారును గోరిరి. ఏదేని శ్లోకమునకు వింతయర్థమును సెలవిండని:— మంగళేశ్వరశాస్త్రిలును వెంటనున్న శిష్యుడు చదువుచున్న కుమారసంభవశ్లోకము నెత్తుకొని యర్థముచెప్పెను.

శ్లో॥ అనంతరత్న ప్రభవస్యయస్య।
హిమన్న సౌభాగ్యవిలోపిజాతమ్,
ఏకోహిదోషో గుణసన్నిపాతే
నిమజ్జతీందోః కిరణేష్వివాంకః.

అర్థమిది: హేఅనంతరత్న=రత్నమువంటి ఓయనంతరాయా! హి=ఎందువలన, జాతమ్ = (నీయొక్క) పుట్టుక, మన్నసౌభాగ్యవిలోపి=నా (మంగళేశ్వరశాస్త్రిల) యిబ్బందినితీర్చునది (నఞర్థక నశబ్దముతో సుప్సుపా, అన్నవిధినే సమాసము) యైనదో, అందువలన, అయస్య=శుభకర్మమునకు, ప్రభవసి=తగుచున్నావు (కాని) ఏకః= ఒక్కటి, అహిదోషః=సర్పదోషము, (కలదు.) అనఁగా సర్పమునకు రెండునాల్కలుండును. అట్లే, నీవు రెండుభాషలాడుదువు. (దుబాసి, ద్విభాషి), ఇది, గుణసన్నిపాతే=గుణసమూహమువ, నిమజ్జతి= మునుఁగుచున్నది. ఇందోఃకిరణేశు=చంద్రకిరణములందు, అంకఇవ, కళంకమువలె :—

12. మంగళేశ్వరశాస్త్రిలుగారు జగన్నాథస్వామిని సేవింపఁ గోరి యొకతూరి పూరి (జగన్నాథక్షేత్రము) కరిగిరట ' పాండిత్య ప్రఖ్యాతిని విని యక్కడి యోఢ్రవిద్వాంసులు వీరిని దర్శింప నరుగుదెంచిరి. అప్పుడీయన మంచి నిడుపును వెడలుపును గలమఱ్ఱియాకులను కోసికొనివచ్చి విస్తళ్లు కుట్టుచుండెను. జగన్నాథక్షేత్రమున కరిగినవారెవరును మఱ్ఱియాకు విస్తరిలో భుజింపరు. తర్వాతఁగూడ భుజింప రనఁగా నక్కడ నున్నప్పుడది యత్యంతము నిషిద్ధమే యగును గదా! ఈ కారణముచే నా క్షేత్రమున మఱ్ఱిచెట్లు చక్కఁగాఁ బెరిగి మంచియాకులతో నుండును. విలక్షణప్రతిభ గలవాఁ డగుటచే నీయన యా యాకులను కోసికొనివచ్చి విస్తళ్లుకుట్ట నారంభించెను. ఆ యోఢ్రపండితు లది చూచి శాస్త్రిలుగారి నాక్షేపించిరి. "అయ్యా! మఱ్ఱియాకులో భుజించుట నిషిద్ధము. అందును జగన్నాథక్షేత్రమున భుజించుట యత్యంతనిషిద్ధము. అనుకరణీయమగు వర్తనముతో నుండవలసిన మీరిట్లుచేయుట పాడికాదు" అన శాస్త్రిలుగారు మఱ్ఱియాకులో భుజించుట యేల నిషిద్ధమయ్యెనని వారి నడిగిరి. "శ్రీనారాయణమూర్తి వటపత్రశాయి. స్వామివారికి శయ్యగా నగుటచే నత్యంత పూజ్యమయిన వటపత్రమున భుజించుట నిషిద్ధమగును. ఈ క్షేత్రము స్వామివారి యవతార క్షేత్రము. ఇక్కడ భుజించుట యత్యంత నిషిద్ధము" అని వారు బదులు చెప్పిరి. శాస్త్రిలుగారు వెడనవ్వు నవ్వి యిట్లనిరి." ఇట్టి యవతార క్షేత్రమున శ్రీ స్వామివారి యవతారమూర్తులనే మడమడాయించి యాహారించుచున్న మీ కాయన శయ్యయైన వటపత్రమున భోజనము నిషిద్ధమాయెనా! సెబాసు "!— ఓఢ్రులు మత్స్యభుక్కులు. శ్రీ నారాయణమూర్తి మత్స్యావతారము నెత్తెను. కావున వారు శ్రీ నారాయణుని యవతారమూర్తులనే యారగించువారగుదురు —

శ్రీ శాస్త్రులుగారి బెట్టినపు సమాధానమునకు వారు నిట్టూర్పు పుచ్చి యూరకుండిరి.

13. మంగళేశ్వరశాస్త్రులుగారి నొకప్పు డధికారగర్వితుఁడగు నొక యభ్యున్నతుఁడు చేయెత్తక 'నమస్కారమండీ' యనెనట. శాస్త్రులుగారు "దీర్ఘమాయురస్తు" అని యాశీర్వదించిరి. దీర్ఘమ్-ఆయుః-మాయుః అస్తు అనియు నిక్కడ రెండు దెఱఁగుల ఛేదముకల్గును. మొదటి విధమునకు దీర్ఘాయుష్మంతుఁడ వగుదువని యర్థము. రెండవ విధమునకు నీకు గొప్ప పైత్యము కల్గుగాక యని యర్థము. శాస్త్రుల గారి శబ్దోచ్చారము ద్వితీయార్థస్ఫోరకముగానే యుండెను.

14. అట్లే మఱొకప్పు డొకయుద్యోగి యాయన గుమ్మము దాఁటి లోనికిఁ బోవుచుండఁగాఁ బరిహాసపూర్వకముగా 'దండాలండీ' అనెనట! మాటాడక శాస్త్రులుగారు లోనికరిగి కొంతసేపటికిఁ దిరిగి వచ్చిరి. ఆ యుద్యోగి యడిగెను : "శాస్త్రులుగారూ! మీరు విశేషజ్ఞులు. నమస్కరించినప్పుడు ప్రత్యభివాదము చేయవలదా" యని. కోపము చిప్పిలఁగా నీతఁ డిట్లు బదులు చెప్పెను. అయ్యా, మీరు గుమ్మమున కావల నొక కాలు, ఈవల నొక కాలు నుండఁగా నడుమ నమస్కరించితిరి. దానికి నేనేమి ప్రత్యభివాదము చేయుదును! ఇందు జుగుప్సిత మగునర్థ మున్నది. ఇట్టిదే యింకొకటి.

15. మంగళేశ్వరశాస్త్రులుగారు కుమార్తె నత్తవారింటికిఁ బంపవలసి యుండెను. ఈ సందర్భము విని బొబ్బిలిరాజుగారు వారిని సత్కరింపవలసినదిగా రాజపురుషుని కాజ్ఞాపించిరి. రాజాజ్ఞానుసార మాతఁ డేదో యీయవలసినది యిచ్చిపంపక వీరిని వికటముగాఁ బ్రశ్నించెను. 'అయ్యా, మీరు కుమార్తె నత్తవారింటికిఁ బంపునప్పు

జేమి పెట్టిపంపెదరండీ!'' అని. ఈయన బదులు—'చిత్తము! మేము బీద బ్రాహ్మణులము! ఏమున్నది! ఇంత పసుపు కుంకుమ చీర రవిక యిచ్చి పంపెదము. తమవలె మేమేమి రాజాశ్రయసంపన్నులమా వేలు పెట్టి పంపుటకు ?''

16. నరవరాజను నాతనిమీఁదఁ జెప్పిన శ్లోకము :—

శ్లో॥ యాగక్రియార్థంఖలు వృష రాజో వర్ణక్రియార్థంఖలు భృంగ రాజః
తులాక్రియార్థంఖలు విత్తరాజో న కించిదర్థం భువి నర్సరాజః

17. దక్షిణామూర్తి విగ్రహమును స్వర్ణకారుఁడు హరింపఁగాఁ జెప్పినది :—

శ్లో॥ భూత్వా పౌల్కసకాత్ ప్రపద్య రజకా నాభాష్య పౌరాణికాన్
గానస్థాన ముపేత్య చాటుకరణా నాలింగ్య నత్వా కవీన్,
వేశ్యాసద్మని సంప్రవిశ్య చ గతా వైద్యస్య పాణిగ్రహం
భూయో హంత సువర్ణకారసదనే సానంద మాస్తే మృషా॥

చాటుపద్యమణిమంజరి

కవిప్రశంసాస్తబకము

తెలుఁగు కవులు

వేములవాడ భీమకవి.

క. కూరడుగము కాయడుగము
నారయఁగా నుల్లి బచ్చ లల్ల మడుగ మా
పేరాముదపా కడిగినఁ
బారమ్మున నేసె నట్టె బాపఁడు ద్రెళ్లన్.

ఈతనిపద్యములు పెక్కులు 'మైలమ భీమన' మీఁదివి. అక్కడ చూచునది.

శ్రీనాథ కవిసార్వభౌముఁడు.

కర్ణాటాధీశ్వరుఁడగు ప్రౌఢదేవరాయల నీతఁడు దర్శింపఁ బోయినప్పుడు చెప్పినపద్యము లీక్రిందివి క్రొత్తగాఁ జేకూరినవి. దేవరాయల యాస్థానమున ధర్మాధికారిగా ముమ్మకవి యనుపేరి విద్వత్కవి యుండెనట ! ముందుగా శ్రీనాథుఁ డాకవీశ్వరుని దర్శించి యీక్రిందిపద్యములు చెప్పెనట !

సీ. పంపావిరూపాక్షబహుజటాజూటికా
రగ్వధప్రసవసౌరభ్యములకు
తుంగభద్రాసముత్తుంగవీచీఘటా
గంభీరఘుమఘుమారంభములకు

కళసాపురప్రాంతకదళీవనాంతర
ద్రాక్షాలతాఫలస్తబకములకు
కర్ణాటకామినీకర్ణహాటకరత్న
తాటంకయుగధాళధళ్యములకు

గీ. నిర్నిబంధనిబంధమై నెనయుకవిత
తెలుఁగునను సంస్కృతంబునఁ బలుకనేర్తు
ప్రౌఢదేవేంద్రరాయభూపాలవరుని
సమ్ముఖంబున దయఁజూడు ముమ్మసుకవి'

చ. తరువున గాండివం బిడఁడె ధర్మజునానఁ గిరీటి యేను వా
క్సరసిజనేత్రయానతి విచారముచొప్పన గర్వహీనతన్
మరలి తెలుంగుభూమి కసమానగతిం గొనిపోవువాఁడనై
బిరుదులు నారివాఁగుకడఁ బెట్టితి సత్కవిసార్వభౌముఁడన్

ముమ్మకవియెడ నీవిధముగా నార్జవము నెఱపెను. పిదప రాయలసందర్శనమునకు జాగగుచుండఁగా రాయల కిట్లు వార్త పంపెను:—

సీ. డంబు సూపి ధరాతలంబుపైఁ దిరుగాడు
కవిమీఁదఁగాని నాకవచ (?) మేయ
దుష్ప్రియోగంబుల దొరకొని చెప్పెడు
కవిశిరస్సునఁగాని కాలు చాఁప
సంగీతసాహిత్యసరసవిద్యల నేర్చు
కవులఱొమ్ములు గాని కాల్చి వినువ
చదివి చెప్పఁగ నేర్చి సభయందు విలసిల్లు
కవినోరుఁగాని వ్రక్కలుగఁ దన్న

గీ. కంటకవులకు బలువైనయింటిమగఁడఁ
గవులవాదంబు విన వేడ్క గల్గెనేని
నన్నుఁ బిలిపింపు మాస్థానసన్నిధికిని
లక్షణోపేంద్ర! ప్రౌఢరాయక్షితీంద్ర!

రాయలసందర్శనము సమకూరెను. డిండిమభట్టు ప్రత్యర్థి పండితుఁడుగా నేర్పడెను. బాలను యువతినిఁ బ్రౌఢను లోలను గూర్చి రాజు నాల్గు సీసపద్యములు చెప్పఁగోరెను. శ్రీనాథుఁడు చెప్పెను. అందొకటి:—

సీ. కమనీయకరపల్లవము మేను గదియంగ
నొయ్యన చాఁచిన నులికిపడును
ఆలింగనమునకు నక్కునఁ జేర్చినఁ
జేదోయి యురముపైఁ జేర్చికొనును
చుంబనమ్మున కోష్ఠబింబంబు గమకింప
వదన మొయ్య నొకింత వంచుకొనును
గిలిగింత నేఁతకుఁ గినుకయు సిగ్గును
మొలవంగఁ గన్నులు మోడ్చుకొనును

గీ. అట్టిబాల రతిక్రీడ ననువుపఱుప
నేర్పుగల్గునె పరులకు నీకుఁగాక
రాజపరమేశ! రాజాధిరాజవిభవ!
లక్షణోపేంద్ర! ప్రౌఢరాయక్షితీంద్ర!

డిండిమభట్టారకునితోడి వివాద మీసందర్భమందలిదే. ప్రత్యర్థిని జయించినపిదప శ్రీనాథుఁడు చెప్పినపద్యము లివి చేకూఱినవి.

మ. జననాథోత్తమ! దేవరాయనృపతీ! చక్రేశ! శ్రీవత్సలాం
ఛనసంకాశ! మహాప్రభావ! హరిరత్నాదత్త! నాభోఁటికిన్
గునృపస్తోత్రసముద్భవం బయినవాగ్దోషంబు శాంతంబుగాఁ
గనకస్నానము చేసి కాక పొగడంగా శక్యమే దేవరన్.

కనకస్నానమహోత్సవము జరగినది.

శా. జోటీ! భారతి! యూర్జ్ఛటిన్ మెఱయుమీ! చోద్యంబుగా నేను క
ర్ణాటాధీశ్వరుఁ బ్రౌఢదేవనృపతిన్ నాసీరధాటీచమూ
కోటీఘోటకధట్టికాఘురపుటీకుట్టాకసంఘట్టన
స్ఫోటీధూతధరారజశ్ఛురితాంభోటిన్ బ్రశంసించెదన్.

ఇత్యాదిపద్యముల దేవరాయలను స్తుతించినాఁడు.

కందుకూరి రుద్రకవి.

ఈ కవి విశ్వబ్రాహ్మణకులుఁడు. ఈయనవంశమువా రిప్పుడు కందుకూరిదగ్గఱనే చింతలపాలెమను గ్రామమున నున్నారు. రుద్రకవియనంతర మావంశమునకు "కవివారు" అని యుపనామ మేర్పడిన దఁట! నేఁటిదాఁక నా వంశమువారు "రుద్ర" నామము పారంపర్యముగాఁ బెట్టుకొనుచున్నారు. ఈ క్రింది విధమున రుద్రకవిచరిత్ర విషయ మావంశమువారిదగ్గఱఁ జేకూరినది:—

రుద్రకవి కృష్ణరాయలనాఁటివాఁడు. రాయలయాస్థానమున కీయనను దత్రత్యులు మంత్రులు రానీయరైరి. రాయలసన్నిహితభృత్యుఁడగు మంగల కొండోజి యనువాని తోడ్పాటున రాయల సందర్శనము పొనఁగఁగా రుద్రకవి యీ క్రిందిపద్యము చెప్పినాఁడు.

క. ఎంగిలిముచ్చుగులాములు
సంగతిగాఁ గులము చెఱుపఁ జనుదెంచి రయా
యింగిత మెఱిఁగినఘనుఁ డీ
మంగలకొండోజి మేలు మంత్రులకన్నన్.

క. ఆపలు కాలించి మహా
కోపంబునఁ దాతయాఖ్యకోవిదుఁ డనియెన్
"కాపల్లీ? తేవర్ణః
కోఽపితు? వద, కించ నామ గుణవ?" న్నని తాన్

రుద్రుని వాక్యము.

ఉ. బంధురవిప్రవప్రగృహభాసురగోపురసౌధవీథికా
బంధుతటాకకూపపరిపక్వఫలాన్వితవృక్షవాటికా
గంధమదభ్రమద్భ్రమరగానవిహారికిఁ గందుకూరికిన్
సింధుపరీతభూములను జెప్పఁగఁ నొప్పగుసామ్య మబ్బునే.

సీ. వరనిజకర్మధూర్వహతబ్రాహ్మణులు మీర్
పరికింప నిలఁ బరబ్రహ్మ నేను
ఇనుముచేతను నొనర్చినశంఖచక్రాంక
గురువులు మీ ర్జగద్గురుఁడ నేను
దానప్రతిగ్రహాధీనబిరుదు మీది
పేషణీహనుమంత బిరుదు నాది
ఋషివంశభూషణశ్రేష్ఠులు మీరలు
కనకకుంతలపరిష్కారి నేను

గీ. అనుచుఁ దెల్పితి మామకఘనకులంబు
రాయలు వినంగ నందఱౌరా యనంగ
సత్కవులలోనఁ దాతయాచార్య! యేన
రూఢి కెక్కినకందుకూర్ రుద్రకవిని.

సీ. ఆమాట తప్తలోహశలాకతో దీటు
గా నాటి చెవిఁ బుట్టుకరినబాధ
యిట్టట్టుగాఁ జేయ నిట్టూర్పు నిగిడించి
యూరకే తలయూఁచి హుంకరించె
తాతయ తాఁ "నిషీ"దేతి వాక్కడుగఁగా
రుద్రుఁ "డెక్కడ" యని రూఢిఁ బలికె
నపుడు "సమీచీన మద్య సమస్యా యి
మా వద" యని దుస్సమస్య లెన్ని

గీ. యిచ్చె నన్నిటిఁ బూరించె హృదయలసద
సూయఁ దాతయాజ్ఞైకవిధేయుఁ డైన
రాజుముం దతిజడరోషరక్తరూక్ష
వీక్ష నీక్షించి యిట్లనె దక్షుఁ డగుచు.

పూరించినసమస్య లీక్రిందివి యఁట:—తల లొక్కఁబదినాల్గు కానఁబడియెఁ దద్గౌరివక్షంబునఁ — దుగ్ధపయోధిమధ్యమున — వక్త్రింబుల్ పది కన్నులైదు—అస్ఖలితబ్రహ్మచారి—ఉంద్రా వోరి దురాత్మక — [ఈ సమస్యలు మోచెర్లదత్తప్ప వెంకన్నకవులు పూరించిన వని వినికి. ఇవి యీవఱకు ముద్రితము లయినవి.]

ఉ. రింష్ట్రిహి యేమిటం గఱచు? ఋతువు లెక్కడ యుండు? నంధకుఁ
నంష్ట్రిసుఁ జేసె నేవిభుఁ? డనంతరమం వతఁడేమి చేసె చే
రుంష్ట్రిఖిలాత్ముఁ డైనలవురూప మదేగతి నుండెఁ? జెప్పమా
దంష్ట్రిలమీఁద శంకరుఁడు తాండవమాడెను రాముకై వడిఁ.

క. పచ్చలు కెంపులు హేమము
నిచ్చలముగ విశ్వకర్మ నిర్మించె నయా
యుచ్చులకొఱకై తాపిన
పచ్చనిరాచిలుకమీఁదఁ బచ్చిక మొలచెఁ.

ఈక్రిందివి రుద్రకవి కోపించి రాజుమీఁదఁ జెప్పిన పద్యములఁట :—

ఉ. తిట్టుదునా భుజంగవిషదిగ్ధదవానలధాగద్ధైగచి
ట్చిట్టచిటార్భటిప్రకటశీఘ్రమహోగ్రతదంతనిష్ఠురో
ద్ఘట్టనవిస్ఫులింగలయకారణదారుణలబ్ధలుబ్ధరా
ట్పట్టణగోపురధ్వజనిపాతహతాహుతిగాఁగ నుద్ధతిన్.

ఉ. తిట్టుదు నా మహోగ్రశరతీవ్రవచోవరగద్యపద్యసం
ఘట్టఘరట్టఘట్టనధగా విని గాచిన నైన మానినీ
పట్టణవప్రసౌధమణిబంధురసింధురసైంధవాఘ్యులన్
బట్టపురాజులన్ దొరలఁ బండితులన్ దురహంకృతాద్రులన్.

ఉ. తిట్టుదునా మహోగ్రకరతీవ్రవచోవరగద్యపద్యసం
ఘట్టఫణీంద్రకోటిఘనకంఠవిషాగ్నుల రీతి మొట్టునన్
నెట్టనఁ దాఁకఁగా వలయు నిందయుఁ జేయక పద్య మిస్తినా
పట్టపురాజురీతి బహుభంగుల లెస్స సుఖింపఁగా వలెన్.

ఈవిధముగా సింహావలోకనముగా మూఁడుపద్యములను బలికెనఁట! రాయలు భయభ్రాంతుఁడై మీసామర్థ్యము మాకుఁ దెలియదాయె నని స్తుతియించెను. పిమ్మట నీశాన్యసింహాసనారూఢునిఁ గావించెను.

[అనఁగా:—అష్టదిగ్గజము లనఁ బరగు కవీశ్వరు లెనమండ్రును రాయల యాస్థానమండపమున నెనిమిదిదిక్కులను నెనిమిది సింహాసనములపై వెలసియుండెడివా రని యగుచున్నది. అందు రుద్రకవి యీశాన్యసింహాసనమువాఁ డయినాఁడు.]

రుద్రకవి రాయల యాస్థానమునఁ బండ్రెండేండ్లు వసియించెను. సప్తకవు లనఁబరగు పెద్దన, తిమ్మన, పుత్తేటిరామభద్రయ, పింగళిసూరన, కవిరాట్టు, తెనాలిరామలింగయ, బట్టుమూర్తి యనువారితోఁ, దాతయాచార్యులతో నవేక విధముల వాగ్వాదములు సలిపెను. కవిరాట్టు ఎవ్వరో?

వరకవి కొండయ్య, ప్రెగడరాజు నరసరాజు ననునల్లుమామలు కవులు రుద్రకవి కవిత నాక్షేపించిరఁట. ఈక్రిందిపద్యములను రుద్రకవి చెప్పెనఁట:—

క. విదితంబుగఁ గవిరుద్రుని
సదమలవాగ్జనితశాస్త్రసంహితపదముల్
కుదిరిక తెలియక యూరక
వదరకురా వెఱ్ఱిముండ! వరకవి కొండా!

చ. "తెలియని వన్ని తప్పులని.—

[ఈపద్యము తెనాలి రామలింగనిపద్యముగాఁ బ్రఖ్యాతము. 'ఒకని కవిత్వమం దెనయు'ననుపద్య మింకొకటి దీనితోడిది రామలింగనిది కలదు]

రుద్రకవికిఁ గొప్పోలు త్రిపురాంతకుఁడు, నాగళ్ళ చిట్టప్ప యనువారిర్వురు శిష్యులఁట! నవఘంటసురతా ననుపండితునితో వాదించుచు నీక్రిందిపద్యమును శ్రీకృష్ణరాయలఁగూర్చి త్రిపురాంతకుఁడు చెప్పినాఁడట!

చ. గడియకు నూఱుపద్యము లఖండతరప్రతిభన్ ఘటింతునో
బడిబడి నూఱుఘంటములఁ బద్యములన్ లిఖియింతునో పదం
పడి వివిధాంధ్రభాషలఁ బ్రబంధము లొక్కొకనాఁడు చేతునో
యడుగుఁడి మీమనంబునకు హర్షము వేంకటకృష్ణభూవరా!

[ఇది కృష్ణరాయలఁగూర్చినది కామి స్పష్టము. మోచర్ల దత్తప్పగారి నాదరించిన తెట్టుప్రభువు, వేజెండ్ల-వేంకటకృష్ణరాజుగారిం గూర్చి చెప్పఁబడినది కాఁదగును. "తెట్టుకుమారకృష్ణ జగతీవరనందన రాజ్యలక్ష్మికిం బట్టు"—పై వేంకట కృష్ణరాజుగారు, ఎండ్లూరిప్రభువగు మందపాటి రామచంద్రరాజుగారి మేనమామ]

చ. జబగడదష్షు, లణ్ణు, శషసద్రు, కపయ్యు, ఝుభ, ఙ్ఞటంచు వా
జబజబలెల్లఁ జేసి యగసాలెల బేలల బోయపాలెపుం
బబువులఁ దేల్చి చేతఁ గలపైకము దోఁచుటగాదు రుద్ర! నీ
డబడబ భద్రమంత్రియెదుటం గొనసాగదు పోకుపోకుమీ!

అని భద్రమంత్రి చెప్పఁగాఁ గొప్పోలుత్రిపురాంతకుఁ డిట్లు చెప్పెను :—

క. భద్రా! శ్వానము మొఱఁగిన
రుద్రాంకితజంగమయ్యరూఢికిఁ గొదువా
చిద్రూపుఁ డయినసాత్వి
ద్రుద్రుఁడయా కందుకూరిరుద్రుఁడు ధాత్రిన్.

చిట్టప్ప యిట్లు చెప్పినాఁడు.

క. రుద్రకవివాక్పటుత్వము
భద్రప్రదయుక్తిఁ దనరు భాసురలీలన్
రుద్రస్వరూపు నెదురను
క్షుద్రు లెదురొక్కనఁగఁ గలరె కుంభినిలోనన్.

"రవి గాననిచోఁ గవి గాంచునే కదా." అన్నసమస్యను రుద్రకవియే పూరించినాఁడఁట. పెద్దనగారు రుద్రకవిని "తగురా కవి రుద్ర"యని యిట్లు ప్రశంసించిరఁట.

ఉ. న్యగ్రకవిత్వతత్త్వచతురాస్యులు కైయటభాష్యఫక్కికా
నుగ్రహశక్తి కల్గినఘనుల్ కవు లెందఱు లేరు? నీదుప్ర
త్యగ్రవచోధురీణకవితల్ తగురా కవిరుద్ర! రుద్రఘ
క్కాగ్రసముజ్జ్వలస్ఫురితహల్లులకున్ స్వరపాళి కొజ్జలై.

శాకాబ్దములు 1480. జయసంవత్సర మాఘ శుద్ధ పంచమీ జయవాసరమున మల్కిఇబ్రహీమ్ ప్రభువు రుద్రకవికి రెంటచింతల (చింతలపాలెము) గ్రామము నొసఁగినాఁడు. పైగ్రామము నేఁటికిని రుద్రకవివంశ్యులకే చెల్లుచున్నది.

శ్లో. అద్యాశీతిచతుశ్శతాధికసహస్రం హై శకాబ్దా గతా
స్త్ర[అ]స్మిన్ శ్రీజయవత్సరే జయతిథౌ మాసేచ మాఘే తథా
పంచమ్యాం ద్వయతింత్రిణీజనపదం రుద్రస్య విద్వత్కవేః
ప్రీత్యా శ్రీయిభరామభూపతి రదాత్ క్షోణీధరాఖండలః.

సీ. ఇల శకవత్సరంబులు వేయునన్నూట
యెనుబదియును జనునెడ జయాబ్ద
మున మాఘమాసంబునను శుద్ధపంచమి
నాఁడు మల్కిభరామనరవరుండు
తగుకందుకూరిరుద్రకవీశునకు జరు
గుంబల్లిపురిని మాన్యం బొసంగె
నైఋతిభాగంబున న్బదేన్కుచ్చెళ్ల
పొల మది రెంటచింతల యనంగ

గీ. నలరు పురియుత్తరమునఁ దా నరయ జోగి
రాజుగారి పొలంబు పూర్వదిశ.యొడ్డె
వారిపొలము దక్షిణము పాలేరు పడమ
రమర గూడూరు పొలిమేర హద్దు లివియు.

మల్కిభరాము పొగడ్తపద్యములు :—

ఉ. రాసుతుఁ డైనమల్కియిభరామునికీర్తియు వెండికొండయున్
ద్రాసునఁ బెట్టి తూన్ప రజతాచల మెత్తున రాకయుండినన్
భాసురలీల నిల్పె నల బ్రహ్మ సదాశివు జాహ్నవీపతిన్
వాసుకికంకణున్ ఋషభవాహనుఁ జంద్రకళావతంసునిన్.

చ. పొలుపుగ నంతరాళమునఁ బూచినపూవును బువ్వులోనఁ బెం
పలరినచెట్టు చెట్టుచిగురాకునఁ బండినపండు పంటిపై
కొలదలిపిందె పిందెగలకొమ్మయు నీకు దశావిభూతి ని
శ్చలసుఖ మాయువున్ మతి యొసంగును మల్కిభరామ
భూవరా! (?)

ఈక్రింది పద్యమున రుద్రకవి నెవరో ప్రశంసించిరి.

మ. హరి కాస్కందపురీజనార్దనువరం బందేఁ మహాసత్కవీ
శ్వరు లౌరాయలవారిసన్నిధిని హర్షంబందేఁ బట్టంబు గ
ట్టిరి యాందోళికలుఁ జవోగ్రతరఘోటీ లగ్రహారంబు లం
దఁడు చూడఁ బహుమాన మందేఁ గవిరుద్రాఖ్యుండు తా ము
[ఖ్యుఁడై.

"—దనుజమర్దన కందుకూరిజనార్దనా" అను మకుటము గల శృంగారపద్యాష్టకము (1భాగమున ముద్రితము) రుద్రకవికృతి యని వినికి. "బలవదరీదరీకుహరభాస్వదరీయదరీదరీ హరీ" యను మకుటము గల శతక మొకటి కూడ రుద్రకవికృతియే యని వినికి. అది సమగ్రముగా లభింప లేదు. మచ్చునకు మూఁడు పద్యములు మాత్రము :—

చ. కలశపయోధిమీఁదఁ దరఁగల్ మటి హారనిద్రమోయ వేయుభం
గులతలపాన్పు పాము బుసకొట్టఁగ నేగతి నిద్ర చెందెదో
యలసతఁ దండ్రి చీమచిటుకన్నను నిద్దుర రాదు మాకు నో-బల.

చ. కలుషసరిత్తరీ పుషితగంధకరీ మహిభృత్కరీ భవా
చలభిదురీ దయారసవిశాలఝురీ నిగమార్థమాధురీ
ఖలగజకేసరీ విభవకంపితమేరుగిరీ లతాకరీ—బలవదరీ

చ. అలపగవానితమ్ముఁడు భయాతురుఁడై చనుదెంచినంతనే
బళిబళి వచ్చి తీవనుచుఁ బట్టము గట్టవె లంక కప్పుడే
కొలిచిన నిన్నె కొల్వవలెఁ గోరిక లిచ్చిన నీవ యీవలెఁ—బల

పంచరత్నము లనుపేర జనార్దనస్తోత్ర మొకటి రుద్రకవి కృతి యున్నది. ఒక్కపద్యము.

పంచ. అనాథనాథ నాగతల్ప యజ్ఞకల్ప మానిరం
జనా జనార్తినాశనా దిశాపరీవృఢార్దశా
సనా సనాతనా యనాదిసత్య కందుకూరిశ్రీ
జనార్దనా జనార్దనా నసాహసారిమర్దనా!

సుగ్రీవవిజయ మను యక్షగానమును నిరంకుశోపాఖ్యాన మను రసవత్ప్రబంధమును రుద్రకవికృతులు లోకమున వ్యాపించియున్నవి. ‹‹ మావంశమున రుద్రకవి నామధారులు పలువురున్నారు. కృష్ణ రాయలనాఁటివాఁడు ప్రథమ రుద్రకవి. ఇబ్రహీంనాఁటివాఁడు ద్వితీయ రుద్రకవి. వారికిఁ దర్వాతఁ గూడఁ గవిత నేర్చినరుద్రకవులున్నా"రని యిప్పటివారు రుద్రకవివంశ్యులు చెప్పుచున్నారు. శ్రీకృష్ణరాయలు క్రీ. 1530-న స్వర్గస్థుఁడయ్యెను. ఇబ్రహీంపాదుషా క్రీ. 1558 రుద్ర కవి కిచ్చిన గ్రామము నేఁటికి ననుభూయమానముగా నున్నది. కాన యిబ్రహీంకాలమున రుద్రకవి యుండుట సునిశ్చితము. నిరంకుశో పాఖ్యాన కర్త యీతఁడు కాఁదగును. వేశ్యావర్ణనమున నాగ్రంథ మందు సీసపాద మొకటి యిట్లున్నది ‹‹ చేరి కన్నడభూమి చెఱపట్టు పాశ్చాత్యనృపతికైన నొకింత కృప తలిర్చు."—ఇట్లుండుటఁబట్టి యీ గ్రంథము విద్యానగరవినాశానంతరము రచింపఁబడినది కాఁదగు ననఁ దగును. ఈతఁడే బాలుఁడుగాఁ గృష్ణరాయలనాఁటఁగూడ నున్నాఁ డేమో! లేక యీతని తాత వేఱొకఁడే యానాఁట నున్నాఁడో! కృష్ణరాయల నాఁట రుద్రకవి యుండెననుట కాధారముగా మీఁద నుదాహరింపఁబడిన యాభాణకములకుఁ బద్యములకుఁ బరమ ప్రామాణ్య మంగీకరింపరాదు. ఆ పద్యములు కొన్ని యిటీవలివా రావంశమువారే యైతిహ్యములనుబట్టి రచించియుందురు.

రుద్రకవివంశ్యు లిటీవలివారు రచించినపద్యము లివి కొన్ని :—

క. ఈసారికి వైశాఖపు
మాసానకు లక్ష్మి తొలఁగి మతిచెడి భ్రష్టై
వీసానకుఁ గొఱగాకయు
ఖాసారామన్న వల్లకాడుం జేరున్.

సీ. భాసిల్లునిభరాముపట్టభద్రుం డిచ్చె
భూదానశాసనపుణ్యలేఖ
వసియించు దిక్కుల వరకీర్తి యగునని
రసికశేఖరుఁడని రమణతోడ
కరమొప్పు కాశికాపురముతో సరియగు
స్కాందపట్టణసీమ గడిఁదిఁ జెలఁగు
సరణి బైరై నట్టెజరుగుమల్లిపొలానఁ
దుదఁ బదేఁకుచ్చెళ్లు దొరయ నొసఁగె
బహుకాలమును బుత్త్రపౌత్త్రాభివృద్ధిగా
ననుభవించు మటంచు నానతిచ్చె
నిట్లు మేమిఁక భూమిఁ బుయించుకం తైనను
నాశ చెందినవారు కాశిలోన

గీ. విప్రగోవధ చేసిన విధి విధించు
పాపమునఁ జెంది మకాకును బంగిఁ జంపి
మేటి యగునాసల నొసంగి మొసఁగినట్లు [?]
కందుకురిరుద్రఘనులకుఁ గరుణ నొసఁగె.

సీ. శ్రీలలరఁగ రెంటచింతలఖండ్రిక
కేవలప్రభుఁడు మల్కిభరాముఁ
డలరుద్రకవికి నత్యంత మహాప్రేమచే
నీనా మొసంగిన నివల మఱియు
తానీషపాచ్ఛావు తనరార నడపించె
వెనుక తావుక్షానుఁ డనువు మీఱ
దయచేసెఁ బిమ్మటఁ దగఁ బొల్ఫఖానుఁడు
నతనికిఁ బిదప నింపలరఁగాను
సాతులాఖానుఁడు సాహెబు మన్నించెఁ
దగనొప్పె నైదుముస్తాఖనుండు
గరిమతో నసవర్తిఖానుఁగు కృప నిచ్చె
కడుసురాజిద్దవుల్ గారు నిడిరి
త్రావరుసర్ ప్రభు వీవల దయచేసి
నందుకు సాక్షి యీనానుభవంబు
దీనికిఁ గొర్లశీతిద్వయంబై యొప్పు
శ్రీజనార్దనవరశ్రీఁ జెలంగు
కవిరుద్రఘను నలఖండ్రిక ఫలభోక్త
లీరేడు పూరుషు లీవలయిరి
రుద్రాఖ్య, కవితయు, రూఢి తత్కులమందుఁ
దత్కులీనుల మేము దానికడను
క్షీరనదీతటక్షేత్రమందుఁ దపంబు
గావించుభనదీయకవులమయ్య

గీ. భూరిసుకవీంద్ర మందారమేరుధీర
చారుగుణశీల సత్క్రియాసత్యలోల
పల్లెచెంచలరాయ! సత్ప్రభువిధేయ!

రుద్రకవి విషయ మప్పకవీయమున నిట్లు కలదు:

చ. కొలఁదిగ మున్ను చెప్పెఁ జలిగొండనృసింహుఁడు వెల్లయంచు నీ
వల నగసాలిరుద్ర పనువాఁడును మొల్క లటంచుఁ గూరిచెన్
దెలియక కొందఱిట్లు వికృతిన్ బదమధ్యమునన్ లకారరే
ఫలతలపై యకారమును బాపుదు రార్యులు నవ్వునట్లుగన్.

ఇందుకు వినుకొండలో గుంటుపల్లి భాస్కరయగారి సమ్ముఖమందుఁ గందుకూరి రుద్రయగారు చెప్పినపద్యము—

చ. వెలగకు వెల్లయంచు సరవిం జలిగొండనృసింహుఁ డాడఁగా,
మొలకకు మొల్కయంచుఁ గవిముఖ్యుఁడు రుద్రయ పల్క దోసమా?
భళి భళి మంచిమాటయె ప్రబంధము నా జలరాశి యందులో
పల నెఱసు ల్గ్రహింతురె యపారము లౌమణు లెల్ల నుండఁగన్.

మొల్క యనుప్రయోగము గలపద్య మిది—

ఉ. ఎన్నఁడు నేరిచెన్ బెళుకు లీచెలికన్నులు, కారుమబ్బు ల
న్నన్న! కురుల్, పిఱుందు పటువై పటువైఖరిఁ గైకొనెంగదే,
మొన్నగదమ్మ పిన్నమొలమొల్కలు నేఁడివె ముద్దులాడి లేఁ
జన్నులు మిన్నలై పయఁటసందున దాఁగురుమూఁత లాడెడున్.

అల్లసాని పెద్దన

హరుఁ డధికుండు వింటికిఁ బురాంతకుకంటెఁ గిరీటి మేటి శం
కరపురుహూతనందనులకంటెను రాముఁడు నేర్పు నిందుశే
ఖరకపికేతుభార్గవులకంటెఁ గుమారుఁడు మీఱు నంబికా
వర నర జామదగ్న్య శిఖివాహుల కెక్కుడు రాఘవుం డిలన్.

రెండోపాదాన నిత్యసమాసము, మూఁడోపాదాన అఖండము.

కంకంటి పాపరాజు

గీ. ఒంటిమిట్టను గోపురం బున్నయట్టి
సిద్ధసానికి సంకల్పసిద్ధి రస్తు
చెలఁగి నామీఁదఁ బద్యంబు చెప్పినట్టి
పాపరాజుకు సంగమప్రాప్తి రస్తు.

తెనాలి రామలింగ కవి

క. ఒడ్డారపునాకొడుకులు
దొడ్డదొరల్ కవుల కీయ దొరకొనుచోఁ దా
మడ్డాలె వచ్చుచుందురు
ముడ్డా చూచెదవు భట్టుమూర్తనగారూ!

అళియరామరాయలకు వాయురోగము రాఁగా అంతఃపుర స్త్రీలతోఁ జెప్పినది:

క. ఓయమ్మలాల మందులు
వే యేల మకారకొమ్ము విషకవిగాని
వా యెత్తకుండఁ జేసిన
వా యెత్తదు రామరాయవసుధేశునకున్.

మకారకొమ్ము విషకవి = మూర్తికవి, వాయి = వాయురోగము.

బెణక కవి

ఉ. శ్రీనరసింహదేవునివిశేషకృపన్ రచియింప నేర్తు నో
మానవనాథులార! నను మక్కువ సేయుచు నాదరింపుఁడీ
మానితవెన్ని నామకులమాన్యుఁడ భీమయమంత్రిపుత్రుఁడన్
మానిభశంకరాంబసుతుమారుఁడఁ బెణ్కపకాఖ్యసత్కవిన్.

గీ. రాగగరిమ లెఱిఁగి రహిమీఱఁ బదములు
పాడ నేర్తు ద్విపదపద్యఫణితి
తెలిసి చదువ నేర్తు ధీమంతు లవునన
జేర్మి భీమయాఖ్య బెణకకవిని.

ఈతఁడు శా - శక 1621 ప్రమాదిసంవత్సరము నాఁటివాఁడు - తాడిపర్తి తాలూకా సుకుమంచిపల్లె బొందలదిన్నె గ్రామముల పొలమేరలసందున రాతిబండ పైఁ బయి పద్యము లీ కవి చెక్కించుకొన్నాఁడు.

క్షేత్రయకవి

క. తఘుఁదామె పత్తు రఘులు
క్రమ మెఱిఁగినదాతకడకు రమ్మన్నారా
కమలంబు లున్నకొలనికి
భ్రమరంబుల నచ్చు తేంద్రరఘునాథనృపా!

"ఇతి మువ్వగోపాలభక్తేన క్షేత్రకవినా ఉక్తత్వాచ్చ" ఆంధ్రకౌముది.

కూచిమంచి తిమ్మకవి

మ. కవివిద్వద్ధరణీసుధాశనవరుల్ కార్యార్థులై తన్ను డా
సి వడిఁ జేతులు దోసిలించుకొని యాశీర్వాదముల్ సేయ నె
క్కుడవ దర్పంబున నిట్టటుల్ గదలకే కొఱ్ఱ్ మింగినట్లుండువా
రవనిఁ దుర్నృపు లేమి యోఁగలరొ భర్గా! పార్వతీవల్లభా!

వక్కలంక వీరభద్రకవి

సీ. అతఁడు రాజకిరీటుఁ డఖిలరాజకిరీట
ఘటితపదాబ్జసంగతులు మీరు
అతఁడు వారణదూరుఁ డఖిలవారణరాజ
గణసమాకులపురాంగణులు మీరు
అతఁ డాదిభిక్షుఁడు తతభిక్షుకానీక
యాచితార్థప్రదాయకులు మీరు
అతఁడు సర్వజ్ఞుఁ డంచితనైకసర్వజ్ఞ
పూజనీయసమస్తబుధులు మీరు

గీ. భళిర మీతోటిసాటి కేసాటిమేటి
సర్వలోకేశ్వరుం (డనఁ జనెడుశివుఁడు)
వత్సవాయజగత్పతీశ్వరతనూజ!
ఘనసుగుణసాంద్ర! జగపతిక్ష్మాతలేంద్ర!

సీ. అంబుజం బిల్లుగా హర్షించుపువుఁబోణి
ధరజగజ్జరరనిర్భరవటుహారి
హారశేషచ్ఛాయ సాకారరోరశ్రేణి ?
ధరశార్ఙ్గధరుబొడ్డుదనరుకొడుకు
భూరిసింహము గుఱ్ఱముగ రూఢిఁ గలచేడె
దక్షమఘుక్షయాద్ధత్యబలుఁడు
రథగజతురగభద్రజయాయురక్షతా

... ...

గీ. సంతతోత్సవశాలివై జగతి శేవ
నలరు మిల వక్కలంకవీరయను బ్రోవు
వత్సవయరాయ గజపతీశ్వరతనూజ
రాయజగపతిరాజ! గోత్రాబిడౌజ!

దిట్టకవి తిప్పన

గీ. దిట్టకవిప్రసిద్ధి గలతిప్పన సత్కవిసార్వభౌముఁ డౌ
నెట్టనినం గవిత్వమున నెవ్వరు వానికి నీడు గామిఁ దాఁ
గట్టినగోచిదక్క నొకకానియు డాఁపక యర్థికోటికిన్
బెట్టుట బాపురే బిరుదు వెట్టిన వారిక చెల్లు నుర్వరన్.

పుష్పగిరి తిమ్మకవి

ఈయన ములికినాటి బ్రాహ్మణుఁడు. నెల్లూరిమండలమందలి మోదెగుంటలో నున్నవాఁడు. ఈయనకృతులుగా సమీరకుమారవిజయము, కొన్ని శతకములు నుపలబ్ధములు. కంకంటిపాపరాజు నుత్తరరామాయణ మీయన రచియించినదే యని లోకప్రతీతి. సమీరకుమారవిజయమునకు నుత్తరరామాయణమునకు శైలీభేదము గోచరించుటచే నా ప్రతీతి విశ్వాస్యము కానేరదని కొందఱవాదము. గ్రంథద్వయమందలి పద్యైక్యము వారు పాటింపరు. తిమ్మకవి నివాసగ్రామముచేరువ నుపలబ్ధమయిన యొక ప్రాఁత వ్రాఁతపుస్తకమున గ్రంథాంతగద్యమున, పాపరాజప్రమోదసంపాదనార్థము, తిమ్మకవి రచియించినట్లున్నది. తిమ్మకవి సాహాయ్యముచే నానాఁడు మఱియుఁ గొందఱు కవులలో గణన గాంచిరి. ద్విపదభాగవతకర్త తేకుమళ్ల రంగశాయికవి యిట్టివాఁడు.

మ. కమనీయం బగుసీదుకావ్యరస మాకర్ణించి నానాబుధుల్
సముఁడౌ నీతడు పూర్వసత్కవులకున్ సాబాసు గే యంచు స్తో
త్రము గావింతురు శంభుజూటతటినీరంగత్తరంగార్భటిన్
మమతాహంకృతిదూర! పుష్పగిరితిమ్మా! సత్కవిగ్రామణీ!

అ డి ద ము సూ ర క వి

చ. ఇరువదిమూఁడుపూరుషము లిప్పటి కయ్యెఁ గవిత్వవృత్తిచే
నరపతు లెల్ల మెచ్చఁ బదునాల్గుతరంబులు మించుపిమ్మటన్
వెరవగు జీవనస్థితి లభించుట తొమ్మిది యయ్యెఁ బూరుషాం
తరములు నిక్కళింగవసుధాధవు చెంగట నాశ్రయించుటల్.

పూసపాటి పెద్దవిజయరామమహారాజుగారు బాదుల్లాఖాను తోడి యుద్ధమునుండి తిరిగివచ్చుచుండఁగాఁ ద్రోవలోఁ జూచి సూరకవి చెప్పినపద్య మిది యొకటి!

సీ. గరిడీలలోపల గంతు వేయుట కేమి
    యీఁటె పట్టి యరిపై దాఁటవలెను
సొగసుగ మొలకత్తి బిగియఁ జెక్కుట కేమి
    వెఱవక వైరుల నఱకవలెను
మాటిమాటికిఁ జెడ్డమాట లాడుట కేమి
    యదలించి రిపులఁ జెండాడవలెను
ఒొమ్మన నెత్తురుగందమ్ము పూయుట కేమి
    గాయంపునెత్తురుల్ గ్రమ్మవలెను

గీ. కాని లేకున్న సత్కీర్తికాంత గలదె
పూసపాటికులాంభోధిపూర్ణసోమ!
సమరజయభీమ! గజపతిసార్వభౌమ!
విమలసద్గుణరామ! శ్రీవిజయరామ!

సూరకవి తన శిష్యులఁగూర్చి చెప్పినదఁట:—

గీ. పారమందిరి యక్కినపల్లివారు
దుక్కిచేతను దీర దెందువుల కెల్ల
దూసి కృష్ణుండు చదువంటె దుఃఖపడును
ధీరుఁడై నిల్చె మురసాక సూరసుకవి.

చింతకాయ లిచ్చినవానిమీఁదిపద్యము—

గీ. బంట్లు నోడలు పట్టువు పలుకుల్తైతె
చేరి వేఁడిన నీఁడాయెఁ జింతకాయ
కొండశంబాములో రాచకొడుకుకన్న
శంబమున మేలు రేగాని సన్నిగాఁడు.

బాచన్న మీఁది పద్యము—

క. బాచా బూఁచులలోపల
బాచన్నే పెద్దబూచి పల్లుఁ దానుఁ
బూచంటె రాత్రి వెఱతురు
బాచన్నను జూచి పట్టపగలే వెఱతుర్.

శృంగవరపుఁగోట జమీనుదారు రాజభూపాలరాజుగారు విజయనగరపు పూసపాటివారితోఁ బోరాడఁబూనఁగాఁ జెప్పిన పద్యము—

గీ. విజయరామమహారాజవీరుఁ డేలు
పట్ట ములికించె రాజభూపాలరాజు
కడను మాటల కేమి యీకాలమునను
బుఱ్ఱె నవ్వేను బులిశోఁక గొఱ్ఱె కఱచె.

పర్లాకిమిడిరాజుగారిమీఁదఁ జెప్పినపద్యములు—

క. గోవిందద్వావశివలె
నే వచ్చితి రాకరాక నీనగరికి నో
పావనగుణ నారాయణ
దేవుమహారాజ సాహితీనవభోజా.

క. నీ విచ్చుబత్తె కర్ణాక
భూవల్లభుఁ డిచ్చు త్యాగమున కెన వచ్చుఁ
బావనగుణ నారాయణ
దేవుమహారాజ సాహితీనవభోజా.

క. వారిధికిని వారిధియే
మేరునగంబునకు సాటి మేరునగంబే
నారాయణదేవుకు సరి
నారాయణదేవు గాక నరపతు లెదురా.

పాలకొండను గూర్చి చెప్పినది—

శా. రాజా జారుఁడు మంత్రి నిర్దయుఁడు నీరాష్ట్రంబులోఁ బెద్దలా
కోజుల్ కొండలు జీవహింసకును సంకోచింప రెవ్వారికిన్
దాజీ మీయరు పాలకొండపురిలో దాక్షిణ్యశూన్యత్వ మీ
ఫాజీపట్టణ మేల వచ్చితిని నాపాపంబు సర్వేశ్వరా.

మ. నరసింగుండును వెంకుపాత్రుఁడును గృష్ణాపాత్రుఁడున్ నాయుఁడున్
శరభాపాత్రుఁడు పాలకొండధరణీసామ్రాజ్యధౌరేయులై
ధర వర్ధిల్లెడురామభద్రనృపునాస్థానంబునం బంచముల్
చిరకాలంబుగ వీరివెంటఁ దిరుగన్ జీచీ మనం బొప్పునే.

బత్తుల - అయ్యన్న యనుదాతనుగూర్చి చెప్పినవానిలో—

క. ఇచ్చెడువానికి రణమునఁ
జొచ్చెడువానికిని గాక సురుచిరకీర్తుల్
వచ్చునె పందకు లోభికిఁ
బచ్చనివిల్కాఁడ వయ్య బత్తులయయ్యా!

గీ. చేఁదుఁ బట్టువేళఁ జెలఁగి యేడ్చును బిడ్డ
యంత కంత సుఖము నదియె యిచ్చు
నర్థి యనుగువేళ నది కష్ట మనిపించు
ననఘచరిత బత్తులయ్యనార్య.

పాలకొండ ప్రాంతమునుగూర్చి —

శా. క్షేమాకీర్ణవికీర్ణధామములు నక్షీణేక్షురంభాటవీ
స్తోమంబుల్ బహుశాలిధాన్యతతు లెచ్చోటన్ నదీమాతృక
గ్రామంబుల్ బహుళాగ్రహారము లనేకంబుల్ ధరం జూడఁగాఁ
క్షామం బన్నది లేదు శ్రీరగిరిదేశంబందు నెందేనియున్.

కొట్రబాలకవియు సూరకవియు సమకాలమువారు. వీరిద్వార వాగ్ధాటి కోడి పర్వతా లనుపేరు గలకవి యొకఁ డూడనిఁబాడెను.

గీ. నరునినొగలమీఁద హరి యున్నచందాన
సూరకవివరేణ్యుజోగఁ గూడ
కొట్రబాలకవియకుంరవాగ్ధాటికిఁ
బర్వతాలుగాఁడు పాతిపోయె.

ఒకప్పుడు సూరకవి బోయదొంగలబారినుండి తప్పించుకొని చెప్పినది—

మ. హనుమంతుం డెదురన్ దివాకరసుతుం డాచెంత సౌమిత్రియున్
దను సేవింపఁగ జానకీవిభుఁడు వాత్సల్యంబుతో నిల్చి యిం
పున నన్నెప్పుడు గాచుచుండఁగను నీబోయాధముల్ కిన్కచే
ననుఁ జంపంగలవారె రావుకులజన్మా! రంగరాయోత్తమా!

గంటము చేసి యిచ్చినకమసాలిమీఁదఁ జెప్పినది.

క. ముల్లోకంబుల నాలుక
పల్లి పరశురాముకీర్తి ప్రబలి వెలుంగున్
మల్లీసుమవల్లిన్ జా
బిల్లిన్ మఱి పాలవెల్లి భీష్మునితల్లిన్.

మన్నెదొరలమీఁది పద్యములు—

క. అర్బుదములు న్యర్బుదములు
బర్బరదేశాధిపతులు పడిగాపులు నీ
దర్బారునఁ బడియుందురు
దోర్బలసంపన్న మన్నెదొరమొరకన్నా.

క. ధీరాగ్రణి శివరామ
క్ష్మారమణుం డేలు చెముగు శంభరపురమా
పోరామారొంపిల్లా
పారాదామంగరాజ పాళెముపట్టా!

సమస్య

ఉ. సారతరప్రబంధము లసంఖ్యముగా నొనరించునట్టియా
సూరకవీంద్రునిం జనిగి చూత మటంచును మాటిమాటికిన్
ఈరసమెత్తి దుష్కృతుల నిచ్చినవారల నోరు మొత్తుఁడీ
మీరును మీరు మీరు మఱి మీరును మీరును మీర లందఱున్.

తన్నాదరించిన పొన్నుపాటి వేంకటమంత్రి స్వర్గస్థుఁడు కాఁగాఁ జెప్పినది.

మ. కరుణాసాగరుఁ బొన్నుపాటికుల వేంకట్రామదాసున్ వసుం
ధరయం దుంచక స్వర్గలోకమునకుం దర్లించినా వేమి? త
త్పురిఁ గల్పాదులు లేవె యాచకులకున్? భూయాచకశ్రేణి కె
వ్వరు దిక్కీమిది మొండిజగ్గడవు కావా? వెఱ్ఱినై పల్కితిన్

కొట్ర బాల (భాస్కర) కవి

ఈయననుగూర్చి యొకానొకభట్టుకవి చెప్పినది.

శా. భట్రాజుల్ సిరసించి పద్యములు చెప్పంబూనువో మేటి యా
చట్రాతింబలె నున్న వానికిని నిచ్చల్ తెల్వి పుట్టించు నే
కుట్రల్ నేరనిసత్యసంధుఁ డని లోకుల్ మెచ్చ వర్తించు నీ
కొట్రాబాలకవీందుశేఖరుఁడు మాకుం బూజ్యుఁ డెల్లప్పుడున్.

[ఆబట్టుకవి అడిదము సూరకవినిగూర్చి చెప్పినపద్యములు]

క. అంతా కవులము గామా
అంతింతో పద్యసమితి నల్లఁగ లేమా
దంతివి నీతో సమమా
కాంతాసుమబాణ! సూరకవి నెఱజాణా!

క. రవి మెఱుఁగును భువితత్త్వము
భువిలోపల జనుల నెల్ల బోషించు సదా
శివుఁ డెఱుఁగు నాట్యతత్త్వము
కవితాతత్త్వంబు సూరకవియే మెఱుఁగున్.

కృష్టిపాటి - వేంకటసుబ్బకవి

ఈయన కర్నూలు మండలవాసి. ఇప్పటికి డెబ్బదియేండ్లకుఁ బూర్వమున్న వాఁడు. మహానందిక్షేత్రమున జగద్గురుశ్రీ (పుష్పగిరి) శంకరభారతీస్వామి సన్నిధిని బ్రాహ్మణసమారాధనము జరుగుచుండు వేళఁ గుంభవర్షము గురియ నారంభింపగాఁ గవిత్వసహాయముచే నావర్షబాధఁ దొలఁగించి శ్రీవారిచే గొప్ప సన్మానముఁ బడసినాఁడట! అప్పటి పద్యము లివి:—

ఉ. గోండ్రలు పెట్టి మేఘుఁ డతికోపమునన్ గురియంగఁ జొచ్చె మా
తండ్రి! మరుత్తనూజ! నను దబ్బఱకాఁడని యెంచకుండ నీ
వేండ్రము నీవె మాన్పవలె వేయువిధంబులఁ గాకయున్న మీ
తండ్రికినైనఁ జెప్పి జలదప్రతిబంధము మాన్పు మారుతీ!

శా. విద్యుత్పింగళమంగళేక్షణకృపావిఖ్యాత శ్రీకృష్టిపా
ద్విద్వద్వేంకటసుబ్బసూరికవితోద్వృత్తత్వ మాలించి నీ
విద్యుద్గర్జవభర్జనాదు లడరన్ వేమారు వర్షింపకే
విద్యాశంకరభారతీవిజయముల్ విక్రాంతి వాటిల్లఁగాన్!

సత్యమునుగూర్చి యీయనకును ఉయ్యాలవాడ నారసింహా రెడ్డిగారి యాస్థానపండితుఁ డగునోబళాచార్యులకును జరిగినసంభాషణ పద్యము లివి—

ఉ. సత్యము లేదుగా! పవననందనసాన్యకటాక్షవీక్షణా
సత్యవరప్రభావవిభవానుభవాద్భుతభూమిభృద్ధనుః
కైశ్యఘుమంఘుమంఘుమితగాంగఝరీవిలురత్తరంగసా
దృశ్యకవిత్వతత్త్వముఖరీకృతవేంకటసుబ్బసూరికిన్

శా. కోకో! సత్య మవశ్య మీశ్వరజటాకోటీరటద్ద్యోధునీ
ప్రాకాశోర్మిసకాశపేశలసుశబ్దప్రక్రియోపక్రమా
నేకగ్రంథనిబంధనార్జితసమున్నిద్రప్రతాపప్రథా
స్తోకశ్రీకర కృష్టిపాటికులసింధుస్వచ్ఛచంద్రోదయా!

అల్లమరాజు - సుబ్రహ్మణ్యకవి

ఈయన యిప్పటికి ముప్పదేండ్లకు ముందున్న గొప్పకవి. బహుగ్రంథకర్త. పీఠికాపురాధీశ్వరుఁ డగురావువేంకటమహీపతి గంగాధరరామారాయప్రభునిచే సమ్మానితుఁడు. ప్రభునామమును బొందించి యాశువుగా నీకవి చెప్పినపద్యము.

క. శ్రీధర శౌరీ వైకుం
ఠాధర శ్రీరావు వేంకటమహీధరగం
గాధర రామారాయ
ఖ్యాధరునిం బ్రోవు మెపుడుం గరుణాదృష్టిన్.

కాట్రావులపల్లె యుప్పునీటి నూతులం గూర్చి చెప్పిన పద్యము.

క. దేవాసుర లబ్ధిం దరువ
నావిర్భూత మయి హాలహల మపుడు మహా
దేవునకున్ భీతిలి కా
ట్రావులపలినూతులందు డాఁగెను జుండీ.

వైదికుని కవిత్వము నాక్షేపించువారిఁగూర్చి చెప్పినది:—

ఉ. చందనశాఖకన్న విరసం బగుబూరుగు మేలటన్నరీ
విం దగినట్లు వైదికకవిత్వసుధారసధారి లెల్లఁ జె
ల్వొందఁగ భూతలంబున నియోగికవిత్వముతోడ సాటిరా
దందురు బెట్టిదం బగు నటందురు కొందఱు మూఢమానవుల్

బుక్కపట్నం తిరుమల తాతాచార్యులు

తెల్గు విశ్వగుణాదర్శకర్త యాతఁడు రోఁతగా బూతుఁబద్దెము
లను జెప్పుచుండువాఁడఁట! మతొకమల్లి — శాస్త్రిలను నస్య మడిగి
యాయన లేదనఁగాఁ గోపించి యీ క్రింది పద్యము చెప్పెను.

క. శాస్త్రులట యీనీచుఁడు
పాస్త్రాత్తులమగఁడు వీనిపరువేమో కా
కాస్తంత నస్య మడిగిన
నాస్తే యని పలుక వీనినాలుకవీఁకా.

ఇట్టి చెట్టతికమునకు నేవగించి వేఱొకకవి నూతి చెప్పిన పద్యము—

గీ. అహహా తిరుమలవంశంబు నడవిఁ గలిపి
బుక్కపట్టణ మంతయు బూది చేసి
కొంటెకూఁతలు నేరుచుకొంటి వౌర
కుటిలతిరుమలతాతన్న ! కొంటెదున్న.

తాతాచార్యుఁడు వైద్యముచేయునఁట! రోగము కుదుర్చుకొన్న వాఁడై యచ్చన్న యనునొకఁడు తా నిచ్చెదనన్నయీవి యీయక పోఁగా నీ పద్యము నీ యాచార్యుఁడు చెప్పెను :—

క. పచ్చడము దుప్పటాయెను
విచ్చలవిడి తులసిపత్రి విడియం బాయెన్
అచ్చల నగుబా టాయెను
అచ్చన్నా ! నీదుకీర్తి యట్టిట్టాయెన్.

తురగా - వెంకమరాజుగారు.

ముదిసి ముప్పునఁబడినప్పు డీపద్యము చెప్పుకొన్నాఁడఁట! ఈయన స్వర్గస్థుఁడయి యిప్పటికి నిర్వది యేండ్లు కావచ్చినది.

ఉ. దార యడంగెఁ బిమ్మట నుదాగుఁడు రెండవపట్టి తీఱె దృ
క్సారము దూరమయ్యె నధికం బగుదేహపటుత్వ మాఱె నా
హారము వండిపెట్టుటకు నాఁడుదియుం గఱవయ్యె నేఁటికిన్
దారుణకష్ట ఘుంచితిగదా నతలోకవిపన్నివారకా !

మాడభూషి - వేంకటాచార్యుఁడు

ఈయన యిప్పటికి ముప్పదియేండ్లకు ముందు వైకుంఠవాసి యయ్యెను. 'విద్వా నభినవపండితరాయ'లని యీాయన బిరుదనామము. ఈయన తర్కవ్యాకరణములందు గొప్ప పండితుఁడు. సంస్కృతాంధ్రములందు గొప్పకవి. శతావధానాష్టావధాన చాతుర్యమం దీయన జగజ్జెట్టి. ఏకసంధాగ్రాహి. పనప్పాకం అనంతాచార్యులుగా రీయన ప్రాణమిత్రము. అనంతాచార్యులుగారిదగ్గఱ కొకప్పు డవలిప్తుఁ డగు నొక యరవదేశపు విద్వాంసుఁడు వచ్చి స్వరచితము లయినశ్లోకములను జదువుచు నర్థసారస్యము వివరించుచుఁ బ్రశంసించుకొనుచు నుండఁగా వేంకటాచార్యులుగారు వినుచునుండిరి. పదిశ్లోకము లయినవి. ఆత్మోత్కృష్ట్యప్రశంసాపరాయణుఁడుగా నున్నయాపండితునితో "నయ్యా! యీ శ్లోకములు పిన్ననాఁడు మాానాయనగారు నాకుఁ జెప్పిరి. ప్రాచీన కవికృతములయిన యీాశ్లోకముల ననంతాచార్యులుగా రెఱుఁగరుగదా యని యాత్మీయములుగాఁ జదువ నారంభించితిరా?" యని యడ్డు పలికిరఁట. కుపితుఁడై వెడనవ్వు నవ్వి యా యరవదేశపుఁ బండితుఁడు వేంకటాచార్యులుగారి నెఱుఁగక "యేదీ నీకు వచ్చునేని చదువుము. రచించినవాఁడను నేనే యిక్కడ నుండఁగా నాతోనే యిట్లు పలికెద వేమయ్యా! ఎవ్వరవు నీవు?" అని తుటారించెనఁట! 'ఇదిగో చదువుచున్నా'నని వేంకటాచార్యులుగా రన్నింటిని నేకసంధాగ్రహణమున నప్పగించిరి. వెల్లబోయి యా పండితుఁడు వేఁడుకొనెనఁట! 'మీా మాహాత్మ్యము నెఱుఁగనైతిని మన్నింపుఁ'డని. ఈ విషయ మనంతాచార్యులుగారివలననే నేను విన్నాఁడను. వేంకటాచార్యులుగారు రచియించినరామావధూటి తారావళినుండి కొన్ని పద్యములు—

సీ. శ్రీరాధికాకుచాశ్లేషజసంతోష
వివశుఁ డౌ శ్రీకృష్ణవిభున కెరఁగి
సకలవిద్యావాప్తిసాధనభూత యౌ
శారదాంబకు నమస్కారము లిడి
యైహికానందప్రవాహపూరక మైన
శృంగారరస మాత్మ నిరవుకొలిపి
మదనసామ్రాజ్యసింహాసనారూఢులై
పురణించురసికశేఖరుల నెంచి

గీ. వివిధరతితంత్రపాండిత్యభవమహాను
భవములై పదార్థములుగ నేర్పఱిచి సీస
పద్యనక్షత్రమాలిక భావవిదుల
మనము లలరంగఁ గూర్తు రామావధూటి.

సీ. చక్కనికెమ్మోవి సరసంపుఁబలుకులు
బారైనకురులు పొల్పారుబొమలు
సొగసైనచూపులు సోగకన్నులు తళ్కు
దేరుచెక్కులు కాంతు లూరుకొసలు
తీరైనచుబుకంబు దిద్దినశ్రీచూర్ణ
రేఖయు మృదువైనలేఁతనగవు
కుదురైనరదనముల్ గుమ్మబుగ్గలు నంద
మగునాస నాసికామండనములు

గీ. కలిగి చెలువొందునీమోముఁ దలఁచి వలచి
తాల్మి చెడి బెట్టుకై కొంతధైర్య మూని
గుట్టు చెడకుండఁ గాలంబు నెట్టుచుంటి
మరునిరతనాలపేటి రామావధూటి.

సీ. కనుమూసినంతలోఁ గలకల నవ్వుచు
వచ్చి కౌఁగిటఁ జేర్చి ముచ్చటాడి
మోము మోమునఁ జేర్చి ముద్దుల నూరార్చి
సారెసారెకు మోవి చప్పరించి
నన్నిట్టు లెడబాయ నాయమా మీకని
యతినిష్ఠురము లాడునంతలోన
మేల్కని నలుదెసల్ మిణుకుచుఁ జూచి క
న్నీరు మున్నీరుగా నెగడఁ బ్రతిది
గీ. నంబు రాత్రులు నిటులుండె నా యవస్థ;
యిట్లు కలలోన నన్నలయించకుంటె
వారిజాతాక్షి నాతోడ వచ్చి యిటనె
మమతతో నుండరాదె రామావధూటి.

సీ. నీమోము నీగోము నీమోవి నీతావి
నీసారు నీతీరు నీకుఁ దగును
నీచనుల్ నీకను ల్నీకౌను నీమేను
నీతొడ ల్నీనడల్ నీకుఁ దగును
నీగుట్టు నీబెట్టు నీకురుల్ నీమరుల్
నీచెల్మి నీతాల్మి నీకుఁ దగును
నీతళుకు నీబెళుకు నీనీటు నీగోటు
నీహొయల్ నీలయల్ నీకుఁ దగును
గీ. నీకుఁ దగినట్టిపురుషుఁడ నేన నాకుఁ
దగినసుందరి వీవ కాఁ దలఁచి చాల
వలచి యన్యోన్య మతనుని గొలిచి మిగుల
మంచితో నుంటిమిగదె రామావధూటి.

సీ. ఒకనాఁటికలలోన సకియ నీకాలిపా
 జేబులో జందెంబు చిక్కినట్లు
ఒకనాఁటికలలోన సకియ నీచేతిపో
 చీలోన నాకురుల్ చిక్కినట్లు
ఒకనాఁటికలలోన సకియ కౌఁగిటఁ జేర్చు
 తఱిఁ గంటె గడ్డానఁ దాఁకినట్లు
ఒకనాఁటికలలోన సకియ మెల్లన నాదు
 గూబలో కొక్కొరో కూసినట్టు

గీ. లిన్నివిధముల నచ్చట నున్ననాఁటి
వన్నె లన్నియుఁ గలలోన వచ్చి యిచట
గాసి గూర్చుచున్నవి నిన్నుఁ బాసి యెట్లు
మఱులు నిల్పఁగనేర్తు రామావధూటి.

సీ. నమ్మినవాని నన్యాయంబు సేయుట
 కాశిలో గోహత్యగాదె కలికి
వలచి వచ్చినవాని వంచనల్ సేయుట
 నరహత్యగాదె పున్నాగవేణి
చెలిమి కోరినవానిఁ జేపట్టి విడుచుట
 బ్రహ్మహత్యయెకాదె పంకజాక్షి
ఆడి తప్పినదోష మన్నిదోషములలో
 మొదటిదోషము సుమీ మోహనాంగి

గీ. నిన్ను నమ్మితి వలచితి నీవు నన్నుఁ
బ్రేమఁ జేపట్టితివి యిఁక విడువ ననుచు
బాసఁ జేసితి విప్పు డీపగిదిఁ గూర్మి
మఱచిపోవంగఁ దగునె రామావధూటి.

సీ. చంద్రఖండంబుపైఁ జంద్రఖండము రేక
నుదుటఁ గుంకుమవంకఁ బదిలపఱిచి
కొండలపై మంచు నిండియుండినరీతిఁ
జనులపై మైపైఁకఁ జక్కఁపఱిచి
కలువరేకులఁ దుమ్మెదలు వ్రాలి యున్నట్లు
కనుదోయి నంజనంబును ఘటించి
బంగారుప్రతిమలఁ బటికనార్చినరీతి
లలి జిల్గుమల్లుసెల్లా ధరించి
గీ. యంగజప్రభు విజయకాహళులపగిదిఁ
గాళ్ల నందెలు పాంజెబుల్ ఘల్లురనుచు
మ్రోయ మెల్లన వచ్చి నామ్రోల నిలుచు
శివి మఱవంగఁదరమె రామావధూటి.

సీ. ఒకనాఁడు మేడపై నొంటిగా కిటికిటీ
లెల్ల బిగించి శయించువేళఁ
ఝల్లగా నే వచ్చి మెల్లమెల్లనె ముద్దు
లిడఁబోవఁగాఁ ద్రుళ్ళిపడి బిరాన
లేచి చెంగట నన్నుఁ జూచి సెబాసు రా
రండి యటంచు నురంబుపైకి
తిగిచి నాచిబుకంబుఁ దివురుచు నవ్వుచు
మధురవాక్యముల నర మరులుకొల్పి
గీ. సరసులైనట్టి నీవంటిజాణ లిట్లు
చెలులమానంబులను బయల్ సేయఁదగునె
యంచు మంచిగ బోధించినట్టినేర్పు
మదికి మఱవంగఁ దరమె రామావధూటి.

సీ. చిననాఁటినుండి విజృంభించి సఖులతోఁ
బొందు లొనర్చితిఁ గుందరదన
యీలాటిమోహంబు లీలాఁటివిరహంబు
లేనాఁ డెఱుంగనే యిగురుఁబోఁడి
నీవంటిచెలియతో నేస్త మబ్బె నటంచుఁ
జాలఁ బొంగితిఁగదే జలజగంధి
యిప్పు డిల్లడఁబాసి యేఁగుట నాపూర్వ
పుణ్యంబు గాఁబోలుఁ బూవుఁబోఁడి

గీ. యింతపాపంబు జగతిలో నెచటనైనఁ
గలదె నాపాప మిటు పండెఁగాక యైనఁ
దరుణి నీమది కరుణమాత్రంబు తప్పి
పోవకున్నను జాలు రామావధూటి.

సీ. 'బోఁటి నేఁ డూరికిఁ బోవలె' ననుచు నే
నొక్కింత పలుకంగ నుస్సురనుచు
'నెపుడుఁ బ్రయాణాలె యేమి సేతు' నటంచుఁ
గనుఁగొలఁకుల నీరు గ్రమ్మఁ గొంత
సేపున "కెపుడు విచ్చేయుదు రొకో' య
చ్చటనె యచ్చటల ముచ్చటల మరగి
యుందురో" యన భయం బొంది నేనెన్నటి
కిని నట్టివాఁడఁగా నని పలుకఁగ

గీ. నోట్టునుండి తప్పక హుటాహుటిగ రండి
యనుచుఁ గౌఁగిటఁ జేర్చి బాష్పంబు లొలుక
రేపు పోవచ్చు ననుచుఁ బ్రార్థించునట్టి
మంచి మఱవంగఁ దరమె రామావధూటి.

సీ. ధరలోన జన్మ మెత్తంగ నేమి ఫలంబు
సరసవిద్యల నెల్లఁ జదువవలయుఁ
జదివిన నేమాయె సారస్య మెఱిఁగిన
చెలియతో స్నేహంబు సేయవలయుఁ
జేసిన నేమాయెఁ జిడిముడి లేక వి
చ్చలవిడి ముచ్చట్ల మెలఁగవలయు
మెలఁగిన నేమాయె నెడబాయ కెల్లప్పు
డేకీభవించి వర్తింపవలయు
గీ. నటుల వర్తింప నేమాయె నవ్విధమునఁ
జెడని ప్రేమలతోఁ దను ల్విడువవలయు
నహహ యివి యెల్లఁ బూర్వపుణ్యమునఁ గాక
మనుజులకు వీలుపడునె రామావధూటి.

సీ. మేడలోఁ జన్నీళ్లు మెండుగాఁ జల్లించి
తడియొత్తి చిఱిచాఁప లిడి సుమ్మృదుల
తల్పంబుఁ బఱిచి చెంతల మిన్నలగుషర్బ
తులును సోడావాటరులును గల్గు
సీసాలు చక్కెరల్ జీడిపప్పులును బా
దముపప్పులును మంచిద్రాక్షపండ్లు
కజ్జాయములు ముంతఖర్జూరములు గల
పళ్లెముల్ ప్రేమతో భద్రపఱిచి
గీ. భోజన మొనర్చి నేను రాఁ బొలుపు మీఱ
శయ్యపైఁ జేర్చి యుచితోపచారములను
వేసఁగిపగళ్ల సుఖయింపఁ జేసినట్టి
మంచి మఱవంగఁ దరమె రామావధూటి.

సీ. కమలాక్షి నీమోముఁ గనుఁగొన్న నాకన్ను
లేమియుఁ గనుఁగొన నేవగించు
బింబోష్ఠి నీదుమోవిని గ్రోలునాజిహ్వ
యేమియుఁ గ్రోలంగ నేవగించుఁ
గలవాణి నీదు వల్కులు విన్న నావీను
లేమియును వినంగ నేవగించుఁ
గనకాంగి నీతోడఁ గలసిననాదుమే
నేమియు స్పృశియింప నేవగించు

గీ. సరసిరుహగంధి నీమేనిపరిమళంబుఁ
గొన్న నానాస యెదియు మూర్కొనఁగఁబోదు
అహహా! పంచేంద్రియములు నీయందె నాటి
మఱల వీఁక నేమి సేతు రామావధూటి.

సీ. సౌధంబుపై నీళ్లు చల్లించి చిమ్మించి
చాపలు పఱపించి చారురత్న
కంబళంబులు వేసి ఘనహంసతూలికా
తల్పంబుఁ బఱపించి తమక మలర
నందుపై నను జేర్చి యగరుగంధముఁ బూసి
చలువపన్నీరులు చల్లి మల్లె
పూవండలును జాజిపూదండ లురమున
వేసి చల్లనిగాలి వీచుచుండ

గీ. రమణ నీరీతి వేసవిరాత్రులందు
రాగ మెచ్చంగ నిష్టోపభోగములను
నన్ను సుఖయింపఁ జేసిననాఁటికూర్మి
మదికి మఱవంగ వశమె రామావధూటి.

సీ. ఉదయమే లేచి నీ వదలలే కై దాఱు
గడియలవఱ కుండి కదలి మేడ
డిగి వచ్చుచో వాకిటికిముందు గుబగుబ
నీ వేఁగి యీవల నావలఁ గని
సైయన నే వేగఁ జని బసలోఁ గల
పనులెల్లఁ దీర్చి సాపాటు చేసి
గంధంబుఁ బూసి వేడ్కల మించి కెలఁకుల
నమ్మలక్కలు వెఱఁగంది చూడ

గీ. నీటుగా వచ్చుచోఁ జూచి నేఁడు దృష్టి
తాఁకు నని ప్రొద్దు గ్రుంకినతత్క్షణంబు
జీడిగింజల దృష్టి తీసినవిధంబు
మఱచిపోవంగఁ దరమె రామావధూటి.

సీ. ఊరు నేఁడే బైలుదేరుట నిశ్చయం
బైనచో నెదురు మాటాడలేక
మోము వెల్వెలఁబోవ ముచ్చటాడుచునుండి
ధ్యానంబు వేఱుగాఁ దల్లడిలుచు
నామాట లీమాట లడుగుచు నుచితోప
చారముల్ సేయుచు గౌరవమున
భోజనానంతరంబునను దమ్ములము గు
డాన్వితంబుగ నిచ్చి యవలఁ జేయి

గీ. చేతిలో నుంచి యూరికి క్షేమముగను
బోయి శీఘ్రంబు రమ్మని పొలుపు మీఱ
నన్నుఁ బంపిన యానాఁటినైపుణంబు
మఱచిపోవంగఁ దరమె రామావధూటి.

సీ. కడుపులోఁ గమ్మనికాంతు లూరుచునుండు
నిను జ్ఞాపకము సేయఁ గనకగాత్రి
కనుల కేమో తళుక్కను నట్లుగాఁ దోఁచు
నిన్నెన్న సౌదామనీలతాంగి
నిలువెల్ల నేమేమొ పులకించు నీతీరు
స్మరియించ శీతాంశురుచిరసుముఖి
సారెకు నేమేమొ నో రూరుచుండు నీ
మాటలఁ దలఁప బింబాధరోష్ఠ
గీ. యోచనగ నుండు మది కేమి తోఁచకుండు
దిగులుగా నుండు మరుమాయ దెలియకుండు
దైవ మిఁక ముందెటులు సేయఁ దలఁచినాఁడొ
మనకుఁ దెలియంగరాదు రామావధూటి.

సీ. ధరలో ననేకసుందరు లుందు రైన వా
రలయందు నెందు నీవలెనె మంచి
గుణము విశ్వాసంబు కునుగు సత్యము తప్ప
కుండుట యుక్త మయుక్త మెఱిఁగి
తిరుగుట వినయవిధేయత లభిమాన
మాదరంబు దయామయాంతరంగ
అందంబు చందంబు నళుకును బెళుకును
సమయంబునను దెంపు సౌష్ఠవంబు
గీ. దగినసరసనిఁ జేపట్టి తప్పు లొప్పు
లెఱిఁగి విసువక ప్రేమచే నేలికొనుట
తెలివి తేట లుపాయముల్ లలితవాక్య
మాధురియు నిన్ని గలవె రామావధూటి.

సీ. నీయాత్మ నాయాత్మ నిజముగా నొకటంచు
నామనంబునఁ జాల నమ్మియుంటి
నాతోడఁ జేసిననమ్మిక లెప్పుడు
మఱచిపో వని రూఢి పఱచియుంటి
నెవరెన్ని చెప్పిన నిఁక నన్ను విడనాడ
వంచు నామది నిశ్చయించుకొంటి
మనశరీరము లున్నమట్టుకు మనలోనఁ
బొర కల్గదని తలపోసియుంటి

గీ. వనితరో యిప్పు డిటు కాలవశముచేత
మనల కెడబాపు కల్గె నీమది విరక్తిఁ
బొరయ లోఁగడ సంగతుల్ మఱచిపోవ
మంచిమార్గము కాదు రామావధూటి!

సీ. ఘన మైనమోహంబుఁ గలవాఁడ నౌటచే
లలన నే నీకింత తెలుపవలసెఁ
బట్టుకై యభిమానపడువాఁడ నౌటచేఁ
దెఱవ నీకింత బోధింపవలసెఁ
ప్రౌఢానుభవ మానపడువాఁడ నౌటచే
నింతి ని న్నింత ప్రార్థింపవలసెఁ
జెలిమిపై లక్ష్యంబు గలవాఁడ నౌటచే
వనిత నీకింతగా వ్రాయవలసెఁ

గీ. గాక తమతమ యక్కఱల్ గడపుకొనెడు
వార లందఱతో పాటివాఁడ నైన
నింత యేటికి? నీకు నొక్కింతమైన
మనమునను దయ లేదు రామావధూటి.

సీ. నీమోము నే నొక్కనిముసంబు గనుఁగొన
శశి యేటి కనిపించుఁ జంద్రవదన!
నీమోవి నే నొక్కనిముస మానిన దొండ
పండేటి కనిపించుఁ బల్లవోష్ఠి
నీకను లే నొక్కనిమిషంబు గనినఁ బ
ద్మమ్మేటి కనిపించుఁ దరళనయన
నీబొమల్ నే నొక్కనిమిషంబు గనుఁగొన్న
విల్లేటి కనిపించు విలసితభ్రు
గీ. నీదుచెక్కులు నే నొక్కనిమిష మైనఁ
గనిన నద్దంబు లేమిటె కనుచుఁ దోఁచు
నిట్టి నినుఁ బాసి యున్ననా కిపుడు జన్మ
మే వృథా యని తోఁచు రామావధూటి.

సీ. శ్రీమించునెమ్మోము తామరవిరి తళ్కుఁ
గన్నులు విరిసినకైరవములు
కుదురైనరదనముల్ కుందకుట్మలములు
తీరైననాసిక తిలసుమంబు
తరళాధరోష్ఠంబు దాసానిపుష్పంబు
పొలుపైనపొక్కిలి పొన్నపువ్వు
ఆదోఁక లగుజంఘ లగఁటిపూమొగ్గలు
చక్కనిమెయి శిరీషప్రసూన
గీ. మహహా మును మంచిమంచిపూ లరసి తెచ్చి
పొదవి నెమ్మేనుఁ జేసెఁ గాఁబోలు బ్రహ్మ
దాస నిలఁ గల యెల్లసుందరులలోన
మాకు స్పృహణీయ వైతి రామావధూటి.

సీ. నారంగములు బృహన్నారంగములు గల్గి
విలసిల్లునుద్యానవీథులందుఁ
గాదంబములు పద్మకాదంబములు గల్గి
తనరారుకాసారతటములందుఁ
బర్యంకములు మహోపర్యంకములు గల్గి
వినుతి కెక్కినసౌధవీథులందు
మణిపుత్రికలు నభోమణిపుత్రికలు గల్గి
సౌరు మీఱినచంద్రశాలలందు

గీ. మనము మనముల మోహ ముమ్మరముగాఁగ
మరునిఁ బూజించి మించి యేడ్తెఱను రతుల
నతులగతులను దేలి సమ్మతుల మీఱి
రివి నుంటిమి గదవె రామావధూటి.

శిష్టు - కృష్ణమూర్తి కవి

శంఖవర్ణనము

సీ. చిగురువిల్తునియప్ప చేఁబూనునడిదంపు
రకపుఁ బసిండి పరం జనంగఁ
గొనసాగి దెస లల్లి కొనఁ బ్రాకు నతనికీ
ర్తిప్రతాపములచేరిక యనంగఁ
జెలియలి కనువేడ్కఁ జెంత కరుగుదెంచి
నిలుచున్న చిన్ని జాబిలి యనంగ
నాబిడ గీల్గంట నమరింపఁ గూర్చిన
కొమరారుబంగరుకుప్పె యనఁగఁ

గీ. బరఁగు నిండలి దక్షిణావర్తశంఖ
మౌర దా మెరకులకలశాబ్ధిసోమ
విభవనిర్జితసుత్రామ విమలనామ
సద్గుణస్తోమ వేంకటసార్వభౌమ.

చ. తరువున బర్హి యంతరపథంబున నీగనయంబు నీరజా
కరమునఁ గ్రౌంచముఁ బొదపి కంబభిదశ్రుతిసూర్యఘోటముఁ
సరిమపథంబులక్రమత సక్రమతఁ దఱిఁ బల్క శుద్ధసా
హోరి యిపు డాలపించు నన నొప్పెను గానసీమ నయ్యెడఁ.

చాటువులు :—

శ్లో॥ శ్రీత్యా దామరవేంకటేంద్ర భవతా నిత్యార్చిత స్సంతతం
కృత్యాకృత్యవివేచకో త్రిపదవీవృత్యాధికవ్యక్తిభాఁ
సత్యాధీశముఖామరార్చితపదః సత్యానుసృత్యాదరో
దైత్యారాతి రయం తవాననకళా మత్యాద్యసాక్షాదభూత్.

ఆర్యా: కాంచనపిశంగవసనః
కవితారుణవర్ణ పీరసంవసనః
తరుణతరమందహాసనః
త్వా మవతా ద్వేంకటేంద్ర సవిలసనః.

ఆర్యా: లక్ష్మీస్తనభరకుంకుమ, లాంఛతవక్షస్స్థలాంచితః కృష్ణః
దామరకుమారవేంకట, ధరణీనేతార మవతు సుకుమారం.

కుండిననాయకతనయా
కుచయుగకాశ్మీరముద్రితోరస్కః
కురుతా త్కువలయనీలః
కోపి పుమా న్వేంకటేంద్ర తవ కుతుకం.

శా. ఛిద్రాన్వేషణతత్పరో నను రమాసూను స్సపంచాశుగీ
ముద్రాముద్రితదోర్యుగప్రవిలసత్కాంతారబాణాసనః
స్సద్రాగద్య నిరీక్ష్య తే మమ తనుం సంతర్దయన్నిర్దయం
నిద్రా నైతి నిశా న యాతి తరుణీ నాయాతి కాయాతనా.

శా. యాతా కాచనదూతికా మదుదితం వ్యాఖ్యాతుమేతర్హి సా
నాయాతా బత పంచబాణవృతనాకోలాహలో ద్యోతతే
ఏకాకీ న్యవసం వసంతసమయే హైవా దహం నిష్కుటే
నిద్రా నైతి నిశా న యాతి తరుణీ నాయాతి కాయాతనా.

జవః స్థిరత్వం రేఖా చ భ్రమణం దృష్టి రశ్రమః
అస్వేదః పటువాగ్రూపం పాత్రప్రాణా ఇమే దశ.

శిష్టు - సర్వశాస్త్రి

దామరవేంకట భూపాలుని యాజ్ఞాప్రకారము శిష్టు - సర్వశాస్త్రి చెప్పిన చాటువులు

దక్షిణావర్తశంఖము

క. కలిమిచెలి బొడ్డుబిడ్డకుఁ
బొలుపుగఁ బాల్వోయ నిడినపొంబాలడ నా
నలరారు నిందుఁ దగుని
వ్వాలమురి వేంకటనృపాల వరగుణశీలా.

చ. తరుణశశాంకశేఖరుఁడు దామరవేంకటభూమిపాలుఁ డా
దరమునఁ జల్వపూజనల దానముల న్ముదమంది మిత్రుఁడౌ
సిరి నిడువాని కాన యిడఁ జెచ్చెర నాతఁడు పంప వచ్చి సు
స్థిర మగుశంఖసేవకైగ ధీఁ దలపోయుఁడు దివ్యశంఖముల్.

స్తంభవర్ణనము

సీ. సంతతంబును సుప్రసాదత మించు ప్రా
సాదలక్ష్మి వహించుజడ యనంగ
రత్నసంపదఁ జూడ రహి మరంగున నిల్చు
వరుణుఁ డెక్కినదంతికర మనంగ

గాఢ్యరథుఁడు రమారమణుఁడు నిల్పినఁ
గన్పట్టుతనదగుగద యనంగ
నిచటి చాగము విని యే నెంత యని కంది
కొల్వ వచ్చిన దేవకుజ మనంగ

గీ. భావుక భవత్సభాంతరభాసమాన
రాజరత్నమయ స్తంభ రాజ మొప్పుఁ
బోషితబుధాళి తోషితభూజనాళి
కృతినళినహేళి వేంకటక్షితిపమౌళి.

ఉ. గాలికిఁ దూలు కేతనము ఖడ్గముగా బలవైరిమేడతో
నోలి నెదుర్ప నీదగు సమున్నతసౌధము కప్పుడాలొగిఁ
గేల నమర్చి మిన్నలమి కేరుచు నెత్తిన బాహుశాఖ నా
నీలవుఁగంబ మొప్పు నవనీనుత వేంకటనాయకాగ్రణీ.

చ. అవవరతంబు నీకుఁ బురుషార్థచతుష్టయిఁ గూర్తు నంచు సూ
చన మొనరించు నాల్గయిన శౌరిభుజార్గళమో యనంగఁ బై
నునిచిన దిమ్మెకైల్దగ సమున్నతతావకసౌధమం దొగిఁ
దవరును నాల్గుగంబములు దామరవేంకటనాయకాగ్రణీ.

చ. మిలమిల లీనునీపసిడిమేడప్రకాశము పేరిప్రత్తుతో
వలబలవైరిసౌధరుచి యన్దహింతం జతఁగూర్చి వియ్యపుం
జెలిమి వసంతముం జిలుకఁ జేర్చిననీలవుఁగ్రోవి నాఁగ రా
జిలు నల రాలకంబమనఁ జెన్నగు దామరవేంకటాగ్రణీ.

పీఠికావర్ణనము

సీ. కలధౌతరేఖికావలయితపీఠస
    మీరణప్రేరణతీరకలిత
ఫేనసరసిలోన మానుగఁ బొడమిన
    యలరుప్రవేణికాప్రావృతతదు
పరిపీఠికాశోణపంకజమ్మున మించు
    కనకపీఠికనత్కర్ణిక నొగి
నివసించుసిరితోడ నెనరూనుమనసునఁ
    గలయు నల్లన నల గరుడవాహుఁ

గీ. డితఁడె సుమ్ము త్వదీయసంతతసుఖాభి
రూపసౌధాంతరమ్మున గూఢి నిన్నుఁ
బ్రోవ వచ్చె సమంచితాభ్యుదయశాలి
వినుతగుణపాళి వేంకటావనిపమౌళి.

సీ. చుట్టుగట్టినవెండికట్టునీలపుఁబీట
    క్షీరాబ్ధివేష్టితక్షితివలయము
తదుపరినిహితసుత్రామమణీగణ
    ఖచిత మహాపీఠము గగనతలము
దానిపై నెరజాయ లీనురాంకవకుథా
    స్తరణంబు విస్ఫురత్తరణిబింబ
మందలి తులసీదలారుణకుసుమాళి
    మరకతమాణిక్యమయనలినము

గీ. గాఁ దదీయాంతరమ్మున గమల నెనసి
యున్న దేవుం డితం డిదె నిన్నుఁ బ్రోవ
వచ్చియున్నాఁడు నీరతి మెచ్చినాఁడు
వినుతగుణసాంద్ర దామరవేంకటేంద్ర.

సీ. కలధౌతరేఖికావలయితేంద్రోపల
పీఠము నిర్ఝరీవృతనగేంద్ర
మప్పీఠపై నొప్పు గప్పురామని మించు
పేరియకొండకు వెలయుశిరము
దానిపై నెఱరంగు లీనురాంకవకుధ
ధాతురాగస్ఫురద్ధరణితలము
ఆమీఁద మరకతకోమలదీప్తుల
నలరారు తుళసీదళాళి కవని

గీ. యది నిరంతరకుసుమస్రగగ్ర మగుట
నిత్యమాధవసంబంధనియతి నొదవె
నిదియు నీమహిమోన్నతి గదర సుగుణ
వార దామరతిమ్మభూవరకుమార.

సీ. అనుదినం బరుణోదయమున గజేంద్రమో
క్షణపరనం బీవు సలుపునపుడు
సిరిమగఁ డేరీతిఁ గరిఁ బ్రోచెనని మదిఁ
దలఁపగ నవ్వేడ్కఁ దెలుపఁ గ్రింది
కరిపీఠ కరియుఁ బైఁ గననగు కొండవ
యది కుంభముగ నందుఁ బొదలుతులసి
కారుణకుసుమంబు లంబులోడనలగ్న
శైవలకహ్లారసమితి గాఁగ

గీ. నవ్యకుథకాంతి యాస్ఫాలనక్రియాత్మ
కరనఖద్యుతి గాఁగ నీ వరయు మనుచు
నెదుట నిలుచున్నవైకుంఠుఁ డితఁడె యన్ను
వినుతగుణధుర్య వేంకటావనిపవర్య.

సీ. తనమోము నిగనిగ ల్దవిలి యిట్టటు సరి
గాలి నీడ్వఁగ స్వీయకళలు దొరిగె
నాలుగుతెన్నులై నడుమ మిక్కిలి కంరి
యున్నరూపప్రాంతయు క్తవీర
కుముదబంధుఁడు శోణకుథసమాస్తృతపదు
పరివీరభుజగారిపదములఁ బడి
ద్విజరాజ వీవును ద్విజరాజ నేనును
సరివాని శరణార్తి నరయఁ గీర్తి

గీ. యనుచు వేఁడుచు నున్నటు లరసి నగవు
నెరయ సాక్షాత్కరించెను నియతి నీకు
నీ వొనర్చినయారాధనావిధిఁ గని
వినుతగుణపాళి వేంకటావనిపమౌళి.

సి. పౌలస్త్యు నురమున భంజించి చుట్టురా
మ్రోయురాయంచలమూక నొప్పు
పుష్పకమున భూమిపుత్రికతో నెక్కి
నలుప్రక్కలందును గొలుచు కొమ్మ
మొకముల ముఖకాంతిచకచక ల్వ్యాపింప
నరుదెంచురాఘవుఁ డనఁగ రజత
వేష్టితాంధఃపీరవిలసదింద్రోపల
పీఠియం దరుణప్రవేణికాంచ

గీ. దప్రమేయచ్ఛవిచ్ఛట లలమి పర్వఁ
గూరుచున్న సిరిపతి చెన్నారు నార
శశ్వదార్జితపుణ్య విశ్వజనగణ్య
నీతినైపుణ్య వేంకటనృపవరేణ్య.

ఉ. ప్రీతుఁడ నైతి నీ తెలివి వేంకటనాయక కాశి కేఁగునీ
తాతకు దర్శనం బొసఁగి ధన్యునిఁ జేసితి నిప్డు వచ్చి నీ
కేతు నటంచుఁ బీరయుగనీలనగేంద్రముతోడ నాజగ
న్నేతయె యేతదాకృతిగ నిల్చె ప్రసాద మొసంగఁ జెంగటః

శా. తారాంకాభ్రసరిత్పరీవృత మదః పీఠం స్వయూర్ధ్వస్థితం
పీఠశ్శోణకుథాబ్జభావరిగతం సత్యం తత స్తత్పరే
దివ్యే దామ్న్యరుణప్రసూనతులసీపత్రప్రభా శ్రీహరి
ప్రత్యక్షౌ భవతః కి మత్రభవతః శ్రీవేంకటేంద్రప్రభో.

తారావృతాధరసమున్నతపీఠికాగ్రే
స్వారుణ్యవత్కుథసమా స్తృతపీరతార్క్ష్యే
ఆరా దుపేత్య విదధాతి ముదం సదారో
నారాయణ స్తవ స దామరవేంకటేంద్ర.

శా. ఊర్ధ్వస్థాచ్యుతపాదసారసలసన్మాధ్వీద్యుషన్నిమ్నగా
పీతా దూర్ధ్వగతా ద్విహాయ సుపథా త్రాప్యాధరం పీఠకం
స్వస్థానాశ్రయ తత్పరాకన ఖలం తత్రైవ నానాదిశో
ధావంతీ న పునః పపాత ధరణీ శ్రీవేంకటేంద్రప్రభో.

చాటువులు:

సిరి నెరిమించునెమ్మి పురిఁ జెన్నుగ నౌదలఁ దాల్చి మేల్మిబం
గరుమొలనూలిగంట గలుగల్లన మ్రోయఁగ మోముఁదామరం
జిరునగ వొప్పఁ దల్లికడఁ జిందులు ద్రొక్కుచు నాడునల్లవే
ల్పు రహి నొసంగు నీకుఁ గలుము ల్దయ దామరవేంకటాధిపా.

క. కృష్ణుఁడు పదకమలనయ
జిష్ణుఁడు నరకాదిదైత్యజిత్వరకేలీ
ధృష్ణుఁడు భక్తశ్రీవ
ర్ధిష్ణుఁడు వేంకటనరేంద్రుఁ దిరముగఁ బ్రోచున్.

కంకతికావర్ణనము

చ. హిమకరకీర్తి వేంకటమహీరమణా కలధౌతదంతప
త్రములు ప్రదీప్త్యహంకృతిఁ బరస్పరము న్గలహించి చెట్టచె
య్యమరఁగఁ బట్టి నీసముఖమం దొగి నత్తగ వెల్లఁ దీర్పఁగా
సమయనిరీక్షణక్రమము సల్పుచు నిల్చె నచంచలాకృతిన్.

చ. అనుపమరాజతద్యుతిసమంచితమై భవదీయసన్నిధిన్
దనరును దంతకంకతము తావకకీర్తులకుం దరంబుగా
క నొగిలి పుత్రి గంగ దలఁ గ్రక్కునఁ దాలిచి స్రుక్కి కొల్వ ప
చ్చినయజహత్స్వపాదహిమశృంగియ నాఁదగు వేంకటాధిపా.

ఉ. అర్ణవమేఖలావసనమై తగునీదుయశంబుఁ గాంచి దు
ర్వర్ణత నంటి వెండి మదవారణసద్ద్విజకంకతాప్తి స
ద్వర్ణము నంటి నిన్నుఁ గొలువంగ భవత్కరపాళినై త్వద
భ్యర్ణము చెందె వేంకటధరాధిప సూరిజనోదయత్కృపా.

గీ. సారగురుబుధ మిత్రమందారమహిమఁ
దనరునీమేడఁ గని దివం బనుచు నుచిత
గతి రజతకంకతాకృతిఁ గవియు శశియుఁ
జొంకముగఁ గూడి నిలిచిరి వేంకటేంద్ర.

ఉ. దామరవేంకటక్షితిప తావకహర్మ్యము తావరీవెసూ
దామర పట్టి విట్టినుడి తప్పగునేని భవత్ప్రకాశమం
దేమర కెప్పుడు న్నిలుచునే రజతచ్ఛదిపక్షవృత్తిలీ
లామహనీయకంకతమరాళకులాగ్రణి యిట్టు లొద్దికన్.

ఉ. దామరవేంకటేంద్ర సతతంబును నీమహనీయసద్గుణ
స్తోమము లెక్క వెట్టుటకుఁ జొప్పడు చొప్పగ నాత్మ నెంచువా
గ్రామకరంబు నాకలితరావ్యశిరోఘనకంకతంబు ల
క్ష్మీమహితస్థితిం దగుఁ బ్రకీర్ణతదీయరథాళి వ్రేళ్లగన్.

సీ. దేవకి కలవసుదేవునకును మనో
రంజనముగ మధురం జనించి
యమునఁ దరించి న్యాయముగ యశోదకుఁ
బట్టియై సతులఁ జేపట్టి ప్రోచి
గోపసుతులతోడ గోపాలన మొనర్చి
సుర లుల్లసిలఁగ నసురులఁ ద్రుంచి
ధర మెత్తి ప్రజజనోద్ధరణం బొనర్చియు
వెడగైన కాళియు వెడల నడఁచి

గీ. తరణిజప్రవాహంబు నిర్దోషతరముఁ జేసి
ప్రబలు శ్రీకృష్ణుఁ డెప్పుడు ప్రబలఁ జేయు
నీమహైశ్వర్య మంతయు నేమ మమర
కృతినళినహేళి వేంకటక్షితిపమౌళి.

పారిజాతవర్ణనము

ఉ. నే నిలఁ బారిజాతమని నిక్కముగాఁగఁ బ్రసిద్ధిఁ గాంచితిం
దానును బారిజాత మఁట దైవతసూనము తప్పిదంచు జృ
మ్భానన యాయతాత్యరుణవృంతము పేరిటిదీర్ఘకోపముం
బూనెను శ్రీకుమారపదపూర్వక వేంకటభూమినాయకా.

శోణవృంతము పారిజాతకసూన మొప్పగు వేంకట
క్షోణినాయక యుత్తమాములఁ గొల్వ నేయ మరుంగురన్
రాణ నొద్దిక మీఱ నిల్చిననల్పచెల్వ సముల్లస
చ్ఛోణిమాయతచిత్రకాంకనశోభమానముఖంబు నాన్.

సీ. మహిఁ గలకొలఁకుల విహరింప సరసిజా
సనవాహనావతంస మొకనాఁడు
చనుదెంచి గతిగర్వమున మించు నిందలి
రాయంచగమిఁ గని రాణమాట
వాసిగ సిరినడవడువున నెందును
లేమి తెల్లము గర్వమేమి మనకు
నన విని సిరి యెందుఁ గన నగు నని భువి
వెదకుచు నీయింట వెలసియున్న

గీ. సిరిని వెరవున మైమాటిచెంత నిలిచి
కాంచునంచల సహచంచుకముఖము లనఁ
దనరు నీపారిజాతము ధైర్యనయువి
వేకని స్తంద్ర దామరవేంకటేంద్ర.

శ్రీపాస్య...వరదాస్యకృతిప్రసిద్ధ్యై
భూపారిజాత కుసుమోపధి రాజ ఏషః
వృంతచ్ఛలారుణమణీమయవేత్రధారీ
ప్రాంతస్థితః సపది వేంకటభూపమౌళే.

భాభాంతి పారిజాతప్రసవాః కురువిందదండసంకలితాః
హీరమయా స్తాటంకా ఇవ లక్ష్మ్యా వేంకటావనీరమణ.
భూపారిజాతమధునా సిక్తో య శ్శ్రీపతి స్త్వయా
భూపారిజాత మధునా వేంకటేంద్ర ధునోతి తే.
పాణౌ వేంకటభూపాల పారిజాతం తవాధునా
దానపత్రాంకనారోద్యన్ముద్రికేవ విరాజతే.
సిందూరవేటకాంత
స్సిందూరాకర్షణా త్తరేఖోయ్యం
వృంతయుతపారిజాత
ప్రసవః శ్రీవేంకటేంద్ర పద్మాయాః.
వృంతాంచత్పారిజాతప్రసూనం వేంకటనాయక
సంధ్యాభ్రలేఖాగ్రలసత్కవిభ్రమదవిభ్రమః.

శ్రీచూర్ణకర్ణికా వర్ణనము

చ. ఘన మగుధైర్యలక్ష్మి మును గాసిలఁ జేసితి విప్పు డీవు సే
యునియతహేమదానముల నొక్కటఁ జిక్కితి నంచు మేరు విం
క నను భవత్కటాక్షమునఁ గన్గొని రక్షణ సేయుమంచు వే
డ్కొను నిను బంగరుంగణికడొంకున వేంకటభూమినాయకా.

క. శ్రీవేంకటధరణీవర
తావకకరపద్మలగ్న తరణికరమ యీ
సౌవర్ణకణిక శ్రీచూ
ర్ణావళి తల్లగ్నరసపరాగమ తెలియఁ.

శ్లో. శ్రీచూర్ణద్రవముద్రిత
చంచత్కాంచనశలాలికా కనతీ
స్వవదనమరందమేదుర
పరాగలిప్తారవిందనిలయేవ.

కూర్మపురాణ పుస్తకము

సీ. నల్లనివేగిసబల్లలు ప్రక్కల
జానగు నీలంపుఁ జరులు గాఁగ
నందంద పైపయిఁ జందనబిందువుల్
రహిఁ నిగ్గు లీన్మగరాలు గాఁగ
నంతరాంతరముల నలరుపచ్చనితాళ
పత్రము ల్జాళువాపసిఁడి గాఁగఁ
గట్టినమెరపట్టుదిట్టంపుసూత్రము
శోణరత్నప్రభాస్ఫూర్తి గాఁగ

గీ. రత్నసానువు గూర్మపురాణపుస్త
కచ్ఛలమ్మున నర్థనికాయము లను
బంచి యిడకుండ నిన్వేడ వచ్చెఁ జుమ్ము
వినుతగుణసాంద్ర దామరవేంకటేంద్ర.

శ్లో. సభ్యాస్తే భగవత్కథాజలనిధిం మథ్నంతి సంవిత్సుధాం
యుక్త్యా కూర్మపురాణమందరధరం సంతుష్టచిత్తా బుధాః
శోణాంచద్గుణకర్షణారుణవపుస్సర్వాధిపప్రావృతం
సత్వం దామరవేంకటక్షితిపతే త్వం ప్రేరకః శ్రీపతిః.

ఉద్ధరిణె.

క. వెన్నుని పచ్చని పుట్టపు
వన్నియపూఁతలఁ దనర్చుపాఁపదొర యనన్
జెన్నగుఁ బొన్నుద్ధరణియ
సన్నుతగుణ వేంకటేంద్ర సద్గుణసాంద్రా.

ఉ. పన్నగ నివు భూధరము భారముచే భరియించుచుండ నా
పన్నగరాజు సంతసిలి పచ్చనిపుట్టపువన్నియ ల్మెయిన్
జెన్నగ వెన్ను మోచికొని శీఘ్రగతి న్నినుఁ గానవచ్చె నా
సన్నుతకీర్తి వేంకటరసాపతి హాటకదర్వికోపధిన్.

క. వాసవిరథచోదకతా
భాసురకృష్ణాగ్రహస్తభర్మకళయ నా
నాసిలుఁ బసిఁడిగలంతిక
వాసవసమ వేంకటేంద్ర వరగుణసాంద్రా.

సీ. శ్రీకృష్ణలీలసద్వనజాలయూహాస్త
వాస్తవ్యహాటకవల్లకి యన
విశ్వజనీనతావిశ్రుతమహిమయు
స్మరజిత్కరస్ఫురన్మురళి యనఁగఁ
బద్మప్రబోధనప్రథమానతేజస్క
భాస్కరప్రత్యగ్రభాను వనఁగ
సన్నుతకాశీస్థితాన్నపూర్ణాకరయ
స్థలలసత్తపనీయదర్వి యనఁగఁ

గీ. దగి పసిఁడియుద్ధరిణె మించు దామరాన్వ
యాంబునిధిపూర్ణిమాచంద్ర యాదవేంద్ర
తరుణకరుణాకటాక్షవిస్ఫురణపూర్ణ
విభవవిద్యావినిస్తంద్ర వేంకటేంద్ర.

(చాటుసమస్యలు)

సీ. మేచకరత్నజిల్లోచనరోచులు
తేఁటిదాటులక్రియ దాటిదాటి
ఆఘుగ్నరుచిరలంబాలకరుచులును
తేఁటిదాటులక్రియ దాటిదాటి
లలితవక్షస్స్థలీలాంఛనప్రభలును
తేఁటిదాటులక్రియ దాటిదాటి
విఃసితశాపింఛవిగ్రహద్యుతులును
తేఁటిదాటులక్రియ దాటిదాటి

గీ. రోజుఁ బర్వుపుపర్వనమాజమాన్య
మకుటకోటిని రాజితమహితపాద
యుగళుఁ దగుచిన్నివెన్నుఁ డొసఁగు శుభములు
దామరకుమారవేంకటధరణిపతికి.

సీ. నాళీకనిర్యన్మధూళీఝురీనట
త్సారంగలీలచేఁ జౌకళించి
సామంతజనపాళిసంవర్ధితానూన
సారంగలీలచేఁ జౌకళించి

మధ్యభాగస్ఫురన్మణిరశనారత్న
సారంగలీలచేఁ నాకళించి
సానుమదఘనాథపంజాతమదమత్త
సారంగలీలచేఁ నాకళించి

గీ. పొగడికకు నెక్కుడురులుఁ జూపులును గట్టు
పుట్టము న్నడలుం గల్గి పొలుచు కడలి
పట్టి చూపట్టి మిమ్ముఁ జేపట్టి ప్రోచు
వినుతగుణసాంద్ర దామరవేంకటేంద్ర.

మ. భవదభ్యర్చితభార్గవీరమణశుంభద్రత్నపీఠాధరో
ర్ధ్వవిలగ్నక్షితిపారిజాతతులసీపత్రాళి సేయుం దదా
స్యవిధుప్రాక్స్వసమాగమక్షమమిథోహంపూర్వికాసంసర
ద్భవిభావర్యుపమర్దశంక నలరింప న్వేంకటక్ష్మాపతీ.

శిష్టువారివి ముగిసినవి.

ఉ. ఇందుసమాఖ్య వేంకటమహీరమణా రమణీయమై సదా
నందన మైనసౌధభవనంబున నిన్ ఘనపారిజాత మం
మం దనరన్ బుధుల్ పొగడుచోఁ బెఱనాలుగుకల్పవృక్షముల్
పొందిక విన్కి వచ్చి కొలువుం గనె నాలుగుకల్పవృక్షముల్.

చ. అమలమణీమయాధరధరాతికనత్కమలాకరంబునన్
గమలము నీదుమేడ యిటు గానియెడన్ దిగునే తదంతరా
శమునకు నింద్రనీలజటిలం బగుకంబము పేరి తేఁటి మొ
త్తము లొకఁడై నృపాలమణి దామరవేంకటనాయకాగ్రణీ.

కాకిత వర్ణనము.

ఉ. త్రాణసమస్తసాధుకవి దామరవేంకటనాయకేంద్ర నీ
పాణితలంబునం దగుకృపాణిక కాగిత మట్లు కానిచో
రాణఁ దతంతరాళలిపిరాజిమిషంబునఁ జిన్నదై కరుఁ
నాణెము లైనచాయలు ఘనంబుగ నొప్పనె దప్ప కెప్పుడుఁ.

సీ. శ్రీవేంకటేంద్ర భవతా పునరీక్షణాయ
సత్యవ్రతేన హృదయో నిహితోద్య దృష్టః
దైత్యానుషంగమలినశ్రుతివర్ణవోఢృ
మీనోఽచ్యుత స్సలిపి కాగితకైతవేన.

మంచెళ్ల వాసుదేవకవి.

ఈతఁ డాంధ్రశబ్దచింతామణివృత్తిని గంధవహమును రచించెను.

గీ. వసుధలోపల మంచెళ్లవారి యిల్లు
శారదాదేవి నాటకశాల యండ్రు
వాసుదేవుని కవితావిలాస మచట
మ్రోల బంగారుగజ్జెలమ్రోఁత గాదె.

ఉత్పల విజయనరసింహాచార్యుఁడు

ఉ. వాయువశంబునన్ గృహము వంగెను దాడి పడెం బొలంబులో
మాయది గాని వేఱొకటి మాయది గాదది దేవరంచు నీ
రాయఁడు తాను దెచ్చుకొని రాయిడి వెట్టున దెట్టికృత్యమో
మాయది దేసిరాజువరమంగపతీశ్వరమంత్రిచంద్రమా!

ఉ. కంచనపల్లికృష్ణయకుఁ గల్గినవైష్ణవసిద్ధి స్వాములన్
వంచన చేసి తాను బ్రతివందనవాంఛఁ దలంచుమాత్రమే
పంచనఖప్రబుద్ధనఖపాళికి నక్కలజిత్తు లెంతయా
కాంచనశైలచాప శశిఖండకలాప శివా శివాధవా!

గీ. కాటుదోమల కెల్ల నుచ్చాటనంబు
మహిషములు పాలు పిదుకంగ మంత్రసిద్ధి
సైరభపురంధ్రికిని వీచుచామరంబు
చెలఁగు నిరుదండపచ్చిక సిండమండ!

ఊళ్ల పేళ్లు పురాణకథఁ గూర్చుట

క. తప్పెను మూడిన దనుటకు
నిప్పటికి శిఖండిపార్థు లెదురయి రేప
ల్లెప్పేటేరున గురునకు
మొప్పము పార్శ్వమునకారుమూరగు విలుచన్.

గీ. బంధుకరవది నద్దని పార్థివేంద్ర
జయము నీకూరు పాడుచేజెర్ల యనఁగ
ఎల్లజనములు రవరవం గొల్లు మనఁగఁ
బాపదళరాజు పల్లెత్తి పలుకఁ డయ్యె.

చంద్రశేఖరకవి

హాత్తుగ రామభద్రునికటాక్షము నాయెడఁ బట్టి కావ్యజృం
భత్తరధాటి మీటి ననుఁ బట్టఁగ దుష్కవిశత్రుఁ డోడు భూ
భృత్తులు చంద్రశేఖరకవీంద్ర యనన్ మనినాఁడ వీరరా
హుత్తుఁడ రెండువీథుల మహోద్ధతిఁ జొచ్చి కవిత్వపాటవో
న్మత్తతురంగి నెక్కి హురుమత్తులు చూపుదు రాయరాణువన్.

కుప్పా ఆంజనేయశాస్త్రి

సీ. సచ్ఛాత్రులై బుధుల్ చనుదెంచినారని
నయనముల్ శ్రుతులకు నడపువార్త
శ్రుతు లంత నావార్త నతిమోదసంపూర్తి
భుజశీర్షముల కెట్లొ బోధ సేయు
నిజరూప ముప్పొంగ భుజయుగ్మ మాపైని
జానులదరిఁ జేరి సంప్రతించు
నీరీతిఁ దంతేల నిచ్చి యెవ్వానిదే
హంబు దా సాష్టాంగ మాచరించు

నట్టిసౌందర్యవారిని నట్టిసుగుణ
గణ్యు నచ్యుతరాజవరేణ్యు వర్ణ్యు
వేఱు వర్ణింపఁగలవారు లేరటన్న
నేను వర్ణింతు నని యూండ నెంతవాఁడ'

వారణాసి - సుబ్రహ్మణ్యశాస్త్రి

సీ. సోయగంబున సూనసాయకుం డగు సాటి
పోరబడి తనువు గోల్పోవఁడేని
నానంద మొదవింప నమృతాంశుఁ డగు సాటి
క్షీణింపకుండఁ బ్రవీణుఁడేని
దాక్షిణ్యమునను సీతాకాంతుఁ డగు సాటి
యల సాధ్విఁ గానల కనుపఁడేని
నర్థుల కిడునెడ నంబుదం బగు సాటి
గర్జించి మనములఁ గలఁచఁడేని

యనుచుఁ బొగడొందు మీర్జాహ్వయాంకితుండు
మహితసౌజన్యసౌలభ్యమాన్యతముఁగు
సతతబుధజనసత్క్రియాచరణయుక్తి
ధన్యుఁ డచ్యుతరామరాజన్యవిభుఁడు.

తుర్ల - జోగయ్యకవి

శ్లో. కవిత్వే వాదిత్వే రిపుజనమదోద్రేకహరణే
ధనిత్వే దాతృత్వే బుధపరమనోరంజనవిధౌ
ప్రభుత్వే భోగిత్వే భగవతి చ సద్భక్తివిషయే
నరేంద్ర స్త్వత్తుల్యో నహి జగతి మీర్జాక్షితిపతే.

మెప్పెర్ల - తిరుమలాచార్యుడు

శ్లో. జ్యోతిశ్శాస్త్రచమత్కృతిప్రకటనార్థం యామి రాజ్ఞాంసభాం
నోగచ్ఛామ్యుదరంప్రతి ప్రతికలం కుత్రాపి యం భూపతిం
శ్రీమన్నల్లపరాజవంశతిలకే మత్పోషణార్థం స్థితే
నీలాద్రిక్షితిపే సమస్తవిదుషాం దారిద్ర్యవిధ్వంసిని.

వద్దిపర్తి - మంగయ్యకవి

సీ. సౌమ్యాస్యమున కుద్ది చంద్రుఁడై యందుమా
వృద్ధిక్షయంబుల వెలయుచుండె
సౌందర్యమున కుద్ది కందర్పుఁ డందుమా
యంగవిహీనుఁడై యలరుచుండె
ఘనవదాన్యత కుద్ది కర్ణుఁడై యందుమా
నీచకులంబున నెగడియుండె
వరధైర్యమున కుద్ది స్వర్ణాద్రి యందుమా
మానవాగోచర మగుచు నుండె

విట్టిగుణములు గలుగువా రెట్లు సాటి
యవని నల్లపరాజవంశాబ్ధిజాత
రామరాజబహద్దరురాజమణికి
యుక్తి గాదు నచోతిశయోక్తి గాదు.

వఝ్ఝల - బుచ్చన్న శాస్త్రి

మ. భువనాతీతమనోజ్ఞరూపిణి సభాభూషాయమాణక్రియా
స్తవనీయస్ఫుటవాగ్విలాసిని సుధాధారారసాసారమా
నవహృద్వర్షిణి మామకీనరసనానవ్యాసనాసీన నా
కవితాకామిని నాదరింపవలదా గాఢానురాగంబునన్.

శా. తేజోరాశి దివాకరాన్వయమునన్ దేదీప్యమానుల్ మహా
రాజశ్రీపదమూలబీజహితమీర్జాప్రౌఢనామాంకితుల్
రాజత్కీర్తిధురంధరుల్ గలిగి రార్షగ్రంథసంపాదనా
నైజుల్ నల్లపరాజువా రనం దునన్ రాజన్యరత్నంబులై

చం. నవకవితాసుధారసము నల్లపరాజకులానురావతీ
భవబుధరాజనందనులు పర్వ సభన్ గవిరాజషోడశ
శ్రవణకళానిపానదృఢపాన మొనర్చుటచే జరామృతుల్
గనయని దేహధారు లయి ఖ్యాతి వహించిరి విక్రమంబునన్.

వేదుల - సూర్యనారాయణ శాస్త్రి

శ్లో. రాజా నల్లపరాజవంశతిలకో మీర్జాయశోలాంఛన
శ్శ్రీమానచ్యుతరామరాజవిభురాడ్రాజన్యచూడామణిః
ఆశానాం పరిపూరణేవ హృదయం వాచాం నికాయ్యై శ్శ్రితిం
సౌందర్యేణ వికాసయంశ్చ నయనే జాగర్తి చంద్రో యథా.

నరసింహభారతీస్వాములవారు

గీ. పైఁడిగిన్నెను సుధ నుంచి పాలు పితికి
యుంగరపువ్రేలఁ గలయంగ రంగలించి
తొడలె పాన్పుగఁ దగునట్లు పడకమర్చి
బుగ్గపై గిల్లి పాడుచు నుగ్గు పెట్టి
పెంచెఁ గాఁబోలు భారతి పిన్ననాఁడు!
గాక యుండిన వాక్సుధాగరిమ గలదె!
అమలనల్లపరాజవంశాబ్ధిచంద్ర!
సత్యకీర్తి! సీతారామచంద్రమూర్తి!

దీనికి రాజుగారు చెప్పినవి.

క. విన నింపు గలుగుఁ దొలుతను
వినినంతనె రసముఁ గ్రోల వేడుక కలుగున్
వినియును గనియును దనియదు
మనమది నీకవనమహిమ మానివరేణ్యా.

క. అంద మగునీదుసుకవిత
చందము మది నద్భుతంబు సంధించెను నా
వందన మిదె గైకొమ్మా
నందీశపదాబ్జభృంగ నరసింహాయతీ!

వక్త - అప్పలనరసింహకవి

మ. అలభోజప్రభుదర్శనంబునను గావ్యంబుల్ రచింపంగ నే
ర్పు లెలర్పన్ లలి గల్గు నందురు గవీంద్రుల్ తత్ప్రవాదావళుల్
దలఁపన్ సత్యములో యసత్యములొ చెప్పంజాల నీలాద్రిభూ
పలలామున్ స్మరియించునంతనె కవిత్వం బొప్పుగా నొప్పెడిన్.

మ. క్షితి నజ్ఞప్రభు నిత్యకాంచన సమాశ్లేషాభిషేకోత్సవ
స్థితికన్నఁ గడు శ్రేష్ఠమై బరఁగునీతిప్రాజ్ఞ నీలాద్రిభూ
పతిసూక్త్యాదరణంబు జ్ఞానరహితవ్యాపారిణీభోగసం
గతికన్నఁ సరసాంగనాజనకటాక్షంబే యువామోదమా.

సీ. శ్రీకరా వినుతగుణాకరా శాత్రవ
భీకరా ప్రాకటాస్తోకవిభవ
సుందరా మణిమయమందిరా సంతతా
నంద రాకేందుపుణ్యయశ శుభద
పావనా శ్రితమానవావనా సజ్జన
భావనాళీకమిత్రా వరగుణ
భాజనా మృష్టాన్నభోజనా విలసత్ప్రి
యోజనా కవిజనభోజనసదన

గానవిద్యానిపుణ ! వైద్యగణితలక్ష
ణాంధ్రగీర్వాణయవనవిద్యాప్రవీణ !
రక్షితాఖిలదీన ! మీర్జాప్రధాన
బిరుద ! వేంకటనీలాద్రిధరణినాథ !

సీ. రోగపూరితులు నీరోగు లౌదురు గదా
మీవైద్యశాస్త్రప్రభావమునను
జ్ఞానహీనులు సుజ్ఞాను లౌదురు గదా
మీజ్ఞానమహిమప్రమేయమునను
ధనహీను లత్యంతధనికు లౌదురు గదా
ధనప్రాప్తసంప్రీతివలన
రసహీను లైనను రసికు లౌదురు గదా
రసికకథాసుధారసమునఁ

గానఁ జేరితి మీసన్ని ధానమునను
రోగ మెడఁబాపి జ్ఞానంబు రూఢి నొసఁగి
దీనతను మాన్చి రసికతాధీనుఁ జేసి
యెలమి నేలుము నన్ను నో నృపకుమార.

రా మ క వి

సీ. కెలిబట్టు వెలిబెట్టు వలిగట్టు తలకట్టు
బలుచట్టు పలగొట్టు వాలుగుట్టు
కలమించు చెలినించు కలయించు నలయించు
విలుగొంచు బలుఁద్రుంచు విభునిసంచు
మగరాలు తొగరాలు నగజాలు తొగజాలు
వగరేలు దగ నేలు వానిడాలు
సరిపారు దరిజేఱు దరిదూరు నరిఁజీరు
సరిమీఱు నెఱివీరు సన్నతీరు

నగనగేశ్వర శారదనారదాఘ
శారదానారదామృతపూరదరద
దరదరత్కుందవిస్ఫూర్తి త్వత్సుకీర్తి
రమ్యగుణసాంద్ర! నీలాద్రిరాజచంద్ర!

సీ. శేషశైలోత్తుంగ శేషఫణాకదం
బము మగఱాలికంబంబు గాఁగ
బరమసంపత్పూర్ణ పరమహీనాథపూ
స్సమితి బల్రతనంపుఁబ్రమిద గాఁగ
నమితసంపద్గర్వ విమతపరంపరా
స్ఫూర్తి తైలాక్తసద్వర్తి గాఁగ
దావకీలిస్ఫురత్తాపకీనప్రతా
పంబు ప్రకృష్టదీపంబు గాఁగ

పద్మజాండోర్ధ్వఖండ మన్పటుశరావ
ముంచి మీకీర్తికాంత భావించినట్టి
కజ్జలము సుమ్ము గగనభాగమ్ము నమ్ము
రమ్యగుణసాంద్ర! నీలాద్రిరాజచంద్ర!

సీ. నవరసవిస్ఫారనాటకాలంకార
సాహితీపరిపూర్ణశక్తిశాలి
హృద్యానవద్యాంధ్రవిద్యావినిర్నిద్ర
పాండిత్యకౌశలీపరివృతుండు
పారశీకవిశేషభాషాచమత్కార
బంధురప్రతిభాధురంధరుండు
ప్రకటశస్త్రగజాశ్వరత్నాదికానేక
శాస్త్రపరీక్షావిచక్షణుండు

పృథుతరాటోపకవితకీర్తిప్రతాప
కాంతిపూరితసకలదిగంతరుండు
వితతవితరణనిర్వక్రవిక్రమాది
రమ్యగుణపాళి నీలాద్రిరాజమౌళి.

మిక్కిలి - మల్లయ్యకవి

ఉ. ఎట్టి సువంశమందు జనియించిన నట్టిగుణాళి మీఱి చూ
పట్టినమానవుం డొకరిఁ బ్రాపునఁ బూజ్యతఁ గాంచుఁ గానఁ దా
నెట్టన వీణదండ మొకయించుక తుంబిఫలంబు లేక గ
న్పట్టునె రమ్యమై గుణగణాకర వేంకటరాయశేఖరా!

(శిథిల మగుపండితరాయశతకములోనిది)

చాటుపద్యమణిమంజరి

రాజప్రశంసాస్తబకము

విక్రమార్కుఁడు

సీ. ఉదయతాళం బెక్కి యుట్టిచేరులు గోసి
        శూలాలపాతఱ గూలవైచె
...గ్ని నుఱికి యప్పాతాళకేతువుఁ
        దెగటార్చి శశిలేఖఁ దెచ్చుకొనియె
బేతాళు బంధించి బిలకన్య పాపకుఁ
        దనమేనికండలు తఱిగి మేపె
పైఠాణినగరంబుఁ బరువడి సాధించి
        గుళికసిద్ధునిఁ బట్టి గోళి చేసె
రసకూటమున కేగి రణతాంబరములోని
        గవి నున్నసింహము గజము దునిమెఁ
గన్నంబులో నెరకాలునితలఁ ద్రుంచి
        పాములమొగ్గని పంత మడఁచె
జడియక పాలంక బడి సదాశివునిచే
        నసితాతపత్రంబు లందుకొనియె
కాద్రాసురునిఁ జంపి రయమున నింద్రుచేఁ
        గనకంపుఁబుత్తడిగద్దెఁ దెచ్చెఁ
గంఠరక్తంబునఁ గాళికి విందిచ్చి
        యరయ హోమాగ్నికి నాహుతయ్యెఁ
జిత్రకంకాళిచే సింగినాదముఁ గొని
        మొఱవెట్ట మృత్యువు ముక్కుఁ దునిమె
యోగవాగాలు కంబము నొనరఁ దాల్చి
చెప్ప నరుదుగ లోకప్రసిద్ధుఁ డయ్యె
నెన్ని చూడంగ నిటువంటి వెన్ని లేవు
విక్రమార్కుండు చేసిన వితరణములు.

సీ. భరతునిలాగునఁ బరశురామునిరీతి
రంతిదేవునిభంగి రామువలెను
నంగునిరేఖ యయాతిభావంబునఁ
బృథువిధంబున భగీరథునిమాడ్కి
గయులీల మాంధాతకైవడి నంబరీ
షునిరూఢి శశిబిందుసోయగమున
శిబిపోలిక మరుత్తుచెలువున నంగుని
కరణి సుహోత్రునిగౌరవమున

గీ. సగరువెరవునఁ బురుకుత్సుసరణి నలుని
రమణ నర్జునుక్రియఁ బురూరవునిచంద
మున హరిశ్చంద్రుతెఱఁగున వినుతి కెక్కి
సాహసాంకుండు వసుమతీచక్ర మేలె.

క. పొడగన్నంతనె వేయును
నుడివినఁ బదివేలు నగిన నూర్వేలు మనం
బొడఁబడ మెచ్చినఁ గోటియు
నడిగెడివారలకు విక్రమార్కుం డిచ్చెన్.

సీ. ప్రకటప్రతాపాతపముచేత వైరుల
కన్నులఁ జీకట్లు గ్రమ్మఁ జేసి
ఖడ్గహాలాహలగరిమచే నహితుల
నమృతాశనులఁ గాఁగ నలవరించి
సలలితసత్కీర్తిచంద్రికఁ బగతుర
మనసులతాపంబు మట్టుకొలిపి
సముదగ్రనారాచశరవృష్టి విమతుల
తనువులఁ జెమటలు దనువు గొల్పి

గీ. చిత్రచారిత్రవిక్రమశ్రీ వహించి
సాహసాంకమహీపాలచక్రవర్తి
జలధివలయితవసుమతీచక్రవర్తి
చండభుజదండకలితుఁ డై యుండు నంత.

సీ. నవరత్నభూషణానారతరణభూమి
విలసిల్లుకల్యాణవేది గాఁగ
దళితకుంజరకుంభకలితమౌక్తికరాజి
రమణీయనేసాక్షతములు గాఁగ
సమరసంక్రీడనసందర్శనాగత
సురకోటులును బెండ్లిదొరలు గాఁగ
బహువిధజయతూర్యబహులనిస్వనములు
రమ్యమంగళతూర్యరవము గాఁగ

గీ. నుచితకాలజ్ఞుఁ డగుభట్టి యొజ్జ గాఁగ
నచల (వీర) ప్రతాపాగ్ని సాక్షి గాఁగ
విజయలక్ష్మిసమేతుఁడై విలసనమున
సాహసాంకమహీపాలచంద్రుఁ డొప్పె.

సీ. బలమునఁ జలమునఁ బ్రాణరక్షణమున
భీము భీమాగ్రజు భీమగురునిఁ
జెలువున సంకల్పసిద్ధిఁ దేజంబునఁ
బద్మారిఁ బద్మజుఁ బద్మమిత్రు
శివభక్తి మూర్తి విశిష్టదానంబున,

—— (పాతము) ——

అర్థిభ్యః కనకస్య దీపకపిశా విశ్రాణితా రాశయో
వాదే వాదవిషాణినాం ప్రతిహతా శ్శాస్త్రోక్తిగర్భా గిరః
ఉత్ఖాతప్రతిరోపితై ర్నృపతిభి శ్శారై రివ క్రీడితం
కర్తవ్యం కృత మర్థితా యది విధే స్తత్రాపి సజ్జా వయమ్.

ప్రతాపరుద్రచక్రవర్తి.

సీ. పూర్వాపరాబ్ధులు పొలిమేరలై యుండ
నేరాజు జగమెల్ల నేలఁ గల్గె
లక్షింపఁ దొమ్మిదిలక్షలవిలుకాండ్రు
నేరాజుబలములో నెలమిఁ గలరు
ధరణి డెబ్బదియేడుగురు నాయకోత్తము
లేరాజు సేవింతు రిచ్చగించి
దాక్షిణాత్యుల నెల్లఁ దఱిమి జయస్తంభ
మేరాజు నిల్పె రామేశ్వరాన

గీ. నతఁడు కాకతివీరరుద్రావనీశుఁ
డమ్మహారాజు చెప్పంగ నలరె ధాత్రి
రాజశేఖరుఁ డెంతయు రమణతోడ
జగముఁ బాలించు భూలోకచక్రవర్తి.

మైలమభీమన.

ఈతనిపేరఁ గల్గుపద్యములు ("గరళపుముద్ద—" ఏఱువభీమ-) వే(తే)ములవాడభీమకవికృతములుగాలక్షణగ్రంథములందుదాహరింపఁ బడినవి. ఈక్రింద నుదాహరింపఁబడుపద్యము లెల్ల నొక్కవరుసలోనివే

యగుటచే నొక్కరిచేతనే (భీమకవిచేత) రచియింపఁబడిన వనుకొనెదను. భీమకవిపద్యములు నల్లసిద్ధి, సాహిణిమారన, చాళుక్యచొక్కభూపతి, కళింగగంగు(-చోడగంగఁడు) తెలుంగాధీశుఁడు, మైలమభీముఁడు నను వారికిఁ బ్రస క్తించినవి యగుటచేత- నాయందఱు సమకాలమువారు కాఁదగుదురు. భీమకవినిగూర్చి "ప్రబంధరత్నావళి" పీఠికలోఁ గొంత విస్తరించి చర్చించియున్నాను. విజయనగరసంస్థానవుఁ బ్రభువు లగుపూస పాటివారి మైలమభీమనసంబంధు లఁట! ఈతఁడు ఏలేరు, కసిమి, వేంగి, కళింగలను జయించినట్టు పద్యములం దున్నది. ఏఱువభీమ మైలమభీమ పదము లొక్కనిపేళ్ళే. ఏఱువవంశమున నల్లభీముఁ డని ఎఱ్ఱభీముఁ డని యిద్దఱు భీము లున్నారు. అందొకఁడు మైలమభీముఁడు గాఁబోలును.

ఉ. యాచకఖేచరుండు సుగుణాంబుధి మైలమభీమఁ డీల్గినఁ
జూచి వరించె రంభ, యెడఁజొచ్చెఁ దిలోత్తమ, దారి నిద్దఱన్
ద్రోచె ఘృతాచి, ముగ్గుఱకు దొడ్డడికృయము పుట్టె నంతలో
నాఁచుకుపోయె ము క్తిసతి నవ్విరి యద్దశఁ జూచి నిర్జరుల్
నోఁచినవారిసొమ్ము లవి నోమనివారికి వచ్చునే ధరన్.

[ఇందలి కడపటి చరణము నాచనసోముని యుత్తరహరివంశ మందును గలదు.]

చ. అహితులఁ దాఁకి పోరునెడ నంబుధి కల్గిననాఁటిరాము గో
గ్రహణమునాఁటిపార్థు గదఁ గౌరవు నేసిననాఁటిభీము నా
గ్రహ మెసఁగం బురత్రయముఁ గాల్చిననాఁటిలలాటలోచనున్
మహి నుపమింపఁగాఁ దగునె మైలమభీముని భీమవిక్రమున్.

ఉ. పన్ని తురంగమంబునకుఁ బక్కెర వెట్టినవార్త హేరిచే
విన్న భయంబునం గలఁగి వీసరనాడును చక్రకోట్టమున్

మన్నియపట్టణంబులును మక్కున వేంగి కళింగ లాదిగా
నిన్నియు నొక్కపెట్టిగొనె నేలువభీమనృపాలుధాటికిన్.

క. అరివరు లేలువభీమని
పొరువున మనలేరు చిచ్చుపొంతను వెన్నై
తెరువునఁ బెసరై జూదరి
సిరియై రేన్చెట్టుక్రింద జిల్లేడుచెట్టై.

ఉ. ఆలములో నరాతులకు హమ్మని మార్కొనవచ్చునే మహా
కాళికి శూలికిన్ ప్రళయకాలపుగాలికి రాఘవేంద్రుబా
ణాళికిఁ బక్షినాయకునఖాళికి మత్తగజేంద్రవైరిదం
ష్ట్రాళికి దావపావకశిఖాళికి మైలమభీమువాలికిన్.

ఉ. నేరుపు బ్రహ్మఁ జేర నిజనిర్మలతేజము సూర్యుఁ జేర నా
కారము కాముఁ జేర నధికం బగులక్ష్మి యనంతుఁ జేర గం
భీరత వార్ధిఁ జేరఁ గలపెంపు కులాద్రులఁ జేరఁ గీర్తి దా
నూఁకట లేక త్రిమ్మరుచు నున్నది మైలమభీముఁ డీల్గినన్.

చ. గరళపుముద్ద లోహ మవగాఢమహాశనికోట్లు సమ్మెటల్
హరునయనాగ్ని కొల్మి యురగాధిపుకోఱలు పట్టుకార్లు ది
క్కరటిశిరంబు దాయి లయకాలుఁడు కమ్మరి వైరివీరసం
హరణగుణాభిరాముఁ డగు మైలమభీమునఖడ్గసృష్టికిన్.

మ. తెరలం బాఱి నభంబు దాఁకినఁ బయోధిం జొచ్చినన్ శైలగ
హ్వరముల్ దూఱినఁ జిక్కభీముఁడు నృపవ్రాతంబుఁ బోనిచ్చునే
గరుడండై చని పట్టు మింటితుద నుగ్రగ్రాహమై చొచ్చి సా
గరమధ్యంబున మ్రింగుఁ బట్టుకొను సింగంబై గుహాంతంబునన్.

క. ఆలమునఁ జిక్కి భీముఁడు
వా లతివేగమునఁ బెఱికి వడి తుదఁ గవియన్
త్రేలిపడఁ బడుగు నేసెను ?
ఏలేరును గసిమి భైరవేశుం డెఱుఁగన్.

ఉ. వీరగుణప్రతాపగుణవిశ్రుత! మైలమభీమ! నీయశం
బారభమానతారకరహారవిలాసము నీనికేతనం
బారభమానతారకరహారవిలాసము నీభుజార్గళం
బారభమానతారకరహారవిలాసము చిత్ర మిద్ధరన్.

ఉ. భండనభీమ నీయెదురఁ బాఱక నిల్చినశాత్రవుల్ బృహ
న్మండలపుండరీకపురనాకనివాసులు నోర్చినన్ బృహ
న్మండలపుండరీకపురనాకనివాసులు చచ్చినన్ బృహ
న్మండలపుండరీకపురనాకనివాసులు చిత్ర మిద్ధరన్.

చ. విదితగురుప్రతాపగుణవిశ్రుత! మైలమభీమభూప! నీ
పదిలపుఖడ్గధారఁ దెగి పాఱినవీరుఁడు గోపురంబుపై
విదితసువర్ణరత్నమయవేదికమీఁదను నిల్చి కాంచు నాఁ
బదిపదు లగ్నిహోత్రులను బన్నిరుసూర్యుల నూఱుచంద్రులన్.

చ. అసమునఁ గాశికానగరమం దసువుల్ త్యజియించినంతనే
యసదృశ మైనకన్ను గల దచ్చట మైలమభీమభూప నీ
యసిఁ దెగిపడ్డవైరులకు నంబకముల్ పదినూఱు లయ్యె నీ
యసికిని వారణాసికిని నంతర మెంత దలంచి చూచినన్.

క. వసుమతిలోఁ జిరకాలము
మశకంబై మనుటకంటె మదకరికుంభ

ప్రసనం బగుసింహంబై
మసలుట యొకగడియ చాలు మైలమభీమా!

(అమృతనాథుఁడు) మాచయబ్రహ్మఁడు

ఈతఁడు నాచనసోముని వసంతవిలాసకృతికిఁ బతి యని, యా గ్రంథమందలి మొదటిపద్య మిది యని శ్రీరామకృష్ణకవిగా రుదాహరించినారు.

శా. శ్రీచన్నుంగవ క్రేవఁ గ్రొమ్మెఱుఁగులన్ శృంగారపుందోటకున్
ప్రాచీనం బగుచున్న వింశతినఖప్రౌఢిన్ సుఖాంభోధివే
లాచంద్రోదయ మైనదేవుఁడు కృపాలంకారచిత్తంబునన్
జూచున్ మాచయబ్రహ్మధీమణిఁ గవిస్తోమైకచింతామణిన్.

ఈతనిఁగూర్చి చాటువు:—

సీ. కమలంబునకుఁ బుట్టి కమలంబుచుట్టమై
కమలంబు తననాభిఁ గాంచిగాక
గంగకు నుదయించి గంగ నౌఁదలఁ దాల్చి
గంగలో భువనంబు గలపి గాక
జలరాశి జన్మించి జలరాశి లంఘించి
జలరాశి బాణాగ్నిఁ జమరి గాక
వహ్నికి నుదయించి వహ్ని నెచ్చెలిఁ జేసి
వహ్ని ఖాండవముపైఁ బ్రాఁకి గాక
గీ. యూరకెవ్వారు నీతోడ నౌరయువారు
బుద్ధితేజోరమాశౌర్యభూతియత్న
కాంతివిక్రమఖ్యాతిసంగతుల నలరి
ప్రాభవోదార! మాచయబ్రహ్మధీర!

హ రి హ ర రా య లు

చ. హరిహరదేవ నీ వవినతారుల నద్భుతలీలఁ ద్రుంపఁగా
గరికరి వాజివాజి నవఖండవిఖండవిఖండ ధారలై
యరుదుగ నీదుహేతి జఠరాగ్నులఁ బర్వుచు నెవ్వ డుండుగా
ధరధర ధారధార ధరధార ధరాధర ధారధారలన్ (?)

ప్రౌ ఢ రా యఁ డు

సీ. సర్వసర్వంసహాచక్రవర్తికి భట్టు
ఘన మైననాయకాగ్రణికి భట్టు
రణసముద్భటవీరరాహుత్తునకు భట్టు
కనుపట్టుదాతరాయనికి భట్టు
ప్రియనరేంద్రోన్నతి గలబిరుదురాజుకు భట్టు
సుచరిత్రుఁ డగుగృహస్థునకు భట్టు
సప్తసంతానాతిశాంతాత్మునకు భట్టు
గణుతింపఁ దగుమంత్రిమణికి భట్టు

క. కాక యత్యంతలోభివికారగరిమ
చటులదుర్భాషితానేకజనకరోరుఁ
డై నమేధావిహీనున కవునె భట్టు
లక్షణోపేంద్ర ప్రౌఢరాయక్షితీంద్ర.

పోతుగంటి - మైలానేఁడు

సీ. బలిమిఁ బ్రతాపునికొలువునాయంకుల
కుంచెలు మాన్పినగురుభుజుండు
భువి దొడ్డమారెమ్మగవిని దూరుచు నర్గ

ప్రకటవిద్వేషినాయకులమగఁడు
ఎలమి డెబ్బదియేడ్గు రలరారఁ గొల్చిరా
రుద్రదేవుని యొద్ద భద్రగజము
పరతేర నందఱుఁ బాఱంగఁ గరిఁ ద్రోచి
హరిదంతిభీమాంకుఁ డనఁగఁ బరఁగి

గీ. ధరణిలోన వెలయుదండాడుగండాంక
భీమనృపతిపుత్ర పృథులగోత్ర
పోతుగంటిమైలభూపాల ! నీచేతి
హేతి కెదురు నిల్వ నెందు లేరు.

సీ. కూనిసికొండొద్ద మన్నె వేశ్యాభుజం
గాంకుబొమ్మయదేవు నాజిఁ బరపి
నీసునఁ బైపడ్డ బోసంగికడదాఁకఁ
బరఁగ మంగయనేని భంగపఱిచె
పోరిలో మెఱయుకొండూరినల్లయరెడ్డి
... ... వెసఁ జీమలేటిబయల
నుప్పరపల్లొద్ద నుద్వృత్తిఁ బైపడి
ఢిల్లితురుష్కుల ద్రుళ్ళడంచె
ఢిల్లిలోఁ దెలుఁగుబిజ్జలనృపాలుని గెల్చి
తావిశలకీర్తిధర్మగతిని నిల్పె ?

గీ. ....
భీమభూపాలసుతుఁడు తద్భీమబలుఁడు
వైరిగజభీముఁ డమితసత్యప్రియుండు
ఘనభుజాశాలి యగుపోతుగంటిమైలి.

సీ. ఢిల్లిలో సురథానుఁ డొల్లివేదిధరాది [?] (డల్లాయుదీనధరా)
దృ(ధ్య)తుండు ప్రత్యక్షసాక్షి గాఁగ
మహనీయజయశాలి మలికినేమారుండు
జగదేకశూరులౌ సాక్షి గాఁగ
జగతిపై డబ్బదేడుగురు నాయంకులు
నక్షీణబలయుతుల్ సాక్షి గాఁగ
సహజసాహసయుద్ధసన్నద్ధవరభటా
శ్రయ మైనదాకోలు సాక్షి గాఁగఁ

గీ. సూర్యవంశోదయఖ్యాతుఁ డార్య తెలుఁగు
బిజ్జలనృపాలు గెల్చెఁ దద్భీమబలుఁడు
వైరిగజభీముఁ డమితసత్యప్రియుండు
ఘనభుజాశాలి యగుపోతుగంటిమైలి.

ఈ య న కొ డు కు

సీ. మాయురే భాశోరమల్లసంహరణాంక
చాఁగురే తెలుఁగుబిజ్జలవిభాళ
హాహా సముద్ధతాహవవైరిగజభీమ
మేలుమేలు కులపిశాలిగోత్ర
హాహాసత్కీర్తిసముచ్ఛ్రితబ్రహ్మాండ
హాహే ప్రశస్తదండాడుగండ
యవుర పాంబాదేశహన్నిబ్బవరగండ
బళి బేతిదంపభూపాలదళన

గీ. యనుచుఁ గొనియాడుదురు నిన్ను నర్థిజనులు
మగధమాళవనేపాళమత్స్యసభల

భీమభూపాల సత్పుత్ర పృథుచరిత్ర
విభవనాభాగ మైలభూవిభునినాగ !

ఉ. వల్లభ ! భోగభాగ్యసురవల్లభ ! చారువివేకశారదా
వల్లభ ! నిత్యసత్యరఘువల్లభ ! ధర్మవిచారద్రౌపదీ
వల్లభ ! వాగ్విలాసఫణివల్లభ ! కాంతివిహారశారదా
వల్లభ ! చింతపల్లుపురవల్లభ ! అబ్బనృపాలువల్లభా !

మ. కదిలెన్ ఖండియరాయవల్లభుఁగు వేడ్కన్ దాడి యీధాత్రిపై
నదె ఛత్రం బదె చామరం బదె హయం బన్నన్ భయభ్రాంతులై
కదనోర్వీధరచాపచక్రధృతిగా ఖడ్గాదిశస్త్రాస్త్రముల్
చదరన్ వైచి తదీయవైరులు గిరుల్ సంప్రాప్తులై రక్కటే !

ఆ త ని కొ డు కు

ఉ. ఖండన మాటపట్టు జయభామిని నెచ్చెలి చండవిద్విష
న్మండలి దేహరక్తములు మానక పానకముల్ గ్రసించు ను
ద్దండత డాకినుల్ సఖులు తక్కినభూతము లర్థు లిమ్మహిన్
ఖండియరాయవల్లభుని గన్ననృపాలకరాసిపుత్రికిన్.

అ త ని య ను జుం డు

సీ. ప్రతిపక్షసుందరీబంధురస్తనముల
పసుపుఁబయ్యెదలకుఁ బాయు తెరువు
రిపురాయభామినీవిపులధమ్మిల్లంబు
విరులనెత్తావికి వీడుకోలు
శాత్రవకామినీచటులనేత్రంబుల
కలికికాటుకలకుఁ గానివావి

యరిరాయభామినియారుణాధరముల
సొబగువీడెములకుఁ జిక్కకెదురు

గీ. చేసె సారార ధాత్రి నీచేకతారి
వైరిగజభీమ వల్లభేశ్వరకుమార
వనజహిత తేజ! కామినీజనమనోజ!
బహుతరాటోప! సింగభూపప్రతాప!

ఈసింగమనేఁడే రావు (చౌసీతివరాల) సింగమనాయని బావమఱఁది

గజరావు - తిప్పరాయఁడు

సీ. యవనుల గెల్వఁడే, యంపరాయలు చూడ
నెట్టినఁ గంబము మెట్టు బెట్టఁ
బరిపంథియోధులఁ బరపఁడే వాఁడిమై
నుద్దండవృత్తి కోనూరియొద్దఁ
గాటయవేమభూకాంతుసైన్యం బెల్లఁ
గొట్టఁడే యలగుండుగొలనిక్రేవ
చమడపామాత్యుని సాచిగాఁ గొట్టఁడే
కొండవీ డాపెద్దకొండగడిని

గీ. ప్రబలరణరంగజయభేరిభాంకృతుండు
రాయచేకోలుగండధరాధిభుండు
రామ రఘురామ బలభద్రరామవిభుఁడు
దీప్రబలుఁ డైనగజరావుతిప్పఘనుఁడు.

సాహిణి మారన

సీ. జడలలో మిన్నేఱుఁ జంద్రరేఖయుఁ గల
యాతఁడీతండు నేమాడు రొక్క

నరవజ్రకవచంబు వజ్రాయుధము గల
    యాతఁ డీతండు నేమాదు రాకొ్క
కోల్ప్రవృతనయుండు క్రోఁతిటెక్కెము గల
    యాతఁ డీతండు నేమాదు రాకొ్క
చెఱకుసింగిణివిల్లు సెలగోలయునుగల్గు
    నాతఁ డీతండు నేమాదు రాకొ్క

శంభుఁ డాతండు శాశ్వతారంభుఁ డితఁడు
ఇంద్రుఁ డాతండు భోగదేవేంద్రుఁ డితఁడు
పార్థుఁ డాతండు సమరసమర్థుఁ డితఁడు
మారుఁ డాతండు సాహిణిమారుఁ డితఁడు

అ న వే మా రె డ్డి

రెడ్డిరాజులలో నీతఁడు విఖ్యాతబలపరాక్రముఁడు. క్రీ. శ. 1370 ప్రాంతముల నున్నవాఁడు. రెడ్డిరాజ్యమునకు నద్దంకి రాజధానిగా నుండఁగా నీతఁడు క్రొత్తగాఁ గొండవీడుదుర్గమును గట్టించి తనకు రాజధానిగాఁ జేసికొన్నాఁడు. "కొండవీడుం రాజధానీం సవిచిత్రా మకల్పయత్। దృష్ట్వా త్వష్టా పి వైచిత్ర్య ద్యస్యామ భూస్సవిస్మయః" ఈతఁడు వెల్గోటి వెలమరాజులతోఁ బోరాడి రాజ్యమును బెంపు వెలయఁ జేసినశౌర్యశాలి. ఈయన నవరాజధానీప్రశంసాత్మక మగు సమస్య:—

ఉ. ప్రేటున కాలుతున్కలుగ వేయఁగ జాలినరాయరాతులం
బోటరు లైనవీరభటపుంగవు లోయనవేమభూప! నీ
వీటను గల్గి యుండఁగను విగ్రహు లెంతటివా రెదుర్పఁగా
ఘోటకహాటకప్రకటకుంజరధాటికిఁ గొండవీటికిన్.

ఉ. కాటమరెడ్డివేమఁ డవఘాటమహోద్భుతచండఖడ్గుఁడై
కాటమజేనికోట గొని గౌతమవాహిని దాఁటి పోయి యా
కోటల నున్నరాసుతులఁ గోమలులన్ దగఁ గొంచు వచ్చెఁ బో
ఘోటకహాటకప్రకటకుంజరధాటికిఁ గొండవీటికిన్.

ఉ. ఘోటకభోటహాటకురుకొంకణసింధుమరాటలాటక
ర్ణాటకళింగవంగద్రవిళాంగవిదేహకరూశదుర్గముల్
సాటియె యన్నవేమవిపులావిభుఁ డేలినదుర్గమైన యా
ఘోటకహాటకప్రకటకుంజరధాటికిఁ గొండవీటికిన్.

ఉ. ఎత్తినబీర మొప్పఁ గడు నేపున వేమయయన్న వేముదం
డెత్తినవార్త విన్నఁ బరువెత్తుతలంపులె యెత్తుఁ గాని మో
మెత్తను జెప్పలెత్త గొడుగెత్తఁ బతాకము లెత్తఁగా మనం
బెత్తద తత్తరంబు మొయి నెత్తినభీతి నరాతికోటికిన్.

శా. భద్రత్యాగగుణాయురాహవకళాప్రస్ఫూర్తిఁ గోదండసం
పద్రేఖాకృతి నన్నవేమనృపతిన్ భాషింతు నీభూమి నే
భద్రేభాంతకు భానుపుత్త్రి భరతున్ భాషాప్రియున్ భార్గవున్
భద్రున్ భాను భగీరథున్ భవసుతున్ భంగోద్భవున్ భావజున్.

క. విని చెప్పకున్న దోషం
బని చెప్పినఁ గొండె మందు రది యెట్లన్నన్
నినుఁ బొంది కీర్తికామిని
యనవేమనృపాల! దెసల కరిగెను జుమ్మా!

సీ. వీరనారాయణవిభుఁడు గొల్లెన యెత్తె
నేవంక దాడిగా నేఁగువాఁడొ

రాజవేశ్యావిటరాజు తేజీ నెక్కి
వాహ్యాళిగా నెందు వచ్చువాఁడొ
జగనొబ్బగండండు సరసబంటులఁ జేర్చి
నేకోటఁ జుట్టుకో నెన్నినాఁడొ
కలియుగబేతాళఘనుఁడు ఖడ్గము పూని
ధరలోన నెవనికై తలఁచినాఁడొ

గీ. యెఱుఁగరా దని వేగరు లెఱుఁగఁ జెప్ప
నీదుశాత్రవబలములు నిద్రలేక
తివిరి జడిసిరి నీఖడ్గతీవ్రధాటి
నతనుసమరూప! యనవేమనాఖ్యభూప!

సీ. సంహారభైరవచండబాహాదండ
డమరుడిండిమ (రవా) డంబరంబు
మందరక్షోణీంద్రమంథానసంధాన
దుగ్ధాబ్ధిగాంభీర్యధూర్వహంబు
నృహరి కంఠ కఠోర కహకహ ... ...
... .

సీ. పావకపరమేష్ఠిపవనపారావార
పాకశాసనులు నీపాటివారు
కందర్పకాశ్యపీకమలాధిపతికర్ణ
కాలకంధరులు నీకరణివారు
యామినీశయయాతియాదోధిపతియక్ష
యమతనూభవులు నీయంతవారు
తపనతాటక ? వైరితాలాంక తారాద్రి
తారకాంతకులు నీతరమువారు

గీ. శుద్ధమతిరయగాంభీర్యవృద్ధిరూప
శాంతికరుణావితరభూతికాంతిభాగ్య
సారధనధర్మ తేజోతిశౌర్యధైర్య
భుజబలంబుల ననవేమభూపవర్య!

సీ. భరతభాషారాబ్ధి దురభీష్మ భుజగాధి
భూధేశశైముల పోల్చువాఁడు
మధుమారమిహిర మీనధవముద్గరమూర?
భిన్నేరిమైత్రుల పేర్మివాఁడు
శకశాక్ర శిబిశిక (వకురీట) శుకశూక
శేషశై నేయుల సెలవువాఁడు
కరికాలకిరికీల కురుకూలకెస కేస
కైటభారాతుల కరణివాఁడు

గీ. స్థితికళావేష్టిజవసహ్యాద్రిధృతిజయార్థి
తనుమనోజాతధైర్యసదన......
......దానవిద్యాయ బుద్ధివినుత
ఘనబలోపేతుఁ డనవేమజనవిభుండు

ఉ. ధారుణి రాణివాసి ననితాననుచున్న దియన్న వేముతో
మారుతభుక్కులాధిపుని మానఁగఁ గారణమేమికల్గెనో
... ... నారి యైనయా
నారికి నారియైనఁ జరనారులు నవ్వరె ముజ్జగంబులన్.

క. ఏపనికిఁ దగినమనుజుని
నాపని కనుపంగ లేక యవనీశుఁడు దా

నోపనిమనుజునిఁ బంపిన
నాపని దాఁ జెఱిచినట్టు లనవేమనృపా!

సీ. కర్ణాటభూపాలు కంఠహారముమీఁద
గురురాజు ముత్యాలగొడుగుమీఁద
హిందుదేశాధీశు నెల్లిజల్లీలందు
గౌళేశు వజ్రాలగద్దెమీఁదఁ
బాంచాలభూపతి పట్టుపుట్టముమీఁదఁ
బాండ్యభూపతి వెండిభరణిమీఁదఁ
గాళింగభూపతి గంధసారముమీఁద
సౌరాష్ట్రవిభు చంద్రశాలమీఁద

గీ. నాడుఁ బాడు నటించును నవఘళించుఁ
బొంచుఁ దురలించుఁ గుప్పించు భూత్కరించు
సంతసంబున నీకీర్తిజలజనేత్రి
మానుషోపేంద్ర! యనవేమమండలేంద్ర!

పెదకోమటిరెడ్డి

ఉ. వీపున మోపెఁ గచ్ఛపము వెండి భుజంగమరాజు మస్తక
స్థాపితఁ జేసె నీవు వసుధారమణిన్ బెదకోమటీంద్ర! బా
హాపరిరంభ గుంభసముదంచితఁ జేయుట యింత యొప్పునే
మోపరు లేమెఱుంగుదురు ముగ్ధలతో డివిహారధర్మముల్.

పెదకోమటి వేమారెడ్డి

ఈయనకు సర్వజ్ఞచక్రవర్తి యని బిరుదు. అమరుశతకవ్యాఖ్యా సాహిత్యచింతామణ్యాది కృతుల కీయన కర్త. శ్రీనాథకవిసార్వభౌముఁ డీయన యాస్థానమున విద్యాధికారి. క్రీ. శ. 1404 మొదలు 1420 వఱకు నీతఁడు రాజ్యపాలనము చేసినాఁడు.

సీ॥ కపటకంఠీరవాకారనారాయణ
క్ష్వేళానినాదంబు గేలిసేయఁ
గల్పాంతదుర్దాంతకాలభైరవభేరి
ఢమరుకోన్మాదం బడంగఁ జేయఁ
బ్రళయకాలాభీలపటుఘోరనిర్ఘాత
పటుపుటారావంబుఁ జటులపఱచు
కుహనామహాకాలకోలాహలోత్తాల
పాతాళనినదంబు భంగపఱచు

గీ. గండు మెఱసినరిపుకోటిగుండె లవియఁ
జండగతి మ్రోయు నీరణోద్దండభేరి
జయరమాసంగ! రాయవేశ్యాభుజంగ!
యతులబలధామ! పెదకోమటన్న వేమ!

సీ. కానీనకాకోక కానీనకాకోక
కానీనకాకోక కాద్రవేయ
కాద్రవేయాధర్మ కాద్రవేయాధర్మ
కాద్రవేయాధర్మ కాలకాల
కాలకాలప్రాంగ కాలకాలప్రాంగ
కాలకాలప్రాంగ కారకార
కారకారగ్రాహ కారకారగ్రాహ
కారకారగ్రాహ గ్రాహగ్రాహ

గి. గాహగాహాను గాహానుకైనధూమ
ధూమనాటీక నాటీకదురభిమాన
రమ్యగుణలోల! సంగడిరక్షపాల!
యమితగుణధామ! పెదకోమటన్న వేమ!

చ. ధరణియె బొమ్మరిల్లు వసుధావరవంశ్యులు బొమ్మలంబుధుల్
గురుగులు చక్రవాళగిరి కోట నభంబది సేసకోర ని
ర్ఝరగిరి గద్దెపీట యినచంద్రులు మేటివాలిపళ్లెముల్
గురుతరపుణ్యుఁ డైనపెదకోమటివేమనకీర్తికాంతకున్.

సీ. ఆచెంప నుద్దండ? (అచ్చంపువుద్దండ) అనవేమపుర మను
గ్రామంబు తోరణ కట్టిరేని
ధరణికోటను గల్గుధనధాన్యవస్తువు
లరికట్టుకొని చూఱలాడిరేని
మునుకొని యభిమానముద్ద (?) భక్షింపంగ
సారెకుఁ జేతులు చాఁచిరేని
అభ్యంజనము సేయునన్నగారికిఁ [నన్నవేముకు] దెచ్చు
నూనెలోఁ జెప్పులు నూటిరేని

గీ. కణఁగి శత్రులు [విప్రులు] సేయునోగాత్యమునకు
నోర్చియుంటివి నీసాటి యుర్విఁ గలఁడె
[ఓర్చి కీర్తులు గాంచితి వుర్విలోన
నెన్న రాజులు సాటిరా రెవ్వరైన]
సమదరిపువీర రాజవేశ్యాభుజంగ!
అతులబలభీమ! పెదకోమటన్న వేమ!

కాటయ వేమారెడ్డి.

ఈతఁడు కాళిదాసునాటకత్రయమునకు వ్యాఖ్యాత. కుమారగిరిచేఁ గొండవీటి రాజ్యమేలించినవాఁడు. "నత్వా కాటయశౌరేః పౌత్రీం కుమారస్య కాటనృపసూనుః। వీరాన్నపోతనృపతే ర్జామాతా జయతి వేమభూపాలః"—ఈయనభార్య కుమారగిరితోఁబుట్టువు. కుమారగిరి తనయవసానకాలమున నీతనికి రాజమహేంద్రప్రాంతదేశమును బారితోషికముగా నొసఁగి యక్కడికిఁ బంపినాఁడు. తనయేకపుత్త్రికఁ

ప్రతినొందఁగా నితఁ డారాజ్యమును దనయల్లుఁ డగువీరభద్రారెడ్డి కరణముగా నొసఁగి యాతనికి బాసటయై యక్కడ జీవితశేషమును గడ పెను. కుమారగిరి యనంతరము కొండవీటిరాజ్య మేలినపెదకోమటి వేమారెడ్డి కీయన విరోధి. పెదకోమటివేమునికిఁ జెల్లఁదగిన రాజ మహేంద్రరాజ్యము నీతఁడు వడయుట విరోధకారణము. శ్రీనాథుఁ డీతని 'మనుతుల్యుఁ' డని ప్రశంసించెను.

ఉ. మానుషదానమానబలమానితధర్మరమామనోజ్ఞ రే
ఖానుతభూతివిత్తములఁ గాటయవేమనఁ బోల్తు వాసవిం
వానివిరోధి వానివిభు వానివిపక్షుని వానియగ్రజుం
వానిమఱంది వానిసుతు వానియమిత్రుని వానిమిత్రునిం.

ఉ. ఓలి నరాతులం దునిమె నుగ్రతఁ గాటమరెడ్డివేమభూ
పాలుఁడు రాక్షసత్రిపురభంగము చేసినభీమురీతి, నా
కాలవుఁ బార్థువైఖరి జగంబును జాల నుతించుచుండఁగా
వాలిపరాభవంబునకు నంబుధి గట్టినరాముకైవడిం.

అల్లయవేమారెడ్డి.

శ్రీనాథుని కాశీఖండము కృతిగొన్నవీరభద్రారెడ్డి కీతఁ డన్న. భార్యమూలమునఁ దమ్మునికి వచ్చినరాజమహేంద్రరాజ్యము నీతఁడు నిర్వక్రపరాక్రముఁడై పెంపొందించినాఁడు. క్రీ. శ. 1440 ప్రాంతముల దాఁక నీతఁడు కలఁడు. ఈతనిపయిఁ జెప్పఁబడినపద్యములు పెక్కులు. శ్రీనాథకవీశ్వరునివి:—

సీ. వివిధవిద్యోద్దండ విద్వత్కుముదకాండ
హరిణాంక! రూపనారాయణాంక!
నిత్యోగ్రకరవాల నిర్జితారినృపాల
నవ్యాంగ! రాజవేశ్యాభుజంగ!
సకలమహీరాజ్యసంరక్షణోద్యోగ్య

కులశీల! గుజ్జరిదళవిభాళ!
భామాజనస్వాంతపరితోషణలతాంత
కోదండ! రాయచేకోలుగండ!

గీ. జయవిజయ జిష్ణుకాంభోజహయసమాజ
ఖురవిపాటనసంభూతకుతలరేణు
పటలనిబిడఘనధ్వాంతభరితభువన
విజయరఘురామ! అల్లాడవిభునివేమ!

సీ. ఖండేందుమౌళిపైఁ గలహంసపాళిపైఁ
కర్పూరధూళిపైఁ గాలుద్రవ్వు
మిన్నేటి తెఱలపై మించుతామరలపై
మహి మంచుసుఱలపై మల్లరించు
జంభారిగజముపైఁ జంద్రికారజముపైఁ
జందనధ్వజముపైఁ జౌకళించు
ముత్యాలసరులపై మొల్లక్రొవ్విరులపై
ముదికల్పతరులపై మోహరించు

గీ. వెండిమల యెక్కి శేషాహి వెన్నుఁ దన్ని
తొడరి దుగ్ధాబ్ధితరఁగలతోడ నలరి
నెఱతనం బాడి నీ కీర్తి నిండి యహహా
విజయరఘురామ! అల్లాడవిభునివేమ!

సీ. దండయాత్రాఘోషతమ్మటధ్వనులచే
గంతులు వేయించెఁ గప్పకొండ
కితవకాలాభీలకీలానలముచేత
నేలపాం గడగించెఁ బాలకొండ
ఆరట్టజాదట్టహాయదట్టములచేత
మట్టితూర్పెత్తించెఁ బొట్టునూరు
భూరిప్రతాపాగ్నిఁ బుటములు వెట్టించె
విద్వేషులనఁ గళావెంగిపురము

గీ. అనఁగ నుతి కెక్కు తౌర కేళాదిరాయ
యరులపండువమండువాయవనహరణ
ఖళియధూళియమాళవబందికార
విజయరఘురామ! అల్లాడవిభునివేమ!

వీరభద్రారెడ్డి.

శ్రీనాథకవికాశీఖండము నీతఁడు కృతిగొనెను. రాజమహేంద్రవము రాజధానిగాఁ గృష్ణానద్యుత్తరతీరమునుండి చీకటి, చిల్కసముద్రములదాఁక రాజ్యమేలినవాఁడు. ఈయనయన్న యళ్ళయవేమారెడ్డి బహుసమర్థుఁడు. కొండవీడు రాజధానిగా నాంధ్రదేశ మేలినపెదకోమటివేమారెడ్డికి వీరు విరోధులు. పెదకోమటివేమారెడ్డియుఁ దత్పుత్రుఁడును స్వర్గస్థు లయినపిదప శ్రీనాథుఁడు వీరి యాస్థానమునకుఁ జేరెను. ఈయన పద్యములందును గొన్ని శ్రీనాథునివి కలవు.

సీ. జయ రాజవేశ్యాభుజంగాంక! నిశ్శంక!
యభ్యుదయంబు రాజాధిరాజ!
మంగళం బానతమండలీకరగండ!
సంకల్పసంసిద్ధి సమరవిజయ!
బ్రహ్మాయు వరిరాయబసువశంకరముద్ర
వర్ధిల్లుగాయగోవాళబిరుద
మహిమ మించు రిపుచెంచుమలచూఱకారాంక
స్వస్తి కర్పూరవసంతరాయ

గ. ఆంధ్ర(కర్ణాటలాళ) సింధుయవనచేది
వీరలక్ష్మీస్వయంవర వీక్షణాఢ్య!
ధరణి పాలింపు మాచంద్రతారకముగ
విక్రమోగ్రేంద్ర! యల్లయవీరభద్ర!

సీ. వృద్ధకచ్ఛపరాజు వీఁపు భగ్గనఁ దన్ని
ఫణిసార్వభౌముని పడఁగ దన్ని
ధరణీస్థలముఁ ద్రొక్కి గిరులెక్కి వరవార్ధి
వసనతో సంభోధివరులఁ జూచి
యనిలమార్గము దాఁటి యినమండలము దాఁటి
శశి దాఁటి నక్షత్రసమితిఁ గేఁటి
ఘనశింశుమారచక్రముఁ ద్రిప్పి యజ్ఞాత
ధవు మించి గోలోకశివ మడంచి

తే. యేకవిభవంబుతో నడ్డమాఁక లేక
పూర్ణవిధుగాత్ర నీయశోంబురుహనేత్ర
జగము లన్నియుఁ దానయై సంచరించె
విమతలయరుద్ర' యల్లయవీరభద్ర!

ఉ. భద్రమరుత్ప్రయాణగుణపౌరుషదానవినీతిశౌర్యసం
పద్రిషిమప్రశస్తిగుణవర్ణితుఁ డల్లయవీరభద్రుఁ డా
భద్రకభద్రభద్రగజభద్రకభద్రకభద్రభద్రక
ల్పద్రుమవీరభద్రబలభద్రసముద్రసురాద్రిభద్రులన్.

సాగిబైచరాజు.

సీ. శూరత వైరిరాజులఁ గాని జక్కన
వ్రేయవు మానగోవిందరాయ
అది లావు నిది ఘనం బను దశంబులఁ గాని
చొచ్చి నఱకవు దివిచూఱకార
ప్రధనదక్షుఁడు మహాబలుఁ డగు నృపుఁ గాని
మొఱయవు రాయరాహుత్తమిండ
పటఖానుఖానాది బలుదుర్గములు గాని
కొన విలఁ బులియమారోకలుగండ

గీ. గండభేరుండ యుత్తమగండబిరుద
వీరకేదార రణరంగవీరభద్ర
సర్వగుణహార సాగి గన్నయకుమార
బళిర భైచామహాపాత్ర బహుచరిత్ర.

సీ. బహుముఖబ్రహ్మాండభాండంబు దివెగాఁ
సంపూర్ణవీరరసంబు చమురు
భీమప్రతాపార్కబింబంబు తిరువత్తి
విజయసంగరభూమి వేఁటపొలము
పంచమహాశబ్దబంధంబు గంటలు
కరవాలభైరవాకార మంబు
మేటివైరులపాలిమృత్యువు చొప్పరి
సహజసన్నాహంబు శక్తి గాఁగ

గీ. రాత్రిపగలన కేప్రొద్దు రాజసమున
గంట వేటాడె దహితమృగములు సమయఁ
గాంతిహిమధామ గండరగండనామ
శత్రునారాచ గన్నయసాగిబైచ!

సీ. నెరవుగాఁ జేరిననెత్తురుదబ్బలు
గుఱుతుగా నంటినక్రొవ్వుపొరలు
మేపుపొట్టలమీఁద మెదలాడుప్రేవులు
చెదరి చిందినగుండె చెరుగుదులు
మాబైనకుప్పలు మాంసఖండంబులు
చరణముల్ కరములు శల్యములును
మొదలికి నూడినమూలుగుకొడుపులు
పవనంబు సోఁకనివచ్చితలలు

గీ. కందుకూరొద్ద భూతాలు కలసి మెఱఁగ
ఖానముల్కల గెల్చుటే ఘనము నీకు
బల్లసురథాణబిరుదసంపాదపాద
శత్రునారాచ గన్నయసాగిభైచ!

సీ. పులితలాటంబుకై కలహించుదా మెల్ల
మల్లయ్య నని (?) రేకు మడఁగఁ గొట్టి
నెఱిగండభేరుండబిరుదుకై పట్టిన
వెల్లంకులను నాజి విఱుగఁ ద్రోలి
మునుక రక్తక్షేత్రమునకునై యొరసిన
యినుగంటి తిమ్మనియే వణంచి
బల్లెసురత్రాణపట్టబిరుదముకై
నెట్టివల్ రాఘవుచేఁత చఱిచి

గీ. మఱియుఁ దక్కనమన్నీల నురుము చేసి
మించె నీకీర్తి దిక్కుల మేదినందు
బల్లసురథాణబిరుదసంపాదపాద
శత్రునారాచ గన్నయసాగిభైచ!

క. ఈసాగిభైచభూవరుఁ
డీసాగినమొదలు నర్థు లేచిరి సిరులన్
రాసాగి బల్లె మందినఁ
బోసాగిరి వైరు లింద్రపురికిని నమరన్.

మ. సరసాగ్రేసర సాగిగన్నయకుమారా భైచభూపాల యీ
ద్ధరణిన్ నీకరిగోరు చెల్లునఁట చిత్రంబా తలంపంగ ని
ర్భరతారుణ్యవరోరూవిజృంభ యగురంభానారిపాలిండ్ల నీ
యరిగోరింతయుఁ జెల్లుచుండు నఁట జంభారాతిలోకంబునన్.

శ్రీకృష్ణదేవరాయలు.

ఈ క్రిందిసమస్య లొల్ల లక్ష్మీధరపండితునిచేఁ బూరింపఁబడినది. ఇతఁడు కృష్ణరాయని యాస్థానవిద్వత్కవి.

శ్లో. శ్రీకృష్ణక్షితిపాలదత్తమణిభి ర్విద్వత్కవీనాం గృహా
నానారత్నవిచిత్రకుట్టిమభువో రత్నాకరత్వం గతాః
అబ్ధిః కేవలవారిపూరనిలయ స్సంభావ్యతే సజ్జనై
రంభోధి ర్జలధిః పయోధి రుదధి ర్వారాన్నిధి ర్వారిధిః.

ఇదే సమస్యకుఁ బ్రాచీనతర మగు శ్లోకపూరణము:—

శ్లో. అంబా కుప్యతి తాత! మూర్ధ్ని విహితా గంగేయ ముత్సృజ్యతాం
విద్వన్ షణ్ముఖ కా గతి ర్మయి చిరం తస్యా స్థితాయా వద
రోషోత్కర్షవశా దశేషవదనైః ప్రత్యుత్తరం దత్తవా
నంభోధి ర్జలధిః పయోధి రుదధి ర్వారాన్నిధి ర్వారిధిః.

సీ. చెడిపి రాలొత్తినయమునుగుఁదమ్ములకును
గట్టుపయ్యెదఁ జించి చుట్టుకొనుచు
బయలైనకుచకుంభపాళులకును జంటి
శిశువుల మాటుగాఁ జేర్చుకొనుచుఁ
గనుగందులకు వడగాలికిఁ జాటుగాఁ
గచభరంబులు విప్పి కప్పుకొనుచు
బిడిసతురుము నీవియద్దాఁక సడలించి
చేలాంతము ముసుంగు చేర్చుకొనుచు

గీ. ఖానమల్కవజీరులమానవతులు
పాటుపరువున నీవు కల్బరిగ గొనిన
బ్రమసి దెసచెడి నలుగడఁ బఱతు రౌర!
యాహవోపేంద్ర! కృష్ణరాయక్షితీంద్ర!

మ. అలలం బాఱితి వేమి ? కృష్ణ ! పతిదేవా! కృష్ణరాయక్షమా
తలనాథుం డనివారితాన్న మిడఁగాఁ దద్బ్రహ్మణాపోశనం
బులకుంబోయె సముద్ర(మ్రగ్?) జీవనమిఁకం బూరించు నారాజు ని
ర్మలితాన్నోదకదానధారల విచారం బేల ప్రాణేశ్వరీ !

మ. నరసాధీశ్వరుకృష్ణరాయజగతీనాథా ! భవత్కీర్తికిన్
సురకల్లోలిని వీఁగి భర్గుని జటాజూటంబు ప్రాపించె నా
హరుఁడవ్వాహిని వార్ధిముంచుటభయస్వాంతాంగుఁడై పూనెనోఁ
గరిచర్మంబు కపాలమున్ భసితమున్ ఖట్వాంగమున్ శూలమున్.

సీ. అమితప్రతాపబాలార్కవిస్ఫూర్తిచే
నదన గోల్పడియె నయ్యుదయశిఖరి
భేరీధణంధణా ఘోరనాదములచే
వినుకొండ దుర్గంబు విఱిగిపడియె
వాహినీసవుతాబు (?) వాహాముఖంబురా
లక్కయై కరఁగె బెల్లంబుకొండ
క్రూరరాహుత్తఖడ్గకులిశధారలచేతఁ
గొలసి చెట్టువగట్టెఁ గొండవీడు

గీ. కూలె బెజనాడ కంపించెఁ గొండపల్లి
పగిలెఁ గటకంబు గగ్గోలుపడియె ఢిల్లి
యేకధాటిగ నీవు దండెత్తినపుడు
కీర్తిశోపాయధౌరేయ ! కృష్ణరాయ !

సీ. స్వచ్ఛశైవలగుళుచ్ఛచ్ఛయచ్ఛాయాళి
నవసుధానిధి లాంఛనము నణంచి
శంభుశుంభద్భుజాస్తంభదంభస్తంభ
శాంభవీవిగ్రహచ్ఛవి హరించి

భానుకన్యా సా....... .

.... దతిమి

... ...

. . ..

గీ. యెదురులే కెల్లచోఁ జరియించుచుండు
నభ్రగంగాంబుశరదభ్రశుభ్రజలరు
హాభ్రముప్రియదభ్రమాదభ్రమహిమఁ
బ్రబలు శ్రీకృష్ణరాయభూపాలుయశము.

సీ. ... . .తరాకాళీయ
ఘనశరాసనకళాకార్తికేయ
సగరహరిశ్చంద్రజననాయకన్యాయ
రక్షితసకలార్థరాజదాయ
కర్కశకదనరంగస్థలగాంగేయ
(గాయకసుకవిప్రకాండగేయ)
వివిధార్థివాంఛితవితరణరాధేయ
. . . . .

సీ జంభారిగంభీరరంభాకుచస్తంభ
సంభోగగరిమ నీసమరమహిమ
చింతామణిక్రాంతసంతానసిక్రాంతి?
శాంతికరంబు నీసత్యకీర్తి
ధాటీసమారంభ ఘోటీరణభేరి?
భేరీరవంబు నీభీమగరిమ
చండోగ్రదండమై ఖండించురిపునసి
ఖండించి వైచు నీ ఖడ్గధార
గీ. చంద్ర చందన మందార చారురుచిర
కుటిలగోక్షీర సురరాజ కుంతనముల

నవఘులించును నీకీర్తి యఖిలదిశల
కీర్తిరాధేయ! నరసింహకృష్ణరాయ!

అళియరామరాయలు.

క. సలకము తిమ్మం డనియెడు
వలుబీజము నాఁటఁ బ్రజలు బ్రతికితి మనఁగా
వెలసె నయొ రామరాయఁడు
ములు వుచ్చినచోటఁ గొట్టు మొత్తినభంగిన్.

విజయరాఘవరాయలు.

నాళీకభంగకృ దతీవ నదీనబంధుః
నక్షత్రపో నవసుధావిభవైకహేతుః
రాజా కి మిందురపి నార్యభిమానహారీ
రాజా పరం విజయరాఘవసార్వభౌమః.

బిరుదావళులు

విప్పర్లవారి బిరుదావళి

కాకతి ప్రభువుల సేనాధిపతు లగుడెబ్బదియేనుగురు నాయకులలో విప్పర్లవారి బిరుదావళి- స్వస్తిసమస సకల సామ్రాజ్యలక్ష్మీలక్షణాలంకార వీరగుణాభరణ విక్రమప్రతాప వైభవశృంగార సత్యహరిశ్చంద్ర శౌచగాంగేయ అన్నదానోదకదాన వస్త్రదాన సువర్ణదాన గోదాన భూదాన కనకదాన చింతామణి సకలవిద్యావిశారద నిజకులపార్థివవర్ధన కదనపూర్ణిమాసుధాకర బలవద్వైరి పొన్నయమహీపాల గోధూమఘట్టన ఘట్టరయమాన దోర్దండమండన కొలనిపుర మహీపాలకశిరఃకందుకక్రీడావినోద చిచ్చెటికోనయ కొత్తమాతంగఖండన ప్రమదరిపుకదనప్రచండ గండరగండ గండ

భేరుండ నిఖలజన ముఖఫలక శరణాగతవజ్రపంజర, స్వామిద్రోహ
కులాంతక కీర్తికర్పూరపూరితబ్రహ్మాండకరండ వేంగి చాళుక్య
హన్యాలవోడుగండ బిరుదరాజభయాకర ఏకాంగివీర చోడకటక
వజ్రప్రాకార సంగతిరక్షపాలక మానదుర్యోధన యేతాడిమాదినా
యని తలగుండుగండ కాసలసోముని గర్వాపహరణ పట్టెలమల్లని
ప్రాణాపహరణ దొడ్డవ భీమని దుర్గర్వహరణ కొల్లూరి బేతీని హల్ల
కల్లోల తిరుమల్లి నాయని దిశాపట్ట కొంగిమాయదేవుని కోలాహల
అల్లుత్రి పురారి మానవర్ధన చించెడి కొమ్మినాయని శిరశ్ఛేదన
దాడిమల్లని తలగుండుగండ ఆర్యభీము సప్తాంగహరణ బొంటు నాగ
దేవుని నిర్మూలన త్యాగనాగని దళవిభాళ వివిధ మణి ఖచిత కనక
దండ కిరీట ధవళ చ్ఛత్రచ్ఛాయావలయవేదిత రాజ్యలక్ష్మీప్రసన్న
చామరసమీచీన పిజితకరనికానీక శంఖునినద మూర్ఛిత రిపువాహినీ
కర నిజప్రతాప మహిమానుకూల కరవాల భైరవ గోకులమారి గోకుల
దిశాపట్ట దుష్టగోకులమానమర్దన రణమున పెక్కండ్రు నాయకు
లొక్కొత్తుగండ దివిచూరకార పులియమారోక్కలు గండ మండలీ
కరధూమకేతు మండలీకరమకరధ్వజ కటకనిబ్బరగండ హాత్తు
ముప్వారగండ తెరసావంత బారమండలీకరగండ తనకేలు బిరుదంబున
బుద్ధవర్మవంశవిస్తారక కమలగర్భచరణోద్భవ పరనారీదూర వంశ
విస్తారక అభిమానకురునరేంద్ర భటకోపకరతే నాయకాంచ్ఛామ్ల
వరరట్ల గోత్రపవిత్ర భటవిరోధికరతే నాయకాంచ్ఛామ్ల భట్టు వెడు
రేపుమధ్యాహ్న పరిగళతె నాయకాంచ్ఛామ్ల దేవబ్రాహ్మణ భటక
విదానసంపన్న శ్రీనారాయణదేవరకు యెడువేల గంగిధేనువుల సమ
ర్పించిన దానసంపన్నులున్నూ శరణాగతజీవరక్షపాలకులున్నూ దుష్ట
గోకుల పట్టితెచ్చే గోడార్ల చేత వారిహలాయుధంబులు ప్రళింబించి
త్రదక్కంబున చీరలు దడిపి చర్మసమేతంబుగా గొడ్గలకుబెట్టి వారితలలు

ఖండించి గొద్దులకు గుబ్బలు గావించి వారికవచంబు లొలిపించి గొద్దులకు పచ్చివిలాసంబు గావించి యెత్తించిన యెఱ్ఱగొద్దులున్నూ, కొంకణ ఘూర్జర ద్రవిడ ద్రామిళ ఉజ్జయిని యని నల్లాది రాజులు ఆదూరిబైళ్ళ ఏనుగుదళంబులతోఁ దలపడి తమపేరు చెప్పి యేనుగ తొండంబులు ఖండవిఖండశతఖండతుండంబులుగా వేసి ఆటలాడించి ఆ రాజులపడుతలలు పట్టితెచ్చి తమ్మేలిన కరికాళచోళ చక్రవర్తికి సమర్పించి ఆ నృపాలుండు మెచ్చియిచ్చిన ఆరాజ్య బిరుదపదసంపద లెట్టివనిన-ఏకశంఖంబులున్ను, ఎఱ్ఱగొద్దులున్ను, హనుమంతుపడియు, ఆలవట్టంబును, ప్రముఖగిరులున్ను పులికాలియొద్దున పులితోటలు పక్కెరసమెర పులితలాటంబును రెడ్డెరికంబును గండభేరుండమును గండభేరుండ తలాటంబును అరిరాయ గజాంకుశంబును దక్షిణదోర్దండమండితంబై శాసన యంగల పసుపుపావడ విక్రమార్చిత (దిత్య?) ధనంజయలోల సరికర్ణ ఖేచర శిబిజీమూతవాహనులు గల త్యాగసింహాసనాధీశ్వర పెరియూరి త్రికూటేశ్వరాది దేవ దివ్యశ్రీపాదపద్మారాధకు లైన విప్పర్లనాయంకులాన్వయాది బిరుదు విజయప్రశస్తి విజయీభవ.

పైశాలవారి బిరుదు

దివ్యశ్రీ పాదపద్మారాధకు లైనవిప్పర్లనాయంకులాన్వయాది విజయప్రశస్తి విజయీభవ-పైశాలవారి బిరుదు. గండరాదిత్య గండరశాప్య గండరమోగీత గండభండార సన్నూరునరువత్తు కొమరవేశ్యా భుజంగ చిక్కు తిరుకాళ హేమగళ ప్రధానికరగండ యిమ్మడిగండ నాయకరగండ ముమ్మడిగండ నాయకరగండ హత్తిత్తపామండలీకరగండ హత్తిగురుతో మండలీకరగండ కూడికాదోమండలీకరగండ కూడివిచ్చో మండలీకరగండ నెరటికోఁటో మండలీకరగండ అడ్డదోడి పెమమండలీకర

గండ కెంచుమండలీకరగండ కెరయుమండలీకరగండ గుజ్జమండలీకరగండ మొయిలుక్రింద మడమెత్తినడిచే మండలీకరగండ మిసినీరుకులో మండలీకరగండ కెరయు నరకులో మండలీకరగండ హిత్తిగలి బెదరి హత్తిత్తపో మండలీకరగండ మదనారి తలగుండుగండ విసర్పతల గోమండలీకరగండ బల్లాడదేవుని నీబలవంతుకు మదిద్దో మండలీకరగండ బల్లాడదేవుని యిందుకు మదిద్దో మండలీకరగండ బల్లాడదేవుని నీ ముందుకు మదిద్దో మండలీకరగండ భల్లాణ మోహినీ పేషిణీహనుమంత పార్థివపరశురామ అసురనర కందుకుద్బాళ్లి యందరోతాటంక విభాళ భట్టుబ్రాహ్మణ పంచాణుహటణ పరగసేనా సాలీనొంటిభృంగి భూపాలిమార్జవి తికుట తిర్యాచార్యవొాస బిరుదుగండ కోరటు మురారి నిడుదనిక్కరాయ తిదోడమండలీకరగండ బిరుదుల వెన్నుసమ్మెట ఖండేరాయ చౌహత్తుమల్ల కరికమల కలయబిలి యమ్మాడు ఆంతుంబొమండలీకరగండ తనయందుకూడు బంటందు కూడు తొత్తందుకూడు నాయబందుకూడు ముమ్మెమండలీకరగండ హన్నిబ్బరగండ హత్తుముప్పరగండ త్యాగిసహస్రబాహ వెల్లటూరి పురవరాధీశ్వర నృపదవంశోద్భవ పాంచాలదేశాధీశ్వర వైరిగజ భీమ దండోడుమండలీకరగండ యెల్లనాయంకుల నందనవనమవాలు గండ ముస్నుదేలు జవులున్నా కోలాముక మందునాలుకయు గల్లు నాయకాంచాము నల్లగిరి తెల్లగిరి నాయకాంచాము వంది తేగుడిచి వాసాల కింద ఖండేనాయకాంచాము గండిచెరువు కట్టయెక్కి దొడ్డమారెమ్మగ విని దూరేనాయకాంచాము కాసారవల్లని బెంకోలుగండ కందూరి సోమని బెంకోలుగండ బెండపనాయని బెంకోలుగండ కొండపనాయని దిశాపట్ట మొగులువలె గూడి మంచువలె విచ్చే నాయకాంచాము 'పిశాల' కులకమలమార్తాండ భతుతలాట రాయరాహుత్తవేశ్యా భుజంగ దేవబ్రాహ్మణశ్రీపాదపద్మారాధకు లయిన పిశాలనాయం

కులాన్వయాది బిరుదు విజయప్రశస్తి విజయీభవ.

ఈ బిరుదిచ్చినవాడు పోతుగంటి మైలానేండు. తెలుగుబిజ్జలుని గెలిచి బిరుదుదెచ్చినందుకున్నూ పోతుగంటి మైలానేనినుండి చింతపల్ల శింగమనేనిదాకా వంశావళికిన్ని యివే పద్యాలు.

సీ. బలిమిఁ బ్రతాపుని కొలువునాయంకుల
కుంచలు మాన్పినగురుభుజుండ!
భువి దొడ్డమారెమ్మగవిని దూరుచు నర్గ
నసను విద్వేషినాయకుల మగఁడు
యెలమి డెబ్బాదేద్గురను గొల్చిరా ?
రుద్రదేవునవంద భద్రగజము
పఱతేర నందఱు పాఱంగఁ గరి ద్రోచి
హరిదంతిభీమకుఁ డనఁగ బరగె

గీ. ధరణిలోన వెలయ దండోడుగండాంక
భీమనృపతిపుత్ర పృథులగోత్ర
పోతుగంటి మైలభూపాల నీచేతి
హేతి కెదుగు నిల్వ నెందు లేరు.

సీ. మాసిసికొండొద్ద మన్యవేశ్యాభుజం
గాంకు బొమ్మయదేవు నాజిఁ బరపి
యీసులపై బడ్డ పోసంగికడదాఁక
పరగ మంగయనేని భంగపఱచెఁ
బోరిలో మెఱయుకొండూరి నల్లయరెడ్డి
నీఱె వాలిచె చిదులేటిబయట
కుప్పరపల్లొద్ద నుద్ధతిఁ బైబడి
ఢిల్లీ తురుష్కుల ద్రుళ్లడంచె

గీ. బిజ్జలనృపాలు గెల్చి తా విశదకీర్తి
ధర్మగతి నిల్పె భీమభూధవుని సుతుఁడు
వైరిగజభీముఁ డమితసత్త్వప్రయశుఁడు
ఘనభుజాశాలి యగుపోతుగంటిమైలి.

సీ. ఢిల్లిలో సులతాను తొల్లివేదిధరాది
దక్షుండు ప్రత్యక్షసాక్షిగాఁగ
మహనీయజయశాలి మలికినేమారుండు
జగదేకశూరులు సాక్షిగాఁగ
సహజసాహసయుద్ధసన్నద్ధనరభటా
శ్రయ మైనదాకోటసాక్షిగాఁగ
... ...
... ...

గీ. సూర్యవంశోదయఖ్యాతుఁ డార్యు తెలుఁగు
బిజ్జలనృపాలు గెల్చెఁ దద్భీమబలుఁడు
వైరిగజభీముఁ డమితసత్త్వప్రయశుఁడు
ఘనభుజాశాలి యగుపోతుగంటిమైలి.

స. మాయురే భాశోరమల్లసంహరణాంక
చాఁగురే తెలుఁగుబిజ్జళవిభాళ
హాహా సముత్సాహయరివీరగజభీమ
మేలుమేలు కులపిశాలగోత్ర
హోహో సత్కీర్తిసముచ్ఛ్రితబ్రహ్మాండ
హోహో ప్రశస్తదండోడుగండ
అవుర పాంబాదేశహన్నిబ్బవరగండ
భళి బేతిదంప భూపాలదళన

గీ. యనుచుఁ గొనియాడుదురు నిన్ను నర్థివరుఁ
మగధమాళవనేపాళమత్స్యసభల

విభవనాభాగ మైలభూవిభునినాగ
భీమభూపాలు సత్పవిత్ర పృథుచరిత్ర.
సీ. కుటిలశాత్రవశోపకొల్మికాంశలఁ దేలి
ఘనరిపునేత్రజాకంట నిల్చి
యరిర క్తధారచే నందంద పదనంది
శత్రుపత్నపుఁ గరసాన మెఱసి
పగదశ్రొవ్వనఁ జికిలిబారుగా నమకూడి ?
సమదారిమొనచాయఁ జాయమించి
యధికకంఠాంతరం బనుబలువర చొచ్చి
కాలకూటపులో హాకాంతి మెఱసి
గీ. చటులభేతాళ కమ్మరి చాతఁ బ్రబలి
నెగడె జయమార్గగుణరాశి నీకరాసి
నరనుతోదారనాగ భూవరకుమార
యమితవిభవేంద్ర పోతుగంటపుబలేంద్ర !
ఉ. వల్లభ భోగభాగ్యసురవల్లభ చారువివేకశారదా
వల్లభ నిత్యసత్యరఘువల్లభ ధర్మవిచారద్రౌపదీ
వల్లభ వాగ్విలాసఫణివల్లభ కాంతిచకోరశారదా
వల్లభ చింతపల్లుపురవల్లభ అబ్బనృపాలువల్లభా !
మ. అదె ఛత్రం బదె చామరం బదె హయంబన్న భయభ్రాంతులై
కదనోర్వీధరచాపచక్రధృతికాఖడ్గాదిశస్త్రాస్త్రిముల్
చెదరఁ వైచి తదీయవైరులు గిరుల్ సంప్రాప్తులై మొక్కరే
... ...

అతని కుమారుండు

ఉ. ఖండన మాటపట్టు జయభామిని నెచ్చెలి చండవిద్విష
న్మండలి యంగరక్తములు మానక పానము లానుచుండ ను
ద్దండవిదాకినుల్ సఖులు తక్కినభూతము లర్థ లిమ్మహిఁ
ఘుండియరాయవల్లభుని గన్ననృపాలకరాసిపుత్రికిన్.

అతని యనుజుండు

సీ. ప్రతిపక్షసుందరీబంధురస్తనముల
పసపుఁ బయ్యెదలకుఁ బాయునెలవు
రిపురాయభామినీవిపులధమ్మిల్లంబు
విరులనెత్తావికి వీడుకోలుపు
శాత్రవకామినీచటులనేత్రంబుల
కవిశాటుకలకును గానివావి
యరిరాయభామిని యరుణాధరంబుల
సొబఁగువీడెములకుఁ జుక్కయెదురు

గీ. చేసె నాకార ధాత్రిని జేతరాశి
వైరిగజభీమ వల్లభేశ్వరకుమార
కమలహిత తేజ కామినీజనమనోజ
చిరతరాటోప సింగభూపప్రతాప!

ఈ సింగమనేఁడే రావుచాళీతివరాల సింగమ నాయని భావ మఱది-అతని యనుజుండు,

సీ. ఘనతరదండోడుగండప్రచండ నీ
కభ్యుదయపరంపరాభివృద్ధి
వైరిగజాభీమవనరాశిగంభీర
ధనకనకవస్తువాహనసమృద్ధి
ఖండియరాహుత్తమిండ విక్రమబాహు
శౌర్య నీ కెపుడు నైశ్వర్యమస్తు
విలసిల్లుతెలుఁగుబిజ్జలురాయసప్తాంగ
మలరెఁ నీకును సుదీర్ఘాయురస్తు

గీ. వాలుగడ్డంబు మెండైన వ్రేలుచెవులు
యిలకకోలెముఖము వోడునాలుక గలుగు

వైరులకు మిండ వర్ధిలు వసుధలోన
భాగ్యసంతృష్ణ వల్లభూపాలకృష్ణ.

ఇనుగాలవారి బిరుదావళి

స్వస్తి సమస్తమహామండలేశ్వర మహాసామంతపదవీసమేత ఉత్తరదిగ్భాగపూర్వసింహాసనాధీశ్వర అయోధ్యాపురసామ్రాజ్యలక్ష్మీనిర్వాహక హరిశ్చంద్రమహారాజ రాజ్యస్థవిశేషకార్యధురంధర లోహితాశ్వదక్షిణభుజాదండ భగీరథ స్వ (ల) కార్యవిస్తారక అనవేమ మహీపాలుని సకలసేనాధీశ్వర దితిపురమహారాజరాజ్యభారక ఇక్ష్వాకుసేనాసమరముఖరవికులాంభోనిధి హరిక్రీడావినోద చంద్రభూపాలపాదపంకజభ్రమరాయమాణ దశరథమనోరథ సౌమిత్రల చతుర్దిక్షు మహామండల మండితాయమానరామభాగీరథ లక్ష్మణ శత్రుఘ్న కార్యనిర్వాహక మహోత్త్రిపురవరాధీశ్వర శ్రీ లక్ష్మణదేవ మహాపట్టాభిషేక మహోత్సవ మహాసంతుష్ట కరికాళచోళ రాజ్యసముద్ధార కావేరీతీర శ్రీరంగనామధేయ దివ్యశ్రీ పాదపద్మారాధక చతుర్థకుల సుధార్ణవ సంపూర్ణచంద్ర రాజేంద్రచోళరాజ్యప్రతిపాలక సమరముఖహనుమంత యినుగాలగోత్ర కదనత్రినేత్ర యన్నిచ్చి కుడువ బెట్టు నాయంకరగండ కార్యబృహస్పతిస్వరూప ఘడికోట మల్లాయలిదాయరాక్షసపయికి వనకుఠార శత్రుకులనిర్జిత అరిబలతల్లడ సాహసాభరణ గిరిదుర్గ వజ్రాయుధ స్థలదుర్గహాలాయుధ వనదుర్గవైశ్వానర జలదుర్గ బడబానల సత్యహరిశ్చంద్ర యందు వొబ్బర్న సముఖంబున పంజోళ్ల పడమట బండ్లవాగున బలాన పులిని బొడిచిన సబలసహస్రబాహు పులియ మార్కొలుగండ బాహుబలభీమ వైరిగజవిదళపంచానన సమరముఖరామ దాక్షిణ్యపారిజాత పరివార

సంగడి సన్నాహ అఖిలజనపురుహూత ఆశ్రితపారిజాత పాలూరి పుర వరాధీశ్వర శ్రీ నరసింహదేవ దివ్యశ్రీపాద పద్మారాధక—

ప్రతాపుం డిచ్చినబిరుదంబు లెట్టి వనినను వర్ణతలాటంబును నుభయవింజామరంబులును న్ని ఇత్యాది నామాది ప్రశస్తిసహితులయిన యినుగాల నాయంకులాన్వయాది బిరుదు విజయప్రశస్తి విజయీభవ దిగ్విజయీభవ—

ఆరవెల్లివారిబిరుదావళి

స్వస్తి సమస్త గుణగణాభరణ చంద్రచూడామణి కృతివరాభరణ పరివారభరణ సమరసమయమార్తాండ వీరలక్ష్మీనివేశ్వర ఆరవెల్లి పురవరాధీశ్వర దశదానవిలాస నిత్యదాన మాధవ పరబలావిలంబితభీమ వితరణ గుణస్తంభ ఆశ్రితవల్లభ భండనవీరావతార కదనప్రచండ గండరగండ గండభేరుండ యేరున తొండని నక్షిణ భుజాదండ కామినీజనమనోవల్లభ నాస్తింబరగండ నాలువాంబరగండ నరగజకేసరి పన్నిమార్కొలుగండ పరగండ భైరవ మెకుృడుగాండ్ల దీకొదిగురువ విలువిద్యపరశురామ పులితలాటరాయరాహుత్త వేశ్యాభుజంగ శ్రీకృష్ణవేణ్ణాజలక్రీడావినోద చోడాలుండిచ్చిన చోతందిరిన్ని భల్లాణు డిచ్చిన బల్లపందిరిన్ని ముత్యాలపందిరిన్ని యేకశంఖంబును నీలచ్ఛత్రవింజామరంబులుం గలిగి సేతుబంధ రామేశ్వరదేవదివ్య శ్రీపాదపద్మారాధకు లయిన ఆరవెల్లినాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

అలఘుచర్లవారి వంశావళి.

స్వస్తి సమస్త భూమండల మండితభుజాదండ కీర్తికర్పూర వక్త

మాన సాహిత్యవినోద సకలదానవినోద పురసురధాన బవురయ కోలా
హాలపతిహితాధారక విశ్వలోక కరుణాపారిజాత అరిరాయనాయంక
మంగళసూత్ర పవిత్ర గర్వితరిపురాజ కదనకాలకంటక అరిరాయ
హృదయభల్ల మూరురాయవేట భల్లాండ రాయకొమరుహన్నిబ్బర
గండ సప్తసంతాన సమర్థ సంగడి రక్షపాలక మానదుర్యోధన
అసహాయశూర అరమనిగొండియరగండ అంచమనేని గొండియర
గండ స్వామిద్రోహరగండ అర్థప్రాణ పంచకరగండ పతిహితా
భరణ ప్రజమెచ్చుగండ బంధుజన చింతామణి పరనారీదూర
తురగారోహణ రేఖారేవంత ఆరట్లరాయరాహుత్త వేశ్యా
భుజంగ అదనెన్ని సప్తదిశా నాయకాంచ్ఛాళ్లు మృదుమని సామంతర
గండ ఉభయదళపూజలింగము చరుకుకేతారెడ్డి తలగుండుగండ బిరుదు
బిసగొమ్ము రాయరగండ కస్తూరి కర్పూరకావినోదిరాయకొమార వీర
తాణిరాయకొమరు వుత్కళ ఖటవీరలలాట కాంతిమాళవ రాయూత్సాళ్ల
సమరముఖ హనుమంత సాహస సామంత జలధిబడబానల కృష్ణవేణ్ణా
జలక్రీడావినోద మృదుకొలని వీరక్షేత్రాణో భారతికమల్ల పారావార
చతుర్దశ అభంగభార్గవయేకాంగివీర వీరావతారరాయనాయంకయేనుగ
విధి ఆఖట్ట రాహుత్త విభాళ సంగ్రామభీమ అవుటకోట కొమర
భయభంగవర్జిత రణవిజయపరాక్రమ విజయలక్ష్మీనివాస వైరిసామంత
రాగొలకతారిరాయకాలానల శరణాగతవజ్రపంజర చాతుర్యభోజరాజ
భూదానబలీంద్ర అన్నదానహరిశ్చంద్ర అరిరాజకోపకాలాగ్ని రుద్ర
ఉద్దండరాజోరగవైనతేయ రాజమార్తాండ చౌహత్తుమల్ల విషమధాటీ
పాంచాల గిరిదుర్గదహనదావానల స్థలదుర్గహరణహలాయుధ జలదుర్గ
జలధిబడబానల మండలీకర వీరక్షేత్రాణో (జఝూరు ?) దంతావళ ప్రతి
ధనుః కోలాహల కెరుదాడు నాయంకరగండ బిరుదు యీసడించు
నాయంకుల తలగుండుగండ లాలుసరి బిరుదాంక వర్తమానవైభవామ
రేంద్ర దేవబ్రాహ్మణప్రతిపాలన భటకవిజనస్తోత్రపాత్ర.

పల్లవుం డనురాజు యేర్వసింహాసనంబున కెత్తి నడచిన యేర్వ రాజు తమ అలఘుచర్ల నాయకవర్గంబుల బిలిపించి కదనంబున కేర్ప రచి తురంగంబులవల్లన కంటి ఛత్రికాయుధ ప్రవీణులై పంచమహాలా యుధంబులతో పురంబు వెడలి యుద్ధసన్నద్ధుడై తలపడి భద్రగజం బులు కయ్యంబున కెదిరినట్లు సింహంబులు పోరాటంబునకు చేరినట్లు ఒండొరులమీద తమ ఖుండంబు లెత్తి మొత్తిన తుత్తునియలై వీర భటుల శరీరంబులు కరంబులు చరణంబులు బాహులు శిరంబులు ఉత్తుంగతరంగంబులైన తురంగంబులను ఖండతుండంబులై పడిన గజ తండంబులను ఛత్రికాయుధంబులు వైచి శరణంబు వేఁడిన గాచి పల్ల వుల బిరుదంబు గైకొని తమ్మేలిన యేరువరాజు సముఖంబున బెట్టి విన్నవించిన ఆ నృపాలుండు మెచ్చియిచ్చిన బిరుదంబు లెట్టివనిన - నిత్యకల్యాణమున్ను, పచ్చతోరణమున్ను, తిరుమణిన్ని, నాగబంధ మున్ను, ఉభయకులపవిత్రముంగల పల్లవవంశోద్భవుని బిరుదంబులు ఉజ్జ్వలతలాటంబును అర్ధనారి తలాటంబును కవితలాటంబును ధవళ చ్ఛత్రచామరంబులున్ను యెర్వరాజు తమ అలఘుచర్ల నాయంకుల బిరుదంబు లిచ్చిన యెర్వరాజు స్థాపనాచార్యులైన పంచపాండ్యవరద గోపాలదేవదివ్య శ్రీపాదపద్మారాధకులైన అలఘుచర్ల నాయంకు లాన్వయబిరుదు విజయప్రశస్తి దిగ్విజయీభవ—

పసుపులవారి బిరుదావళి

స్వస్తి సమస్తపసుపులసింహమ పసుపులగోత్రపవిత్ర అరిగండ భైరవ మణికంటినారాయణ మేదినిమీసరగండ స్వర్గమర్త్యపాతాళ త్రిభువనదాతలశిరోమణి రాచూరిదుర్గ ప్రతిపాలన ముడిగంటి వీర క్షేత్రాణో భారతికమల్ల గోనంగి ములుసనిమీసాలతో తల ద్రుంచిన

మీసాలమండలీకరగండ ఝుట్టిభల్లాణ హల్లకల్లోల చరుకుమురారన్న సప్తాంగహరణ కర్తెరగండకరశిరచ్ఛేదన గోనెగండ్ల పూర్వసింహాసనాధీశ్వర దేవళేశ్వరు వంశపారావార పారిజాత శ్రీమద్రామాయణ కృతినాయంకులైన పసుపులకులాన్వయబిరుదు విజయప్రశస్తి విభవ విజయీభవ దిగ్విజయీభవ—

రేపాలవారి బిరుదావళి

స్వస్తి సమస్తరేపాలసింహాము పాతాళగరుడ మన్మధనాథ సుబ్బినాటిగొంగ ఘడియంకసింహాము ఘడికి బోరుదలుప కన్నడమన్నె నితల గుండగండ నిడదవోలి వీరక్షేత్రాణో భారతీకమల్ల తెల్లతలాటరాయ రాహుత్త వేశ్యాభుజంగ కోలాహాక నాయంకరగండ బిరుదు తెల్లిహన్నిబ్బరగండ రాయగజసింహాము కొంకణ రాజ్యస్థాపనాచార్య కొంకణ రాజ్యత్రికర్త అవుట కోటకొమర భయ భంగవర్జిత కర్ణాటకమదవిదారణ అ(రి)జాత హనుమంత వైరిగర్భ నిర్భేదన మన్నెకాలాంతక సంగరవిజయ కిరీటి సంతానదాన చింతామణి సంగీతగంధర్వ కిన్నరేశ్వర సాహిత్య విద్యాకథాభరణ విద్యల భోజరాజావతార విజాపురీహల్లకల్లోల విరుగు లేని మన్నెవిభాళ గెల్పులరాయ రాయసాహత్తుమల్ల గిరిదుర్గరాయమానమర్దన దొరుసు మన్నెవిభాళ—

ఓరుగంటి ప్రతాపుని సేనాపట్టభద్రుడైన కీర్తిబిరుదాంకులైన రేపాలనాయంకుల బిలిపించి గబ్బినాటిరాజులమీదికి దండెత్తుమని చతురంగసబలమేతంబులతో గదలి రణంబునకెదరి వారితలలు ఖండించి గబ్బినాడు తమకు సింహాసనంబుగా జేసుకొని తమ్మేలిన ఓరుగంటి ప్రతాపునికి విన్నవించిన ఆనృపాలుండు మెచ్చి యిచ్చినబిరుదంబు లెట్టి

వనిన— తెల్లపట్టుతలాటంబును తెల్లడాలు డమారంబును తెల్ల పావడ యును ధవళశంఖంబులును ముత్యాలజగజంపు అరుణచ్ఛత్రచామరం బులును మొదలయినవి రేపాలనాయంకులకు బిరుదంబు లిచ్చిన బెజ వాడ మల్లేశ్వర దేవదివ్య శ్రీపాదపద్మారాధకు లయిన రేపాలకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

సన్నగూరివారి బిరుదావళి

స్వస్తి సమస్త నిరుపమమాణిక్యమ పూర్వసింహాసనాధీశ్వర మూరులోకరగండ గండరగండ యిరుదత్తుగండ గండగోవాళ కాంచీ రక్షపాలక చోడరాజ్యస్థాపనాచార్య నాయంక చరువు భంగార భరత సంగీత తాన పరివారసంగడిసన్నాహ పరనారీదూర పరమమాహేశ్వర పరపురుషార్థక కుమారకంఠీరవ భట్టును గడపనిగండ పరదళవినోద పరమన్నెభయంకర ధాంతిమన్నెవిభాళ బహుధాన్య స్థాపనాచార్య పొన్నబలనాథ దేవదివ్య శ్రీపాదపద్మారాధకులయిన సన్నగూరి నాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి.

పెంపాలవారి బిరుదు

స్వస్తి సమస్త పంచమహాశబ్దానురాగ పంచమహాసామంత సింహాసనాధీశ్వర పరనారీదూర సద్గుణాధార పరోపకార పరమన్నె పరమేశ్వర పరబలసాధక పరబలనిరంకుశ వితరణగుణకర్ణ దానమాన (గానతాన ?) విద్యాధర ప్రజమెచ్చుగండ బంధుజనచింతామణి భరత సంగీతసాహిత్య రత్నాకర నాయకరత్నమ నవరసరచనాచార్య సత్య హరిశ్చంద్ర శౌచగాంగేయ గోబ్రాహ్మణహితార్థక చారుకుల దీపక పెంపాలగోత్రపవిత్ర యెర్వరాజురాజ్యమూల స్తంభమ చౌషష్టి విద్యా

కళాప్రవీణ స్వామిద్రోహరగండ దొడ్డభీమదేవుని శిరచ్ఛేదన రణరంగ విజయసన్నాహ ఆప్రగోపుదిశాపట్ట కాసుల సోమునిగర్వహరణ పట్టెస మల్లుని ప్రాణహరణ సమరనిశ్శంక మన్యభీమనాయని మానమర్దన మన్యమాదినేని దళవిభాళ మన్యపాతనితలగుండుగండ పరబలమేఘ పవన అప్రతిహతప్రతాప వైరితిమిరమార్తాండ మల్లమహారూప మానమర్దన రూపకందర్ప లక్ష్మీలక్ష్మణసంపన్న విక్రమాదిత్య అంజనాపుత్ర అహితపటలనికరలంకారి పదహారనచేకోలు పార్థివ పరశురామ దీక్షాకుమార మొర్వతొండ భూపతిదక్షిణభుజాదండ కటకభల్లానిగర్వాపహర మొరుగుటలుగులు పొడగని పొడవలువు నాయంకరగండ ఉత్తమగండ ఉభయరగండ గండరగండ గండభేరుండ బత్తీసాయుధప్రవీణ హొన్నకట్టో కుదిరకట్టో నాయంకరగండ హత్తుముప్పరగండ తురగారోహణ రేఖారేవంత అజ్ఞాదండ ప్రతిజ్ఞాపరశురామ కమలపురి పురాన్వయ కోదండనారాయణ వివేకదేశాభివంశావతారులయినవారి బిరుదంబులు భీమారావు ముత్యాలతలాటంబును కనకదండెంబును గరుడతలాటంబును చామరంబులును పంచవన్నెవాద్యంబులును గల పెంపాల కులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ దిగ్విజయీభవ—

పొన్నవల్లివారి బిరుదావళి

స్వస్తి సమస్త పొన్నవల్లిసింహము పొన్నవల్లి గోత్రపవిత్ర రాయయిమ్మడి బిరుదవిఖ్యాత త్రిభువనదాతలరాయ మెండెద్ద మండలీకరగండ డబ్బుకుడుబుకులమారి డంబుకులతలగుండుగండ డంబుకుల నిర్ధూమధామ సనకునాయంకరగండ వికటనాయంకులతలగుండుగండ సమరగాంగేయ యేకాంగివీర శత్రురాజగజసింహము మదమత్తి

మడమదిరిగే నాయకాంఘాప్ల చిన్నగిరిదుర్గవిభాళవ స్తేటిరాజులతలగుండు గండ కానులసోఘనితలగుండుగండ అవుటకోటవిభాళ వైరిగర్భనిర్భేదన బొమ్మయదేవుని నిర్ధూమధామ వోరుగంటికోట విడిచి కోటకు బొయ్యేనాయకాంఘాప్ల కుట్టమన్యవిభాళ వోరుగంటి ప్రతాపుని దక్షిణభుజాదండ ప్రతాపరామావతార దలబిరుదురగండ రుక్మాంగదుని ద్వాదశిచూరకార వెనకముందర చూచేవైరినాయకులమిండ భానుగంటి పట్టణప్రాకార ఉదయరాజు రాజ్యస్థాపనాచార్య కనకవసంతరాయ బహుబిరుద పంచఘంటాపట్టుతలాట రాయరాహుత్త వేశ్యాభుజంగ పొన్నెపల్లి గో(ఖ)? నాథదేవదివ్య శ్రీపాదపద్మారాధకులయిన పొన్నెపల్లి నాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

వెదునూళ్ళవారి బిరుదావళి

స్వస్తి సమస్తవెదునూళ్లపురవరాధీశ్వర దాతలదాతరాయ ధర్మస్వరూప అన్నదాన అమృతదాన గజదాన తురంగదాన గోదాన భూదాన కన్యాదాన నవరత్నదాన మహామండలేశ్వర అనవరతదాన ధారాప్రవాహ వైరిడబ్బైయేనుగురువెలమకులభుజగ సప్తవిషయ నాయకాంఘాప్ల సమరముఖహనుమంత సంతతదానకర్ణ గజతురగ రేవంత కాకతి రాజసేనాపట్టభద్ర కాయథాన్యము కొరువట్టి నాయకాంఘాప్ల భట్టకవిజనస్తోత్రపాత్ర పంచపాండ్య రాయహల్లకల్లోల ముత్యాలతలాట రాయరాహుత్త వేశ్యాభుజంగ శ్రీరామేశ్వరదేవదివ్య శ్రీపాదపద్మారాధకు (లయిన.........?) ధవళచ్ఛత్రంబును మౌక్తికచ్ఛత్రకిరీట నవరత్న భూషణాది దుకూలాంబరంబును గలవైన వెదునూళ్ళకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ దిగ్విజయీభవ—

వేరట్లవారి బిరుదావళి

స్వస్తి సమస్తవేరట్లసింహామ వేటభల్లాణ అణకుమీానరగండ నరియకరబేతాళ వరప్రసాదక సువర్ణతలాట రాయరాహుత్త వేశ్యాభుజంగ అభిమాన లక్ష్మీనివాస వేరట్లకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ దిగ్విజయీభవ—

రేవునూళ్లవారి బిరుదావళి

స్వస్తి సమస్తరేవునూళ్లపురవరాధీశ్వర బిరుదు బిమ్మిడ్డుగండ చెనవునాయకరగండ కూడివిచ్చోనాయంకరగండ కూడికాదోనాయంకరగండ దప్పితలగుండుగండ జాదురతలగుండుగండ గురిజాల గణపతి కంవకుద్దాళ ముమ్మడిసింగతలగుండుగండ ముమ్మడిబైచతలగుండుగండ త్రిభువనపట్టర్లగొంగ పట్టర్లమానమర్దన తెలుగు దేశాది తెలుగు రాహుత్త పొమణిపతెకొమరాంఛామ్లు అర్ధనారీతలాటేశ్వర చలువరగండ శలగోలపార్థివ మొగులువలెగూడి మంచువలె విచ్చి పొయ్యే నాయకాంఛామ్లు వరదళము పొడగని దేహమందు (జొడురాగెవప్లు?) కాళ్లపాదుకలు మెట్టేనాయకాంఛామ్లు అర్ధనారీతలాట రాయరాహుత్త వేశ్యాభుజంగ దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకులైన రేవునూళ్లకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

వల్లచెళ్లవారి బిరుదు

స్వస్తి సమస్త వల్లచెళ్లపురవరాధీశ్వర రాయనాయంక గండభేరుండ వికటనాయంకులతలగుండుగండ చంద్రగిరిసోమనాథునిదిశాపట్ట కులుగొండవీరక్షేత్రాణో భారతీకమల్ల భట్టును గడవనిగండ ఉజ్జయినీ పురవరాధీశ్వర ఘుడికోటమల్లని తలగుండుగండ ఘామూరి

ప్రాంతీక మంగళభావ పల్లికులరాజవిదారణ జేగనాగదేవుని తలగుండుగండ ఉత్తమగండ వైరిగండ గండరగండ గండభేరుండ కొట్టలకేతినేని ప్రాణాపహార చీకటిరామనాథుని శిరశ్ఛేదన ఆర్యభీముని సప్తాంగచూరకార బొంటునాగదేవుని దళవిభాళ రాయనాయంక సురియకరభేతాళ కాలిపీఠంబును కంచుడమారంబును గరుడధ్వజంబును మౌక్తికంపు ఛత్రంబును ముత్యాలతురాయి గలవాడ ఉదయరాజురాజ్యస్థాపనాచార్య శ్రీ లక్ష్మీనారాయణ దేవదివ్య శ్రీపాదపద్మారాధకు లయిన ముత్యాలతలాటరాయరాహుత్త వేశ్యాభుజంగు లయిన పల్లచెళ్ళనాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

జంబులూరివారి బిరుదు

స్వస్తి సమస్త భువనాభ్యంతరనిరంతర ఆదిగర్భేశ్వర అనవరత భూసురాశీర్వాదసంపన్న సకలవిద్యావిశారద శరణాగతవజ్రపంజర ఉన్మదన మదనమోహన వశీకరణసంతాప కామినీ పంచబాణావతార అరిరాయ హృదయమాహేశ్వర మూడురాయచుట్టుల భల్లాడ అలవూరి జోగుల పరమేశ్వర వరప్రసాదక డబ్బదేద్గురునాయంకులను బంతిగాకెట్టి చక్రక్రమంబుగా విడిపించినట్టి నరవర సమరఘోరభంగప్రతాప గోపికొండ దానవమురారి త్రివిక్రమచూడామణి కంచిచూరకార గణముల్లుతలగుండుగండ అల్లుభీమునిసప్తాంగవైరి కంచి కొడిచి కంచి తలుపులు డిచ్చి ఆలవూరి బాలబొమ్మేశ్వరదేవనగరికి యెక్కి తలుపులు దాటించిన యడబలరాయ ఝుంగిలమన్నియరగండ ఝుంగిలమన్నినాయకాంభామ్ల బళితవిషితలగుండుగండ చండమార్తాండ భూరిదేవునితలగుండుగండ పైడిపెనకె వీరప్రవేశ చాంగుతొండమనేని తిక్కన్నేని తలగుండుగండ చాంగువారి చాంగుమండలీశ్వరగండ అదట్టు

మండలీకులు అడ్డలున్నారు దుష్టమండలీకులు వొడ్డెన వున్నారు. రణమందు మార్మలసినరావు తుట్టంకవన్నె సున్నారు. రాయమన్నె మృగవేటకాడ ఉన్నప్పటికిన్ని మోగుండుమారు పీటికిన్ని మోగుండు అక్కడిసహస్ర బాహాదోని దోసుబామల్ల కార్తికోమరురాయాం ఘామల్ల నిత్యకల్యాణమున్ను పచ్చతోరణమున్ను గలిగి వారణాశి దేవదివ్య శ్రీపాదపద్మారాధక పంచవన్నెతలాట రాయరాహుత్త వేశ్యాభుజంగ త్రైలోక్యమల్ల భుజబలభీమ పాండ్యరాజగజకేసరి పాండ్యరాజ్యస్థాపనాచార్య అవుదుంబరాభరణ గండహస్తి గండనారాయణ రాగివాశి తెలుగుబొమ్మదళవాయ మాయదేవాచ్ఛామల్ల జంబులూరి పురవరాధీశ్వర కలవరోలనిగుండ భూపతిశిరఃఖండన రాథాంక నిర్ధూమధామ మేడిపల్లికంచినేని శిరచ్ఛేదన చాంగూరి గజహత్తురాయ రగడకురాయ కోలాహలమంత్రిమారకార పసవుల నిర్ధూమధామ ఆశ్రితపారిజాత దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకులయిన జంబులూరినాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

దేసట్లవారి బిరుదు

స్వస్తి సమస్తదేసట్లసింహామ సూర్యవీర్య సంకర్షణ ప్రజజెచ్చుగండ చెంచుమలమారకార మన్యదేగనితలగుండుగండ మదఘరోధుల మానమర్దన మారుకుమారు మలయురాయకరగండ కూటువమూ కగుండెడిగుల దేదీప్యమాన దేసట్ల పురవరాధీశ్వర రాముని దూత రావణుని చెంకులుగండ కుంభకర్ణాదుని ముష్టివిదారకా పందిటి మీాదిగుండ పడనున్న పిడుగ నీళ్లలోనిముల్ల డెప్పరపు నాయనాయంక రాయనాయంకుల శిరఃఖండన రాయనాయంకులకు సీమ్మలోనింకెల ? దన్నాలకోటరాయవేశ్యాభుజంగ శ్రీమల్లికార్జున దేవదివ్య శ్రీపాద

పద్మారాధక దేవబ్రాహ్మణ స్థాపనాచార్యు లయిన దేసట్లకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

అరట్లవారి బిరుదు

స్వస్తి సమస్త అరట్లపురవరాధీశ్వర అరిరాయభయంకర ఆశ్రితపారిజాత అనవరతభూసురాశీర్వాదసంపన్న అరులహృదయ శూలమ మదమచ్చరులతలగుండుగండ సమరనిశ్శంక సంగ్రామరాయ సంగరకిరీటి సకలదానవినోద సంగీతసాహిత్యభరతవినోద భట్టజనకవి బాంధవ పతిహితహనుమంత భండనభీమ మొకశెకేనుదురాహుత్తుల గండ గండలవోరుగల్ల భలానికోలువున బల్లమదహస్తిని వకట్టు అట్టు మట్టను వకట్టును వంచింపగా అరట్లు అరట్లు అట్లుకొని తోలివి డెమున్న తోలికట్న మున్న పుచ్చుకొన్న మొల్లమూరిబిరుద రాఘువ వరకుమార ద్వాదశి సోమవారమునాడు యలమింట పడమటిబైట కరెమల్లిదేవునితో తలపడి యుద్ధంబు చేసి సేనలనున్న అతనిన్ని తెగ టార్చి అర్ధనారీతలాటంబు పుచ్చుకొన్న అతులితబల్లిదుండ కామినీ చిత్తచోర మన్యమృగవేటకాడ బిరుదురాజుల బెంకోలుగండ తురగా రోహణరేఖారేవంత కోదండనారాయణ దేవదివ్యశ్రీపాదపద్మారాధకు లయిన అరట్లనాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

పాలూరివారి బిరుదావళి

స్వస్తి సమస్త పాలూరి సింహమ పాలూరిపురవరాధీశ్వర కంచి చూరకార జగమల్లు తలగుండుగండ గంగేశ్వరభైరవుని పురంబు నాట బాదించి ఖండించిన సురెలాంఛనబిభాళ చలమర్తిగండ భట్ట (కవిజన)

బాంధవ దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకు లయిన పాలూరినాయకుం
కులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

మల్లెలవారి బిరుదు

స్వస్తి సమస్త మల్లెలపురవరాధీశ్వర వోసబిరుదురగండ వొడ్డియ
దళవిభాళ రాయదండిపెదమోట్ట గండమన్నీలమారి చిక్కమగరుడ
తలాట రాయరాహుత్తవేశ్యాభుజంగు లైనమల్లెలనాయంకులాన్వయ
బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

మరువట్లవారి బిరుదు

స్వస్తిసమస్త మరుపట్లసింహామ మరుపట్ల పురవరాధీశ్వర కొల్లము
కొండ రామనాథుని శిరశ్ఛేదన సురియుకరఖేతాళ కఠారిసాళ్వబిరుద తిని?
కఠారి రాయూంఛాల్ల పాడవనిపోట్లున్న పెట్టనిత్యాగమున్న పొగిడించు
కునే నాయకాంఛాల్ల దేవబ్రాహ్మణ శ్రీపాదవద్మారాధకు లైనమరు
వట్లనాయంకులాన్వయబిరుము విజయప్రశస్తి విజయీభవ—

మండిపల్లివారి బిరుదు

స్వస్తి సమస్త మండిపల్లిసింహామ మండిపల్లి పురవరాధీశ్వర
అంధకార జగజ్జ్యోతి లజ్జవై రాగ్య? సప్తాంగచూరకార భట్ట (కవిజన)
బాంధవ చలమర్తిగండ రాచర్లదుర్గస్థాపనాచార్య స్వయంభూనాథ
దేవదివ్య శ్రీపాదపద్మారాధకు లయిన మండిపల్లి నాయంకులాన్వయ
బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

మధుపాలవారి బిరుదు

స్వస్తి సమస్త మధుపాలసింహామ మధుపాలగోత్రపవిత్ర నాయక

చూడామణి యలదాయవెన్నుసమ్మెట ఘోరరణశూర పరకార్యసము ద్ధారణ సేతుబంధరామేశ్వర దేవదివ్య శ్రీపాదపద్మారాధకు లయిన మధుపాలనాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ దిగ్విజయీభవ—

మరిచెట్లవారి బిరుదావళి

స్వస్తి సమస్త మరిచెట్లసింహామ మగ్చరంబురిగండ వేదండ పురవరాధీశ్వర యాదవగిరి చూరకార క్రవిచె (?) గొంగ రణముఖ భైరవ అభంగరాయరాహుత్తవేశ్యాభుజంగ దేవబ్రాహ్మణ శ్రీపాద పద్మారాధకు లయిన మరిచెట్ల నాయంకులాన్వయబిరుదు విజయ ప్రశస్తి విజయీభవ—

మోతేవారి బిరుదు

స్వస్తి సమస్తమోతేగజసింహామ జయంతవసంతనలకూబర సౌందర్య ధర్మవిస్మరణకారణ జననాథసింహాసన నందూరివీరక్షేత్రాణో (జంఝామారుత) స్వచ్ఛమౌక్తికమైశివైకఛత్రబిరుదచ్ఛాయాసమా చ్ఛాదిత కువలయ ప్రభావనిలయ యడ్డబలశాసనాధీశ్వర దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకు లయినమోతేనాయంకులాన్వయబిరుదు విజయ ప్రశస్తి విజయీభవ—

ముద్దునూళ్ళవారి బిరుదు

స్వస్తి సమస్త ముద్దునూళ్లసింహామ హెమానుకూలి నింగివెల్లి పురవరాధీశ్వర సాహిమెరాణి తలగుండుగండ మొనకుమొన సూత్రధారి మొనకు మచ్చరిగిబరిగండ దేవబ్రాహాణ శ్రీపాదపద్మారాధకు లయిన ముద్దునూళ్ళనాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

గుండేటివారి బిరుదు

స్వస్తి సమస్త గుండేటిసింహాము గండరాభరణ గండరగండ గండభేరుండ సామంతకొమర ఘుండేరాయసామంతకొమర జవిణికి నారాయణ వేగిమువ్వరగండ వేగిదిశాపట్టరాయభుజంగ దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకు లయిన గుండేటి నాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

డెబ్బదులవారి బిరుదు

స్వస్తి సమస్త డెబ్బదులసింహాము రణరంగభైరవ మల్లికా వల్లభ సహకారబాంధవ కొత్తబిరుదులనెత్తిపిసుగ గంధగజగవయ వాసబిరుదరగండ వొడ్డియదళవిభాళ కొలిపాక పురవరాధీశ్వర శ్రీ నారాయణదేవదివ్య శ్రీపాదపద్మారాధకు లయిన డెబ్బదుల నాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

తాండిపాములవారి బిరుదు

స్వస్తి సమస్త తాండిపాములవంశోద్భవ గండరగండ ప్రజమెచ్చుగండ శ్రీధాన్యకటకపురవరాధీశ్వర యేటిపేరు కృష్ణవేణీ బంటుపేరు ప్రజమెచ్చుగండ రాజుపేరు ప్రజమెచ్చుగండ శేవుపేరు పాపవినాశన పంకుగపేరు నకుగుచు పనుగ? పదివేలకోనున్న బిరుదు ధరించిన దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకు లయిన తాండిపాముల కులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

గుండిపర్తివారి బిరుదు

స్వస్తి సమస్త గుండిపర్తి పురవరాధీశ్వర ఆడితప్పువరగండ

ఆభరణ మండలసంస్తుత్య ఆశ్రితకల్పవృక్షము గుండిపర్తినాయంకులా న్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

శాంపర్తివారి బిరుదు

స్వస్తి సమస్తశాంపర్తిసింహము బెళుకుటొయ్యారంపు చక్కని మన్యసింహము అనవరతభూసురాశీర్వాదసంపన్న చెనకువైరుల మిండ స్వామిహితైక భాస్వత్ స్థైర్య (శౌర్య?) మేటి ప్రతాపాధీశ్వర వైరిసప్తాంగహరణ గొడగనూరిమల్లని సప్తాంగహరణ దండినూరి మల్లనిదానభంజన సంగ్రామశూర లేని బిరుదులు పొగిడించుకునే నాయ కాంచామల్ల గంధకస్తూరి పరిమళాలంకృత వైరి జీమూతపవన గలాలుసరి గజాంకుశ వొడ్డియదేసగి సప్తాంగహరణ ప్రల్లదమూడి పొయ్యేటన్న మీసరగండ మాహూరిపురీవీరక్షేత్రాణో భారతీశ మల్ల పరాక్రమకంఠీరవ కనకగిరిదుర్గ విభాళులైన శాంపర్తి నాయంకు లకు ఉదయభానుండు మెచ్చియిచ్చిన బిరుదంబులు ధవళచ్ఛత్ర చామ రాందోళికాలవట్టంబులును పంచవన్నె పావడంబులున్ను బిరుదు ఔదార్య వితరణగుణంబులు గల్గి ధనకనకవస్తువాహనసమృద్ధి గల్గిన శాంపర్తినాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

పాలవర్తివారి బిరుదు

స్వస్తి సమస్త పాలవర్తిగోత్రపవిత్ర బిరుదు తెక్కలుగండ పొసబిరుదు కొమరవేశ్యాభుజంగ అసహాయకొమరరక్షక బెళియత్రి నేత్ర రణమున వెన్నిచ్చి వచ్చే నాయంకరగండ పరివారసంగడి సన్నాహ జాణమర (?) వివేకనారాయణ దేవబ్రాహ్మణ శ్రీపాద

పద్మారాధకు లయిన పాలవర్తి నాయంకులాన్వయ బిరుదు విజయ ప్రశస్తి విజయీభవ—

కందూరివారి బిరుదు

స్వస్తి సమస్త కందూరిగోత్రపవిత్ర రణమున వెన్నిచ్చి వచ్చే నాయకాంఛామల్ల కూటువమూకలగుండెడిగుల రణమున పంతము లాడి వెనకతీసే నాయకరగండ కోటానుకోమ్మానం జవరాలినిన్ని యేలినయేలికనున్న యరగండ్రాస విడిచిపోయ్యే నాయకాంఛామల్ల శ్రీరంగనాథదేవదివ్య శ్రీపాదపద్మారాధకు లయిన కందూరినాయం కులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

పెనుగొండవారి బిరుదు

స్వస్తి సమస్త పెనుగొండకేసరి అపుదుంబరాయ అకలంక మల్ల భట్టరభావ వరనారీమార ఖండసహాయ బిత్తరపుగొయ్యా అంత రాంతర అరిమండలీకులతలగుండుగండ తిరువీధి వీరచూడామణు లయిన పెనుగొండనాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీ భవ—

వరువట్లవారి బిరుదు

స్వస్తి సమస్తవరువట్లవంశోద్భవ అకలంకరామ బల్లరగండ మూరులోకరగండ మూర్తిముకుంద ధరాభరణబిరుదాంక రుద్రబిరుద బ్రహ్మరాక్షస గొలిపాకగోత్రపవిత్ర రాజనారాయణదేవదివ్య శ్రీపాద పద్మారాధకు లయినవరువట్లనాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

నింగివెల్లివారి బిరుదు

స్వస్తి సమస్తనింగివెల్లి పురవరాధీశ్వర వెగువకులవంశతే మండలీకాంఛామల్ల మెల్లాఘోడానుబంధతె మండల గాయకాంఛామల్ల మెల్లాఘోడానుబంధతె దోయికులదంచుణి శౌరికుల నాయకాంఛామల్ల నింగివెల్లి నాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

పాండ్రాజులవారి బిరుదు

స్వస్తి సమస్తపాండ్రాజుల నాయకవంశోద్భవ త్రైలోక్యమల్ల భుజబలభీమ పాండ్యరాయమానమర్దన పాండ్యరాయ తలగుండుగండ పాండ్యరాజ గజకేసరి పరివారసంగడిసన్నాహ శత్రుతిమిరమార్తాండ దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకు లయిన పాండ్రాజులనాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

పులియాలవారి బిరుదు

స్వస్తి సమస్తపులియాల పురవరాధీశ్వర సత్యహరిశ్చంద్ర శౌచగాంగేయ మూరులోకరగండ గండగోవాళ కాంచీపురరక్షపాలక కనకపూర్ణదానధారాప్రవాహ అసహాయశూర విక్రమార్కావతార దేవబ్రాహ్మణ దివ్యశ్రీపాదపద్మారాధకు లయిన పులియాలనాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

ఉప్పనూరివారి బిరుదు

స్వస్తి సమస్త ఉప్పనూరి వంశోద్భవ దాయలతలగుండుగండ వైరివీరసామంతరాగోల అభేద్యవైరినాయంకకోటలగొంగ హంకార

రాయమండలీకరగండ అదటుమండలీకరవేశ్యాభుజంగ కూడివిచ్చు నాయకరగండ కూటువరాయకొమార గుండెదిగుల ఉన్మదనమదన మోహనవశీకర కామినీపంచబాణావతార దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మా రాధకు లయినఉప్పునూరినాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

కంజరియవారి బిరుదు

స్వస్తి సమస్త కంజరియపురవరాధీశ్వర గండరాభరణ కూడి విచ్చువరగండ వైరినారాయణ వైరిసామంత వైరిభుజాదండ వైరిగజ కేసరి వైరినాయంకమదవిభాళ వైరిమన్నీలమోహర చిక్క మొనసిన చోట వెచ్చిచ్చే నాయకరగండ హంకారకొమరవేశ్యాభుజంగ దేవ బ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకు లయిన కంజరియ నాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ దిగ్విజయీభవ—

యేటుకూరివారి బిరుదు

స్వస్తి సమస్త యేటుకూరివంశోద్భవ సామంతకొమర ఖండే రాయ మల్లసామంతకొమరఖండేరాయ దాయలతలగుండుగండ పూర్వ సింహాసనాధీశ్వర అవుణిభావనారాయణ కూడివిచ్చు నాయకరగండ కూడలిసంగమేశ్వర శ్రీపాదపద్మారాధకు లయిన యేటుకూరినాయం కులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ దిగ్విజయీభవ—

పైడిపాలవారి బిరుదు

స్వస్తి సమస్తపైడిపాల వంశోద్భవ సువర్ణనక్షత్ర శ్వేతచ్ఛత్ర లాంఛన ఘనసునాయంకరగండ ఘోరువరాజు రాజ్యస్థాపనాచార్య ఘుడి

యంకమల్ల అర్థిజనచింతామణి వొడ్డియదేవుని సర్వదళవిభాళ స్వామికార్యధురంధర స్వామికార్య వంచకుని తలగుండుగండ పరమన్యభయంకర దేవబ్రాహ్మణ దివ్యశ్రీ పాదపద్మారాధకు లయిన పైడిపాలనాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

ఆవాలవారి బిరుదు

స్వస్తి సమస్త ఆవాలవంశోద్భవ నెరవాడగొంగ చేతనియంకతా నున్నకోట విడిచి మారుకోట సంధించేనాయకాంభామల్ల పరదళభయంకర పరనారీదూర పరమనిస్తారక పరపురుషార్థక చౌషష్టివిద్యావినోద నేలకుపట్ట మాడునాయకాంభాముల్ల దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకు లయిన ఆవాలనాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

కనకపూండివారి బిరుదు

స్వస్తి సమస్తకనకపూండివంశోద్భవ బిరుదుబిసగొంబు రాయరగండ ఛత్తీసాయుధప్రవీణ గండరాభరణ ఓరుగంటి వీరక్షేత్రాణోజంఝామారుత పారావారగంభీర దుష్టరగండరాయ త్రిపురారిదేవుని తలగుండుగండ రాయకామరవేశ్యాభుజంగ విప్పర్లకోట విలువిద్యాపరశురామ గయ్యాలించుమడమెట్టుగండ తురగారోహణ రేఖారేవంత దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకు లయిన కనకపూండి నాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

పాయేటివారి బిరుదు

స్వస్తి సమస్తపాయేటివంశోద్భవ పరబలసాధక పరివారసంగడి సన్నాహ త్యాగిజీమూతవాహన కూడివిచ్చునాయంకరగండ మల్ల

కుమారమానమర్దన మామనియ్యంకరమార మారుమలయు నాయం కరగండ కూడలిసంగమేశ్వర శ్రీపాదపద్మారాధకు లయిన పాయేటి నాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

గోసంగివారి బిరుదు

స్వస్తి సమస్త గోసంగివంశోద్భవ జంగిలీమండల (నాయ) కాంభామల్ల మండలీకరమ్యగవేటకాడ నిశ్శంకనిర్భయమల్ల జాదువ రాయ పరసులింగమ సప్తదళపతి నాయకాంభామల్ల పులుపథానుని సప్తాంగచూరకార మలుకనేమాలుని మానమర్దన గజగంధవారణ తలాట రాయరాహుత్త వేశ్యాభుజంగు లైన గోసంగి నాయంకులా న్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

మంగిపూడివారి బిరుదు

స్వస్తి సమస్త మంగిపూడివంశోద్భవ అత్యుగ్రనారసింహదంష్ట్రి అతులితపరాక్రమ మధురగుణసంపన్న భీమవిఖ్యాత బిరుదావళి బిరుదాంకులకుటిలారి గణముఖనికళంక శ్రీపార్వతీదేవుని దివ్యశ్రీపాద పద్మారాధకు లయిన మంగిపూడి నాయంకులాన్వయ బిరుదు విజయ ప్రశస్తి విజయీభవ—

మాధవరేకులవారి బిరుదు

స్వస్తి సమస్తమాధవరేకుల (కుల) కమలమార్తాండ దేవ బ్రాహ్మణ భటవందన అరినృపాలవెన్నుసంకెట రాయకుండదీకొది గురువ రణము పాడగని శంకించే నాయకాంభామల్ల పులుపులు వ్రావ త్తిన్ని? కోరువట్లనాయకాంభామల్ల గుహుని రాజ్యస్థాపనాచార్య

లయిన మాధవరేకుల నాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

శిరుసునూళ్ళవారి బిరుదు

స్వస్తి సమస్త శిరుసునూళ్ళవంశోద్భవ వైరినాయంకరగండ అరిరాయగండభేరుండ మేదినీరాయమలవరగండ బల్లాడరాయమద విభంజన వెన్నాడరాయని గర్వాపహరణ కూటివిచ్చు నాయకరగండ కొలనివీటి సర్వగర్వాపహరణ పరివారసంగడిసన్నాహ హేమాద్రి దానచింతామణి అరిబలతిమిరమార్తాండ దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మా రాధకు లయిన శిరుసునూళ్ళనాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

ముయ్యూర్పులవారి బిరుదు

స్వస్తి సమస్తముయ్యూర్పులవంశోద్భవ కన్నడదళవిభాళ గుత్తి హన్నిబ్బరగండ గుత్తిహత్తువువ్వరగండ రాదేవు సహదేవు తలగుండు గండ బొగ్గులకొమాళ్ళ తలగుండుగండ మొనమొట్టుగండ పెడమొట్టు గండ అభినవదశావల్లభ అర్థిజనచింతామణి అలఘుతరప్రతాప దయారస ధీకలాప శ్రీనారాయణదేవదివ్య శ్రీపాదపద్మారాధకు లయినముయ్యూ ర్పుల నాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

శ్రీమొళ్ళవారి బిరుదు

స్వస్తి సమస్తశ్రీమొళ్ళపురవరాధీశ్వర అసహాయగండనారా యణ త్రిభువనకోటగొంగ చలముకు చలమర్తిగండ తిక్కన బయ్యని తలగుండుగండ గంగాసురుని తలగుండుగండ ఘడికోటమల్ల మలుక

జీమూత తలగుండుగండ ఉత్తమగండ ఉభయరగండ ఉదుటుమ్మన్ని యరగండ దేవబ్రాహ్మణశ్రీపాదపద్మారాధకు లయిన శ్రీమెళ్ళనాయం కులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

అయోధ్యవారి బిరుదు

స్వస్తి సమస్త అయోధ్యపురవరాధీశ్వర సత్రిక తప్పువరగండ ఆదిరాజాన్వయచరిత్ర పూర్వసింహాసనాధీశ్వర అరుల పాడగని వెన్నిచ్చి వచ్చే నాయకాంఛామల్ల కూడి విచ్చునాయకరగండ పరివార సంగడి సన్నాహ అయోధ్యనాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

కొమరవెల్లివారి బిరుదు

స్వస్తి సమస్త కొమరవెల్లివంశోద్భవ వరబలసాధక పరబల నిరంకుశ వితరణగుణకర్ణ దానమాన వివేకవిద్యాధర ప్రజమెచ్చుగండ బంధుజనచింతామణి భరతసంగీత సాహిత్యరత్నాకర నాయకరత్నమ నవరసాలంకార సత్యహరిశ్చంద్ర దేవబ్రాహ్మణహితార్థక చారుకుల దీపకపవిత్ర యెర్వరాజు (రాజ్య) మూలస్తంభమ దొడ్డభీమదేవుని శిరచ్ఛేదన బలుసామంతుల తలగుండుగండ రణరంగవిజయ విజయ సన్నాహ మన్యభీమనేని దళవిభాళ ఆవులగోపునిదిశాపట్ట సమర నిశ్శంక మన్యభీమినాయని మానమర్దన మన్యమాదినేనివిభాళ మన్య హితని తలగుండుగండ రూపకందర్ప లక్ష్మీలక్ష్మణసంపన్న గుత్తి కోట ముమ్మినేని ప్రాణాపహార దళభీమినేని దిశాపట్ట అశ్వసామి దేవుని విచారణ యెర్వతొండభూపతి దక్షిణభుజాదండ మెరుగుటలు గులు గని వులికేనాయకరగండ ఉత్తమగండ ఉభయరగండ గండర గండ గండభేరుండ నారసింహ అనంతభండార యెర్వరాజు కార్య

హితార్థక దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకు లయిన కొమరవెల్లి నాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ దిగ్విజయీభవ—

చెరుకువారి బిరుదు

స్వస్తి సమస్త చెరుకునాయకవంశోద్భవ త్రైలోక్యమల్ల భుజబలభీమ పాండ్యరాజగజకేసరి పాండ్యరాయప్రస్థాపనాచార్య ఔదుంబరాభరణ అభగ్గహివుళ గంధహస్తి గండనారాయణ పాండ్యవాళి తెలుంగు బొమ్మదళవాయ మామదేశాంఛామల్ల జంబులూరిపురవరాధీశ్వర కలువకొలనిగండ భూపతిశిరఃఖండన చాగుగజాహుత్తురాయ జలుక్కురాయకోలాహల మన్నియచూరకార పసపులవంశనిర్ధూమధామ ఆశ్రితపారిజాత బంధుజనకల్పభూజము సాహసరఘురాము దేవబ్రాహ్మణ దివ్యశ్రీపాదపద్మారాధకు లయినచెరుకునాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

మారట్లవారి బిరుదు

స్వస్తి సమస్త మారట్లవంశోద్భవ మల్లవోలి పురవరాధీశ్వర అభంగరాయ సాళ్వధట్టివిభాళ దుర్భిక్షువైరిమధ్యాహ్న కల్పవృక్షము నుడిదంతిగండ శరభతలాట రాయరాహుత్త వేశ్యాభుజంగ శ్రీగిరినాథదేవదివ్య శ్రీపాదపద్మారాధకు లయినమారట్లనాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

కొప్పాళ్ళవారి బిరుదు

స్వస్తి సమస్త బిరుదుబొల్లోడుగండ అర్ధనారీశ్వర చనసు నాయంకరగండ చెలువరగండ శలగోలపార్థివ లాలుసరిగజాంకుశ

ఖిళలబిరుద ప్రతాపాధీశ్వర గురిజాల ముమ్మదేవు మానవిదళిత యిమ్మడిముమ్మడి దళవిభాళ దుగ్గిదారవేముల వీరక్షేత్రాణో భారతీశ మల్ల దొడ్డపాటిసమరమన్నియ జంఝామారుత మిమ్మిరేల ప్రాకార హాల్లకల్లోల గూండూరి యగాభళు తలగుండుగండ దూదిబొమ్మిరాజు మనోభయంకర వొడ్డియదేశాది సామంత గర్వాపహరణ గజరాజ బిరుదప్రతాపాధీశ్వర పొడవనిపోటున్న పెట్టనిత్యాగమున్న పొగిడించుకొనే మన్యకొమాళ్ళమిండ ఆడితప్పవరగండ అష్టదిగ్రాజమనోభయంకర ఆదిగర్భేశ్వర దేవబ్రాహ్మణ దివ్యశ్రీపాదపద్మారాధకు లయిన కొప్పాళ్ళనాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

నెలవెల్లివారి బిరుదు

స్వస్తి సమస్త నెలవెల్లిపురవరాధీశ్వర మార్బలసింహమ రాయనాయంక ఉత్తమగండ చెల్లురణభూమి నాయకాంఛామల్ల మల్ల వారటుమురారి పట్టుతలాట దక్షిణభుజాదండ మొర్వసింహాసనాధీశ్వర సింహతలాట రాయరాహుత్తవేశ్యాభుజంగ సంగ్రామపరశురామ దేవ బ్రాహ్మణ దివ్యశ్రీపాదపద్మారాధకు లయిన సూర్యపుటము గుడారంబును సువర్ణటెక్కెంబును కంచుడమారంబును కాలిపెండెంబును సింహతలాటంబునుం గలనెలవెల్లినాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ దిగ్విజయీభవ—

నిడిమానివారి బిరుదు

స్వస్తి సమస్త సకలసామ్రాజ్యలక్ష్మీలక్షణసంపన్న మహాసామంత పదవీసమేత అనవరతభోగభాగ్యధురంధర ఉత్తరసింహాసనా

ధీశ్వర సత్యహరిశ్చంద్ర సమరరఘురామ చారుకులదీపక నిడుమాని గోత్రపవిత్ర ఉదయరాజు రాజ్యస్థాపనాచార్య మండలీకవీరప్రతాప మండలీకరాజవేశ్యాభుజంగ మండలీకరగండ అర్థిగడపనిగండ ప్రత్యర్థి తలగుండుగండ బాహుబలభీమ అన్నదాన ఉదకదాన వస్త్రదాన గోదాన భూదాన చింతామణి సకలవిద్యాపారంగత సకలకళాప్రవీణ సకలసేనాధీశ్వర మొర్వతొండభూపతి తలగుండుగండ అదవరాజు దక్షిణభుజాదండ అదవకులరక్షక చెంచుమలచూరకార ఆదవెన్ని దుర్గవిభాళ ఆదవెన్నిసప్తాంగహరణ ఆదవెన్నికొండభూపతి సర్వ గర్వాపహరణ రాచూరి మదనిబెంకోలుగండ రాచూరి సోమని బెంకోలుగండ రాచూరి సప్తాంగహరణ గిరిదుర్గవజ్రాయుధ వనదుర్గ వైశ్వానర జలదుర్గబడబానల కాకతిగణపతిరాజు రాజ్యభారక గండ భేరుండ పట్టుతలాట రాయరాహుత్త వేశ్యాభుజంగ దేవబ్రాహ్మణ ప్రతిపాలక పుత్రమిత్రకళత్రాది బాంధవసంరక్షక అఖలధర్మస్వరూప ఆదినారాయణ సేవాపరుండ సకలకార్యవిశారద కులస్థానపౌరుష ప్రసిద్ధ లైననిడుమాని నాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ దిగ్విజయీభవ—

విరియాలవారి బిరుదు

స్వస్తి సమస్త మన్నెకులసరోవర రాజహంస సరస్వతీకర్ణా వతంస అయ్యనసింహ అరిబలగండ విరియాలకులకమలమార్తాండ సత్యహరిశ్చంద్ర శౌచగాంగేయ పరనారీదూర కటకమున్నర్థ శౌర్య మున్నర్థ బంధుజనకల్పభూరుహ నానాప్రశస్తు లైనయిమ్మడిరాజుల తలగుండుగండ వొడ్డురాజులదిశాపట్ట పట్టలు నీబలంబుల గెల్చిన భీమనాథునకు కరికాలుండు మెచ్చి యిచ్చిన యుభయవింజామరంబు లును సింహముఖ కనకదండంబులును కాళాంజియు లోహఖండ తుర

గంబును మాణిక్యతలాటంబును తెల్లపట్టుగుడారంబును కంచుడమారంబును ముత్యాల కుచ్చుగొడుగు గల సురథాని నిర్ధూమధామ రాతగుంట్లపురవరాధీశ్వర వైరికుమారవాహినీ భుజంగవైనతేయ కార్తికేయదుష్టతరరక్షణ దాతనిర్ఘాతదోర్దండకరహాంతకమల్ల కార్ముకధనంజయ పతిహితహనుమంత భండనభీమ ఆజ్ఞాదండ ప్రతిజ్ఞాపరశురామ పరబలభీమ దుష్టరాజగజాంకుశ ఉరాసామంత భారామండలీకరగండ గడి విడిచి కూడి విచ్చేనాయకాంఛామల్ల ఓరుగంటి కాకతిరాజు రాజ్యస్థాపనాచార్య పరాక్రమకంఠీరవ శ్రీరంగధామదేవదివ్య శ్రీపాద పద్మారాధకు లయిన విరియాల నాయంకులాన్వయబిరుదు విజయ ప్రశస్తి విజయీభవ—

మట్ట్నాళ్ళవారి బిరుదు

స్వస్తి సమస్త మట్ట్నాళ్ళ సింహాను మట్ట్నాళ్లగోత్ర మహామండలేశ్వర భండనపార్థివమిండ గజకేసరి దుష్టరాజగజాంకుశ రణరంగభైరవ కొంకణదిశాపట్ట రణరంగభీమ విమలకళాపారీణ అనంతభోగసంపన్న ఉభయదళ దక్షిణదేశాధీశ్వర సన్నద్ధ తురుష్కరసందోహ సమరమార్తాండ ప్రళయకాల విక్రమ కళాపారీణ బిరుదుమన్యవిభాళ ఉదయభానుం డిచ్చిన పలుబిరుదు రాహుత్త తన కింత బిరుదు నేగి నాయకరగండ బసువశంకర బిరుదంబు గైకొన్న మహామేటిప్రతాపశూర కమ్మనూరి నాగన కోలాహల యిమ్మడి ముమ్మడి మండలీకరగండ కేరమన్నియ విభాళ అటకుంట్ల పురవరాధీశ్వర మధ్యాహ్నవిరోధి నాయకాంఛామల్ల మట్ట్నాళ్లగోత్ర పవిత్ర భైరవవరప్రసాదక దక్షిణ దోర్దండ సమరకీర్తికర్పూర బ్రహ్మాండకరండ బిరుదురాజభయంకర యేకాంగివీర చోడకటక వజ్రప్రాకార సంగడిరక్షపాలక బిరుదు గైకొని కనకగిరిరాజులతో దలపడి ఖండతుండంబులు చేసి వారిశిరంబులు దును

మాడి మగటిమి మెఱసి త మ్మేలినయుదయభానునంకు మెచ్చి యిచ్చిన కాలిపెండెంబును కంచుడమారంబును నవరత్నకలితతలాటంబును కరి తురగాందోళికంబులును మెచ్చియిచ్చిన మట్టూన్నాళ్ళనాయంకులా న్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ దిగ్విజయీభవ—

కదురునూళ్ల వారి బిరుదు

స్వస్తి సమస్త కదురునూళ్ళవంశోద్భవ యడగండ వరదరాజుల తలగుండుగండ కోటానుకొమ్మ యేలినయేలికను విడిచి పొయ్యే నాయకాంఛామల్ల పరదళము గని వెన్నిచ్చి పొయ్యేనాయకాంఛామల్ల పరివారసంగడిసన్నాహ భండనభీమ శ్రీరామేశ్వరదేవ దివ్యశ్రీపాద పద్మారాధకు లయిన కదురునూళ్ల నాయంకులాన్వయబిరుదు విజయ ప్రశస్తి విజయీభవ—

పలుకునూరివారి బిరుదు

స్వస్తి సమస్త పలుకునూరి వంశోద్భవ నగర పంతము లాడి వెన్నిచ్చి వచ్చేనాయకాంఛామల్ల యేలినయేలిక పోటాసించి తిరిగి చూచేనాయకాంఛామల్ల ఏలినఏలికను రణమందు విడిచి పొయ్యే నాయ కాంఛామల్ల శ్రీరామేశ్వరదేవ దివ్యశ్రీపాదపద్మారాధకు లయిన పలుకునూరి నాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

రావిపాలవారి బిరుదు

స్వస్తి సమస్త రావిపాలవంశోద్భవ పెనుగొండకేసరి అవుదుం బరాయ అకలంకమల్ల భట్టరభావ పరనారీదూర ఖండసహాయ బిత్తరపు గొయ్య అంతరంతర అరిమండలీకుల తలగుండుగండ తిరువీది పీరచూడా

మణు లయిన రావిపాల నాయంకులాన్వయ బిరుదు విజయప్రశ స్తి విజయీభవ—

కొమ్మునూరివారి బిరుదు

స్వస్తి సమస్త కొమ్మునూరివంశోద్భవ ఉత్తమగండ ఉభయర గండ విరోధించు నాయంకుల శిరఃఖండన ప్రతివిధానమాన వర బెంకోలుగండ పొన్నబలనాథదేవ దివ్యశ్రీపాదపద్మారాధకు లయిన కొమ్మునూరి నాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

బలసట్లవారి బిరుదు

స్వస్తి సమస్త బలసట్లసింహమ బలసట్ల పురవరాధీశ్వర చోడ రాజ్యస్థాపనాచార్యులైన శరణాగతవజ్రపంజర అరిబలభీమ చనను నాయంకరనిర్ధూమధామ రామేశ్వరదేవ దివ్యశ్రీపాదపద్మారాధకులయిన బలసట్ల నాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

ధాన్యవోలివారి బిరుదు

స్వస్తి సమస్త ధాన్యవోలివంశోద్భవ అనవరతగుణగణాలంకార సహస్రాభరణ మండలస్తుత్య అభంగవీరనారాయణ శత్రుమన్య వేశ్యా భుజంగ శరణాగత వజ్రపంజర అనవరత కనక కర్పూరదానధారా ప్రవాహ ధాన్యవోలిపురవరాధీశ్వర శ్రీరంగధామదేవ దివ్యశ్రీపాద పద్మారాధకు లయిన ధాన్యవోలి నాయంకులాన్వయబిరుదు విజయ ప్రశస్తి విజయీభవ దిగ్విజయీభవ—

కోర్కొంటివారి బిరుదు

స్వస్తి సమస్త మహామండలేశ్వర మహాసామంత పదవీనమేత ఉత్తరదిగ్భాగపూర్వసింహాసనాధీశ్వర అయోధ్యాపుర సామ్రాజ్య

లక్ష్మీనిర్వాహక హరిశ్చంద్రమహారాజు రాజ్యస్థాపన విశేష కార్య ధురంధర లోహితాస్య దక్షిణభుజాదండ భాగీరథ సకలకార్యవిస్తారక అనవేమమహీపాలుని సకలసేనాధీశ్వర దితిపురమహారాజు రాజ్యభారక యిక్ష్వాకుసేనాముఖ రవికులాంభోనిధిచంద్ర హరిక్రీడావినోద అజు పాదపంకజభ్రమరాయమాణ దశరథమనోరథ సౌస్థిల చతుర్దిక్షు మహీమండల మండితాయమాన రామభాగీరథ లక్ష్మణశత్రుఘ్న కార్యనిర్వాహక మాహిష్మతీ పురవరాధీశ్వర శ్రీలక్ష్మణదేవమహాపట్టాభి షేకమహోత్సవ మహాసంతుష్ట కరికాలచోడ రాజ్యసముద్ధారక కావేరీ తీర శ్రీరంగనాథదేవ దివ్యశ్రీపాదపద్మారాధక చతుర్థకుల సుధార్ణవ సంపూర్ణచంద్ర రాజేంద్రచోడ రాజ్యప్రతిపాలక సమరముఖ హను మంత కోర్కంటిగోత్ర కదనత్రినేత్ర వెన్నిచ్చి కుడు? నాయకరగండ కార్యబృహస్పతి స్వరూప ఘడికోటమల్లయలదాయరాకుస వైరివన కుఠార శత్రుకులనిర్జిత అరిబలతల్లడ సాహసాభరణ గిరిదుర్గవజ్రాయుధ స్థలదుర్గ హలాయుధ వనదుర్గవైశ్వానర జలదుర్గబడబానల సత్యహరి శ్చంద్ర యేరువ కర్ణుని సముఖంబున పంజులబండవాగున సబలాన పులిని బొడిచిన సబల సహస్రబాహ పులియమార్కోలుగండ బాహు బలభీమ వైరిగజవిదళపంచానన సమరముఖరామ దీక్షాదక్ష పారిజాత పరివారసంగడిసన్నాహ అఖిలజనపురుహూత ఆశ్రితపారిజాత వాడూరి పురవరాధీశ్వర శ్రీనరసింహదేవ దివ్యశ్రీపాదపద్మారాధక యిత్యాది నామాదిప్రశస్త సమస్తహితు లైన కోర్కంటినాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

మారట్లవారి బిరుదు

స్వస్తి సమస్త మారట్లసింహమ మారట్లగోత్రపవిత్ర మధ్యాహ్న కల్పవృక్షమ దుర్నిక్షవైరికామధేను కల్పవృక్ష చింతామణి మాన

దుర్యోధన నుడుదంతిరాయ చేకొలుగండ హంవీరహరిసాళుకసిం
అసహాయశూర పొడువనిపోటు పొగిడించుకునే మన్నెకొమాళ్ళమిండ
బిరుదు పొగిడించుకొని త్యాగ మియ్యక జుణిగే మన్నెకొమాళ్ళమిండ
కలుగొండవీరక్షేత్రాణో భారతీకమల్ల కలుగొండయుద్ధరంగమందు
పన్నిద్దరు సామంతుల జంపిన భారతీకమల్ల అదటురాయమానమర్దన
హంకార రాయజగజ్జ్యోతి మన్నెనెరవాహినీకోటలగొంగ మలకగజ
సింహామ కోర్కుంటిసింహ ఆదవెన్నిరెడ్డి మస్తకరంపమ ఆరవెల్లి
నాయంకుల ఆత్మబాంధవ కోర్కుంటినాయంకుల కోలాహల డెబ్బదే
న్గురుగోత్ర పద్మనాయక బాంధవ అప్రతిహతప్రతాప పరబల విదళం
చిత ? పరవీరభయంకర అదురుమన్నెకొమరమిండ మలయమన్నె
కొమాళ్ల మస్తకరంవమ తలయు మన్నెకొమాళ్ళ వెలయచేసిన
తాత్పర్యనిర్వాహక ఏకాంగివీర రణమందు యెంతటి వీరునైన సంహ
రించినయట్టి సింహవీరబలాఢ్య కంభంమెట్టు నాయంకుల గర్వాపహార
యేరువరాజుల నెత్తిపిడుగ ఉదయరాజు రాజ్యస్థాపనాచార్య గజపతి
గజసింహామ సమరాన మడమ దిరిగే నాయంకరగండ సున్నెరాయని
మస్తశూల గంభీరశూరుని హల్లకల్లోల దుర్గదళవిభాళుని నిర్ధూమధామ
బంగాళపుత్రుని ప్రళయాంతక కుమారభీమునికోలాహల శీకాటిరాముని
శిరచ్ఛేదన అయ్యూరవిపురవరాధీశ్వర మోహినీపట్టవర్ధన సత్యభాషా
హరిశ్చంద్ర దుష్టనిగ్రహ శిష్టప్రతిపాలక చాపగాంగేయ ఆలపూరి
బాలబ్రహ్మేశ్వర శ్రీ పాదపద్మారాధకులు లగు మూరట్ల నాయంకు డగు
మల్లారావు

సీసమాలిక.

తంగేళ్ల యమునూరు ధర్మంబు పాలించి
యందుఁ బ్రఖ్యాతి గై యమరునుండి

మల్లప్పకీర్తులు వెల్లివిరియఁ జేసి
శ్రీమల్లికార్జునసేవ గొనరి

....

భక్తిసంపన్నుఁడై ప్రౌఢి మీఱి
శ్రీశైలమందున శివభక్తియుక్తుఁడై
మల్లికార్జునసేవ మమత నొంది
భక్తులలోపలఁ బరమభక్తుండన
నతనివరమునను నధికబలుల
వీరమదేవుండు వెలయుపుత్రుల మువ్వు
రను గాంచె నిల మూర్తిత్రయము లనఁగ
మువ్వారెవ్వారటన్న నహితులఁ జెండాడి
మంతు కెక్కు గొమారమల్లఘనుఁడు
మల్లప్పకీర్తులు వెల్లివిరియఁ జేసి
ధర్మంబు నాల్గుపాదముల నుండ
బహుదళంబులఁ గూల్చి బలమునఁ జెండాడి
గుత్తికొండదుర్గము నతుకుకొనియె
నాదుర్గమం దున్న (యరుల) సామంతులఁ
బడఁదన్ని పరిమార్చి బలియుఁ డంత
నాక్రమించుకొనియు...............

....

కోట యాళువరియుఁ గొమ్మ కొత్తడములు
భద్రపఱచి.....................
అదిమొదల్ గుత్తికొం డనుపేరు - నతి
మదమునఁ జెంది కొమారుఁ డనఁగ

సతనివంశం బెల్ల నధికతేజము చెందఁ
బుత్రాభివృద్ధిచేఁ బొలుపుఁ గనియె
వీరివంశం బెల్ల వీరవైష్ణవు లైరి
కడమవారలు కలికంఠభక్తు (లైరి?)
మల్లప్ప కనుజుఁడై మహిమీఁద విలసిల్లి

....

వీరభద్రవిభుండు విక్రమార్కులవంటి
సాహసవంతుల సంహరించె

గంగకు సాటిగాఁ గడు విక్రమించిన

... .

కృష్ణవేణ్ణానది కేవలపశ్చిమం
బేలేశ్వరం బన నెసఁగుపురము
ముట్టడిగాఁ జుట్టి మొనసినశత్రులఁ
బరిమార్చి యార్చియు బలియుఁ డగుచ
వనిగారి కెదురుచు నందున్నరాజుల
నతులితశక్తులై హాత మణంచి
దిక్పాలకుల నెల్లఁ ద్రిప్పుచుఁ దోలిన
వీరభద్రుం డన వెలసె నవ్వు

ఆవీరభద్రుని నతిమోదమునఁ జెండి
యేలేశ్వరపువారు హెచ్చి రపుడు
వీరభద్రునికిని వెలయఁ దమ్ముం డైన
మాచభూపాలుండు మహిమ మీఱి
శ్రీపర్వతంబునఁ జంద్రశేఖరుఁ గాంచి
యతనిపాదములకు నతి యొనర్చి

భాగ్యసంపన్నుఁడై బహుపదార్థముఁ గూర్చి
    యొక్కడ నుంపుదు నిది యటంచు
వీరమాంబను దల్లి వివరించి యడుగఁగా
    ఘనశివాలయమునకడను వెలయ

....

    తల్లియు మతిచేత ధర్మపరుఁడు
శ్రీపర్వతంబును జెన్నుమీఱఁగఁ గాంచె
    మనసిజహరుఁడైనమల్లికార్జునునకుఁ
గోపురప్రాకార గర్భగృహంబులు ?
    పసిఁడినిర్మితులుగాఁ బరిఢవిల్లఁ
బడితరంబులు చాల బహుళముల్ చేసి శా
    శ్వత మైనపరమేశుభక్తి మీఱ

....

    ధర్మంబు విశ్వ మంతయును నిండ
సూర్యచంద్రాదులు సొంపైనభువియును
    నాకాశవాణియు నఖిలమునులు
నష్టదిక్పాలకు లలరెడుకాలంబు
    తనకీర్తి ధర్మంబు నొనరఁ గాంచి
యంతయు నటమీఁద నహితులఁ జెండాడి

....

గుమ్మళం బనుసూరుఁ గొమరొప్పఁ గావించి
    పట్నంబు కోటయు భద్రపఱిచి
పదివేలబలముల హృదయసమ్మతి యైన

....

వారియా స్త్రబలంబు వలనొప్పఁ జూచియు
నిదియె వేళ యటంచు నెచ్చరింపఁ
బలియుఁ దొంబదివేలు పరబలంబులవారి

....

బహుబలంబులఁ గూర్చి పరహక్కి మొనసిన
రణమున శినరభూరమణుఁ గొట్టి
వీరమహాదేవువిక్రమ మొడలించి

....

జయ మటఁ జేకొని జగదేకమల్లక్రి
భువనైకమల్లుర నవనిఁ గూల్చి
వీరభైరవు నిల విదళించి మించియు

....

మదగజకుంభికుంభములు వ్రయ్యలు చేసి
బలపరాక్రము లైన బలియులఁ ధర*

వీరకుమారవరుల ఘూర్జరయిల్వాలరాయ దండధరోద్దండసామంతుల బరిమార్చియు ఉదయరాజు రాజ్యస్థాపనాచార్యు లైనడేగనాగదేవుని శిరంబు ఖండించి రణగబ్బిని రణములో ద్రుంచి కాపులసోముని గర్వం బణంచి సాహసప్రతాపు లైన బలియు డైనట్టి బలవీరసామంతుని బలియన బంధనఁ బట్టి మల్లనిబెంకోలుగండ యేరువభీముని శిరచ్ఛేదన గర్వించి యెదరినకాల్వసేనుని శిరంబు ఖండించిన వరబలాఢ్య దిశాధిపతి యైన దేసింగరాయని రాజ్యంబు నిల్పినరమ్యయశోలగ విలసిల్లి వంశాభివృద్ధి నొనరించి హరిహరభక్తులై యతిమోదమున జెంది ధర్మ

---

* ఈ సీసమాలిక తప్పులతడకగా నుపలబ్ధ మయినది. శక్య మయిన సంస్కారములు జరిపి యిట్లు ప్రకటించితిమి.

జ్ఞలని చాల జనులు మెచ్చంగ వెలసి రన్నదాన ఉదకదాన కన్యాదాన కనకదాన గోదాన భూదాన గజదాన షోడశదాన మహాదాన విశేష దాన సత్తసంతానాధీశ్వర సమర్థులైన త్రిమూర్త్యాకం బైనట్ల కుమార మల్లప్ప వీరభద్రవిభుండు తంగెళ్ళమాచాకాపు మొదలుగా త మ్మేలిన కరికాల(రాళీ?) చక్రవర్తిని దర్శించిన నాన్నృపాలుండు మెచ్చి యిచ్చిన మహాఘనరాజ్య బిరుదసంపద లెట్టి వనిన తనచతురంగబలంబులకు సేనాధిపతిగా పట్టంబు గట్టి వజ్ర వైడూర్య గోమేదిక మరకత మౌక్తిక పుష్యరాగ నీల కెంపు పచ్చలు మొదలైన నవరత్నఖచితంబు లగు బహుభూషణంబులును చీనిచీనాంబరంబులును గంధ కస్తూరి కుంకుమ పరిమళాలంకారుం జేసి సింహాముఖంబు కనకదండెందలంబును కంచు ఢమారంబును గండపెండెరంబును కాలందెయు నుభయవింజామరం బులు ముత్యాల జంపుగోడుగును తెల్లపట్టుగుడారంబును పంచవన్నె వాద్యంబును అరిరాయ లాలుసరిగబాంకుశంబును గజతురంగంబులును శుభ్రవర్ణం బైనవీరహనుమంతటెక్కెంబును కర్పూరతాంబూలంబు లును ఆలపూరి బాలబ్రహ్మేశ్వర శ్రీపాదపద్మారాధకు లయిన మహా విరరథికసూత్రవంతు లగు మారట్లనాయంకు డగు తంగెళ్లమాచా రావుకు యీ బిరుదు ప్రశస్తులు మహావీరపదవీసామంతులకన్న మును పుగా నొసంగిన మెచ్చి శరభతలాట రాయరాహుత్త వేశ్యాభుజంగుడై తన భుజాబలిమిని కులబిరుదు చలబిరుదు సంతరించి మారట్ల నాయంకు డగు తంగేళ్ళమాచారావు తెచ్చిన అన్వయాదిబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

కొప్పునూళ్ల వారి బిరుదు

స్వస్తి సమస్త కొప్పునూళ్లసింహామ కొప్పునూళ్లగోత్రపవిత్ర కన్నడమలెనేని తలగుండుగండ కాపురపుమలెనేని తలగుండుగండ

దళవతిరావు సప్తాంగహరణ వేమవరపు లింగమనేని తలగుండుగండ కొత్తకోటమలెనేని కోలాహల పెంపారాయల ఆదిమూలమ కంబం మెట్టు నాయంకుల కంట్లోటినెరస భల్లాని పట్టుక భంగపఱిచిన అభంగ విక్రమ ఆడి తప్పేటివారి తలగుంఘగండ తగవు తప్పి నడచేటివారలకు మిండ పులిమీసాల నుయ్యాల లూగిన మహావీర శరణాగతరక్షామణి అసహాయశూర మన్యగజకంఠీరవ సర్వశాస్త్రప్రవీణ, కైసేయని భుజ బలపరాక్రమవంత రూపజితకందర్ప డెబ్బదేడ్గురు పద్మనాయంకుల వశీకర కాటయవేముని తలగుండుగండ మండవమలెనేని మస్తకరంపమ ముగురురాజుల పూజాలింగమ పాతాళగరుడ పంజరాదుల నెత్తిపిడుగ మళయాళరెడ్డిమస్తకరంపమ సూరసేన సూరారెడ్డి శిరచ్ఛేదన అవుటు కోటమల్లానాయుని సప్తాంగచూరకార ఆదివరాహారెడ్డిని భంగపఱిచిన కొప్పనూళ్లనాయంకుల తమ్మలినభల్లానచక్రవర్తి రప్పించి గంధ కస్తూరి పరిమళద్రవ్యంబు లొసంగి నవరత్నభూషణాంబరంబులు కర్పూరతాంబూలంబు లొసంగి పాంచాలరాజులమీద సెలవనిన సెలవు గైకొని దొడ్డకొంచమని చూడక వారిబలంబు లరువదియారు వేలగుఱ్ఱంబులు నెనమన్నూరు గజంబులమీద అయిదువేల కాల్బ లంబు లారువేల గుఱ్ఱంబు లేబదిగజంబులతో రాజుల కెదురు నడచి గజంబుల కడిఖండంబులుగా జెండి కాల్వరబలంబుల కాలునిపురి కనిపి తురంగంబుల తుత్తుమురుగా నఱికి పాంచాలరాజులతలలు ఖండించి విజయంబు చేకొని తమ్మలినభల్లానచక్రవర్తిని దర్శించిన ఆనృపాల ఘనుండు మెచ్చి యిచ్చిన ఘనరాజ్యబిరుదపదసంపద లెట్టి వనిన అరి రాయ లాలుసరిగజాంకుశంబును సురుమాయిబిరుదున్ను గోలార్క జాదున్న సూర్యపుటముగుడారంబును సువర్ణతలాటంబును కాలి పెండెంబును కంచుఢమారంబును కనకదండెందలంబును నుభయ

వింజామరంబులును ముత్యాలజంపుగొడుగును పంచమహావాద్యంబులు మొదలైనవి యొసంగిన గైకొని మహాపదవీసామంతు లైన కొప్పునూళ్లనాయంకులు మహాపరాక్రమవంతు లైనరావు వంశోద్భవు లైన తిప్పారావు అన్నమనేడు మొదలుగా నాచంద్రార్కంబుగా నీయాది చలబిరుదు సంతరించిన విజయీభవ—

సీ. [1]యవనుల గెల్వఁడే యంపరాయలు చూడ
        నెట్టైనఁ గంభముమెట్టుబెట
    పరిపంథియోధులఁ బఱపఁడే వాఁడిమై
        నుద్దండవృత్తిఁ గోనూరియొద్దఁ
    గాటయదేవభూకాంతుసైన్యం బెల్లఁ
        గొట్టఁడే యలగుంఘుగొలనిక్రేవ
    చమరపామాత్యుని సాచి కొట్టఁడె ....
        కొండవీటను బెద్దకొండగడిని
    ప్రబలరణరంగజయభేరిభాంకృతుండు
    రాయచేకోలుగండ ధరాధినేత
    రామరఘురామబలభద్రరామనిభుఁడు
    దీప్తబలుఁ డైనగజరావుతిప్పఘనుఁడు.

సీసమాలిక.

    శ్రీవిష్ణుదేవుని శ్రీపాదమునఁ బుట్టి
        గంగకు సైదోడనంగఁ బ్రబలు
    పంటవంశాగ్రణి పరమపావనుఁ డైన
        పేటయల్లన్నకుఁ బ్రియతనూజు
    లయ్యన్న సీవును నలఘుఁ డౌ పేరప
        నాగన గంగభూనాయకుంగు

1 ఈపద్యము ప్రత్యేకముగా నిండే మఱొకచో ముద్రితము.

రంగభూపాలుండు రణవీరగాండీవి
వసుధ నార్గురు చక్రవర్తు లనఁగ
మిముఁ బెంచ హర్షాన మీమేనమామ దే
వారెడ్డి చెన్నభూవరుఁడు వాసి
వన్నెగా మిము రాయమన్నీలు దొరలును
రాజులుఁ గొనియాడఁ దేజముగను
నీసోదరులలోన నెఱయోధ నాగన్న
రణవిక్రమార్క వీరప్రతాప
శాలి నిశ్చలవృత్తి శాత్రవబలముల
బలసి రాతుల దండములను గవయు
తద్వైరిసంఘు మందఱ.........తన
కరఖడ్గధారచే నఱకి నఱకి
చెంజిపురిబయళ్ళ సింహాలగ్నవృత్తి
దేవతల్ దెచ్చినదివ్యరథము
రహిఁ నెక్కి చేరె వీరస్వర్గ మచ్చోటఁ
దదనంతరంబున హాదలు తెఱసి
తక్కనరిపులు నీతమ్ములు రంగన్న
నిలిచి ఖడ్గా.............ద్రుంచె
....
మేనికి భూషణమిత్ర మమర
నీ కెంతయును ...... నీటుగాఁ జూపుచుఁ
పౌరుషఖ్యాతిచేఁ బరిఢవిల్లు
గంగన్న రంగప్ప కదనహంవీరుల
ఖ్యాతితో నిముఁ గొల్వ శక్తి నీటు

చెలఁగఁ బ్రౌఢి మెఱసి శ్రీమంతుఁ డైనట్టి
....

హేమాద్రి దానచింతామణి భోగపు
త్రాముఁ డంబుధిగభీరగుణశాలి
కనకకర్పూరవసంతరాయఁడు సత్య?
సద్గుణాంచితుఁ డార్యజనవిధేయుఁ
డంగనాజనమోహనాకారరూపసాం
చాలుండు రాయవేశ్యాభుజంగ
జగనొబ్బగండ నిశ్చలవీరనారాయ
ణాంకసద్బిరుదాంకుఁ డమితకీర్తి
రేఖాప్రతాపధురీణుండు వంటవం
శాగ్రణి నిశ్శంకుఁ డర్జునాంకుఁ
డెలువుగా విలసిల్లె గజదుర్గానకు?
హృదయ భీకరమహాబిరుద మైన
దేసూరికోటలో వాసి వన్నె ఘటిల్ల
బంధువుల్ దొరలును బరిజనముల
తో నుండె...వని మానవేంద్రులు మెచ్చి
రయ్యారె సకలదిగంతరముల
నంతలో ఖాశఖానుఁ డాగ్రహింపఁగ సుబా
మీఁద దండెత్తి......ఘుండి
కోట ముట్టడి వేసికొని దోషచిత్తుఁడై
యక్కడి ఘుడికోట లాక్రమించు
మని కాగితము పంప నంబరుఖానుండు
నది చదువుక (వేగ) హదలు మెఱసి

బల్లిదుం డగుమురా(రల్లు)ని బాలోజి
        యహిపతి రాయశూరాగ్రగణ్యు
బాజిఖానుని......వంతుఁ డైన
        మహ్మదుఖాను దుర్మత్తుండైన
కై తాతఖానునిఁ బేరుపేరులఁ బిల్చి
        ఘడిసీమ లన్నియుఁ గట్టు మనుచు
నెలవు పెట్టిన వారు బలువిడి నేతెంచి
        యతివేగ మటముకో టాక్రమించి
క్రూరుఁ డైనట్టి దుర్గోజిపండితులను
        నిర్భయు నచట తాణెంబు పెట్టి
యులకోట తెల్నాట కోటాదిగాఁ గల?
        కోటల నన్నియుఁ గూడఁగట్టి
ముట్టడి సేయను మొనగాండ్రఁ గై సేసి
        దాధావరానను థాణె ముంచి
కంచి చెంగలపట్టు కరుగుడిపాలెంబు
        నాక్రమింపఁ దలంచి యులముకారి
జిల్లి యున్నుగ్రోగ్రసాహసి బాలోజి
        ....
అహిపతిరాయుండు నయ్యవారిపురంబు
        ....
పేటలు గల్చియు బెళుకుగాఁ గంచిపై
        జగడ మిచ్చిరి ప్రజల్ పగిలిపాఱ
నంతటఁ గంచితో నెంతయు ముట్టడి
        డాఁకెనచో నిపు డాఁక మెఱసి

నిను సంతరించిననృపమణి దామర
    వేంకటేంద్రుని రాజ్యవిభవమెల్ల
నుద్ధరింపఁ దలంచి యుద్ధసన్నాహమై
    యప్పుడు దామర యక్కభూపు
నను మతిఁ గైకొని పినతండ్రి యైనట్టి
    పెదకృష్ణవిభుని నీ (పెద్ద) యల్లుఁ
డత్యంతరణశూరుఁ డైనదేవారెడ్డి
    పెద్దన మొదలైనదొరల దేసూర నునిచి '
మధురాంతకపుగోత్రమన్యసింహము ...
    కూచి సేయించి గగ్గోలుగాను
నలుక బెళుకును లేక యత్యంతఘోరమై
    బహువాద్యఘోషముల్ పరిఢవిల్ల
భట్లు నీబిరుదు లేర్పాటుగాఁ బొగడంగఁ
    గటికెవారెచ్చరిక లటు సేయ
నెఱయోధ లగురెడ్డిదొరల రాజుల మంచి
    కైజతపోటరికాండ్ర వీర
భటుల హెచ్చైనతుపాకులచేరువ
    కాండ్లఁ గూర్చుక భయంకరనిరూఢి
గా శత్రుపురములు గాల్చినాఁ డుగ్రుని
    ధాకతో మటముకోటకును జేరి
కదిసి లగ్గల కెక్కి ఖడ్గధారలచేత
    బిరుదురాహుత్తులపించ మార్చి
గబ్బిగంబుల (వీర) కంఠసాలంబులు
    గరిమ రిగ్గునఁ డెగ నఱకి నిండు

శిలెదార్ల బాండుగల్ డెగటార్చి నీకైన ?
రిపువతాణీరాతు - లను గొట్టి

....

కపటగరీజుల గర్వ మణఁచి

....

వీఁక మరాటీలపై రణంచి

అబిసీకణోజుల యంగముల్ డెగటార్చి
దళకర్త దృగ్గోజగళముఁ ద్రుంచి
నెత్తురు మాంసంబు మెత్తని క్రొవ్వును
రణభూతభేతాళరాజు కవుడు
విందు గావించవహో వీరలక్ష్మిని జెంది
దయ వచ్చి ధర్మదారయును వేగఁ
బట్టించి యంతటఁ బటువిజృంభణరీతిఁ
దనరుచుఁ గీర్తిప్రతాప మలర
నతనిజాలు డమార మతనిదస్త్రవాత
మంతయుఁ గైకొని.........

....

గావించి చెంజిలగ్గల కెక్కవలె నని
పాడ బైననిచ్చెనల్ పొంకపఱచి
పలుఫిరంగిగుండ్లు బాణాలబూపులు
మందుతిత్తులు చాల నందగించి
యల చెంజిలోఁ గలమలక మొల్కలు పలు
రకమైనప్రజలు హేరాళముగను

ముక్కలు గోయించ నుక్కుచిప్పలు చాల
చేయించి నీవరిసేవకులను
విడిచి చెంజీపురివీధిని - నిధుల
రాశిశాకిట మెల్లు రాల హెచ్చు
విడిపించినాఁ డతిహృద్భృతి దీనుఁడై
....
అంబరుఖానుండు నంతట బాలోజి
యహిపతిరాయండు నలమురారి
జిల్లాదిగా దొడ్డసరదారు లందఱు
....
అడె వచ్చెఁ బేట కృష్ణార్జునుం డంచును
వెఱచువారును బూరి గఱచువారు
నై విఱ్గిపోయిరి యలసరదారులు
నీయుద్ధజయము వర్ణింపఁ దరమె
యీవార్త వినినమన్నీలు దామెరవేంక
టాద్రీవరుండు.........న
కనుజన్ముఁ డైనరంగప్పఁ దోడ్కొని రాజ
సమునబాబు.........పొడ ?
గని పిల్చి నీవు గెల్చినగెలుపులను నా
యనివారు దెల్పఁగా విని నబాబు
శోకతో నిచ్చ మేల్కొక యెలమిని శా
బాసహా శౌర్యం బయారె యనుచు
.........మెచ్చి పంపె వైభవ మొప్పగాను సి
కాలీలు చౌకటుల్ నాలుగలు

గీ. . . . . .కట్టిమన్నీలలోనఁ
గదనహంవీర పేటల్లఘునకుమార
కృష్ణభూపాలచంద్ర సత్కీర్తిసాంద్ర
ధరణి వర్ధిల్లు మాచంద్రతారకముగ.

దాచనూళ్ళగోత్ర బిరుదు

స్వస్తి సమస్త సకలసామ్రాజ్యలక్షణాలంకార వీరగుణాభరణ విక్రమప్రతాప దాచనూళ్ళగోత్రపవిత్ర దశదాన నిత్యదాన విలంబిత పరదళవిభాళ గంధవారణ గంధస్తుత నిశ్శంకమల్ల వేంగిమువ్వరగండ కాలవిమన్నియల తలగుండుగండ అసహాయశూర విక్రమార్కావతార కోదమసింహము సకలశాస్త్రప్రవీణ స్థలదుర్గహరణహలాయుధ వన దుర్గవైరివైశ్వానర గిరిదుర్గదళన వజ్రాయుధ సత్యభాషాహరిశ్చంద్ర చాపగాంగేయ ఆహవభీమార్జున పరశురామ దుష్టనిగ్రహ శిష్టపరి పాలక దశరథరామ యుద్ధరంగమందు మడిమె దిరిగే మన్నెకొమాళ్ల మిండ బిరుదు పొగిడించుకొని త్యాగ మియ్యక జుణిగేమన్యకొమాళ్ళ మిండ కలుగొండ వీరక్షేత్రాణో భారతీకమల్ల ఆదిమన్యరెడ్డి మస్తక రంపమ అరవెల్లినాయంకుల ఆత్మబాంధవ కోర్కుంటినాయంకుల కోలా హల యిమ్మడిముమ్మడిగండ నాయకరగండ హత్తిత్తపోమండలీకర గండ నాస్తింబరగండ నాళువబ్బరగండ ప్రతిగండభైరవ ప్రళయ మార్కోలుగండ మొక్కడుగాండ్ల ధీకొదిగురువ డెబ్బైయద్దుర గోత్రపద్మనాయకబాంధవ ఆడిండిన(?) తలగుండుగండ మచ్చరుద్రమ దేవుని మానాపహరణ కన్నడమురెనేని కంఠవిదళన వేమవరపు లింగమ నేని విదళించిన పరాక్రమకంఠీరవ బండికోటరెడ్డి ప్రాణాపహరణ కుట్లూరి మారారెడ్డి మస్తకరంపమ వీరకుమార ఘూర్జరరాయధట్ట విభాళ యిల్వాలకాయనిశిరఃఖండన సుంకమల్లనిభోజప్రాణాపహార వర

బలసాధక ఏకాంగివీర భద్రచంద్రగుప్త మానమర్దన అదిరోదరగండ ? సత్యహరిశ్చంద్ర మానదుర్యోధన ధనగిరిదుర్గవల్లభ దుర్గనిశ్శంకమల్ల బిరుదభీకరు లయినట్టి బిరుదుఘనులు త మ్మేలిన ఓరుగంటి ప్రతాపుండు తనచతురంగబలంబులకు సేనాధిపతి దాచునూళ్ళ గోత్రోద్భవుం డైనగుండయ గురునాథారావును పట్టంబు గట్టి లాంగూల గజపతి బలంబుల మీాద పంపు సెలవనిన సెలవు గైకొని వానిబలంబుల తాఁకదరిమి చతురంగబలంబుల హతముచేసి వారి బిరుదులు గైకొని గజతురంగంబులను ప్రతాపునిసముఖంబున నుంచిన సంతోషభరితుండై బిరుదంబుల నొసంగ అవి యేవి యనిన వాని కనకదండము అందలంబును కంచుడమూరంబును కాళాంజియు గండపెండేరంబును నుభయ వింజామరంబులును మాణిక్యతలాటంబును సింహపుడాలును తెల్లపట్టు గుడారంబును సూర్యపుటము గుడారంబును సురుమాయి జల్లులున్న పంచవన్నె నవాయుధంబులును బిరుదంబులును దాచునూళ్ళగోత్ర పవిత్రుం డగు గుండయగురునాథునకు గంధ కస్తూరి కుంకుమ పరిమళాలంకృతుని చేసి యంబరకర్పూరతాంబూలాదుల నొసంగెను హెచ్చి తనభుజబలంబువల్ల చలబిరుదురగండడై షోడశమహాదానంబులం జేసి సంతానంబు వడసి (నర?)సింహదేవ దివ్యశ్రీపాదపద్మారాధకు లయినవారి వంశంబులవారలకు ఆయురారోగ్య పుత్రపౌత్రాభివృద్ధి యవునట్టుగా (సుభన?) కనకవస్తువాహనసమృద్ధి యగునట్టుగా వరంబు వడసి ధర్మాత్ముం డవని నాచంద్రతారార్కంబుగాను జయ విజయీభవ దిగ్విజయీభవ—

*

గని తిమ్మానాయఁడు

ఈతఁడు కృష్ణరాయలనాఁటి వాఁడు. నంద్యాల తాలూకా లోని గని రాజధానిని ముఖ్యనివాసముగాఁ జేసికొనియున్నందున నితనికి గని తిమ్మానాయఁ డనువ్యవహారము కలిగెను.

అచ్యుత దేవరాయల ప్రభుత్వకాలములో గుండ్లకమ్మ యను నదిసమీపమునఁ బుట్టకోట యను పట్టణములోఁ జాబోలు తిమ్మరాజనునతఁడు తనతమ్ములైనకొండ్రాజు, నాగరాజు, అన్నమరాజు మొదలైన వారలను సహాయముగాఁ దీసికొని సైన్యముతోఁ గూడఁ బోయి పల్నాడు, గురిజాలసీమల పశువులను దొంగిలించెను. వినుకొండ సీమ, తంగెళ్ల సీమ, పొదిలెరాజ్యము, అమ్మనవోలు, ఉదయగిరి, చిరువెళ్ల, సిద్ధాపురము సీమ యను ప్రదేశములను దోఁచి నందికనుమలో మనుష్యులు నడవకుండఁ ద్రోవ నరికట్టెను. రాయలవారి కోటనాక్రమించెను. అతని సపరివారముగ సంహరించుటకై యచ్యుత దేవరాయలవారీగని తిమ్మానాయునిఁ బంపిరి. ఇతడు పుట్టకోట యొద్ద గొప్పయుద్ధముఁ జేసి చాబోలు తిమ్మరాజును సపరివారముగ సంహరించి తొండమారయగుళ్లకోటను సాధించి యచ్యుత దేవరాయల వారివలనఁ బెక్కు మన్ననలఁ గాంచెను.

వెలుగోటివారి వంశావళియందును, వెలుగోటివారి వంశచరిత్రయందును నితని ప్రశంస కలదు.

సీసమాలిక.

శ్రీ మించు వెలుగోటి చినతిమ్మభూపాలుఁ
డెలమి శ్రీగిరిదేశ మేలుచుండి
పూర్వసాగరకృష్ణఁ బొసగు కొల్లెరుగడి
గరివించు నల మన్నెకురువ లెల్ల

సాధించు మని పెక్కు శలవు వీడ్యము లంది
యాదరంబున నయ్యావరును నంపి
విధివశంబునఁ గొండవీడు ప్రొద్దున వెళ్లి
తదనంతరము వచ్చి దర్శిఁ జేరి
చనుదెంచి కోటల సన్నాహముల నుండి
కనుఁగొని కుర్రోళ్ల కాడఁ జేరి
తలఁప విరోధి భాద్రపదశుద్ధాష్టమి
వరుసతోడుత భానువారమునను

మల్లావురముబైట మంది ముప్పదివేలు
వెల్లగుఱ్ఱము లేడువేలు మఱియు
గొడుగులు పడిగెలు గుఱు తైనయరిగెలు
కొలఁది మీఱినపెల్లక్రోవు లమర
మెఱుఁగుటీటెలతోడ మెఱయుపొందళములు
గడిమితోఁ బౌజులుగా నొనర్చి
గర్వోక్తు లాడుచు గాటంబుతో వచ్చి
నిర్భాగ్యు లందఱు నిలిచి రప్పు

డెలగోలుముందఱ నేర్పడ నడిపించి
దండిపౌజుల గజదళవిభాళుఁ
డదియు నాకర్ణించి యావెన్క శలవన్న
తెగువతోఁ బోయెను దీవ్రగతిని
దొడరిన యెలగోలు తోడిమూఁకలఁ గూడి
యదరి వారును దాను నంటఁ గవిసి
ఘోరయుద్ధంబులోఁ గొట్టి చెండాడుచుఁ
బారివాళ ముప్పిళ్ల పొడిచినపుడు

ధీరత రావ్యాల తిమ్మయ మృతిఁ బొందెఁ
శేరూరినాయని వీఁచ మడఁగెఁ

గోనేటి తిమ్మయ కోటెరా వెలసింగు
కూలి రప్పయ్య (యుఁ) గొదవలేక

తడయక యరగొండు తనయుండు విచ్చేసి
సుడిసెఁ జింతలచెర్వు శూరు మడిసె

వీరాదిగాఁ బెక్కువిధము సైన్యముదొరల్
పడి వెఱఁగందిరి కడమవారు

కలఁగి మున్నే పోయి కల్లని తలపోసి
దద్దిర్ల పాఱుచుఁ దలఁకి బెగడి

హయములు డిగి గొడ్గు లందలాల్ కుంచెలు
పడగలు టెక్కెముల్ పాఱవైచి

పట్టెమంచంబును బరుపు గుడారులు
గట్టిగాఁ గలవెండి పెట్టె లిచ్చి

నవరత్నములతోడ నలువొందుసొమ్ములు
కవ గూడునవనీతకామినులును

బట్టుమాంజిష్ఠులు పైఠాణిసేల్వాలు
నాదిగాఁ జీనిచీనాంబరములు

కస్తూరివీణెలు గంధంబు నగరును
బ్రస్తుతితోఁ బెక్కు పరిమళములు

జల్లులు జగ్గులు సమకట్లు మొదలుగా
విలువైన వస్తువుల్ వెస నొసంగి

కొట్టినవడ్లను గోనెల బియ్యాలు
పట్టితెచ్చిన యాసుబాజమాలు

సమరంగమున శోడి సప్తాంగముల నిచ్చి
యాప్తుల నొప్పించె నకట యనుచు
నాహవంబున ఛత్రిశాయుధంబులు వైచి
సాహసయోధులు సనిన తెఱఁగు
పెదవులఁ దడుపుచు భీతిల్లి వణఁకుచు
జడిసి పాఱకయున్నఁ జత్తు మనుచు
మడమెత్తుపరువులు మాని యబ్బయసూరు
పడివాగె విడి పెద్దపరువు గదలె
బలమెల్లఁ జంపుక బరువరాఘవరెడ్డి
గొరగయై దూపాటికోట సొచ్చె
మదవాక్యములచేత మననేర వటు పోయి
పొదలకు రావ్యాల పోతినేఁడ
గుఱు తెఱుంగనికొండగుహాలలోఁ బడిపోయె
బరిఁ బ్రాకి రావ్యాల బసివినేఁడు
క్రొవ్వి దేశముమీఁదఁ గొండెమా యిదియేమి
యెవ్వక నారయ్య యురకవయ్య
పట్టి విడ్చినమాటఁ బ్రజ లెఱుంగకముందె
చందలూరికిఁ దిమ్మ సరగఁ బొమ్మ
దూడలశక్యమా తుదిగంట మ్రోయను
పాఱు మూడనిఁ బాడి పర్వతయ్య
కళవళంబునఁ గుంచెకంటె సర్వనగారు
నెల వెఱుంగక యేటినీళ్లఁ బడిరి
శాకతితిర్మ లేకంతను బోయెనో
యెన్మల బసవన నెఱుఁగరాదు

కొఱమాలి కీలారి కొండుకోనయగారు
        పరిచేతఁ బొలివోయి పరఁగి రంత
మఱి చింతగుంపల్లి మాచుగంగనగారు
        యెదవడి యిటు లేగి యేటఁ బడిరి
ముప్పాళ్లమాచన మునుపు రావెల మాచు
        యుప్పిచెట్లను బడి యుఱికి రంత
మదిద ప్పగ స్త్రెడ్డి మల్లు రేఁగులు సొచ్చె
        గతులభాగముమల్లు గానరాఁడు
పలువిత్తు చలపాది పాతఖం డగుకంచి
        తొల్తనే పాలగ్గు తిమ్మ్రు వెళ్లె ?
పయ్యాలపాపయ్య పంచబంగాళమై
        చయ్య నేనుఁగువారి సరువు గదిరె
జన్నాల చిటిరాము సటలతిప్పనేఁడు
        అన్యాయమునఁ బోయి యడవిఁ బడిరి
భ్రమఁ జెంది యల పొట్లపల్లిలక్ష్మయలింగు
        తుమికిచెట్లను బడి తూఱె నంత
నుప్పమ్ముకొనవచ్చు నుసురు కల్గినఁ జాలు
        నెరవోజ అవుభళ యేగవయ్య
ప్రాణంబు గలిగిన బలుసుటాకులు చాలు
        ననుచు జాస్తి ... నంచు జాఱె
దూబిలగంపైన దూళిపాళెపుమల్లు
        బబ్బరింపుచుఁ బోయి బయలు ప్రాకె
రణభూతములు సోఁకి రాత్రి సంగామల్లు
        జంకి పాఱెఁ గిలారి వెంకటయ్య

దోషివై చెడిపోకు తొలఁగు నున్నవగోపు
మళ్లి చూడక వెళ్లు మద్దిమల్లు
మంది గూడక వేఱె మాఱుత్రోవలఁ బోయెఁ
జెందు బొల్లేపల్లి సింగరయ్య
కావేరిమేరగాఁ గల్లుమన్నీలలో
వెన్నిచ్చి యంబర్సు వీఁగి వెళ్లె
మునుపటి విఱుగుళ్ల మొక్కపో మెన్నఁడు
నెనయఁ జింతలచెర్వు నెల్లినేఁడ
మానంబు లేనట్టి మాలబుక్కయతిమ్మ
సేన కడ్డము పోక శిలలు వ్రాకె
మలుదేవు పడచింత మచ్చర్లనాయుండు
కలిలోని నూనెమై కడలు వట్టె
అడుసుపల్లామయ యాకస్వినేఁడును
మదిఁ దల్కి వడి గుళ్లమడకుఁ జనిరి
గాయగోవాళుని గజదళంబులచేతఁ
బాయక మనసేన పడ్డపాటు
వినఁ జెప్పఁడా మాకు వెనుక వచ్చినయట్టి
పర్వతమాచన భ్రమలు మాని
కావున మీ రడ్డుకథలు చెప్పుట కాదు
పోవక వినరయ్య ప్రోడలార
పంటకమ్మలఁ గొల్వఁ బాప మింతటనుండి
యొంటిమై దున్నక తింటె మేలు
జగతి మిడుతభట్లకును మింతకు వచ్చె
యింకఁ బోట్లాడుట యేల మనకు

కొండతోఁ దల మోదుకొన్న చందంబున
బండ్లైతి మింకేటి బ్రదుకు లయ్య
కాఁపువల్లెలలోని కలహంబువలెఁ గాదు
వీఁపుపోట్లను భూమి విడువవలసె
రేచర్లపతిసింహు ధృతి నెదిర్చినరిపుల్
భూతలంబున లేరు మీతరంబె
గట్టుపైఁ జింబోతుగతి నుండ నేరక
గుట్టు చెడితిరి నరకూళలార?
వడుచుకొడుకులు గార పట్టువీడ్యము లంది
మిడుతలు అగ్నిలో మెలఁగఁ గలవె
యూరూరి గుడిపంచ నొదిగి జోగులరీతి
మోరుండలైతిరి మూఢులార
రెంటికిఁ జెడ్డట్టి రేవనికథ లాయె
నంటుఁ దప్పెడు నిలుపాస లేక
నిన్న మొన్నటి దుక్కి నీచు లంతే మీరు
మొన్నటి మన్నీల నెఱుఁగరాదు
వద్దంటి వెలుగోటివారితో జగడంబు
సుద్దెఱుంగవు నీవు సూరినేఁడ
పెరసి లెక్కకు రెండువేలాయెఁ జావులు
అరయ ముక్కలకోఁత లాఱువేలు
కాకిభాషల నోటఁ గసవులు కఱచుక
(ధర) మీఁద దొరలు భూవరులు హితులు
దెస చెడి తమసీమ దిక్కు లెఱ్గక తిర్గి
విసిగి యూరకె జీవి విడుచువారు

ఘన మైనగిరిగుహాగహనభూములు సూచి
యొనరఁ గన్నులు మూసి యొఱలువారు
నెండమావుల నెలయేఱు లంచును బాఁతి
యండె యుసురనుచు నడలువారు
మలలమ్మ నేఁ బోయి మాయిల్లు సేరిన
నెలమి జాతర లని యేఁగువారు
నిరుగల సానెమ్మ యీ బారిఁ గడపిన
సుతులు నీపేరని సురుఁగువారు
ఆడువారలసొమ్ము లమ్మి కొన్ని వేలు
వుచ్చుకొంటే సూరెయాన మీకు ?
దీసి కట్టుక వస్తి దేవళ్లకోకలు
దోఁచుకుంటే రెడ్డితోడు మీకుఁ
జుక్క క్రెదుగ దిక్కుఁ జూడ మెన్నఁడు నింక
మ్రొక్కెదఁ బోనిందు మొత్త నేల
మోఁద శకునముగాదు మొఱపెట్టగా వస్తి ?
తఱుఁగక తల నీటఁ బొరలువారు
నెనయ నాతనిమహిమ నెఱిఁగెద మంటిమా
శేషవాణీశులు సెప్పలేరు
పంజు గద్దినదిక్కు బాహువిక్రమమూఁక
సవరణ యేమని చప్పవచ్చు
నేజాలసొంపును నెలమి గుర్రముపెంపు
నుదయభానుని కేమి నుడుగవచ్చు
సేనాధిపతియేవు చెంద్ర (చిత్ర ?) భానుని చూపు
పురహరు కేమని పొగడవచ్చు

ఘోర బాణము మ్రోఁత బయట నమ్ముల వ్రేత?
        తగ దేవతల కేమి తలఁపవచ్చుఁ
దమ్మెటధ్వనులును డార తప్పెటలును
        భేరీరవము లేమి బెణకవచ్చు
కరిఘటంబులు పెక్కు కదిసి వైరులఁ ద్రొక్కు
        ముదమున నెవనందు మోహరించు
భటుఁడు మెచ్చనియీవి బవరంబు కొనగ్రేవి
        నిరవంద నెవ్వాఁడు యీడు వచ్చు
జముదాళములు మెండు సకలాయుధము లుండు
        విక్రమం బెవనందు వెలసియుండు
శాత్రవుల్ భయమంది శరణన్నఁ గాచెడి
        కారుణ్య మెవనందుఁ గలిగియుండు
సింహనాదంబును జైత్రభేదంబును
        వెసఁ గర్ణముల కేమి విసువు వచ్చు
జడి గొనఁగాఁ జేయు సంగ్రామభావంబు
        కదిసిన తొలివానకాల మమరెఁ
బడుగులు పేళ్లై పడిన మొండెంబులు
        కొండలపొడుగులై యుండుఁ దలలు
ధరమీఁద నురురక్తధారాప్రవాహంబు
        చెలఁగ వారిధు లెల్లఁ గలఁక వాఱె
భానుమండల మెల్లఁ బ్రభవించెఁ గెంజాయ
        నూనినతారలు నుడ్డు కుడువ
బెదరి దిక్పతు లతిభీతిని బొందిరి
        మేరుశైలముతోడ మేది నదరె

వేదాత్ముఁ డాత్మలో విస్మయంబునఁ బొందె
    సాధనంబున మంత్రసంధ్య మఱచె
బేతాళుసన్నిధి భీతి నార్భటముగా
    నంబ త్రై యని తాండవంబు నాడె
ఖేచరంబులు మింటఁ గెరలి భూమిని వ్రాలి
    భూచరంబులఁ గూడి పొసఁగి యుండె
దూపాడు కొలుకుల తుది మార్కాపురి కోట
    దాపునఁ బట్టించె ధర్మదార

శ్రీశైలపతినారసింహులిద్దఱు సాక్షి
    విశదమల్లాపురి వీరు సాక్షి
నడుమ నిగ్గులసాని నాట్యత్రిపుర సాక్షి
    కణఁగి రేనుక గుండ్లకమ్మ సాక్షి
కరవాలవతి తారకంబులగిరి సాక్షి
    సిరి తెల్గురాయని చెఱ్వు సాక్షి
వరుసతోఁడుత గొడ్డువానిసోబన సాక్షి
    యిరువంక దార వట్టింపు సాక్షి
త్రిజగంబులను గీర్తి దీపింపఁగా గెల్చె
    విజయుఁడై జగముల వెలసియుండు

గీ. నసుచు నీధాటి కోడినయహితవరులు
బబ్బరింపంగ జగములు ప్రస్తుతించు
సమరనిశ్శంక రేచర్లశాసనాంక
విజయ మిడె కొమ్మ తిమ్మయ పిన్నతిమ్మ !

సీసమాలిక.

కొలఁది మీఱినపుట్టకురువ లంకాపురి
    గొనకొన్న జలరాశి గుండ్లకమ్మ
మిరియాలకంట్లాలు మిథిలాతనూభవ
    దివిజారి చాబోలితిమ్మరాజు
గుఱు తైనయాకుంభకర్ణుండె కొండ్రాజు
    పొదలినరాక్షసుల్ బోయమూఁక
నయముగా మారీచు నాగరాజనుమయ్య
    మొదలుగా నీ మన్యమూఁక లెల్ల
దగ్గఱి యేరువల్ గగ్గోలు పడఁజేసి
    పల్నేటిగురుజాల పసులఁ దెచ్చి
వినికొండ సీమెల్ల వెడుదర (?) మోదించి
    తంగెడరాజ్యంబు దొంగలించి
పొదిలె యమ్మనప్రోలు వదవద వణఁకించి
    కదిసి యుద్దగిరిండ్లు కన్నవెట్టి
పాడుగా నాగులపా డెల్లఁ గొల్లాడి
    చిరివెళ్ల నందేల చెఱలు వట్టి
సిద్ధాపురపుసీమ నిద్దుర పోనీక
    బందులు వట్టించి ప్రజలఁ గొట్టి
తొండమారయగుళ్ల దుండగంబులు సేసి
    నందికనుమను ... నడవనీక

గీ. చోరుతనమున నీరీతి జూటు సేయ
దండుఁ గూడుక బల్లరగండయశుఁడు
చదివి చాబోలురావణు సంహరించె
రమణ వెలుగోటి చినతిమ్మరాఘవుండు.

వెలుగోటి కస్తూరి రంగప్పనాయఁడు.

ఇతఁడు క్రీ. శ. 1570 ప్రాంతమువాఁడు. సుప్రసిద్ధుఁ డగు వెలుగోటి యాచమనాయకుఁ డితని కుమారుఁడు. ఈతని భార్య వేంకటాంబిక దామెరవారి యాఁడుపడుచు. బహులాశ్వచరిత్రకర్త దామెర వెంగళభూపాలుఁ డితని మేనల్లుఁడు.

ఇతఁడు మహాపరాక్రమవంతుఁడు. మట్ల తిమ్మరాజు సారె యోబళరాజు రాజ్యము నాక్రమించుకొనఁగా నతఁ డీతని శరణు వేఁడెను. ఇతఁ డతని కభయ మొసఁగి గొప్పసైన్యముతోఁ దరలిపోయి కోడూరుఁ జేరెను. దామెర వెంకటప్పనాయఁడు కొంతసైన్యముతో నితనికి సహాయముగా వచ్చెను. యుద్ధమునఁ, దిమ్మరాజు నోడించి సారె యోబళరాజున కతనిరాజ్యము నొసఁగివైచెను. ఈ యుద్ధము శాలివాహనశకము 1501 ప్రమాది సంవత్సరాశ్వయుజ శుద్ధాష్టమి యాదిత్యవారమునాఁడు ముగిసినది.

సీసమాలిక.

శ్రీకర విజయలక్ష్మీసమున్నతుఁ డైన
వెలుగోటి రంగభూవిభునికీర్తి
విలసిల్లఁగా వైరివీరుల దునుమాడి
యేఱువసీమ దా నేలుచుండెఁ
గ్రొవ్వి దాసరిరాజు కొండ్రాజు తోఁబుట్టు
నన్న వెంకట్రాజు నతనితమ్ముఁ
డాతిమ్మరాజు మహాశౌర్యమునఁ జేర్చి
పాండియవారిని నాక్రమించి
సారివారిని నొకసారి యే పణఁగించి
వారిరాజ్యంబు దుర్వారలీల

బలపరాక్రమ...వంతుఁడై యుండ నా
        సారియోబన (?) యాత్మలోన
కలనిలో వాని దోర్గర్వంబు మాన్ప ను
        పాయంబుఁ జింతించి యపుడు (?) సోమ
కులభార్గవుండు వెల్గోటి రంగప్పచేఁ
        గాని యితరులచేఁ గా దటంచుఁ
గూరిమి రేచెర్ల గోత్రపవిత్రుని
        వినయంబుతోఁ గాంచి విన్నవించి
శరణు వేఁడినవిభీషణు నాదరించిన
        దశరథరాజనందనునిరీతిఁ
బరులచే భూమి గోల్పడినభూపాలుర
        నిర్వహించుట రాజనీతి గాన
ఆ రంగభూవరుం డాహవనిశ్శంక
        బిరుదాంకుఁ డగుట నాభీలవృత్తి
హితబంధుమిత్రుల నెవ్వరిఁ బిలువక
        తనకయి జీతంబు తానె కదలి
వచ్చి యాకోడూరివద్ద నున్నంత నా
        వార్తను వేగులవారివలన
నంతకు మున్నె తా నంతయు నెఱిఁగి యా
        కొండ్రాజువారును క్రోధచిత్తు
లై తమ కనుకూల మై వచ్చుమన్నీల
        కేకాంతమునఁ గొన్ని లేక లంపి
క్రొటెనివారు వంకరవారు మఱి కూన
        పులివారు నాపెదపోతువారు

అలనెనవారు వేములవారు కాలువ
    పల్లివారును మాచుపల్లివారు
పొత్తరవారును పొంత రేగురిగింజ
    కుంటవా రాగండకోనవారు
చల్లవారును దారు సవరమువారును
    వెలయంగ వా రైదువేలతోడ
నెజ్జిగుం టొద్దను నేపారఁగా దిగి
    తగ మల్లై తిమ్మభూధవునిఁ గాంచి
వింటిరా మనమీఁద వెలుగోటిరంగప్ప
    దండెత్తివచ్చె నుద్దండవృత్తి
తోడరి పేరనిపాడు విడిపించి యిచ్చెద
    నని సారిరోబన కభయ మిచ్చి
మన కొంత మెత్తనో మానిసి యెవ్వఁడు
    నాజిలో దాసరిరాజువారి
వరుసతోడుత మల్లైవారిసీమలు సొచ్చి
    వచ్చితి మనుమాట వాసికొఱకు
వచ్చినాఁ డటు సారివారి మాటలు విని
    మొన చేసికొని కసుమొక్కళమున
వీఁడె కోడూరిలో వేల్ రెండువేలతో
    నున్నాఁడు మిక్కిలివన్నె మెఱసి
యిదె వేళ మనలకు నిరుగడఁ జుట్టుక
    బలిమిమైఁ బట్టుగాఁ బట్టుకొంద
మని సులభంబుగా నాడుదాసరిరాజు
    వారిమాటలకు గర్వంబు మీఱి

యా మల్లె తిమ్మరా జల్లె కానిమ్మని
కదనచాతుర్యప్రగల్భుఁ డగుచుఁ
గల్మిలి యుదయాద్రి కదిరి పొత్తపినాడు
సిద్ధవట్టము సక్లి (సీమఁ) గల్గు
దొరలను మన్నీల దుర్గాధిపతులను
రాజుల బంధువర్గముల హితులఁ
బెక్కుచందముల రప్పించి మానుష మెంచి
యతిగౌరవంబున నాదరించి

కరులు తొంబది తురంగంబులు వేయును
దొరలు మున్నూఱు భూవరులు నూఱు
ఏఁబది బాణాలు నేనూటయేఁబది
యాఱు తుపాకు లేనూఱు విండ్లు
కడమ చందురగిరికడ మల్లె తిమ్మరా
జేలిన కైజీత మేడువేలు
మఱియుఁ దక్కినభూమిమన్నీలు పెక్కండ్రు
గొల్చి రా నామెట్టిగుంట గదలి

వచ్చినాఁ డట సిద్ధవటములో దిగి హుటా
హుటిపైనమున నేలటూరు చేరి
రాయబారము దాసి రౌతును బెట్టంపి
కొంచాన నుండుట గుట్టు దెలిసి
దాడిగా నామఱునాఁడు ప్రొద్దున వచ్చి
వేలంబుఁ జుట్టుక వెనుక ముందు
గూడినయందాఁక గుత్తి వెంకట్రాజు
నంపి యొక్కట మాట్ల జంపు నడపి

యతనిచే సంధాన మమరక పోవుచో
  రాజులమూఁక హేరాళ మనినఁ
గోపించి యాదూదికొండలు నిలుచునే
  ప్రళయాగ్ని ముందట బల్లెములను
పృథ్వీధరం బైన భేదింతు నన వెలు
  గోటి రంగప్పని మాట కల్గి
తొడిబడి చిల్లరదొర లెల్ల నొకవంక
  గ్రక్కున మల్లెవా రొక్కవంక
వేతె దాసరిరాజువారిఘో జొకవంక
  తక్కినమూఁకలు పెక్కుగతుల
వీరులై పంద్రెండువేలకాల్బలముతో
  నెక్కడెక్కడినేల యీనినట్లు
ధర సముద్రము వెల్లి విరిసినకై వడిఁ
  గదిసి నల్ దిక్కులఁ గ్రమ్ముకొనిన
సింహనాదంబులు శింజినీరవములు
  ఘనతరం బైనఘీంకారములును
బాణబాలములు తుపాకులవిండ్లును
  భేరీరవంబులు భీతి కొలుప
నాఖడ్గనారాయణాంకుఁ డవ్వేళఁ దా
  నించుక శంకింప కెల్ల బిరుదు
కొమరవేశ్యాభుజంగుం డప్పు డటువంటి
  కూటువల్ గని దొడ్డు కొంచె మనక
స్వప్నంబులోపల జయలక్ష్మి గైకొన్న
  సంతోషమునను నశ్వంబు నెక్కి

మదగర్వమున వచ్చుమన్నీలఁ బొడగని
లేనగ వలర బల్లెంబు పూని
పరివారమునకుఁ గప్పురవీడ్యములు వెట్టి
యపుడు దామెర వెంకటప్పఁ జూచి

దండిఘా జది రాచదళము నే నిందుపైఁ
దోడరెదఁ దక్కినదొరలఁ గూర్చు
కొని నీవు నడువుము కొండ్రాజువారిపై
నన విని యాతఁ డిట్లనియె నగుచు

నీ కెదిరించుమన్నీఁ డిట నెవ్వండు
యీరాచమూకపై నేమి చొత్తు
మనుచుఁ దక్కినదొర లందఱు నారీతి
సరసభాషల రణోత్సవము మీఱి

మొత్తమై యీఁటెల ముంగలికై వంచి
కణఁక నొండొరులను గదిసి నడవ
నుభయసైన్యంబులు నొండొరుఁ దారొక్కన్న
భూరజంబున నిండి మునుఁగు పడియె

బాణాలపొగ మేఘపటలంబుగాఁ దుపా
కులగుండ్లు వడగండ్లకొమరు మిగిలెఁ
బృథుసింహనాదంబు భేరీరవం బయ్యె
నురుతరవాద్యంబు లుఱుము లయ్యె
మెఱుఁగుఁగైదువు లొప్పె మెఱపులగతి నంప
వర్షంబు తొలకరివానఁ బోలె
నప్పుడు ప్రళయకాలాదిత్యుకై వడి
లాలితసింహతలాటరాయ

రాహుత్తులకు విటరాయఁ డౌ శ్రీరంగ
ధామునిహృదయపద్మమునఁ జేర్చి
పిడుగుచందంబున బెడిదంబుగా నార్చి
పొడు పొడుం డదె తిగ్గె పొడుఁ డటంచు
జలనిధి మందరాచలము సొచ్చినరీతి
నచలంబుతోడ వజ్రాయుధంబు
దీకొనుగతి మల్లె తిమ్మభూవిభు డాఁకి
ముంగల మూఁకలపొం గణంచి
ముసుమున్నె యామల్లె చినమెల్లు దునుమాడి
యక్కడి దొరలఁ బెక్కండ్రఁ గూల్చి;
రణముఖంబున లింగరాజుతిమ్మనఁ జంపి
విల్లూరివీరయ్య త్రుళ్లడంచి
బలువిడి నక్కనపల్లి రాఘవుఁ ద్రుంచి
మెఱగుడికోనేటియేపు మాపి
యతనిమేనల్లుని నాక్షణంబునఁ గూల్చి
యాతిమ్మభూవరు నదటణంచి
నగధీరు నారంగనాథరాజును రూపు
మాపి బాల్రాజురామనను గెడపి
పాలెపుకోనేటిప్రాణంబు లగలించి
మచ్చాలవెంగయఁ గ్రుచ్చి వైచి
కొండ్రాజు సోమన గుఱుతు మాయఁగఁ జేసి
సూర్రాజు కొండ్రాజు చొప్పు మార్చి
రణములోనే తులసిరాజుతిమ్మనఁ గ్రుమ్మి
బైర్రాజు కోనేటి బడలు వఱపి

యాజిలో నల తిమ్మరాజు తిప్పనఁ జంపి
గొట్టికం టోబయపొట్టఁ జించి
యాజిలోనే సంగరాజుమూర్తిని గూల్చి
పసవుల రోబనఁ గసిమసంగి

ముల్లగూరెల్లయ్యప్రల్లదం బణఁగించి
సిరిగిరి కోనేటిఁ జిదిమివైచి
యట చింతగుంటకోనేటి నీటెలఁ గ్రుమ్మి
యాసుబ్బరాజుకాయమును బాపి

మఱి యాలమున నాకమల్లు తిమ్మయ నట
పెక్కుగంట్లను బడఁ బృథివిఁ గూల్చి
యారోబభూవరు నతనియొద్దనె త్రుంచి
గుత్తివెంకట్రాజుఁ గూలఁ గ్రుమ్మి

కోపించి మల్రాజు కొండ్రాజు నెత్తురఁ
బొరలించి యాదండభూమరాజు
తిమ్మరాజును భూమిదేవికి బలివెట్టి
యల్లుఁడు వీరయ్యత్రు ళ్లడంచి

యుఱికించి మఱి కత్తులూరి లక్షుమరాజు
నలుఁగులఁ గ్రుమ్మించి సలకరాజు
పెదరాజుఁ బొరిమార్చి కదిసినమట్టివ
రదరాజు తిమ్మయ మద మణంచి

యచట నేఁబదిముగ్గు రందలా లెక్కిన
నరవరోత్తములను నామ మణఁచి
మథియింపు చున్నట్లు మల్లై తిర్మలరాజు
తేజ నెక్కుడు రాజతేజ మెసఁగ

ఘనతరపర్వతాకారుఁ డై పొడిచినఁ
గై దువుల్ పోఁ దట్టి వదను మెఱసి
చనుదెంచుచున్న నా జనపతి యశ్వంబు
మీఁదనె యాఱెల మొనల (మేన?) గ్రుచ్చి
పుడమిపైఁ బడఁ ద్రోచి భుజసత్త్వమున లేచి
ధీరతఁ గొండ్రాజు తిమ్మఁ జూచి
యామూఁక చోరఁబాఱి యప్పుడె యందంద
గ్రక్కున రాయుచు నుక్కుఁబొల్లు

రాలెడి వెలుగోటి రంగని ముంగలి
యాఱెలఁ గని పోటుమాట లుడిగి
జల్లని విఱిగి దాసరిరాజు తిమ్మన్న
మొదలుగాఁ గలమన్నెమూక లెల్ల
యందలా లటు వేసి బొందలా లటు దీసి
లేవలు దిగఁ గోసి దీవిఁ బాసి
హయములఁ బోనాడి నయము సిగ్గును వీడి
పగవారలకు నోడి పాగ లూడి

గోనెల దిగఁ గోసి కొట్టిడ్ల నెడవాసి
యరిగెలు విడిచి యొండొరులఁ గడచి
యధిపుల వంచించి యాడుపాపల డించి
కరులఁ బోఁదోలి భంగమునఁ గూలి
ఘోరణంబునఁ దోఁగి పొదల సందున నీఁగి
కడుభీతిఁ గుడిచి కంకటము లూడ్చి
సొంపెల్లఁ జెడి జొన్నగుంపులలోఁ బడి
కంప మందుచుఁ దొడఁకాడికొనుచుఁ

గొండల కెగఁబాఱి దండకోనలఁ దూఱి
    తమవారిఁ జేరి దైవమును దూఱి
మొగరోఁజులకుఁ బెట్టి దగలు కుత్తుకఁ దొట్టి
    దీనత వచ్చిన తెరువుఁ బట్టి

పఱచుచోఁ బగిలి పూబంతులు కత్తులు
    బంగరుకుప్పెలు పట్టుదట్లు
ముంగామురంబులు మొలత్రాళ్లు భటువులు
    వింజామరంబులు వెండితట్లు

చే బొక్కసంబులు చెంబులు బాగాల
    పలకలు నద్దముల్ పసిఁడిగిండ్లు
సికతాయెతులు వన్నెచీరెలు మెడనూళ్లు
    నీలాలపోగులు నేవళములు

సందులకడియాలు జల్లులు సవరాలు
    ప్రాణభయంబునఁ బాఱవైచి
కొనకూఁతలకె పోయెఁ గోనతెల్గలు నేఁడు
    వెడలెఁ గాలువపల్లి వెంకటయ్య

పొడచూపకే కూనపులి గంగినేఁ డేగ
    మొదవడెఁ గాళ్ళని కదిరినేఁడు
రొంటరై గురిగింజ గుంట బుచ్చన వోయె
    దవులనె చనె చల్లతాతినేఁడు
జరిగెఁ దా నెప్పుడో సవరము తాతన్న
    పరువెత్తె వంకర బసివినేఁడు
యే సందుఁ బాఱెనో నేడ తిమ్మన్న తా
    దిగువాఱె మాచుపల్ తిమ్మినేఁడు

దెసవడ పొత్తర తిమ్మనేఁ జూడని
బాడ వేముల గంగినేఁడు గదటె
మఱియుఁ దక్కినవారు మానుషంబులు డించి
తరతరంబుల దొరతనము డించి
పోవంగఁ గని పోకు పోకుఁ డటంచును
వెలుగోటిపులి వాకి వెంట వెంట
నంటంటి పీనుఁగు పెంటలు సేయుచుఁ
బిలపిలఁ బఱతెంచు బెట్టిదంపుఁ
గూఁతల రణభీతి గొని మొడ ల్వాడి చిక్క
యడుగిడ లేక తూఁగాడువారు
వద్దఁ బోటులు పడ్డవారినెత్తురుఁ జూచి
నివ్వెఱ గందుచు నీల్గువారు
దగ గొట్టి యూరకె దాహంబు పెంపునఁ
దొడివడఁ బెదవులు దడవువారు
పిడియంపుఁ బోటులఁ ద్రేవులు వెళ్లిన
నొకచేతఁ బట్టుక యుఱుకువారు
నిఱిపోటులఁ ద్రేవు లివ్వలవ్వల వెళ్లఁ
గొఱప్రాణముల బుసల్ గొట్టువారు
భారంబుగా డాగి బ్రదికెడియాసలఁ
దొంగుచుఁ బొదలలోఁ దూఱువారు
ఎవ్వరైనను దిర్గ కేమియు నేయక
విఱిగి పాఱఁగఁ గని బరవసమున
.........మప్ప కొండ్రాజు.........
వీరదానరిరాజు వారిఁ జూచి

విమతుల కీర్తి వెన్నిచ్చి పోరాదు
తిరుగు దాసరిరాజు తిమ్మరాజ
నీయంత మన్నె వానికిఁ బాఱఁ జెల్లునా
తిరుగు దాసరిరాజు తిమ్మరాజ

వడి గలతనము నీవంకనుండియె పోయె
తిరుగు దాసరిరాజు తిమ్మరాజ
అక్కటా! కులమున కపకీర్తి దెస్తివి
తిరుగు దాసరిరాజు తిమ్మరాజ

నినుఁ గొల్చువాఁడను ననుఁ జూచి పోవోయి
తిరుగు దాసరిరాజు తిమ్మరాజ
అని యావ లెత్తుచు నప్ప కొండ్రాజు తా
నొక్కఁడే తిరిగి మహోగ్రలీలఁ

గణఁగిన యతని భీకరమూర్తిఁ గనుఁగొని
పెక్కు బల్లెంబుల ను క్కణించి
మఱియుఁ బోనీక యామడ వెంటఁ బట్టిన
హతశేషు లెల్ల దైన్యంబు నంది

మేటి విరోధుల మిండగీఁ డగు వెలు
గోటిరంగప్పను గుఱుతెఱింగి
వారణాశ్వములతో వానిచే నల రాయ
మన్నీలు పడుపాటు మున్ను వినియు

గుణహీను లైనయీ కొండ్రాజువారేల
శూరులవలెఁ దలఁ జూపి రిట్లు
చూపిరి గాక యీతుల్లకులకుఁ దోడు
యీమల్లి తిమ్మరా జెట్లు వచ్చె

వచ్చెఁగా వచ్చినవాఁ డొకబుద్ధిఁ గై
కొక రాజుల నెట్లు కోరువెట్టె
బెబ్బులి మీసముల్ పెఱుకఁ బోయినరీతి
కుడిచి క్రొవ్వున ఱాయి గ్రుద్దినట్లు
వెఱపింపఁ దా వచ్చి వెఱచి పోయినవాని
తెఱఁగయ్యె నింక నీ తెఱఁగు గలదె
యెక్కడో మననీమ యేగి వచ్చినత్రోవ
చిక్కితి మిఁక దరిఁ జేరఁ గలమె

చూడంగఁ గలమొకో చుట్టాలమోములు
నగుచు నిష్టదైవములఁ దలఁచి
యీసారి బ్రతికితే యీశారి యోబన
తెరువు వో నొల్ల మో తిరుమలయ్య
యిల్లుఁ జేరితినేని యిలు తీర్థములు గాఁగ
వచ్చెద నో కంచివరదరాజ
బ్రదికితి నేని యేఁబది మాసి దాసళ్ల
కద్ద నేతులు పెట్టు దాబళేశ
గండంబు గడచితే కంభాని కొకకోడెఁ
గట్టెదను మ్రొఁకఁ గదిరినాథ
ప్రాణానఁ జేరితే బంట్రోతుతన మింక
నెన్నఁడు నొల్ల నో పెన్నరాయ
యీసారి బ్రతికించవే నీకుఁ దన్నీరు
దాసుండ నగుదు నో తండ్రి యనుచు
బ్రొక్కుచుఁ గడు నంట ముట్టివ భయమున
వెలుగోటి రంగభూవిభునిఁ జూచి

చల మేల నృపపిశాచములు నీ సరివారె
(పరికింపఁ) బ్రతిగండభైరవాంక
పాఱిపోయెడి నరపశువుల వెన్నాడ
వలదయా గాయగోవాళ యిట్టు
తెఱుఁగక వచ్చిన యీ దురాత్ముల మమ్ముఁ
గావవె బల్లరగండబిరుద
యిందఱిఁ బోరిగొంటి వీఁక నైనఁ గోపంబుఁ
దాళవె పాండియదళవిభాళ

యని పెక్కుభంగుల నఱచుచు వగచుచు
భంగంబు నొందుచుఁ బఱచుచున్న
వారల (దయఁ) జూచి (వాత్సల్యమున) ధర్మ
దార వట్టించి యంతటను మరలె

రణరంగమున ననంత్రాజు వెంకట్రాజు
మొదలైన యేఁబండ్రు మొనసి నిలిచి
పటుశౌర్యమునఁ బట్టువడినఁ జంపక కాచి
సవరించి నిజనివాసముల కనిచి

యిల శకాబ్దములు వెయ్యేనూట యొక్కటి
వరుసఁ బ్రమాది సంవత్సరమున
విదితంబుగాఁగ నాశ్వీజశుద్ధాష్టమి
యాదివారమున నిట్లాహవమున

గీ. జగతి కెల్లను నిజకీర్తి సాక్షిగాఁగ
విమతనిశ్శేషముగఁ జేసి విజయలక్ష్మి
వెలయ వెలుగోటి యాచభూవిభునిరంగఁ
డెలమిఁ జిరకాల మిల యెల్ల నేలుచుండె

వెలుగోటి యాచమనాయఁడు

ఇతఁడు వెలుగోటి కస్తూరి రంగప్పనాయుని రెండవ కుమారుఁడు. మహా పరాక్రమవంతుఁడు. వీరవెంకటపతిరాయ లొసఁగిన పెరిమిడి సీమను బాలించుచు మధురాంతకములో నుండెను. కొంతకాలమున కితఁడు ఉత్తరమల్లూరి కోటమీఁదికి గొప్ప సైన్యముతో దండెత్తిపోఁగాఁ దదధిపతి యయిన యారడి నాగప్పనాయఁడు తనబావమఱఁది యగు దావాల పాపానాయు నితనిమీఁదికిఁ బంపెను. ఉత్తరమల్లూరియొద్ద వీరి కిరువురకు ఘోరసంగ్రామము జరగెను. యాచమనాయఁడు మహాపరాక్రమముతో సరదారుల నెల్ల సంహరించి పాపానాయుని తలఁగొట్టి భంగపఱిచెను. ఈ యుద్ధము శాలివాహన శకము ౧౫౨౩ ప్లవసంవత్సర జ్యేష్ఠ శుద్ధ దశమి భానువాసరమునాఁడు జరగినది. ఇతని పరాక్రమాదికము బహులాశ్వచరిత్రమున నిట్లు ప్రశంసింపఁబడినది.

సీ. ఉత్తరమల్లూరి యొద్ద దావలపాప
 విభునిఁ గొట్టిననాఁటి విజయకలన
తిరుమల చేరి ధాత్రిని మన్నె రాజులఁ
 బాఱఁ ద్రోలిననాఁటి బాహుబలము
చెంగలిపట్టు వీక్షించి లగ్గలు వట్టి
 యాక్రమించిననాఁటి విక్రమంబు
పాలెంబుకోట వెల్పట నాజి యతిరాజు
 జరగఁ జేసిననాఁటి శౌర్యపటిమ

గీ. మున్నెతోపూరు జగ్గరాణ్ముఖుల నొంచి
మధురదొర చెంజిమన్నీని మద మడంచి
తిరిచెనాపలి చొరఁదోలు తేజము గల
మేటి వెలిగోటి యాచనిసాటి గలరె?

సీసమాలిక.

శ్రీ మించు రేచెర్ల సింహాసనస్థుండు
సత్యసంధుఁడు హరిచరణపద్మ
సేవాధురీణుఁ డూర్జితకీర్తిమంతుండు
బిరుదుమన్నీఁడు సంగరకిరీటి
మన్నెసింహము రాయమన్నీఁడు పరదుర్గ
వర్గాపహరణదుర్వారబలుఁడు
ఖడ్గనారాయణ గాయగోవాళాంకుఁ
డారూఢిఁ బ్రతిగండభైరవుండు
రణభీముఁ డుద్దండరాయముఖాంభోజ
కుముదమిత్రుఁడు వెలుగోటి యేచ
ఘనునిపౌత్రుఁడు రంగజననాథపుత్రుండు
ధీరుండు యేచధాత్రీవరుండు
భళి వీరవేంకటపతిరాయ లిచ్చిన
పెరిమెటిసీమ నిబ్బరముతోడఁ
గయికొని మధురాంతకమునఁ బాళెము నిల్పి
దండయాత్రాసముద్దండవృత్తి
మఱునాఁట నుత్తరమల్లూరిపయిఁ బోయి
కోటలగ్గల వెనుకొన్న వార్త
ఆరడినాగ (?) ధరాధినాథుఁడు విని
రోషభీషణకాలరుద్రుఁ డగుచు
గండరగండనిఁ గామినీప్రసవకో
దండునిఁ జండమార్తాండనిభుని

రసికశేఖరుని సాహసవిక్రమార్కుని
దావులపాపభూధవునిఁ బిల్చి
వింటివా యనుచుఁ దద్వృత్తాంత మంతయు
నెఱిఁగించి జగడాన కెచ్చరించి
సరగునఁ దనసీమదొర మన్నెరాజుల
బలవంతు లగురెడ్లఁ బాలెగాండ్రఁ
జెంజి తంజావూరు కుంజరాశ్వంబుల
రప్పించి బహుపదార్థమ్ము లిచ్చి
వెంట నంపిన నాజి వెన్నినిమన్నీఁడు
శౌర్యవంతుఁడు పటుధైర్యచిత్తుఁ
డసమానదానవిద్యానిధి దావుల
చిన్నపాపన్నృపాలుఁ డన్న మెఱసి
తనకల్మి తనబల్మి తనపేరుఁ గీర్తియు
వసుధఁ బ్రసిద్ధి గావలె నటంచు
తచ్చి మూఁకలుఁ దాను వడిఁ గోటలగ్గల
కెక్కి గాయము దాఁకి చక్కఁబోక
వెలుగోటి యేచభూవిభునిపై బలిమితో
నెదిరించి మించి జయింతు ననుచు
శకవత్సరములు వైశ్వానరలోచన
శరసుధాకరసముజ్జ్వలత మించి
సన్నుత ప్లవనామసంవత్సరంబున
సురుచిరంబుగ జ్యేష్ఠశుద్ధదశమి
భానువాసరమునఁ బగలంత నుత్తర
మల్లారితూర్పున బల్లిదముగఁ

గనుపట్టుపశ్చిమంబునఁ గోట సాక్షిగా
    సరసుఁ గందస్వామి సాక్షిగాను
నళినాక్షుఁ డగుచొక్కనాథుండు సాక్షిగా
    సంగతి భూదేవి సాక్షిగాను
వెస నంబుధులు వెల్లి విరిసినచాడ్పున
    వసుధాధరం బెత్తివచ్చినట్లు
నూఱుగజంబు లేనూఱుజోళ్లగుఱాలు
    నరవాహనంబులదొరలు వేయు

పదివేలవింట్లు డెబ్బదివేలబాణముల్
    పండ్రెండువేలతుపాకిపౌఁజు
పరుస ముప్పదివేలు వరభటవర్గముల్
    గెంటక బారులై వెంట నడవ
బావుల చినపాపధరణీశుఁ డొకయింత
*   లక్ష్యపెట్టక మొక్కలమునఁ జేరి
నపుడు గెల్పులరాయఁ డరిభయంకరమూర్తి
    వైరిమత్తేభకంఠీరవుండు

కదనంబులో నలుంగనినాఁటిఫల్గునుం
    డహితాంధకారసహస్రకరుఁడు
వెలుగోటి రంగభూవిభునియేచనృపాలుఁ
    డదరక పరబలం బధిక మనక
పండ్రెండువేలకాల్బలముతో మార్కొన్న
    తెగువరి యలమట్ల తిమ్మఘనునిఁ
దొడరి కొట్టినతండ్రి వడిగలతన కెంచి
    రామలక్ష్మణులమార్గమున మించి

తనతమ్ముఁ డగుసింగజననాథుఁడును దాను
ఘన మైనకరితురంగముల నెక్కి
ధణధణంధణ యనురణభేరిశత్రుభూ
మండలాధీశులగుండె లవియఁ
గాహాళశంఖమంగళతూర్యఢక్కాది
రవములు వైరులఁ జెవుడు పఱుప
వందిమాగధజనవర్గంబు గీర్తింప
భూసురాశీర్వాదములు సెలంగ
ఘన మైనసురథానిగజపతుల్ గొనియాడ
వీరవేంకటరాయవిభుఁడు మెచ్చ
గంధగజాశ్వసంఘములు మావంతులు
ధీరులు శూరులు వీరవరులు
బిరుదరాహుత్తులు దొర లన్నదమ్ములు
బావలు మఱఁదులు బంధుజనులు
రెండువేలకు సముద్దండత నేర్పడి
బాణాలరవళికి బ్రమసిపోక
గుఱుతు మీఱఁ దుపాకిగుండ్లకు నళ్కక
గజఘీంకృతులకుఁ జీకాకుపడక
తురగఖురోద్ధూతధూళిఁ గన్ జెదరక
విలుమూఁకలకు ముందు వెనుక గాక
గడలఫౌఁజులకు నల్గడలకు నేఁగక
అరిగౌరాణువలకు నదటు లేక
ప్రళయవాయువు మేఘపటలిఁ దాఁకినరీతి
దావాగ్ని వనభూమిఁ దరియుకరణి

బలుసూరి వెంకటప్పను ద్రుంచి మఱి పూస
    పాటికృష్ణమరాజుఁ గీటడంచి
ముప్పాళ్ల రాగనఁ జొప్పడఁ బరిమార్చి
    గడెపూఁడి యయ్యన్న గదిమి చిదిమి
యెదిరినయరవోబళేంద్రునయ్యనఁ గూల్చి
    పులగము కాళయ్య పొంక మణఁచి
మచ్చర్ల తిమ్మన మాట లే దనిపించి
    యలకేతిరెడ్డి కమ్మనను దునిమి
దామర్ల లింగనదర్పంబు దూలించి
    గోనతిమ్మనఁ గూలఁ గ్రుమ్మి వైచి
పంజుల వీరప్పఁ బై కొని విదళించి
    దివ్యలేంద్రుని సూరధీరుఁ బొడిచి
యిటికేల రంగని నీ టెలఁ గ్రుచ్చెత్తి
    సందినాయని వెంగశౌరిఁ గెడపి
వీరపాణెమరామవిభునిపొట్టలు చీఱి
    దుర్గముపెద్దుఁ దుత్తుమురు చేసి
నెఱయోధ లింగమనేని నాగనఁ గొట్టి
    కలివె వెంగన నరికట్టి మట్టి
చినచిదంబరరాజుఁ జీకాకుపడఁ జెండి
    వెత్తిరాజును బుచ్చె వీడ నఱికి
గబ్బికిలారి వెంకటశౌరిఁ దునుమాడి
    ముద్దువెంకటఘును సుద్దు లణఁచి
హెచ్చి వీరపనేని యెల్లప్పఁ బరిమార్చి
    చెప్పల్లి వెంగనఁ జేరి చీఱి

బల్లిదుఁ డగుపొట్లపల్లి లచ్చన చింత
పట్ల వోబన కోటపాటి చెన్న
వరునికృష్ణప్పను బరిమార్చి దావుల
చిన్న పాపన్నపాలుశిరముఁ ద్రుంచి
గరుడగంధర్వకిన్నరవరుల్ నుతి సేయ
నమరేంద్రపురమున కతనిఁ బంపి
దొరల వెయ్యింటికి దురములోపలఁ జంపి
యార్వేల కరయ గాయములు చేసి

భువిలోనఁ బేరుఁ బెంపును గలదామెర్ల
కరిచెన్న శౌరిని గామిరెడ్డి
సర్వప్పఘను నాగజనపాలచంద్రునిఁ
బాలెలరాజులఁ బట్టి రచట
మత్తిల్లువీరరాహుత్తులఁ దెగటార్చి
తక్కినయొంటర్ల నుక్కడంచి
శిరములు నురములు చెక్కులు ముక్కులు
కరములు నురములు కాళ్లు వ్రేళ్లు

చట్టలు పొట్టలు చర్మముల్ వర్మముల్
దొబ్బలు జబ్బలు దొడలు మెడలు
నడుములు పిడెములు నాయముల్ కాయముల్
వెన్నులు కన్నులు వీడ నఱికి
తఱిమిన విఱిగెను జెఱకురాఘవనేఁడు
పరువెత్తె దగ యెత్తి బాలమూర్తి
మల్లి చూడక పాఱివెళ్లె విస్సారెడ్డి
సొరిగెను పాళెపు తిరుమలయ్య

జడిసి కంపలఁ బట్టె సాళ్వ కోనమరాజు
కఱచె నోరను బుల్లు కంచిమల్లు
ముందుగాఁ బోయెను మోపూరి తిమ్మన
కదిలె నంతకుముందె కణిపినేఁడు

పోయె గొబ్బున వీలపురపు వీరప్పయ్య
చిక్కెను జెప్పల్లి సిద్దినేఁడు
జడిసి పుట్టలఁ బడె సత్రము నాగప్ప
పఱచిరి కంచినంబాకరెడ్లు

ఊడనీఁ బాడిరి ఒడియప్ప శేషాద్రి
యేడ నుండక పోయి రోడవారు
త్రోవ దప్పక చనె దావుల సర్వప్ప
దూటి రప్పడె పడవీటివారు

* కొండ లంటిరి చెంజి గుఱ్ఱాలరౌతులు
గట్లు పట్టిరి నెల్లిపట్లవారు
తూరెను పొదలు మల్లారెడ్డి మల్లప్ప
చక్కనిరా జంతఁ జక్కఁ బోయెఁ

దత్తఱంబునఁ బరువెత్తె దావులమూర్తి
పఱచెఁ బాణెంబాక పాపరాజు
తొలఁగెను మద్దికాయల చిన్నతిమ్మన్న
తేలిపోయెను నూడిగాల మెఱ్ఱు

చావు దప్పించుక చనె బోయరామన
యుఱికిరి మొదల నామూరివారు
మలసి యచ్చటఁ గొంద ఱలసిపోఁ గానక
హా! విధి! యనుచు బిట్టఱచువారు

ఈఁటెపోటులఁ జీవు లివ్వలవ్వల వెల్లి
ముక్కుచు నెత్తురుల్ గ్రక్కువారు
నెత్తురు చూచి కన్దిరిగి దెబ్బునఁ బడి
యొళ్లెఱుంగక మూర్ఛ నొందువారు

గువ్వదెబ్బునఁ బట్టుదుప్పటంబులు వేసి
తూరనిడొంకలఁ దూఱువారు
బల్లరగండనిఫౌఁజు లల్లదె వచ్చెఁ
బద మంచు నిల్వక కదలువారు

పంచపాండ్యదళవిభాళుఁ డేనుఁగు నెక్కఁ
జిక్కితి మని బిట్టు వెక్కువారు
వెలిగోటిపులితోటి చల మేటి కనుచును
లేటిగుంపులవలె దూటువారు

పగపాడి దిగనాడి దగ గూడి బిట్టండ
సుడివడి ప్రాణముల్ విడుచువారు
ఆగడొంది వగఁ జెంది తగ మున్నె నిల్వక
కన్నది గాదిగాఁ జన్నవారు

పడిఁ బెట్లఁ బడి చెట్ల నడిగట్ల కెగఁబాకి
పెక్కుదిక్కులఁ ద్రొక్కి నక్కువారు
అలపుంజి గలచెంజి బలుమంజి వెనుదీసెఁ
దిరుగుమంచును వేగ జరుగువారు

పద మించి మదిగొంచి పెదకంచుకోవుల
బారు నగ్గ నటంచుఁ బాఱువాఱు
కనిదుడ్డిరని గడ్డి దిని రెడ్డిబిడ్డలు
వాఁగుల వ్రంతల నేఁగువారు

బలుపట్టెములు నెట్టెములు నట్టె పడవేసి
రిచ్చలువడి బొబ్బరించువారు
తొలిబింకములు పొంకములు మాని దిగులూని
యొకవంక సికలూడ నుఱుకువారు
వెఱచి వాచఱచి మై మఱచి కోకలు వీడి
వెస దిగంబరు లయి మసలువారు
దప్పి దప్పని మది దప్పి ఱొమ్ములఁ బట్టి
మడుగులోపల దాహ మడుగువారు
నగుచు నందలములు నశ్వముల్ గజములు
టెక్కెముల్ గొడుగులు చిక్కటార్లు
పట్టెముల్ చికిలిపూబంతులయాఁటెలు
భూషణంబులు పట్టుబొందళములు
బంగారుకట్లతుపాకులు బాణాలు
జల్లులు బిరుదువింజామరములు
తొత్తులు మందుతిత్తులు గుడారంబులు
కంచుగొమ్ములు వెండికట్లవిండ్లు
బహుధనధాన్యముల్ పరిమళద్రవ్యముల్
ఊళ్లు కోటలు సీమ లొప్పగించి

గీ. విఱిగిపోయినఁ గొట్టక విడిచి ధర్మ
దార వట్టించి సంగరస్థలమునందు
విజయలక్ష్మిని గైకొని వెలసె నంచు
సకలనృపు లెంచఁగా విని చాల మెచ్చి
వీరవేంకటపతిరాయవిభుఁడు నీకు
ఘనవిభూషణవస్తువాహనచయంబు

అమితరాజ్యంబు లొసఁగిన నతులశౌర్య
ధైర్యగాంభీర్యబంధురైశ్వర్యలీల
మీఱితివి కీర్తు లాచంద్రతారకముగ
ఆయురారోగ్యపుత్రపౌత్రాభివృద్ధి
రస్తు దిగ్విజయోస్తు శ్రీరస్తు నీకు
కోవిదస్తోత్ర! వెలుగోటికులపవిత్ర!
బంధుమందార! వెంకటాంబాకుమార!
ఈశ్వరాటోప! వెలుగోటి యేచభూప!

ఉ. ముప్పదిరెండువేలభటముఖ్యుల దావులపాపశౌరితో
ముప్పదియంచు నెంచ కతిమూర్ఖతఁ జేరినరెండువేలతోఁ
జొప్పడ నిల్చి గెల్చితివి శూరత నీప్రతిమన్నవాఁడు లేఁ
డప్ప బళీరె! రంగవసుధాధిపు నేచనృపాలశేఖరా!

సీసమాలిక

శ్రీ మించు రేచర్లసింహాసనాధీశుఁ
డసమానభూరిబాహాబలుండు
శరణాగతత్రాణకరుణాధురీణుండు
ఖండితప్రత్యర్థిమండలుండు
భరతరంతిసుహోత్రభార్గవనాభాగ
రామాంబరీషాదిరామనిభుఁడు
ధాటీనిరాఘాటఘోటీఖురోద్ధూత
భూరేణుపంకిలాంభోధినిభుఁడు
ఘనకీర్తివిస్ఫూర్తికర్పూరవాసనా
వాసితాశేషభూవలయుఁ డఖిల

సర్వసర్వంసహాసంరక్షిదక్షిణ
        బాహుదండుఁ డఖండపాండ్యగర్వ
దుర్వాపహరణుండు దుర్మన్నె భుజగాంకుఁ
        డర్థిదారిద్ర్యముద్రాంధకార
చండమార్తాండుండు సర్వజ్ఞసింగభూ
        రమణవంశాబ్ధికై రవసఖుండు
తమతండ్రి రంగభూధవుఁడు గెల్వల సుల
        తాను పద్దోకయింతఁ దప్పకుండ
మెలఁగ నేర్చినమహామహుఁడు విక్రమశాలి ?
        యాచభూవిభుని సాహసగుణంబు
సన్నుతి సేయంగ శక్యమా యొకమాట
        నారూఢి బొప్పనగారినెల్లుఁ
గొల్లాడి తమతోడ మల్లాడి కినిసిన
        రాచమూఁకల నెల్ల వీఁచ మఱఁచి
చెండి యుద్దండుఁడై చెలఁగి యక్కడ సీమఁ
        గట్టించి భుజశౌర్యగరిమ మెఱయ
నొకనాఁడు వడి హుటాహుటిగ దాడిగఁ బోయి
        ధీరుడై యుత్రమల్లూరికోటఁ
గైకొని యాసీమఁ గట్టించి యక్కడి
        మన్నెమూఁకల నెల్ల మద మణంచి
మిగులఁ బ్రతాపంబు మెఱసి యుండెడువేళ
        వేలూరి లింగభూవిభుఁ డెఱింగి
తనమదిలోన నెంతయు విచారము నంది
        చలము రోషంబు మచ్చరము పేర్చి

బలవంతు లైనట్టిప్రభువు లనేకులఁ
గూడఁ బెట్టినఁ గాని కొంచెమునను
వెలుగోటివారితో విగ్రహించంగ రా
దనుచు నారడినాగఘనుఁడు దాను
నొక్కఁడై హర్షించి మిక్కిలి మీఁ దెంచి
వింటివా మది నింత వెఱపు లేక
ధాళతో మొనఁ జేసి డాసి యాచమనేఁడు
మనబలం బొకతృణంబునకుఁ గొనక
హత్తి మెల్లగ సీమ యెత్తి కట్టఁ దొణంగె
నదిగాక కోటల నాక్రమించె
ననిన నాగమనేఁడు నాగ్రహావ్యగ్రుఁడై
తనబల్మియును గల్మిఁ దలఁచి యుబ్బి
యీపని సాధించు టిది యెంత దొడ్డసి
తనబావ నధికప్రతాపశాలి
దావాలపాపయ్య నావేళఁ బిలిపించి
కడు ముదం బొదవించి గారవించి
మించి యాచమనేఁడు మేటియై మనకోట
లాక్రమించెను భుజావిక్రమమున
నతనిపై దండెత్తి నర్హుఁ డెవ్వఁడు లేఁడు
నేఁటికాలంబు మన్నీలలోనఁ
బ్రబఁ గూర్చి విచ్చంగ బలవంతుఁడవు నీవె
యటుమీఁద నధికసాహసివి గాన
నేవిధంబులనైన నీకార్య మీడేర్చి
కుల మెల్ల నేఁటితో నిలుపు మనిన

దర్పించి యవ్వ డాదావాలపాపయ్య
కడిమితో రోషంబు గడలుకొనఁగఁ
గడు నుద్దవిడి నేఁడు గదలి దాడిగఁ బోయి
కమనీయభుజపరాక్రమము మెఱసి
కోట లగ్గలఁ దీసికొనివత్తు ననుఁ జూడు
మని పంతముల్ పల్కి యాతఁడంతె
యారణి చెంజి వేలూరిలోఁ గల్గుబల్
మూఁక లన్నియు నొక్కపీఁకతోడఁ
గూర్చి తిండివనంబు కోట తిర్వాదికోట
వలదాపురవుఁగోట వందవాసి
కోట పెన్గోటూరికోట తిర్వత్తూరి
కోటయు ననుమూరికోట కదిపె
కోటయు నార్కాటికోటయు మొదలైన
కోటలలోఁ గలమేటిదొరల
మధుర తంజావూరి మన్నెమూఁకల నెల్లఁ
దేజి గుఱ్ఱముల మత్తేనుఁగులను
బడవీటఁ గలప్రాంతపరిజనంబుల నెల్లి
పట్లవారును గుడిపాటివారు
నామూరివారును నాదిగాఁ గల్గునీ
పాలెగాండ్లను బట్టి బలము నెల్ల
రమణఁ గమ్మలు పంపి రప్పించి మఱియును
దోడు వచ్చినయట్టిదొరల కెల్ల
గౌరవం బెసఁగ వెయ్యాఱుజాలెలు చించి
వెచ్చించి యిచ్చుచు వేగిరించ

యుద్ధసన్నద్ధులై యువ్వెత్తుగాఁ జని
యుత్తరమల్లూరియొద్ద విడిసి
కదిసి కయ్యమునకుఁ గాలు ద్రవ్వుచు నుండఁ
గనుఁగొని పైవచ్చు కార్య మెంచి
కరిచెన్నవిభుఁడు నాగారెడ్డియును జేరి
హితముఁ దెల్పెద మంచు మతిఁ దలంచి
రేచమనేనితో నెదిరించి నిలుచుట
ఘోరంబు దావాల పాపినేఁడ

యితనిపై దండెత్తి యింతట మఱలితే
పటుకీర్తి దావాల పాపినేఁడ
మనమూఁక లెన్నైన మొన సేయ నతనిపైఁ
బరికింప దావాల పాపినేఁడ
కాదని యతనితోఁ గణఁగి మార్కొంటిమా
బడబానలముఁ గేలఁ బట్టినట్లు
పులులమీసముల నుయ్యాలలూఁగఁ జనినట్లు
కొండతోఁ దగరు ఢీకొనినయట్లు

మేటిసింహము నిద్ర మేలుకొల్పినయట్లు
విను మింకఁ బలుమాట లనఁగ నేల
సంధాన మొనరించి చక్కఁ జేయుట మంచి
పనిసుమీ దావాల పాపినేఁడ

యని పెక్కుభంగుల నాడినఁ జీరికిఁ
గొనక వారలఁ గనుఁగొనక వినక
వెనుక ముందఱఁ జూచుకొనక యాచనతోడి
కినుక మోసము వచ్చు ననక భూరి

సరభసంబున సర్వసన్నాహములు మీఱి
చేరి యాయుత్రమల్లూరి తూర్పు
బైటను జిగి మించుపై తాణికట్టు వ
ర్గంబులు పచ్చలకడియములును
రాణించు గొప్పకట్టాణిముత్యాల చౌ
కట్లు హొంబట్టులు దట్లు మేలి
ముంగామురంబులు సుంగరాల్ తలిమంపు
దుప్పటంబులు జిరాల్ ముప్పిడములు
బంగారు నీర్వోతపని చెక్కడాలును
జెలరేఁగి రెడ్డిబిడ్డలును దొరలు
కడు మదోన్మత్తులై గరిమతో నేతేర
నూఱాఱు మదపుటేనుఁగులు చాల
దండిగాఁ గనుపట్టురెండువేల్ నిండు సం
జోకగుఱ్ఱములు ననేకభటులు
నార్వేలవిండ్లు నాల్గైదువేల్ బాణపు
ఫౌఁజు లాతేడువేల్ బలుతుపాకు
లును బదార్వే లీఁటెలును గడల్ నల్గడ
నిండెను దండోపతండ మగుచు
ధరణి యీనినజాడఁ దగ సముద్రంబు పె
ల్లుబ్బి వచ్చినరూఢి నిబ్బరమున
ఢమిఢమిండిమిమిపెరల్ ఢబ్బఢిబ్బస్సరిం
ఖం గన్నరవళితో ....
భూరిభేరీఢమామీరుంజతమ్మఢా
రవము దిగ్దంతులఁ జెవుడుపఱుపఁ

దీరుగా వేర్వేఱ బారుగా నొనరించి
    వీఁక నేతెంచునమ్మూఁకఁ గాంచి
రేచెర్లసింహ మారయేచభూపాలుండు
    నళ్కను బెళ్క నింతైన లేక
పొడుపుగుబ్బలిమీఁదఁ బొడుపైనభానుని
    రంగు మీఱంగ నేనుంగు నెక్కి
సింగంపుఁగొదమలభంగిఁ గ్రేళ్లుఱికెడు
    బలములఁ గనుఁగొని సెలవు పెట్టి
రావణుపైఁ బోవురామచంద్రునిచెంతఁ
    గణఁకతో నడచులక్ష్మణునిజాడఁ
దనతమ్ముఁ డతిశౌర్యధనుఁడు సింగమనేఁడు
    రాజసంబున మేలితేజి నెక్కి
గమకించి దుమికించి ప్రమదంబుతో రాఁగ
    నుప్పొంగి హరి నాత్మ నునిచి తలఁచి
వెనువెంట నిదె వత్తు ననుచు నట్లావేళ
    గరుడుండు వామభాగమున నడవఁ
గనుఁగొని జయలక్ష్మి గల్గె నిశ్చయముగా
    నని పేర్చి కోయని యార్చి కూర్చి
తనమూఁక మూఁడువేల్ ఘన మైనయవ్వలి
    మూఁక ముప్పదివేలు మొనసె ననక
ఘనభీకరాకారఖడ్గుఁడై మదవార
    ణంబులఁ గన్నసింహంబుపగిది
లేళ్లఁ గన్గొన్నబల్బెబ్బులిచందాన
    ఫణులఁ గాంచిన ఖగప్రభునిజాడ

సరవిఁ బక్షులఁ గన్న సాళ్వంబు వైఖరి
        ఘనజవప్రౌఢిచేఁ గదిసి కినిసి
మొనసి తీరినబార్లు ఘనతరంగములుగాఁ
        జట్టువేడెము లెల్ల సుళ్లుగాఁగ
బాణాగ్ని ధూమముల్ బడబాగ్ని శిఖలుగా
        గజములు శైలసంఘములు గాఁగ
బటువీరభటమహార్భటనిర్భరార్భటుల్
        మునుకొన్న ఘుమఘుమధ్వనులు గాఁగ
జెలరేఁగి వచ్చు నాసేనామహాంభోధిఁ
        గుంభసంభవుఁడు దాఁ గ్రోలినయట్లు
ప్రళయకాలాభీలభయదరుద్రునిలీల
        బారుల వడిఁ దూఱఁ బాఱఁగొట్టి
మునుమున్నగా గట్టి మొనల నిల్పినయట్టి
        దొరలఁ బెక్కండ్రఁ దుత్తుమురుఁ జేసి
గడెపూడి యయ్యనఁ బుడమిపైఁ బడఁగ్రుమ్మి
        ....

అలకోటిపాటి చన్నప్ప కృష్ణప్పను
        బరిమార్చి ....
అల కేతిరెడ్డికమ్మన్న మస్తముఁ ద్రుంచి
        .... హత మణంచి
చింతపల్లోబన్న నంతకుపురి కంపి
        ఘనుఁ జందినేని వెంగనను గూల్చి
వీరాదిమైనట్టి పేరుఁ గల్గినవారి
        నలువదిదొరపేర్ల నలియ మొత్తి

వెనుఁదీక మొనలకుఁ గినిసి సాహసముతోఁ
నెక్కి గాయము దాఁకి చిక్కినట్టి
మన్నీని దామర్ల చెన్నప్పఁ బట్టించి
యచట నూర్గురికి గాయములు చేసి
యావేళ సత్యాగ్రుఁడై మోహరించిన
దావాలపాపభూధవునిఁ గట్టి
మస్తంబు విగ్రహావ్యస్తంబుగాఁ గొట్టి
కలివె వెంకట్రాజుఁ గసిమసంగి

యతనిమేనల్లు నయ్యపరాజుఁ బోరిమార్చి
వీరపాళెము రామవిభునిఁ గూల్చి
చినచిదంబరరాజు జీవంబుఁ దెగటార్చి
చుట్టి వెయ్యాఱులఁ బట్టి త్రుంచి
యేనుంగులను మించి పోనీక పట్టించి
గుఱ్ఱంబులను గూలఁ గ్రుమ్మి చిమ్మి
తఱిమి రౌతుల నెల్ల దండించి మండించి
మేటివిల్కాండ్రను వ్రేటు గొట్టి
వెస బాణగాండ్లను వ్రీలించి తూలించి
గడల బారులఁ బాఱఁ గదిమి చిదిమి
పోలేశ జడిసిన పోవెల వెంకట
రాజుతమ్ముఁ దిమ్మరాజు సూర్య
నారాయణేంద్రకుమారకాలపరాజుఁ
బట్టించి యామూఁకఁ బాఱఁ దఱిమి
ఘనశౌర్యుఁడైన నాగారెడ్డి చప్పల్లి
సిద్దన్నసుం బట్టి చెలఁగి మఱియు

మెండొడ్డి నిలిచిన దండిమూఁకల నెల్లఁ
గరములు నరములుఁ గాళ్లు వ్రేళ్లు
చెక్కులు ముక్కులు శిరములు నురములు
కండలు గుండెలు గండ్లు రొండ్లు
ముఖములు నఖములు మూఁపులు వీఁపులు
మేనులు వీనులు మెడలు తొడలు
చీకాకు పడఁ గొట్టి చెండి వెంపరలాడి
గుట్టలు పెట్టినఁ గూడి యచట
భీకరార్భటి మీఱి శాకినీడాకినీ
బేతాళముఖమహాభూతకోట్లు
కుత్తుకబంటిగా నెత్తురుల్ వడిఁ ద్రావి
మెదడు మాంసము క్రొవ్వు మెసవి మెసవి
నిక్కి యన్నెక్కి మై సొక్కి నాట్యము లాడ
యాచభూవిభుఁడు వెన్నాడి తఱుమ
డాలుడమామీలు మేలిగుడారముల్
బాణము లరిగెలు పట్టెములును
దరకసంబులు వాఁడిగొరక లంబులపొదుల్
ముప్పిడంబులు దట్లు దుప్పటములు
నైజంబులును గరాచూరులు సింగిణుల్ ?
బొమిడికెములు జిరాల్ కోలుగడలు
చేకత్తులును విండ్లు బాఁకులు జంబువల్
కిరుసులు జముదాళ్లు సురెకటార్లు
సరిపెణల్ తాళీలు చౌకట్లు పదకముల్
ఘనచామరములు కాళాంజి గిండ్లు

జముకాళములు బొక్కెసలు బోనపుటికలు
చెంబులు కొప్పెరల్ తంబికలును
బలుతుపాకులు ఫిరంగులు తురంగంబులు
పల్లముల్ బల్లెముల్ పల్లకీలు
గొడుగు లందలములు కుంభిని దిగనాడి
విభ్రాంతులై సిగల్ వీడి చెదరి
పాఱుచుఁ జెట్లలోఁ దూఱుచుఁ బుట్టలఁ
దారుచు దైవంబు దూఱుకొనుచుఁ

గుడిచి కూర్చుండి యీగోడేల తలపెట్టె
దావాల పాపయ్య దాపరీఁడు
తలపెట్టుకొనుఁ గాక తనమట్టుతో రాక
యీమూఁక లెన్నైన నేల కూర్చె
కూర్చిన నే మియ్యకొంటిమి యాచభూ
వరునితో నెదిరింప వశమె మనకు
మొనకుఁ బోయిన మహామోసంబు పద్దెంక
తిరుగుము పాలెపుఁ దిరుమలయ్య

కయ్య మింతటఁ జాలుఁ గడకు జాఱుటె మేలు
పదపద బిగువేల బాలమూర్తి
పో పూరి లేదిట మోపూరితిమ్మన్న
వెనుకఁ జిక్కెకి రమ్ము వీరపయ్య
బాపఁడ వంతె నీపరు వింత నీ కేల
వడి యప్ప శేషాద్రిఁ దోడుక పొమ్ము
సత్రంబు నాగప్ప చిత్రంబుగాఁ దూఁకె
వడిగలతన మేడ వఱదఁ బోయె

బోయరామన్న తాఁ బోయె నందఱికన్న
మున్నగా దావాలచిన్నమూర్తి
పడవీటిమూఁక లెక్కడ నేటఁ గలసెనో
నెల్లిపట్టులవారిత్రు ళ్లణంగె
కూడి రాలేవదె యూడిగా లెఱ్ఱప్ప
కఱ్ఱఁ బాఱఁగ వైచి కడకుఁ బొమ్మ
చెఱకుఁ దప్పితివి మేల్ చెఱకు రాఘవనేఁడ
పొమ్మల్ల పమ్మెర్ల బుక్కరాజ
మాకన్న మునుమున్నె............
మనిపినాఁ డప్పుడె గసివినేఁడు ?
తప్పి వచ్చెద నన్న తప్పి రా వనుచు ని
న్నప్పుడె సాల్వకోనప్పరాజ
జాణ యౌనట్లుండు సర్వప్ప పర్వప్ప
వెల్లైనఁ గూడంగ ....
బొమ్మయ్య శీఘ్రంబె పొమ్మయ్య ప్రజఁ గూడి
పుంజి తమ్మయ్య దా పుంజ దప్పెఁ.
వాడవారును నాము జోడుగూ డూడనిఁ
బాడిరి కంచితంగాడిరెల్ల
వీఁపయ్య పురిపట్టు బాపయ్య గాయంబు
రామన్న మున్నుగా రాఁగ నొచ్చె
నొచ్చర్ల నొచ్చెఁగా మచ్చర్లతిమ్మన్న
కలివెరాజును దాముఁ గలసి మెలసి
పాలేలరాజులఁ బడి పాఱి పోలేక
వెఱ్ఱివాఁడై కూలె వెఱ్ఱిరాజు

మేటి యానాలకోట ... చెన్నప్ప కృ
　　ష్ణప్ప నేవంకగ నడపికొనిరొ
కంచె మించై వెళ్లెఁ గంచి మల్లప్ప య
　　ల్లప్పుడే జాఱె నయ్యప్పనేఁడు

దామర్ల చన్నప్ప తా మర్లకే చిక్క
　　చిక్క నాచప్పల్లి సిద్ధఘనుఁడు
తండ్రి నాగారెడ్డిఁ దగిలించి తా దూఁటె
　　విస్సప్పయును దొరల్ విఱిగి పాఱఁ

బెదవులఁ దడిలేక బెదరి పాఱఁగ లేక
　　దగ దొట్టి చిట్టాడి సిగలు వీడి
వగరింతలకుఁ బెట్టి దిగఁ జెమ్మటలు వెట్టి
　　తోఁడు వచ్చినయట్టిదొరలఁ దిట్టి
దిగులునఁ గనుమూసి దిక్కులఁ జే సాచి
　　దెసచెడి తలదాఁచి తిరిగి చూచి
యిదె మూఁక వెన్నాడె నని బబ్బరింపుచుఁ
　　దుంగగుంపులలోనఁ దూఱువారు

నక్కబొక్కలలోన డొక్కి యుండెడువారు
　　కొఱప్రాణముల నేలఁ గూలువారు
నెత్తురు తలదాఁకి తత్తరిల్లెడువారు
　　మాటమాటకుఁ బ్రాలుమాలువారు
పడినపీనుఁగులలో నడఁగి దాఁగెడువారు
　　చెఱువు కాలువలలో నొరలువారు
కడుగాయముల నొచ్చి మడుఁగులఁ బడిఁ జొచ్చి
　　జడిసి దప్పులకు నీళ్లడుగువారు

తమమూళలనె చూచి తల్లడిల్లెడువారు
ప్రొక్కి గుంటలలోన మునుఁగువారు
మిగుల నూపిరిఁ బట్టి మెదలకుండెడివారు
పడి పటాపంచలై పాఱువారు
పాఱఁగా లేక వేసారి యో శ్రీహరి
వీరరాఘవసామి వెంకటాద్రి
యీతూరి దయను మ మ్మిందఱ నిలు సేర్చి
ప్రాణముల్ నిలుపుఁ డాపదలఁ దలఁచి
పడవీటి యల్లమ్మ పల్కొడి వీర్లార
పోతురాజయ్య యో పుట్టలమ్మ
మమ్మకోటమ్మ మహమ్మాయి గురునాథ
మీ రెల్లఁ గూడి యీ బారిఁ గడపి
ప్రోవుఁడీ యేటేటఁ బొంగళ్లు వెట్టించి
పొట్టేళ్ళఁ గొట్టించి పట్టి కొలుతు
బంట్రౌతుకొలు వంత పాప మెన్నఁడు వద్దు
చాలుఁబో యేడేడుజన్మములకు
గుడిసిఁ దుమ్మిరి కసుకుడ్న నిల్లు వెళ్లఁగాఁ
జాఁ గిడుకల గంటి సన్న రేయి
పైనమై పోఁగానె పడియె నామపుఁబెట్టె
నవశకునంబు లెనైన్న నాయె
నీతూరి బ్రతికితే నిఁక గలలోనైన
నేచమనేనితో నెదిరి నిల్వ
మని ప్రజల్ పాఱంగ హాఁగయ్య బందాని
లో బాలరాహుత్త ....

దావాల పాపయ్యా తా బిద్ద నేనయ్యా
హోహిందె బందెరా హుత్తనం జ
సుమ్మనె బారయ్యా దమ్మయ్యా రాహుత్త
యిత్త బారయ్యా బాయిత్తనంగ
నాహోదె నిల్లుకో నాని నీ నింతుకో
సాగు మల్లన్న నీ సాగు సాగు
హేగయ్య నీమున్నె హేగయ్యా నిన్నాణె
హోగయ్యా నీహోగు ఒల్లె యనుచుఁ

జెంజిగొతులు భీతిఁ జెదరి సందులఁ దూఱి
తిరులతోవందు డగ్గరము మూర్తి
వెణ్ణుం డొద్దాము రా చెంజి రప్పిళ్ల పో
.... రాయడల్ చల్లనోడు

కొత్తళం బెట్టుటల్ కుళ్లాయి పోచిరా
తానప్ప కుడికతాఁ తణ్ణి యిల్లె
నీయోడి వార్మయ్యా ఆయం బెరుమ్మాళె
[పెరుమాళు] నమకుండు పెరియసామి

మోణక్కప్ప శివనప్ప వెణాక్కముడా దంద
లాది మానాల పొల్లాదె నమకు
ఓడివా యప్ప నీ యోడివాడా యంచు
ద్రావిడుల్ భయమంది తల్లడిల్ల

రణభీతు లైనట్టి ప్రజలభంగము లెల్లఁ
గరుణావిధేయుఁడై కాచి యపుడు
భుజబలభీముఁ డద్భుతవిక్రమార్కావ
తారుండు ప్రతిగండభైరవుండు

ధీరుండు ఘనదానశూరుండు మన్నెహం
    వీరుండు ....
తగ నంత మన్నించి తా ధర్మదార వ
    ట్టించి రక్షించి యుదంచితముగ
మునుకొన్న ప్లవ వర్షమునఁ దగు జ్యేష్ఠ మా
    సంబున శుక్లపక్షమున దశమి
యాదిత్యవారమధ్యాహ్నలగ్నంబునఁ
    జంద్రదివాకరుల్ సాక్షిగాఁగ
మహిఁ మించు నల యుత్రమల్లూరు సాక్షిగా
    గరిమతో జయకన్యకను వరించి
యఖిలదిగ్దేశరాజాధిరాజులు దొరల్
    మన్నీలుఁ దనగెల్పు సన్నుతింపఁ
గర్ణాటకమునకుఁ గ్రమ్మఱఁ జనుదెంచి
    వెంకటపతిరాయవిభుఁ డొసంగు
రంగత్తురంగవారణభూషణావళుల్
    గైకొని లోకవిఖ్యాతుఁ డయ్యె

గీ. నతఁడు మన్నీనిమాత్రుండె మతిఁ దలంపఁ
గలితజయహారి వెలుగోటికులవిహారి
కుపితజయహారి వెలుగోటికులవిహారి
యిద్ధబలసీరి రంగయయాచశౌరి.

వెలుగోటి యాచమనాయుని కుమారుఁడు కుమార యాచమ నాయుని నిదేశముచొప్పున పసుమర్తి కోదండపతి యను కవీశ్వరుఁడు చెప్పిన పద్యము లివి.

శా. ఆభూపత్రితయంబులో మహితవంశాధీశుఁడై యాచధా
త్రీభృత్కేసరి మీఱి శైశవమునందే సాహసస్ఫూర్తి ను
ర్వీభారంబు వహించి ప్రోచెఁ బ్రజలన్ శ్రీరామరాజ్యంబుగా
నాభీమారి మదాపహారి సరిసేయం జెల్ల దేరాజులన్.

సీ. ఉత్తరమల్లూర నుద్దండవృత్తిగా
నాక్రమించిన విని యాగ్రహించి
దావాల పాపభూధవుఁడు నల్వదివేల
కాల్బలంబులు నశ్వగజబలంబు
దామెర కటిచెన్నధాత్రీశుఁ డాదిగాఁ
గలబలముతో వచ్చి కదిసినపుడు
మున్నూటికై జీతమును గూడ నాల్గువేల్
భటులతో నచ్చట బారు నడచి

గీ. పరబలముఁ ద్రుంచి చెన్నభూపాలుఁ బట్టి
తఱిమి పాపక్షితీంద్రుమస్తకము దునిమి
వీర వెంకటపతిరాయఁ డౌర యనఁగ
హితుల రక్షించె వెలుగోటి యేచఘనుఁడు.

సీ. ఇల రామదేవరాయలను బట్టముఁ గట్టి
బంధుమిత్రసహాయపటిమ మెఱసి
మాటమాత్రేఁ గొమారమాకరాజును దున్మి
చెంగాడుజగ్గవజీరుఁ దఱిమి
గొబ్బూరివా రేలుకోటలు భూములు
సాధించి చెంజికృష్ణక్షితీంద్రు
బారు గెల్చి తనిఁ బట్టి పాలెముకోట
చేరువ యతిరాజుఁ బాఱఁ ద్రోలి

గీ. మఱియుఁ గలశత్రువీరుల మట్టుపెట్టి
వేలుఱికిఁ దూర్పు కృష్ణకావేరినడుమ
వెలమనాడుగ నాఁడు గావించినాఁడు
యేచభూవిభుప్రాభవ మెంచఁ దరమె.

సీ. రామరాయనరేంద్ర రఘునాథనాయక
ప్రాముఖ్యకార్యకర్తలబలంబు
నిజసహోదరసింగనృపతిరాయపభూవ
రాయ్యపనాయకోద్యత్తబలంబు
దామెర కత్తెచెన్నధాత్రీశ చెరుకు వెం
గళభూప బంధువర్గములబలము
పరమాప్త కేతిరెడ్డి రఘునాథేంద్రు పా
నడకృష్ణ నృపసుహృద్వరబలంబు

గీ. మెలసి తనుఁ గొల్వఁ గొక్కర్సు మెట్టయొద్ద
సమర మొనరించి గొబ్బూరిజగ్గవిభునిఁ
దునిమి మధురేంద్రుఁ జెంజికి దొరలఁ దఱిమె
నెంత ప్రబలుండు రంగయయేచఘనుఁడు.

సీ. సింహాసనమునకుఁ జట్టంబులో రెండు
దలఁచుద్రోహుల ఱొమ్ముఁ దన్నినాఁడు
మదిలోనఁ గ్రొవ్వి ఛద్మనకార్య మూహించు
చెనటులజిహ్వాలు చీల్చినాఁడు
మొనలు తారసమైనఁ గని భయంబున వీఁగు
చండిమన్నెలఱొమ్ముఁ జఱచినాఁడు
ఎదిరించుమన్నీల నేపునఁ బడి పుట్ట
చెండ్లు గొట్టినరీతిఁ జెండినాఁడు

గీ. మన్నెమాత్రుండె యితఁ డరిమర్మభేది
మన్నెబెబ్బులి గజెమన్నెమగలమగఁడు
సమరగాండీవి వెలుగోటిశాసనుండు
రంగభూపాలు నేచధరావిభుండు.

సీ. నేఁడుగా తలపూవు వాడ కెంతయుఁ జాల
నలరె నీ పద్మనాయకకులంబు
నేఁడుగా భువనవర్ణితమహాద్యుతితోడఁ
గొమరొందె రేచెర్లగోత్ర మెల్ల
నేఁడుగా ఫలియించె నెగడి సర్వజ్ఞసిం
గమనేనిసంతానగౌరవంబు
నేఁడుగా మదిఁ గల్గునెవ్వ లన్నియుఁ దీఱె
విలసిల్లె ఘన మైన వెలమ పేరు

గీ. నీవు కర్ణాటకంబున నిలిచినపుడు
రాయవిద్వేషిగర్వదుర్వారవైరి
కోటిఁ బరిమార్చి గెలుపుఁ జేకొనినకతన
హితమితాలాప వెలుగోటియేచభూప!

సీ. దళవాయికిని వెట్టి గొలిపి వచ్చినవాని
పట్నంబుఁ గట్టుకొన్నట్టినాఁడె
గుమిగూడి వేలూరికోటలోఁ గలయాఁటె
గాబళేశునిఁ ద్రుంచినట్టినాఁడె
నిండార మారాయభండార మెల్లను
నాక్రమణము సేసినట్టినాఁడె
పుత్రమిత్రకళత్రపుంజంబు రాయల
నరయక వధియించినట్టినాఁడె

గీ. చచ్చె నీచేత గొబ్బూరిజగ్గరాజు
పాతి పోఁబట్టి రెండేండ్లు బ్రతికెఁ గాక
లలితచారిత్ర వెలుగోటికులపవిత్ర
హితమితాలాప వెలుగోటి యాచభూప !

సీ. నీహేతిచే జగ్గనృపతి సద్గతిఁ బొంది
పాపాత్ముఁ డనునిందఁ బాపుకొనియె
విఱిగి వీరవిభుండు చిరుతనాపలిఁ జేరి
దిడ్డితూరుపుదిక్కుఁ దెఱవ వెఱచెఁ
దనప్రాణములు దాచుకొని చెంజికృష్ణప్ప
వీఁగి యెన్నఁడుఁ గోట వెళ్ల వెఱచె
నమ్మినదొర లటు నట్టేటఁ బడిపోవ
నోటకాఁ డొక్కఁడు గూటఁ బడియె

గీ. శాకమూరులు రావెలల్ మాకరాజు
వారు దిక్కుమొగంబు లైనారు జడిసి
ఘోర తోపూరుపాళ్యంబు లదర నీవు
త్రోచి నడచిన వెలుగోటి యాచధీర !

సీ. రాజులలో జగ్గరా జనియెనఁ బడెఁ
దప్పెఁ గార్యంబు వీరప్ప నేఁడ
పదపద తిరుచునాపలిఁ జేరఁగా వలె
మాకరాజు గుఱాని నూకె మొదల
నేనుఁగు నెక్కుట మానుక దళవాయి
తాఱెను దనదుబిడారిబైట
రావెలవెంకన తా వెళ్లసాగెను
పోయె మున్నుగఁ దెరువీయ నొక్కఁ

గీ. డనుచుఁ గృష్ణమనేఁడు మున్నాఁడి తెలుప
జాలు వీరపనేఁడు నీబారుఁ జూచి
వైభవబిడౌజ రంగభూవరతనూజ
హిమకరాకార వెలుగోటి యేచధీర!

సీ. వారజీతమె కాని బారు నా కేలని
చినరాతు సొనలను జేర వెఱచె
నాడిగమే కాని కూడ వీపను లని
యెప్పుడో జరిగె నా తిప్పరాతు
మణియ మంతే కాని మా కిగి కాదని
గుట్టుగాఁ దీతపసెట్టి కదలెఁ
బాశెగాఁడై తాను బ్రదికేది లెస్సని
చిట్టాడ కదలె నాగట్టిమొదలి

గీ. మఱియుఁ దక్కినదొర లిటు మార్గముననె
నట్టిమూఁకలు నీమీఁద నెట్టుకొనునె
వైభవబిడౌజ రంగభూవరతనూజ
హిమకరాకార వెలుగోటియేచధీర!

సీ. పారకసుకవీంద్రబంధువిద్వజ్జనా
శ్రయ మైనయట్టిరేగల్లపేరు
పరిపంధిరాజన్యపట్టణహంతవీర
రణజయార్జిత మైనరావుపేరు
సకలదిగ్భాములజనము సన్నుతి సేయఁ
గర మొప్పగనియాల గనినపేరు
విక్రమక్రమకథావిఖ్యాతమహిమలఁ
గోరి తెచ్చినవెలుగోటిపేరు

గీ. నీకు ముత్యాలపేరు లై నిలిచె నార
మత్తరిపుమస్తవిన్యస్తమణికిరీట
చాగుకీర్తిపతంగ కస్తూరి రంగ
విభునిసత్పుత్ర యేచపృథ్వీకళత్ర!

ఉ. గొబ్బురిజగ్గరాజు లోకకోటి మతేఁబడికోట్లు మాకరా
జబ్బలు నూఱుకోట్లపయి నార్వురు రావెలవెంకులైన హా
న్నిబ్బరగండఁ డేచధరణీశ్వరు ముందర నిల్వ శక్యమే
గబ్బులు గాక బెబ్బులి ముఖాముఖి మేకలు నిల్వనేర్చునే?

ఉ. గబ్బిని నుండు నీతరము గాదు రణస్థలి మాకరాజ; నీ
గబ్బితనంబు మాను మవకార్యము రావెలవెంకటాద్రి; యో
గొబ్బురిజగ్గరాజ! మనకుం దగ దీపగ యాచశౌరితో
బెబ్బులి డాసి మచ్చరము పేర్చుక పిన్నల కోర్వవచ్చునే?

ఉ. ముప్పదివేల వీరభటముఖ్యులు దావులపాపశౌరితో
ముప్పది యంచు నెంచ కతిమూర్ఖతఁ జేరిన రెండువేలతోఁ
జొప్పడ నిల్చి తీవు రణశూరత నీప్రతిమన్నెవాఁడు లేఁ
డప్ప బళీర! రంగవసుధాధిపు నేచనృపాలశేఖరా!

సీ. త్రొక్కించు గడివన్నెదుర్గముల్ హయముచే
ధిగధిగ మని పెళ్ల లెగయుచుండ
దరికొనఁ జేయు నుద్దండవిరోధిరా
ణ్ణికరపట్టణవహ్ని నింగి కెగయఁ
దలలు చెక్కాడు ప్రత్యర్థిరాజకుమార
వర్గముల్ దోర్గర్వవైఖరులను
బట్టించుఁ జెఱపట్టి ధట్టించి రిపురాజ
కోటిని మిక్కిలి నీటు చూపు

గీ. కాచు శరణన్నవారినిఁ బ్రోచుఁ దనదు
దండఁ జేరినయరిరాజమండలమును
మండలంబున రంగభూమండలేంద్రు
నేచభూపాలశౌరి దయావిహారి.

సీ. పాఱువేఁటలు రాచబారు లెల్లను నీకుఁ
బట్టుగొట్టాలు గదా పగఱకరులు
వీఁటికోఁటలు గదా మేలైనకోటలు
కాకు లారాణాలమూఁక లెల్లఁ
బన్నన్ను లామన్నె పాళెలసొమ్ములు
నమ్మినకాఁపు లాకమ్మదొరలు
పెండ్లిండ్లుగా నీకు భీకరకదనముల్
ప్రతిన గదా రామరాయపట్ట

గీ. మూర! ముగురుదు నేదారు లయిన నిన్ను
నెదురఁ జాలరు యతిరాజు యెదురఁ గలఁడె
బాంధవుల నన్నదమ్ములఁ బాసి చనిమె
పరహితాచార! వెలుగోటిపురవిహార!
రంగధాత్రీశు నేచధరాతలేంద్ర!

మ. బెగడెఁ గల్మిలి సత్యవీడు వడిఁ గంపించెం బటాపంచలై
పగలం బాఱెను జెంజి మించి మధురాపర్యంతరాష్ట్రంబులన్
దిగులెత్తెన్ గడిదుర్గముల్ పఱఁకె భీతిన్ జగ్గరాజాదిరా
చగముల్ రంగయయేచశౌరి కెదిరించన్ లేక పాఱెన్ గదున్.

దా మె ర వా రి వం శా వ ళి

స్వస్తి సమస్త మహామండలేశ్వర మహాసామంత పదవీసమేత ఉత్తరదిగ్భాగ పూర్వసింహాసనాధీశ్వర అయోధ్యాపుర సామ్రాజ్య లక్ష్మీనిర్వాహక హరిశ్చంద్ర మహారాజ్య కార్యధురంధర లోహితాస్య దక్షిణ భుజాదండ భాగీరథీసముద్రా...విస్తారక అనవేమ మహీపాలుని సకల సేనాధీశ్వర దితిపురమహారాజ రాజ్యభారక ఇక్ష్వాకు సేనాముఖ దరీకులాంభోనిధి హరిక్రీడావినోద చంద్రచూడ పాదపంకజ భ్రమ రాయమాణ దశరథమనోరథ సన్మీలచతుర్దక్ష మహీమండల మండితాయమాన రామ భాగీరథీలక్ష్మణశత్రుఘ్న కార్యనిర్వాహక మాహిష్మతీపురవరాధీశ్వర శ్రీలక్ష్మణదేవ మహాపట్టాభిషేక మహోత్సవ మహాసంతుష్ట కరికాలచోళరాజ్య సముద్ధారక కావేరి శ్రీరంగనాథ దేవ దివ్యశ్రీపాదపద్మారాధక చతుర్థకుల సుధార్ణవసంపూర్ణచంద్ర చోళ రాజ్యప్రతిష్ఠాపక సమరముఖ హనుమంత యినిగాలగోత్ర కదనత్రినేత్ర వెన్నిచ్చి కుడువబెట్టునాయంకరగండ కార్యబృహస్పతిస్వరూప గండికోట మల్లాయలదాయరాక్షస వైరిసనకుఠార శత్రుకులనిర్జిత అరిబల తల్లడ సాహసాభరణ గిరిదుర్గవజ్రాయుధ స్థలదుర్గహాలాయుధ వనదుర్గ వైశ్వానర జడదుర్గబడబానల సత్యహరిశ్చంద్ర యేరువగోకర్ణుని సముఖంబున పంజూరిపడమట బండ్లవాగున సభలోన పులిని పొడిచి ముత్తిన సబళీసహస్రబాహు పులియమార్గోలుగండ బాహుబలభీమ వైరిగజదళ విదళపంచానన సమరముఖ (హనుమంత) ఓరుగంటి ప్రతాపరుద్రుండు యిచ్చినబిరుదంబు లెట్టివనిన సువర్ణతలాటంబును ఉభయ వింజామరంబులును దక్షిణపారిజాత పరివారసంగడి సన్నాహ అఖిలజనపురుహూత ఆశ్రితపారిజాత వాలూరిపురవరాధీశ్వర శ్రీనరసింహ దేవదివ్యశ్రీయిత్యాది నామాదిప్రశస్తి సహితులైన యినిగాలగోత్ర నాయంకులాన్వయాది బిరుదు ఆదివిజయబిరుదుప్రశస్తి జయవిజయీభవ దిగ్విజయీభవ—

మాదయనాయనింవారు ప్రతాపరుద్రుని తావున విస్తారంగా ప్రభుత్వం చేస్తూవుండి తదనంతరం గజపతి రాయులవారి తావున ప్రవేశించి వారు విస్తారంగ రాజ్యం సంపాదించుకుని ప్రభుత్వం చేస్తూవున్నప్పుడు వారియొక్క కీర్తిప్రతాపము లైనపద్యం.

క. మాదయఘనవల్లభవిభుఁ
డాదటను బ్రతాపరుద్రునంతరమున నో
డ్డాదిగ గజపతిఁ గొల్చి శు
భోదిత బహురాజ్యభరిత భుజబలయుతుఁడై.

అటుపిమ్మట వల్లభనాయనింవారు ప్రభుత్వం చేస్తూవుండి గజపతి వారి పంపున ఖాదిరిఖానుఁడనే వజీరుమీదికి దండెత్తి పోయి వాణ్ణి కొట్టి వాడియొక్క సదాలతును తీసుకుని వచ్చి గజపతివారికి యిచ్చినంతలో వారు సంతోషించి సకలబహుమతులు యిచ్చినది యేమంటే వారియొక్క పద్యం:

సీ. గజరాజుపంపున ఘన మైనఖాదిరి
ఖానాదివజీలకడిమి మాపి
వారల హయగజవ్రాతభండారుస
ద్బిరుదు ఛత్రధ్వజస్ఫురితదుర్గ
వర్గముల్ కానుకఁ బట్టంపఁ గడు మెచ్చి
యొడ్డెరాజ్యాధ్యక్షు డొప్ప గులుకు
పడివాగె తేజీలు భద్రగజంబులు
సరవి ముత్తెపుజగజంపుగొడుగు

గీ. కళుకు సెలకత్తి యొసఁగినఁ గడిమి నొంది
చండగతిఁ బుల్యమారోకులుగండబిరుదు
పాత్ర చరితుండు యినిగాలగోత్రతిలకుఁ
డమితయశుఁ డైనవల్లభాహ్వయుఁడు భువిని.

వీరి తదనంతరం తిమ్మానాయనింవారున్ను అన్నమనాయనిం వారున్ను ప్రభుత్వం చేస్తూ వచ్చిరి.

క. ఆనరపతికిని దిమ్మ
మ్మానేతయు మఱియు నన్నమాహ్వయుఁ డనఁగన్
మానితప్రతాపకీర్తుల
చే నిరువురు వెలసి రెలమి స్థిరకాలంబున్.

అటుపిమ్మట మహీపతిరాయనివారు ప్రభుత్వం చేసినపద్యం.

క. దామెరమహీపతిరావుకు
భూమీపతు లీడు గారు పూర్ణయశోభృ
త్సోముఁడు పటుశౌర్యశ్రీ
రాముఁడు శాత్రవుల కనఁగ రహి నుతి కెక్కెన్.

తదనంతరం తిమ్మానాయనివారు మహీపతిరాయనివారి కొమారుడు గనుక వీరు మహాప్రబలులై గజపతిరాయనివారి తావున నిండా మెహానతు చేసినందున వారు నిండా దయచేసి దేవరకొండరాజ్యం జహాగీరుగా దయచేసిరి. గనుక పంపుబందితో కూడా పోయి దేవరకొండ ప్రభుత్వం, చేస్తూవున్న బైచడు అనేవానిమీద లడాయి చేసి వాణ్ణికొట్టి వాడిదగ్గర వున్న వస్తువాహనములు తీసుకున్నప్పుడు వారి యొక్క కీర్తిప్రతాప మైనపద్యం :

సీ. బలపరాక్రమయశఃప్రబలుఁడై తిమ్మభూ
పతి యున్నచో గజపతియుఁ బిలిచి
వస్తువర్గములు దేవరకొండదుర్గంబు
రాజ్యంబుతోఁ గూడ రహి నొసంగెఁ

గై కొమ్ము కొమ్మన గడిసీమ లటు సొచ్చి
దుర్గంబు చుట్టుక దోర్బలమున
లగ్గ పట్టించుచో బెగ్గిల కం దున్న
బలముతో సేనాధిపతులఁ గినిసి
ఘట్టించి శస్త్రాస్త్రతతులచే నొంచిన
తనవీరభటులతోఁ దానుఁ గినిసిఁ
పొడు పొడు మనుచు బెబ్బులిమాడ్కి లంఘించి
యీఁటెలఁ గుమ్మించి యేపు మాపి
దుర్గాని కధిప తౌతులున బై చనిఁ బట్టి
తలఁ గొట్టి పౌఁజుల నెలమిఁ గూల్చి
నెత్తురుటేరులు నెఱపి భూతలముకు
విందుఁ గావించి దోర్విజయుఁ డగుచుఁ

గీ. బరఁగు దేవరకొండవిభాళబిరుదు
నెమ్మిఁ గనుపట్టుఁ దన కెందు నెదురు లేక
యతులితం బై నసుబళీసహస్రబాహుఁ
డిమ్మహిఁ జెలంగె దామెరతిమ్మఘనుఁడు.

ఈ ప్రకారం కొన్నిదినములు తిమ్మానాయనివారు ప్రభుత్వం చేసిరి. వీరి తదనంతరం రాఘవనాయనింవారు ప్రభుత్వం చేసిరి గనుక వారియొక్క పద్యం :

సీ. తారకాచలసముద్వాహంబు దేహంబు
చటులహాలాహలసఖము ముఖము
దంభోళినిజఖడ్గధారలు కోరలు
కాలకంరోదగ్రగరము శిరము

పటుమృత్యుహస్తసంపాదముల్ పాదముల్
దీపితప్రళయాగ్ని చూపు రూపు
శిక్షితయదుదండశీలంబు వాలంబు
ధీరనృసింహుని వ్రేళ్లు గోళ్లు

గీ. నాఁగ రిపురాజ్యముల వీరగజచయంబుఁ
జెండు నీదైనకోర్కంటిసింహబిరుదు
ధరణి దామెర తిమ్మభూధవసుపుత్ర
రాజదేవేంద్ర యిమ్మడిరాఘవేంద్ర!

తదనంతరం తిమ్మానాయనివారు ఆ రాజ్యమే ప్రభుత్వం చేస్తూ వుండిరి. కనుక వారియొక్క ప్రతాపమైనపద్యం:

ఉ. పెట్టినదండఁ దీయని యభేద్యపరాక్రమశాలి యైననీ
కట్టెదుటన్ నిలంగలరె కట్టడిమన్నెకుమారు లాజిలో
ముట్టినసింగపుంగొదమముందర నేన్గులు నిల్చునేని రా
దిట్టవు నీవె దామెరలతిమ్మనృపాల విశాలవైభవా!

వీరి తదనంతరం వెంకటప్పనాయనివారు ప్రభుత్వం చేస్నిది పద్యం:

ఉ. దామరవెంకటేంద్ర! కలదా మరలన్ సమితిం గృపీటజో
ద్దామరసాధ్య భూస్థలిని దారకశైలశతారచంద్రబ్బం
దామరభూజరాజశరదభ్రజిదభ్రమరాళమల్లికా
దామరతీశవైరుల నదల్చి వెలుంగెడుఁ గీర్తు లెంతయున్.

వీరి తదనంతరం తిమ్మానాయనివారున్ను కొన్నిదినములు ప్రభుత్వం చేసినపద్యం:

చ. దురమున కోహటింపక యెదుర్కొని తూఁటి ఖడాఖడిఁ నెత్తా
బిరుదువజీరులం దటిమి బింక మెలర్పఁగఁ జక్కుచక్కుగా
నఱికి జయంబుఁ గైకొను రణాంగణశూరుఁడ వీవెరా భళీ!
స్థిరభుజసార దామెరలతిమ్మనృపాల! విశాలవైభవా!

వీరి తదనంతరం *శ్రీపాదనాయనివారు ప్రభుత్వం చేసినారు గనుక వారి పద్యం:

క. ఆపటుశౌర్యున కొదవెఁ
భూపాలకతిలక మనుచు భువి వొగడ హరి
శ్రీపాదధ్యానాయతి
శ్రీపాదక్షోణిపతి విచిత్రస్థితియై.

సీ. గజరాజరక్షణఘనతరదోర్దండ
గురుతరపులియమార్కొలుగండ
స్ఫుటమతి వాలూరిపుటభేదనాధ్యక్ష
రణనిటలాక్ష నిర్గతవిపక్ష
యుభయసైనికమహావ్యూహపితామహ
హనుమంత సబళీసహస్రబాహ
యతులితస్వర్ణపట్టతలాటలాలాట
నాభికాఘంటానినాదఘోట

గీ. కదనరిపురంహ విజయకోర్కంటిసింహ
కాంచనవసంతరాయ విఖ్యాతవిజయ
యనుచు మాటికి మాగధు లభినుతింపఁ
బొదలె బిరుదాళి శ్రీపాదభూపమౌళి.

*బహులాశ్వ విజయమునందును, సుషాపరిణయమునందును దామెరవారి వంశావతారవర్ణన మితనితో నారంభ మగును.

ఈవల శ్రీపాదనాయనివారి కొమారుడు అబ్బానాయనింవారు దేవరకొండరాజ్యం ప్రభుత్వం చేస్తూ వున్నంతలో లోగడ బైచడు అనే వానిజ్ఞాతి వాలూరిరాజ్యం చేస్తూ వుండే వీరిమీద విరోధాలకు యత్నం చేస్తూవుండె కనుక వాడిమీద లడాయిచేసి వాణ్ణి కొట్టి వాలూరిపట్నం కట్టుకుని యీ రాజ్యమున్ను దేవరకొండ రాజ్యమున్ను ప్రభుత్వం చేస్తూ వచ్చినారు. వీరియొక్క పద్యములు :

క. దురమున బోయదళంబులఁ
బరువడిఁ గో నఱికి వారిపట్టణ మపుడున్
గరకరి అబ్బనృపాలుఁడు
స్థిరముగఁ దా నేలె నపుడు దివ్యులు మెచ్చన్.

ఈయన కొన్నాళ్లు ప్రభుత్వం చేస్తూ వుండి వీరి తదనంతరం ధర్మానాయనివారు ప్రభుత్వం చేశ్నిపద్యం :

ఉ. దుర్మదవైరిహారిబలధుర్యవిహారికి నబ్బశౌరికిన్
నిర్మలకీర్తిశాలి రమణీయతనూరుచిహేళి సత్క్రియా
కర్మరసాధుయూథవరకామితదానలసద్గుణాళి యా
ధర్మనృపాలమౌళి పటుధర్మవినిర్జితశూలి కల్గినన్.

వీరియొక్క కొమారుడు వెంగళప్పనాయనింవారు ప్రభుత్వం చేశినదినములలో వీరియొక్క పద్యం:

సీ. *తనపదాతిశయంబు తనపదాతిశయంబు
కరణి నాళీకసంగతి నటింపఁ
దనసుదృగ్గరిమంబు తనసుదృగ్గరిమంబు
గతిఁ గౌముదీప్రసంగంబు నిలుపఁ

* ఈ పద్యము బహులాశ్వవిజయములోఁ గలదు.

దనవిగ్రహోన్నతి తనవిగ్రహోన్నతి
కై వడి ననమాత్రకలనఁ దెలుపఁ
దనకరస్ఫురణంబు తనకరస్ఫురణంబు
ప్రఖ్యాతి నగరవైభవముఁ బూనఁ

గీ. బరిఢవిల్లు శరద్వ్రషత్పరివృఢప్ర
గాఢభుజపీరకురశాఖికాభిధావి
ధాకరోరకుఠారకాధారధర్మ
నృపతి దామెర్ల వెంగళోర్వీధవుండు

వీరితదనంతరం చెన్నప్పనాయనింవారి ప్రభుత్వంలో పద్యం:

క. చక్కనిదామెరచెన్నఁడు
చొక్కపురణరంగభూమిఁ జొచ్చినఁ గినుకన్
ముక్కలు చెక్కలు డొక్కలు
జక్కలుగాఁ జేయు వానిసాటెవ్వ రిలన్

వీరి తదనంతరం యీనకొమార్లుడు వెంకటప్పనాయడు ప్రభుత్వం చేసినప్పుడు వారియొక్క ప్రతాప మైనపద్యం.

ఉ. దామెరచెన్నభూవిభుసుతప్రవజరత్న మనన్ వినూత్నధై
ర్యామితశౌర్యలీలఁ జతురబ్ధిపరీతధరిత్రి వెంకట
క్ష్మామహిళామనోహరుఁ డఖండయశోవిభవంబు పర్వ సు
త్రామసమానవైభవధురంధరబంధురచర్య రంజిలన్.

వీరి తదనంతరం చెన్నప్పనాయఁడు ప్రభుత్వం చేశినప్పుడు వీరియొక్క పద్యం:

క. తమతమకె బెదరి చెదరుచు
భ్రమఁ జెందుదు రెంత మన్నెభార్గవు లైనన్
ఘుమఘుమ మని చెలఁగెడు నీ
తమటధ్వనిఁ జెవుల విన్న దామెరచెన్నా!

వీరి తదనంతరం యీనకొమారుడు వెంకటప్పనాయనింగారి పద్యం :

సీ. బంధురపరిపంథిగంధేభములఁ గాని
చెండదు కోర్కుంటిసింహబిరుదు
అరినృపాలకరాజవరపురంబులఁ గాని
నెగడదు కదనత్రినేత్రబిరుదు
సుత్తారిసముద్రగమన్నెలేళ్లను గాని
యత్తదు సబలీసహస్రబిరుదు
....
....

గీ. నీదు బిరుదప్రశస్తంబు నిఖిలమునను
రిపుల కెల్లను గర్వనిర్భేదనంబు
ఇస్వతాళాంక దామెర్లశాసనాంక
చెన్నభూపాల వెంకటక్షితితలేంద్ర !

వీరి తదనంతరం యీనకొమారుడు అబ్బానాయుడు ప్రభుత్వం చేసినపుడు యీనపద్యం :

క. దామెర్లకులాంభోజన
భోమణి యై తనరుతత్ప్రభుశ్రేష్ఠునకున్
ధీమంతుఁ డబ్బనృపతిల
లామము జనియించె సత్కళానిధి తగఁగన్.

వీరి తదనంతరం యీనకొమారుడు తిమ్మానాయుడు ప్రభుత్వం చేసినపుడు యీనపద్యం :

సీ. కర్ణాటకస్వామి కై సేయురణవీర
మలహరియందున మనసు విఱిచి
హర్షించి కుదవశహా యిచ్చునుభయవిం
జామరల్ వైవఁ బ్రసక్తి మాలి
కడువేడ్క నేదులాఖానుఁ డొసంగుదో
ఖండా లసడ్డగాఁ గడను బెట్టి
గురుముఖం బాదిగాఁ దఱిమి వైరులచేతఁ
గైకొన్న కేతులగములు వైచి
గీ. యింద్రుకార్యముఁ దగ నిర్వహించి యింక
బిరుదులను బొందఁ దలఁచె నావరతదీయ
సభకు వేంచేసి సన్మానవిభవుఁ డగుచు
దిగ్జయవిహారి దామెరతిమ్మశౌరి.

ఈవల యీ రాజ్యాలు ప్రభుత్వం చేస్తూవుండి తదనంతరం యీనకొమారు డైన వెంకటప్పనాయనివారు యీ రాజ్యాలు ప్రభుత్వం చేస్తూ వున్నంతలో సుంకెలశలరాజ్యం ప్రభుత్వం చేస్తూవున్న తురకలు లాతుఖానుడు వీరిమీద చిదగొద చేస్తూవుండె గనుక వాడిమీద పంజు మందిచేసి లడాయిచేసి వాణ్ణికొట్టి ప్రభుత్వం చేస్తూవచ్చె గనుక వీరియొక్క కీర్తిప్రతాప మైనపద్యం:

సీ. సుంకేశపురిలోన శూరుఁడై మ్లేచ్ఛుండు
కలుషుఁ డెంతయు మురాఖానుఁ డనఁగ
బలియుఁడై యెదిరింప బవరంబులో వాని
శిరము వ్రయ్యలు చేసి శీఘ్రమునను
భ్రాతృపుత్రామాత్యబంధువర్గంబులఁ
బొడిచియు నఱకియు భూరిమహిమ
హయగజవ్రాతంబు లన్నియుఁ గొనియును
శూరుఁడై యెంతయు సుస్థిరముగఁ

గీ. తెలఁగ మహిలోన మార్కొంటిసింహ మనఁగ
దామెరాన్వయతిమ్మభూధవునితనయుఁ
డగుచు వెలసెను ప్రౌఢిమ నమితయశుఁడు
ధన్యుఁడై నట్టి వెంకటధరణివిభుఁడు.

యీనకొమారుడు తిమ్మానాయడు ప్రభుత్వం చేసినదినముల్లో వీరియొక్క కీర్తిప్రతాప మైనపద్యం:

శా. ఇచ్చేపట్లఁ దృణంబుగాఁగ మణులుం హేమంబులుం గ్రామముల్
నిచ్చల్ వేడుక నిచ్చుచుండుటఁ గదా నీకీర్తి నల్దిక్కులన్
రచ్చన్ మెచ్చిక మెచ్చు హెచ్చు గనియెన్ రాజన్యమూర్ధన్య! భా
స్వచ్చారిత్ర! కుమారతిమ్మనృపతీ! సౌందర్యరమ్యాకృతీ!

యీనకొమారుడు చన్నప్పనాయనింవారు ప్రభుత్వంచేస్తూ వున దినముల్లో వీరిపద్యం:

సీ. తేజిపై లంఘించి నేజ చేఁ బూనితే
బెదరు నెంతటిమన్నె బెబ్బులైనఁ
గిరిసి మీసము దిద్ది కిలకిల నవ్వితే
గ్రుక్కు నెంతటి మన్నె శూరుఁడైన
ధర ఛురీలున దూసి కరవాలు చిమ్మితే
తిరుగు నెంతటి మన్నె ధీరుఁడైన
నట్టహాసముఁ జేసి యాజికి నడచితే
విఱుగు నెంతటిమన్నె వీరుఁడైనఁ

గీ. గాక నీరాక కెదిరించి కత్తిమొనకు
నానునా యెంతవారైన నళుకు లేక
భాగ్యచారిత్ర! తిమ్మభూపాలపుత్ర!
మానవోపేంద్ర! చెన్నభూమండలేంద్ర!

ఈనకొమారు డైనకొమార అక్కప్పనాయనింవారు ప్రభుత్వం చేస్తూ వున్నదినములలో పద్యం:

సీ. మొనసి ప్రత్యర్థివై మోహరించిననిన్ను
గంటింపఁగలఁడె ముక్కంటి యైన
దండిగా కేర్పడి మెండొడ్డితే నిన్నుఁ
దెమలించునా బ్రహ్మదేవుఁ డైనఁ
గదలెత్తి నడచినఁ గదనాన నీతోడ
నెదిరించఁ గలఁడె యాయింద్రుఁ డైనఁ
దారసిల్లిన నీకుఁ దలఁగి వెన్నియక
బవరాన నిల్చునా పార్థుఁ డైన

గీ. నీదెరా శౌర్యవిస్ఫూర్తి నిక్కముగను
నిన్ను మార్కొని యెవ్వఁడు నిలువఁగలఁడు
వర్ణితోదార! చెన్నభూవరకుమార!
వీరబలసాంద్ర! దామెరవెంకటేంద్ర!

ఈనకొమారుఁ డైనతిమ్మనాయనింవారు ప్రభుత్వం చేస్తూవున్న దినములలో పద్యం:

మ. ఇల దామెర్లకుమారతిమ్మవిభు దాతృత్వంబు వర్ణింపఁగాఁ
గలయం వీనుల నాలకించి సభలం గర్ణాటసంస్థానవ
ర్యులుఁ దా మట్ల ఘటింపఁ బూనుట యెకా నొక్కింత యీ నేర్తురే
పులిచాఁబల్ గని నక్క వన్నె లిడుటం బొల్పొనె తత్సామ్యముల్.

ఈనకొమారుఁ డైనవెంకటప్పనాయడు ప్రభుత్వం చేస్తూవున్న దినములలో యీనపద్యం:

సీ. పెద్దనగరుకొద్దఁ బ్రేను కాదరుజల్లి
తలఁ ద్రుంచినట్టిగాఢత్వమునకు
నిందుకూరున జయార్గళవృత్తి నలము
ఖానును నుతికించుకార్యమునకు
గజపతిరాయలు ఘనముగా నిను మెచ్చి
గండపెండారంబు ఘనగజంబు
తాళిచౌకట్లును దగ వీరమలహారిం
బంగారుడాల్హానుమంతుడాలు
గీ. వైభవము మీఱ సకలభూపతులలోన
నమితగుణహార విక్రమార్కావతార
వర్ణితోదార చెన్నభూవరకుమార
వీరబలసాంద్ర దామెరవెంకటేంద్ర!

ఈనకొమారుడు అయ్యప్పనాయడు ప్రభుత్వం చేసిన దినము
లలో యీనపద్యం:

సీ. ఫణితల్ప ఫణికేతు ఫణిరాజభూషణ
ఫణికులాధిపులు నీపాటివారు
వసునగ వాసవా వసురాజనందన
వాసవాత్మజులు నీవంటివారు
కమలేశ కమలారి కమలాతనూజాత
కమలసంభవులు నీక్రమమువారు
యాదోధి యక్షేశ యదునందనాత్మజ
యమతనూభవులు నీయంతవారు
గీ. శౌర్యమానుషధైర్యప్రజ్ఞానుభూతి
భాగ్యవైభవవీరప్రభావరూఢ
....
శాశ్వతైశ్వర్యధనబలసత్యములను
నాశ్రితోపేంద్ర దామెరయయ్యపేంద్ర!

ఈనకొమారుఁడైన వెంగళప్పనాయనివారి ప్రభుత్వంలో పద్యం:

క. అంగజనిభ వెంగళవిభ
నంగగు భువి నర్థికోటి యహిమాంశునిభుఁ?
అంగ త్రిలింగక వంగ క
ళింగంబుల నీడు జోడు లేరు వదాన్యుల్.

ఈనకొమారుడు చినవెంకటప్పనాయనింవారు ప్రభుత్వం చేసిన దినములలో యీనపద్యం:

సీ. ప్రథనభార్గవ! నీదుభటఘాటి గన్నంతఁ
దురకలగుండియల్ విరియఁబాఱె
జన్యత్రినేత్ర! నీజయభేరి విన్నంత
యవనాధిపపురంబు లవియఁ జొచ్చె
రణధనంజయ! నీదుమణికేతు వీక్షింప
దగిడీలచక్షువుల్ పెగలి చెదరె
యుద్ధగాంగేయ! నీయుద్ధతి కదిసిన
మొగలురావుత్తులు పగిలి పాఱె

గీ. నార! సబళీసహస్రబాహాభిరామ
బిరుదసన్నుత జయశాలి భీమకేళి
దామెరల వెంగళేంద్రుని తనయమౌళి
చిన్నవెంకటనృపశాలి మన్నెహేళి.

ఈనకొమారుడు అయ్యప్పనాయడు ప్రభుత్వం చేశినప్పుడు యీనపద్యం:

సీ. అభియాతి సర్వంసహాధీశమండలీ
కంఠరక్తము లుగ్గుగాఁగఁ బొదలి
దుర్మదారాతిమేదోమాంసమస్తిష్క-
మృదులాన్నకవళముల్ మెసఁగి మెసఁగి
పరిపంథిరాజదుర్భరగర్భపటలముల్
భక్షించి క్రొన్నల్ల పట్టి పట్టి
ప్రత్యర్థిగజశిరోభాగకపాలని
ర్యన్మౌక్తికశ్రేణి రాల్చి రాల్చి

గీ. చండతారక భుజదండ మండలాగ్ర
కాళరాత్రి చరించు నుత్కటము గాఁగ
ధీజనాధార వెంకటాధిపుకుమార
ఆశ్రితోపేంద్ర దామెర అయ్యపేంద్ర!

ఈనకొమారు డైనవెంకటప్ప నాయనివారు ప్రభుత్వం చేస్తూ వున్నప్పుడు యీనపద్యం -

సీ. ఒడలు వెల్వాడి చిచ్చు లుమియుకత్తుల ధగ
ధగలు గన్గొని గుంపెదిగులు గొనక
కొమ్ముకత్తులు చిమ్ముకొని వచ్చుభద్రదం
తావళంబులఁ జూచి తల్లడిలక
ఘోటికావరపుటీకోటీహతరజోవి
జృంభణంబులఁ గన్న చెదరి చనక
ఢాక మించుఢమామి టోకు కరోరముల్
చెవులు సొచ్చిన బిట్టు చెదరి చనక

గీ. నిల్చి పోరునఁ దెగటార్చి నీదుభటులు
పొడువ శాత్రవభటపాళి పోటుగంటి
దూరుదువు నీవు దురుసవు దొరవు గనుక
వినుతగుణసాంద్ర! దామెరవెంకటేంద్ర!

యీ ప్రకారం కొన్నిదినములు రాజ్యం చేస్తూవుండి చన్నప్పనాయనివారిని ఆ ప్రభుత్వంలో వుంచి వెంకటప్పనాయనివారు శ్రీరంగరాయనివారి దగ్గరికి దక్షిణరాజ్యాలు ప్రభుత్వం చేశ్నివయినం ఉత్తరాదిన నుంకెశల, దేవరకొండ, వాలూరు వగైరా రాజ్యాలు ప్రభుత్వం చేస్తూవుండిరి గన్కు గోలకొండ రాజ్యం ప్రభుత్వం చేస్తూవున్న తురకలు యీ దక్షిణ రాజ్యాలు ప్రభుత్వం చేశేది చూడజాలక ఆ శ్రీజయించవలెనని ప్రయత్నంచేశి అందుకు తగినసరదార్లను పంజును ప్రయాణం చేసినంతలో ఆ పంజు వచ్చి కందుకూరి బయళ్ల దిగినంతల్లో ఆ సమాచారం శ్రీరంగరాయలవారికి తెలిశి వారున్ను తగినసలతనచేసి అప్పుడు వెంకటప్పనాయనింవారు బహుక్షాత్రవంతులని తెలిసి వారికి వ్రాయించి పంపించిరికదా మీరు కర్నాటకస్తులు బహుక్షాత్రవంతులు మా రాజ్యాలమీదికి ప్రయత్నంచేశి తర్లివస్తున్నారు. మేమున్ను దళసమేతంగా వారిమీదికి తర్లివస్తున్నాము. మీరున్ను దళసమేతంగా తర్లివచ్చినట్టు అయితే యీ కార్యం ఫత్తా అయినవెనుక మీకు మాకు జాగీరులు సకలబహుమానాదులున్ను మా స్థానాన్కు వజీరుగానున్ను సకలమర్యాదలున్ను నడిపిస్తు వున్నామని వ్రాయించి పంపించినందున పెదవెంకటప్పనాయనింవారు వారి తమ్ముడైన చెన్నప్పనాయనింవారిని అక్కడవుంచి వారు దళసమేతుగా వచ్చి శ్రీరంగరాయలవారితో కలసి కందుకూరి బారుమీదికి పోయి లడాయిచేశి రాయలవారికి జయపదం చేశి యిచ్చినందువల్ల వారు బహుసంతోష చిత్తులై వీరికి సకలమైన బిరుదులు సింహతలాటాలు మొదలైన బహుమానములు యిచ్చి జహగీరు కాళహస్తి, వందవాశి, చంజి వగైరా రాజ్యాలు యిప్పించి తమసైన్యముతోకూడా వెంటబెట్టుకుని వచ్చిన తరవాత యీ రాజ్యాలు ప్రభుత్వం చేస్తు వచ్చినారు. యీ లడాయిలో జయప్రదమైనది. వారి యొక్క కీర్తిప్రతాపమైన పద్యాలు వ్రాయించినాము యేమంటే :

సీ. గోలకొండవజీరుఁ గొట్టి దుముదారుగాఁ?
గందుకూరి బయళ్లఁ గదిసినపుడు
శరపరంపర వృష్టి గురియించి బాణంబు
లొండుగా నొనరించి యొగిఁ దుబాకు
లై దాఱువేలకు నారగాఁ బదివేలు
రౌతు రాణువ మిన్ను బ్రాకినటుల
యొకటి రెంటను గుంపు లుత్పాతహేతులై
గట్టినదేవేంద్రుగతిఁ జెలంగి

గీ. ఘనత భద్రాయు వనియెడి గజము నెక్కి
గుంపు లన్నియు నొకగుంపు గూర్చి నఱికి
దంటతనమున జయము చేకొంటి వౌర!
విక్రమమృగేంద్ర! దామెర వెంకటేంద్ర!

సీ. వెంట నంటినబారు లంటి కూడక మున్నె
యెంత లేదని తన కెదురు లేక
రాచూరి బాణాలు రవళిఫిరంగీల
యొడ్లపై ఉఱికిన యుద్ధ్రతంబు
కరికి గాయము దాఁకి చురుకు లట్టిట్టైన
నరికి దారికిఁ దెచ్చి నడువనేర్పు
ప్రధనముఖంబున బలుగాయములు దాఁకి
దాటి శత్రుల గెల్చుధైర్య పటిమ

గీ. కందుకూరందు వైభవక్రమము లెల్ల
నెంచి వినుతించ నాబ్రహ్మ కేనిఁ దరమె
యమితగుణహార! కృష్ణమాంబాకుమార!
వెలయు దామెర చెన్నభూవెంకటేంద్ర!

సీ. పదిహేనువేలకు బలువై నగుఱ్రముల్
ఘనవజీరులను సింగాణివిండ్లు
సమ్ములఁ గురియించి కమ్మ బాణంబులు
బలసి ముట్టించి తుపాకివేట్లు
నూరారువేలకు ధీరంబుతో నేసి
కదిసినఁ దా నెక్కు గజమునకును
ముప్పదిగాయముల్ మొనసి డాలుకుఁ దుపా
కీవేట్లు పదునైదు కెరలి తాఁకి

గీ. తనకు గాయంబు దాఁకినఁ దలఁక కపుడు
నెంచి గోలించి తురకలఁ ద్రుంచినాఁడు
కందుకూరందు చెన్నభూకాంతసుతుఁడు
మహిని దామెర వెంకటస్వామివరుండు.

సీ. మన్నెమార్తాండుతో మత్సరం బేటికి
మానుమీ అలముఖాన్ ఖానరాయ
రాయమన్నీలతో రణము సేయఁగ వచ్చి
కలువరించే వదే కాటి కాజి
మన్నెసింహముఁ జేరి మఱి నిల్వఁగా లేవు
దూసుకో బాగు పారాసుఖాన
మన్నెబెబ్బులితోను మసలక గునుకెత్తు
వినుము హల్లాకొల్లి విశదముగను

గీ. బాల నను నెడి నవ్వ డాగోల రోషు
ఘోర వ్రజీలు నినుఁ గందుకూరి బయల
వర్ణితోదార! చెన్నభూవర కుమార!
వీరబలసాంద్ర! దామెర వెంకటేంద్ర!

సీ. కర్ణాటకక్షోణిఁ గలమన్నె వారితో
విఖ్యాతకీర్తుల వెలసినావు
దమరీతి సింహాసనమున నాఁడును నేఁడు
పెద్దవై కార్యముల్ దిద్దినావు
రణదళాఖానుని రాకుండఁ బోఁ ద్రోలి
గదిమి సంస్థానంబుఁ గాచినావు
....
....

గీ. ప్రభుమణి వటంచు శ్రీరంగరాయ లపుడు
పంపు నిన్నప్పఖానిని జంపి మఱియు
గెలిచి తురకలఁ దఱిమితౌ కృష్ణ దాఁట
వీరబలసాంద్ర! దామెర వెంకటేంద్ర!

యీ రాజ్యాలు ప్రభుత్వం చేస్తూ వున్నంతలో మరికొన్ని దినములకు వీరు క్రమించిన వెనుక యీనకొమారు డైన చన్నప్ప నాయనింవారు వారికొమారుడు ముద్దు వెంకటప్ప నాయనింవారు ప్రభుత్వం చేస్తూ వున్నప్పుడు యింగిరీజు బహదరువారు మరి కొన్ని దినములకు యీ రాజ్యాలకు వచ్చి మధిరాసు రేవు బందరు చాయ వలె నని ప్రయత్నం చేశి యీ రాజ్యాలుక్కు ప్రభువులయ్ను మా పెద్దలుక్కు తమ అభిమానం తెలియచేశినంతల్లో యింగిరీజు బహదరు వారు గొప్ప సరదార్లు. వీరికి మనము యేమి విహితంగా నడిపించినా అది ఉత్తరోత్తరా మ్న శ్రేయస్కరానకు హేతువ నంటిది. చంద్ర సూర్యులు వున్నమట్కు మ్న వంశంమీద అభిమానం వుండు నని యోచన చేశి చన్నప్పనాయని వారి కొమారుడు ముద్దు వెంకటప్ప నాయనింవారు యీ రేవుదగ్గర తన తండ్రి అయిన చన్నప్పనాయనిం

వారి పేరిటను పట్నం కట్టించి వృద్ధి చేశేటట్టు మాకు యిష్టదైవంగా వున్న చెన్న కేశవస్వామి ఉభయనాంచార్లతో కరుకు వరహా వెట్టు వేశి నడిపించేటట్టు నిష్కరష చేసుకొని రాయసంస్థల్లో అహం వహించి జవాజాస్వాలు చేశి ఆ స్థళం మా రేవుకు తీర్చి యిచ్చినారు. మరికొన్ని దినములకు పట్నాన్ని గురించి ప్రతిసంవత్సరం ఫేష్కసు ఒక దిట్టంగా యేర్పరచుకోవలెనని కౌలు పుట్టించుకోవలెనని ప్రయత్నం చేసినంతల్లో ముద్దు వెంకటప్పనాయనింవారు శ్రీరంగనాయకులవారి దగ్గర జవాజాస్వాలు చేశి చన్నపట్నానకు ప్రతిసంవత్సరం వెయిన్ని నూరు వరహాలు ఫేష్కసు నిష్కరష చేయించి శ్రీరంగనాయనివారి తరఫున వక శాసన మున్ను ముద్దు వెంకటప్పనాయనివారి తరఫున వక దిమ్మత్తున్ను పుట్టించి యిచ్చినారు. శ్రీరంగరాయలవారు వ్రాశి యిచ్చిన బంగారు శాసనంమీద వ్రాశి యిచ్చినది యేమంటే యింగిరీజు కుంపినీవారు చన్నపట్నానకు ప్రతిసంవత్సరం ఫేష్కసు వెయిన్ని నూరు వరహాలు యిచ్చేది. శాశ్వతంగా అనుభవించుకొనేది. చన్నపట్నంలో టంకసాల చన్న కేశ్వరస్వామి ఉభయనాంచార్లతో కూడా వరహాలు వెట్టు వేసుకునేది. దేవాదాయం బ్రహ్మాదాయం నడిపించి కర్నాటకస్తుల పట్నంవలె అన్నివిధాలా చన్నపట్నాన్ని యంచి నడిపించ గలది అని యిత్యాది సంగతులు వ్రాశి వున్నది. రెండోపద్దు దామెర్ల ముద్దు వెంకటప్పనాయనివారి పేరట వ్రాశి యిచ్చిన దిమ్మత్తులో చన్నపట్నం రాయలవారు వ్రాశి యిచ్చిన శాసనప్రకారం పూర్జితంగా అనుభవిస్తు రాగలవారు అని వ్రాశి వున్నది. యింగిరీజు బహద్దరువారు సూర్య చంద్రులు వుండేమటుకు మనమీద అభిమానం తప్పరు. మన వంశస్థులు వుండేవారంతా వారితో స్నేహాభివృద్ధిగా వుండేది అని వ్రాశి యిచ్చినారు. తదారభ్య యింగిరీజు బహదరువారు అవిశ్వాసం మనసులో వుంచి అప్పటప్పటికి మా పెద్దలకు బహుమానం

అంపిస్తూ రావడం, మావారు యప్పుడైనా చన్నపట్నానుకు పోయినా యింగిరీజు బహాదరువారికి బహుమానము అంపినా అవి ఘనమర్యాదగా రప్పించుకుని యిరవైయొక్క ఫిరంగీవేట్లు వేయించి యితర లాంఛన బహుమానములు అంతఃకరణంగా నడిపిస్తూ వచ్చిరి. మరి కొన్నిదినములకు యింగిరీజు బహాదరువారు ఫ్రాంసువారికి మైలాపురి దగ్గర లడాయి అయినంతల్లో మాపెద్దలు యింగిరీజు బహాదరువారితో కూడా సహాయమై ఫ్రాంసువారిమీద లడాయి చేశి ఆకార్యముల్లో మాపెద్దలు చన్నప్పనాయనివారు ముద్దులనాయనివారు కొందరు బంధువులు విశేషంగా సైన్యమున్ను స్వర్గస్థులైరి. ఆకార్యం ఫత్తి అయినందున యింగిరీజు బహాదరువారికి మా పెద్దలమీద నిండా అంతఃకరణ వుంచి సకల మర్యాదలు వారు చేశినారు. ఆలడాయిలో మావారియొక్క కీర్తి ప్రతాపము లైనపద్యములు.

సీ. [1] మునుమున్న యేరాజు మున్నలిబయఖులల
వేలూరి లింగభూవిభునిఁ గొట్టి
పంచవన్నియడాలు పట్టించె నేరాజు
పరవీరభద్రేభపటలిఁ దెచ్చి
ధీరత గూడ లాతూరిలో నేరాజు
శాత్రవబలముల సంహరించె
శుక్రవారమునాఁడె చోఅబాతి యేరాజు
పాండ్యుని బలముల భంగపఱిచె

గీ. నతఁడు సామాన్యుఁడే దామెరాన్వవాయ
కలశవారాశి పూర్ణరాకాశశాంకుఁ
డనఁగ గడికోట మల్లశుభాంగయుతుఁడు
[2] వేంకటేంద్రుని చెన్నభూవిభువరుండు

1. ఈ పద్యము బహులాశ్వచరిత్రములోనిది.

2. చన్నభూపాలుఁ డరిరాజసన్నుతుండు.

చన్నపట్నంలో ఫ్రాంసులవారిమీాద చేసిన లడాయి పద్యాలు:

సీ. సూర్యుండు తాఁ ద్రోవఁ జూపి కూర్మిని బంప
నిది లగ్న మని గురుఁ డెచ్చరింపఁ
దూర్పు టేనుఁగు బలాదూరు దిష్టులు దీయ
మునుపుటింద్రుఁడు బీగెముద్ర లీయ
రంభాది సతులు హారతు లెత్తి జయ లాడ
నారదమౌని గానంబుఁ బాడ
గరుడోరగామరవరులు చెంగట నిల్వఁ
జిత్రసేనాదులు చేరి కొల్వ

గీ. ఫ్రాంసువీరులఁ జెండాడి ప్రాభవమున
నల సుధర్మను రత్నసింహాసనమున
నిండుకొలువునఁ దమతండ్రి దండ నుండె
ముద్దు ముద్దుగ దా దొర ముద్దులయ్య.

సీ. కజ్జ మయ్యెను వీఁపు కదనంబుచే నని
భక్తి నూర్వశి మూపుఁ బట్టుచుండ
నొచ్చెఁ బాదము లంచు వచ్చి వేగ ఘృతాచి
యొయ్యనఁ గుచపాళి నొత్తుచుండ
నెండకాఁకల మేను పండఁబాఱె నటంచుఁ
బాసఁగ రంభ పయంట విసరుచుండ
నగ్గిఁ దీర్పవలయు నని వచ్చి శశిరేఖ
కూర్మితోఁ బన్నీరు గులుకుచుండ

గీ. ఫ్రాంసువీరులఁ జెండాడి ప్రాభవమున
నల సుధర్మను రత్నసింహాసనమున
నిండు కొలువునఁ దమతండ్రిదండ నుండె
ముద్దు ముద్దుగ దా దొర ముద్దులయ్య.

సీ. చెల్ల వింద్రుం డనుకిల్లాకు లేఁక నని
    పలుమాఱు తెలుఁగుబిజ్జలుఁడు పలుక
నలకూబరునిత్రుల్లు షాలిబాయుతే దని
    మెండుగా విక్రమార్కుండు పలుకఁ
బ్రౌపు కర్ణైను నేఁడు ప్రతి యెవ్వ రిఁక నని
    పేర్మితోఁ దిక్కనప్రెగడ పలుకఁ
బారిజాతము వీనిపా లయ్యె నిఁక నని
    యళిరామరాజేంద్రుఁ డెలమిఁ బలుక

గీ. ఫ్రాంసువీరులఁ జెండాడి ప్రాభవమున
నల సుధర్మను రత్నసింహాసనమున
నిండుకొలువునఁ దమతండ్రిదండ నుండె
ముద్దుముద్దుగ దామెర ముద్దులయ్య.

సీ. విసుమాలి బుద్ధులు వీనులు సోరనీక
    యరులచే ధనముల కాసపడక
మొనను స్వామిద్రోహమునకుఁ దా లోఁ గాక
    పెనుబలము లేదని వెనుక దీక ?
యనుదినంబును నిద్ర నాహారమును లేక
    వాలు బిరుదును డాల్ గోలుపోక
వైరు లేతెంచిన వడి ముచ్చముణుఁగక
    కీర్తిఁ బోనీక దుష్కీర్తి తేక

గీ. ఫ్రాంసువీరులఁ జెండాడి ప్రాభవమున
నల సుధర్మను రత్నసింహాసనమున
నిండుకొలువునఁ దమతండ్రిదండ నుండె
ముద్దుముద్దుగ దామెర ముద్దులయ్య.

సీ. విజయునితోఁ బోరు విమతుల తలయేరు
చేరి పోవుట భయము చిచ్చుమయము ?
వాని పందలకత్తి వైరుల బలుమిత్తి
తళుకు వెంబడి హత్తి తలలు మొత్తి
బలుఫిరంగులనాదు పటముగా నిల నీదు
ధరణీధ్రము లగలు తలలు పగలు
చూఁడ దప్పఁగ లేదు చొచ్చి పోవఁగ రాదు
చికిలిగుం డ్లేసినఁ జిత్తవాన

గీ. ఫ్రాంసువీరులఁ జెండాడి ప్రాభవమున
నల సుధర్మను రత్నసింహాసనమున
నిండుకొలువునఁ దమతండ్రిదండ నుండె
ముద్దుముద్దుగ దామెర ముద్దులయ్య.

యీ ప్రకారం యింగ్లీజువారి యంతఃకరణ నిండా కలగవలె నని సకలవిధాలా మెహనతు చేసినారు. పూర్వోత్తరం తెలియగలందులకు యేమంటె మునికల బడదీసు అనేఫ్రాంసు సరదారుడు చన్నపట్నంమీద యుద్ధం చేసి స్థళం తీస్కుని తిర్గి స్థళం యింగిలీజు బహదరువారు తీస్కున్నతర్వాత-పట్నంనిమిత్తం లోగడ పుట్టివున్న దస్తైవజులు తెలియవలసినందులకు కుంభిణీలేఖపత్రాలు శోధించినప్పుడు సదరహి వ్రాసిన రాయశాసనమున్ను ముద్దు వెంకటప్పనాయనివారి దిమ్మత్తును అగుపడినందున తీసి వుంచినారు. ఇదిగాక చన్నకేశ్వరస్వామి దేవాలయం కట్టించి నైవేద్యదీపారాధనల్కు సంవత్సరం ౧-కి నూరువరహాలకే యిదివర్కు నడిపిస్తూనే వున్నాము. వారితదనంతరం కరిచన్నప్పనాయనింవారు పెద అక్కప్పనాయనింవారు యీ రాజ్యాలు ప్రభుత్వం చేస్తూవుండి రావూరిబారులో ఖయించినందున అక్కప్పనాయనింవారికి

రాయలవారు నిండా దయచేసి మునుపటి జహాగీర్లు కాక చిరుతనాపల్లి తంజావూరు తాలూకాల్లో కొంత నింద్రపొన్న నాన్నవరం వగైరా తాలూకాలు జహాగీర్లు దయచేసి నడిపించిరి. గనుక ప్రభుత్వం విస్తారమైనప్పుడు యాభై పల్లకీలవారున్ను పద్ధెనిమిదివేల పంజు కొలువు కొలుస్తూ వుండిరి. యీ ప్రకారం ప్రభుత్వం చేస్తూ వున్నంతలో కొన్ని దినంబులకు సమయవరందగ్గర లడాయిలో అక్కప్పనాయనింవారు స్వర్గస్థులైరి. వీరియొక్క ప్రతాప మైనపద్యము:

సీ. అల పాదుశాహుచే నాకు లందితి వని
        విజయాదిపురిసామి విన్నవయ్యెఁ
    గడిమితో దక్షిణకార్య మందితి వని
        మధురాధిపతి కనుమాన మొదవె
    బెడిద మౌ ప్రస్థానభేరి వేయించుట
        మయిసూరు దొరయుఁ గన్నులు బిగించెఁ
    గదిసి సోమశిల దగ్గఱ వచ్చుటను విని
        తంజాపురీశుఁడు తత్తళించె

గీ. దండె రాపూరిబైట నుద్దండముగను
    దారసం బైనమన్నీలఁ దఱిమె నపుడె
    కడమదొర లెల్ల దిక్కా మొగంబు లైరి
    యెన్న దామెర్ల అక్కయ చన్నధీర!

సీ. ఘనపతిద్రోహరగండాంకుఁ డగుటకుఁ
        బాండ్యభూమండలభర్త సాక్షి
    తివిరి పెట్టినదండు దీవియ వవుటకు
        రంజిల్లుసమయవరంబె సాక్షి

మోసినయరులపొం దాసించువాఁ డౌట
    ఉభయసైన్యముల భూవిభులు సాక్షి
బిరుదు మించినమహోద్ధురతను ముంజేతఁ
    గట్టినకపికేతుపట్టి సాక్షి

గీ. రహి మహాభాగవతతను రంగధామ
చరణపాథోరుహప్రదేశంబు సాక్షి
గాఁగ నద్దేవునందు నైక్యంబు నొంద
నరులఁ బరిమార్చె దామెర అక్కశౌరి.

శా. ధిక్కారక్రమ! విక్రమోగ్ర! పరిపంథివ్రాతముల్ నీవలెన్
జక్కాడం గలమన్నెవాని నిఁక నే చక్కన్ వినన్ లేదులే
చక్కం జూడఁగ శక్తుఁడా యొకఁడు నీ సంరంభ మజ్ఝారె స
మ్యక్కోలాహలధక్క! దామెరల అక్కా! మన్నెకంఠీరవా!

సీ. ధృతి సాగి కొండభూపతి యతిరాజులు
    కడు నొప్ప శంఖచక్రములు గాఁగఁ
జండవిక్రముఁ డైన సాగి లచ్చన కడు
    డంబైనయట్టిశార్ఙ్గంబు గాఁగ
సమరభీకరుఁ డయి చను వేంకటేంద్రుఁడు
    కౌమోదకస్ఫూర్తిగా నెసంగ
....
    ....

గీ. మోక్షలక్ష్మీసమేతులై ముఖ్యభటులు
పార్శ్వవర్తులుగా సూర్యపథము దాఁటి
దామెరాక్కవసుంధరాధవుఁడు విష్ణు
మూర్తి చెన్నొందు వైకుంఠపురమునందు.

సీ. అరివర్గములఁ దాఁకి యని నుగ్గుగా నూకి
వెన్నాడి శరములు వేసి డాసి
మదగజంబులఁ జేరి మావుత్తులను జీరి
కరములు శిరములు నఱికి పెఱికి
కాల్బలంబులఁ ద్రోలి గాండివి యనఁ జాలి
నెర వైనమన్నీల నెత్తి మొత్తి
పోరక వెఱఁ బాఱి పుట్ట లెక్కెడువారిఁ
గరుణార్ద్రదృష్టి వెన్గాచి కాచి

గీ. తహాహా! నీసాటి యెవ్వ రీ యధిపకోటి
గురుతరోద్దండ! పులియమూరోక్కలుగండ!
చెన్నభూపాలపుత్ర! సుస్థిరచరిత్ర!
హరినిభాటోప! దామెర అక్క భూప!

యీన కుమారుడు ముద్దు వెంకటప్పనాయని వారియొక్క పద్యం:

సీ. మత్తవిరోధిచర్మంబు పల్లము గాఁగఁ
బరఁగఁ బ్రేవులు నుగ్గపట్టు గాఁగ
విమతవర్గముల శల్యములు కళ్యము గాఁగ
వసుధీశునరములు వాగె గాఁగ
నభియూతి దాళువ లంకవన్నియ గాఁగఁ
బుడమిఱేశుక్రొవ్వు పావడలు గాఁగ
భూపాలుకండలు పూలదండలు గాఁగ
నరులపున్కలు బిరుదందె గాఁగ
రణశూరుకనుగ్రుడ్లు మణితురాయులు గాఁగ
గమకంబు పరభయంకరము గాఁగఁ
బోరి ఘోటధ్వనుల్ భువనకంపము గాఁగ
జోడుగా జయలక్ష్మి తోడు గాఁగ

గీ. వాగె సవరించి యక్కనివాజి రిపులఁ
ద్రుంచి విదళించి దిశల రాణించి తౌర!
సలలితోదార! దామెర్ల కులవిహార!
కలితగుణజాల! ముద్దు వెంకటనృపాల!

సీ. బహుళశాత్రవరాజపంక్తి దామెనగొర్లు
పొలుచుప్రత్యర్థులు పునుకపేర్లు
చండించుమన్నీల గుండెలే కుడుములు
మెండుమాంసంబులు పిండికూర
విరసించు మన్నీల వీపు డాగురకిల్లు
వైరివీరులజడల్ వీరదాళ్లు
మదవద్విరోధుల మెదడు గంధపుఁబూఁత
బహురక్తపూరముల్ పానకములు

గీ. గాఁగ జాతర లాడించి ఘనత గాంచి
ప్రకటరణకేళి నీఖడ్గభద్రకాళి
సలలితోదార! దామెర్లకులవిహార!
కదనహంవీర! ముద్దువెంకటవజీర!

యీప్రకారం ప్రభుత్వం చేస్తూ వచ్చిరి. వారి తదనంతరం అయ్యపనాయనింవారు రావూరివారును జయప్రదమైనందున నీజూవూరు పోయి అక్కడి కార్యాలు ఫత్తె చేసుకొని తిరుగ చిరుతనావల్లెకు వచ్చి ప్రభుత్వం చేస్తూ వచ్చిరి. మరి కొన్ని దినంబులకు మయిసూరివారి మీాద యీ రేటిబ్బారులో అయ్యపనాయనింవారు కంచి లడాయి యయిన వెనుక స్వర్గస్థులైరి. వీరియొక్క ప్రతాప మైనపద్యము.

సీ. పగఱవజీరుల పలుగుడారులు కదా
భద్రేభములమీఁది పరువులకును
దగుదుసేదారుల తగలుకోశలు గదా
స్వామి నీబిరుదధ్వజంబునకును
మత్తారిసరదార్ల మైకబాయులు కదా
పడివాగె తేజుల పల్లములకు
శత్రురాహుత్తుల చర్మంబులే కదా
మొనసి నీదు ధమామిమూఁతలకును

గీ. సమరోఁ గద కంచిబైళ్ల ఘోరాహవమునఁ
గెరలినసుహావజీరుని గెలిచి నీవు
విజయలక్ష్మిని గైకొనువేళ దామె
రయ్యపేంద్ర! మహోగ్రసాహసమృగేంద్ర!

వీరి తదనంతరం వీరి కొమారు డైనచన్నప్పనాయనింవారు కొన్నిదినంబులు ప్రభుత్వం చేసి వారున్ను లడాయిలో స్వర్గస్థులైరి. గనుక వారియొక్క ప్రతాపమైనపద్యము—

శా. ఘోరాజిం దన తేరుఁ దోలి విమతక్షోణీతలాధీశులన్
నారాజిం దెగటార్చి వీరభటసన్నాహంబుతోఁ జేరి యా
నారోజాగజహస్తముల్ నజికి నానావస్తువుల్ గొన్నయో
నారీజాలమనోజ! దామెరలచెన్నా! మన్నెకంఠీరవా!

సీ. ధీవోలు మొదలుగా ధీరు లౌవ్రజీలు
గరిమతోఁ దనదిక్కు కనుగొనంగ
నీచిన్నవానికే యింత సాహస మని
కడుఁ దుపాకుల కృష్ణఘనుఁడు మెచ్చ

నెంత శూరుం డని సంతోష మంది రా
 విళ ముద్దుకృష్ణేంద్రుఁ డలరుచుండఁ
బెదతండ్రికంటెను బిరుదుమన్నిఁ డని
 తండ్రి ఆయపనేఁడు తగు ననంగ

గీ. దురమున నెదుర్చు శాహాజీ తుక్కన కర
వీరరాహుత్తులను జెండి వేసి తౌర!
యవుర! నీసాటి మన్నియ లవనిఁ గలరె
నవ్యగుణసాంద్ర! చెన్నప్ప నాయకేంద్ర!

వ॥ వీరియొక్క రాజ్యాలు ప్రభుత్వం చేశేటటువంటి దినముల్లో వారు యిచ్చినటువంటి దానపత్రాలు శాసనాలున్ను అగ్రహారశాసనాలు కంచి, వందవాశి వగైరా స్థలాల్లో చెరువులమీద వుండేటటువంటి శాసనాలున్ను తమరు దరియాప్తు చేసినట్టు అయితే తమకే విశద మవుతున్నది. వీరి తదనంతరం వీరి కుమారు డైన కొమార అక్కప్పనాయనింవారు బాలురు గనుక్కు కార్యస్థులు పెద్దలు అందరు క్రమించి పోయినందున చెంజి, చిరుతనావల్లె, వందవాసి వగైరా తాలూకాల కున్నలలు వచ్చె గనుక వందవాసినుంచి శ్రీకాళహస్తి రాజ్యం వారితరపుననే వుండె గనుక శ్రీకాళహస్తి ప్రవేశించి తమ బంధువు లైన సరదార్లను యిక్కడ వుంచి కుమార అక్కప్పనాయని వారు యథాప్రకారం తాలూకాలు జాగీరు తీసుక్కు రావలె నని యోచన చేసి - గోలుకొండకు అలంగీరు పాదుషావు వారి తావుకు ప్లవంగ సంవత్సరంలో తర్లి పోయి పాదుషావు వారిభేటి అయి కొన్ని దినంబులు అక్కడ వుండి యథాప్రకారం తాలూకాలు దయచేయవలయు నని సకలవిధాల మనవి చేసుకుని అందుకు పాదుషావువారు మీరు బాలులు యింకా కొన్ని దినములు మాదయకు పాత్రులు అయి

నట్టు అయితే అదే ప్రకారం దయచేస్తూ వున్నాము. యిప్పుడు కాళ హస్తి సీమకు పేషుకస్సే అక్కర లేకుండా వ్రాయించి యిప్పిస్తున్నాము అని సెలవు యిచ్చి కాళహస్తి సీమపాళేలు వగైరా దరోబస్తు పరమానా వ్రాయించి యిప్పించి సకల బహుమానాలు దయచేసిరి గనుక ఆబహుమానాలు తీసుకొని కాళహస్తి ప్రవేశించి ప్రభుత్వం చేస్తూ వుండిరి.

సీ. కొదమసింగము నైన మద మణంపఁగ నచ్చు
బేతాలుతోనైనఁ బెనఁగవచ్చు
దండిమృత్యువు నైనఁ దటిమి కొట్టఁగవచ్చు
బడబానలము కేలఁ బట్టవచ్చుఁ
గార్చిచ్చుతో నైనఁ గదిసి మార్కొనవచ్చు
బెబ్బులిమీసాలఁ బెఱుకవచ్చు
భీకరమార్తాండబింబ మంటఁగ వచ్చుఁ
గాలభైరవు నైనఁ గదియవచ్చుఁ

గీ. గాక నీధాక కెదిరించి కదనమునను
నిలుచునా యెంతవాఁడైన నలుకు లేక
భాగ్యచారిత్ర ! చెన్నభూపాలపుత్ర !
హరినిభాటోప ! దామెర అక్కభూప !

వ॥ వీరితదనంతరం వీరికుమారుడైన పెదవెంకట నాయనివారు తిమ్మానాయనివారు వీరు యిద్దరు ప్రభుత్వం చేస్తూ వచ్చిరి. యీ ప్రకారం ప్రభుత్వం చేస్తూవున్నంతలో అసబ్జాగారు దక్కనుషుబా విచారించగలందుకు ఆరికారి సుబాకు వచ్చిరి. గనుక పెదవెంకట నాయనింవారున్ను వారి (తమ్ముడు) తిమ్మానాయనింవారు వీరికొమారు

డైన కొమారవెంకటప్పనాయనింవారున్ను అసజ్జావారితావుకు పోయి వారిభేటి అయి వారియంతఃకరణ కలిగేటట్టుగా సకలవిధాలా కొలువు గొలిచి పూర్వోత్తరం సంగతి రాజ్యాలు జహాగీరుల వయనం యావత్తూ మనవి చేస్కొని మాజాగీర్లు యథాప్రకారం మాకు దయ చాయ వలె నని మనవి చేసుకున్నందున వారు గోలకొండకు తర్లిపోయేటప్పుడు యీసుబాకు నియమించి వున్న అనవర్దిఖానుని వారిపేరట వీరికి కొంత జహాగీరులు యిప్పించమని ఫరమానా వ్రాయించి యిచ్చిరి గనుక వారిచేత బహుమానములు తీస్కొని అనవర్ది ఖానుని వారి తావుకు వచ్చి వారిభేటి అయి ఫరమానా చూపించి మనవి చేస్కొన్నంతలో ఉత్తరాదిన పామూరు సీతారాంపురం తాలూకు జహగీరు దయచేసిరి గనుక వారి చేత సెలవు తీస్కొని శ్రీకాళహస్తి చేరి పంజుమందిని కూర్చుకుని తాల్కుమీదికి పోయి ఆ తాలూకాలో నున్న వాడవారు, బష్కి మొదలయ్ని సరదార్ల-క్షిని మీాద లడాయి చేసి వాండ్లను సంహారించి ఆ రాజ్యం కట్టుకుని కొన్నిదినంబులు ప్రభుత్వం చేసిరి. అప్పుడు లడాయి చేసినప్పుడు యీ రొక్క. పద్యములు :

సీ. ధూర్త! నీజయఘాటి వార్త విన్నంతనే
 యూర్పులు నిగుడించె దూర్పుదిక్కు
పెక్కు నీదుధమామి పెట్టు విన్నంతనె
 తల్లడం బందెను దక్షిణంబు
ఘన మైననీసైన్యకహకహధ్వనులచే
 బటపట మని వ్రీలె బశ్చిమంబు
సాబగైననీడాలు చూచినయంతనె
 యుల్లూత లూగెను నుత్తరంబు

గీ. అహాహా! మజ్ఝారె! వీరసంహారశూర!
తారకర్పూరకీర్తికాంతావిహార!
విక్రమోదార! అక్కభూవిభుకుమార!
విభవదేవేంద్ర! దామెర వెంకటేంద్ర!

సీ. శ్రీకరంబుగ భేరి జోకొట్టి నడిమిలా
ఖానుని ద్రేయవా మానువకడ
హత్తిని దుమికించి దుత్తలూరిబయళ్ల
మొత్తవా బచ్చికని నెత్తి వగుల
బెడబెడల్ గొనివచ్చు వడి ఫిరంగీగుండ్ల
కెదురుగా నడవవా కదనమునను
జడిసి పోయెడివానిఁ బొడుచుట ధర్మంబు
గాదని నిలుపవా నీదుభటుల

గీ. నవుర! నీకీర్తివిస్ఫూర్తి యజునకైన
వర్ణనలు సేయ శక్యమా వసుధలోనఁ
దిమ్మభూపాలసత్పుత్ర! ధీవిచిత్ర!
వీరబలసాంద్ర! దామెర వెంకటేంద్ర!

వ॥ పెదవెంకటప్పనాయనివారు తిమ్మానాయనివారు క్రమించిన వెనక వారి తదనంతరం కొమార వెంకటప్పనాయనివారు ప్రభుత్వం చేస్తూ వుండిరి. గన్క బహుదినంబులు రాజ్యం చేసినారు. వారు నవాబు వాలాజావారితోకూడా కష్టపడి దయ సంపాదించుకున్నది, ముసేలాలి అనే ఫురిచేరిసరదారుడు చన్నపట్టణంమీద వచ్చి కనిపించుకున్నప్పుడు నవాబు వాలాజావారు యింగిలీజు బహదరువారి యనుమతిప్రకారం చన్నపట్నాన్కు యింగ్లీజుబహాదరువారికి రసదుపోచా యిస్తు వచ్చినారు. మరికొన్నిదినములకు వాలాజావారి తాలూకు మోదరు

ఖానుడు అనే సరదారుడున్ను పలనాడికి పోయినప్పుడు వీరున్ను కూడా పోయి రెండు సంవత్సరములు అక్కడ వుండి వారియనుమతిచొప్పున పుల్లారెడ్డిగూడెంవగైరా కొట్టి ఠాణావేసి యుభయత్రత్ర ప్రీతి సంపాదించుకున్నారు. మరికొన్ని దినములకు వాలాజావారున్ను జంద్రల్ యిసుమతువారున్ను కర్నూల్ పూటువారున్ను వెంకటప్పనాయనివారున్ను కూడా కోళాళస్వారి పోయినప్పుడు వారితోకూడా కడాకువుండి మెహనతుచేసి జెడికోటమార్గాన పూటువారు యిసుమతువారితో కలియవస్తుండంగా హయిజరువారిపంజు కర్నల్ పూటువారిమీద మొకాబిలా ఆయ గన్కు పూటువార్కి కుమ్మక్కు నిమిత్తం జంద్రల్ యిసమత్ వారు పోతూ వెంకటనాయనివారిని పిలుచుకొని పోయినందున వారితో కూడావుండి హైదరువారి పంజుమీద లడాయి చేసి నిండా మెహనతు చేసి కార్యం ఫత్తి చేసినారు. ఆ వేళ మాపంజులో శేనామందికి చావులు గాయాలు ఆయ గన్కు బారావారున్ను యిసమతువారున్ను కూడా సంతోషపడి బహదరు కితాపు బహుమానములు నిండా దయచేసినారు. అప్పుడు వారియొక్క పద్యములు:

శా. కోళాల్ చెంతఁ దురుష్కసైన్యములపైఁ గోపంబు రెట్టించి శుం
డాలంబున్ వెస నెక్కి హైదరుసుబా డాబొసయున్ దెచ్చినన్
దాళంజాలక వెళ్లసాగి రట కాంతారప్రదేశంబులన్
జాలా శ్రీకర దామెరాన్వయనతంసా వెంకటాధీశ్వరా!

చ. తొలి యిసుమంతలై గదియఁ దొట్రిల వేయుఫిరంగిపెట్లకున్
దొలఁగి కడాఖడిన్ బవుజు దీఱఁగ మీసముఁ దీడి హత్తిపై
నిలిచి కరాసి దూసి పటు నిర్భర మైనతుపాకిగుండ్లకున్
నలఁగక శామనూరికడ హైదరుబాదరు మీఁద గప్పినన్
గలబడ నోర్చి మొత్తితివిగా మఱి దామెరవెంకటాధిపా!

ఉ. సంగరమందు నీభటులసాహస మద్దిర కామనూర నల్
క్రంగుల నొత్తి యీటెలను గత్తులఁ జూర్లఁ గటార్ల బాకులన్
కంగు ఖణింగు ఘల్లురన గబ్బిగురాన బిరాన జోళ్లపైఁ
జంగునఁ జంగునన్ దుమికి జబ్బలు పిక్కలు డొక్క లక్కలన్
ముంగల పుచ్చియల్ దొరుగ మొత్తిరి దామెరవెంకటాధిపా!

వ॥ తిరుపతిదగ్గర మమ్మత్కమాలును గొట్టినప్పుడు వీరియొక్క ప్రతాప మైనపద్యము:

సీ. మమ్మత్కమాలును మర్దించినందుకు
బైద మాపాంగళ్లబైలు సాక్షి
చుట్టుపాళే లన్ని చూఱ గొన్నందుకు
గుత్తి యైనకందాటికొండ సాక్షి
హైదరు మిముఁ జూచి మైదుచేఁ గ్రమ్మిన
పోరి గెల్చుట కామనూరు సాక్షి
వడి ఫరంగీగుం ప్లవయఁజేసి బష్కని
గొట్టినందుకు దుత్తుకూరు సాక్షి

గీ. గాఁగ బలనాటిరాజుల గర్వ మడఁచి
సేతుహిమగిరిమధ్యభూమీతలమున
శౌర్యకీర్తులు ప్రఖ్యాతి సలిపినట్టి
విజయుఁడవు నీవె దామెర వెంకటేంద్ర!

మ. పటుశౌర్యోక్తి మమత్కమాలుదళముల్ పై వచ్చినం జూచి ప్ర
స్ఫుటదంతావళవీరవిక్రమముచేఁ బొంగళ్లబైలన్ రట
త్పటహోద్యద్ధ్వని వించి త్రుంచితివి నీ వట్టాసిచే శత్రురా
ట్పటలిన్ దామెరవెంకటప్రభుమణీ! భాస్వత్ప్రతాపాగ్రణీ!

వ॥ అవల జంద్రల్ యిసుమతువారున్ను అర్కేలు వుమావారున్ను తంజావూరుమీదికి పోయినప్పుడు వీరున్ను కూడా పోయివుండి నిండా మెహనతు చేసినారు. పులిచేరి యింగ్లీజు బహదరు కట్టుకునేందుకు జంద్రల్ మంద్రోలువారిని అర్పిస్తూ వారితోకూడా మాపంజును అర్పించమని హుకుం అయినందున ఆ ప్రకారం అందించినంతల్లో మాసరదారుకు మంద్రోలువారి యనుమతిచొప్పన మోర్జాలు వగైరా తావుల్లో నిండా మెహనతు చేసినారు. పులిచేరి కట్టుకుని తర్వాత మా సరదారుడ్కి బహుమానం యిప్పించి వెంకటప్పనాయనింవార్కి యేనుగ గుఱ్ఱం కత్తి వీరకంకణం వగైరా బహుమానములు అర్పించినారు. ఆ పద్యము :

శూరుఁ డటంచు మెచ్చి రణశూరుఁడు మేల్ మమదల్లి మీకు ని
ర్ధారుణి వీరకంకణము తాళి తురాయి జిరానిసరాలు బల్
గారహజాతి యేనుఁగును బాళిచిపంతులచేతఁ బంపె నీ
పేరుగ నాల్గుదిక్కులకు బెట్టుగ దామెర వెంకటాధిపా!

వ॥ అవతల మరికొన్ని దినములకు కొండపాళెంగారలు సరకారు మీద తిరగబడి పోళూరికోటలో తానా ఉన్న ఆరికాటి కోట కొత్త వాల్ అబ్బూమహమ్మదును తలకాయ కోసుకొని పోయినందుకు వాలాజావారి యనుమతిమీద చంద్రల్ వెల్లి వారితోకూడా వుండి పాళేల లడాయిలో నిండా కష్టపడి ఫత్తే చేసినందున నవాబు వాలాజావారితో పాళేలు పూర్వం మాది అని మనవి చేసుకున్నందున వాలాజావారు నిండా బహుమానం దయచేసి ఆ పాళేలు మాకు కొన్ని జహాగీరు యిచ్చినారు. ఆ లడాయి చేసినప్పుడు వీరియొక్క పద్యములు :

సీ. నీభేరి ధణధణానినదంబు విన్నంత
వేలూరి పాళెంబు గోలుపోయె
నీభటావళి కిల్కిలార్భటుల్ విన్నంత
ఘూరి వీడి బాల్నీడు పరుగు సూపె
నీదు ఝుండాహొాయల్ నెఱిఁ జూచినంతనే
పీర్లకొండన కొండదార్లు సేరె
నీప్రతాపస్ఫూర్తి నిబిడ మైనంతనే
మోదెప్పనాయనివాది యణఁగె

గీ. నాఁడె కదలెను సాయబునాయఁ డహహ!
తత్తరించెను లోకచారితంబు చారి?
మనకు రణమేల యీగెరామన్న యనుచు
వెళ్లి రారార! దామెరవెంకటేంద్ర!

వ॥ యిటీవల హాయదరు కలాపనలో హైదరువారి తాలూకు కామారాయుడు నాలుగువేల గుర్రంతోకూడా తిరుపతిలో వచ్చి యుండగా పంజును అర్పించి తాణా లేవగొట్టించి సరకారు తాణాకు అక్కడ వసూలు అయిన రూకలు సరకారుకు చేరేలాగ్ను చేయడ మయినది. అప్పుడు లాటుమకారీటీనువారు వాలాజావారున్ను సంతోషపడి ఉభయత్ర బహుమానములు అర్పించినారు. ఆ దినము లలో వారియందు యింగ్లీజు బహాదరువారికి అభిమానం వున్నందున నవాబు వాలాజావారి కొమారుడు అమీరుల్ వుమారావువారు వారి యందు జిందుజేసి దురాక్షేపణలు చేసి అవిహితములు నడిపించినంద్ను ఝింగిలీజు బహాదరువారు పూర్వోత్తరం అభిమానం తెలిసినవారు

గనుక మాయందు దయచేసి కుంభిణి తరపున మెస్తరుక్లోసువారిని వారి తావుకు అర్పించి విచారించి మహాలు యావత్తు తన్మ సముఖానుక్రాయించి పంపించి సీమలో తీరి వచ్చిన ప్రకారం గౌనరు చార్లిసుహోకిలీ బహదరువారి దినాలలో రాజమొహారుతోకూడా సదామదు యిచ్చి పేషుకసు తీసుకునేటట్టున్ను ఆధనం అడగకుండా గవనరు ఛార్లిహోకిలీ బహాదరువారి జాబున్ను బహుమానములున్ను యిప్పించినారు గనక యింగ్లీజు బహదరువారి కోటి కల్పవృక్షంవంటిది అనిన్ని చంద్రుడివలెని చల్లదనం కలిగినటువంటిదిన్ని గనుక వాటికారణం వాలీసువారితో మనవి చేసుకుని నవాబువారి తావున యిలాకా లేకుండా చేసుకుని కుంభిణీ వారి యిలాకాలో చేరినాము. మమ్మును చూచి చుట్టుపట్టువారున్ను తమయిలాకాలో ప్రవేసించినారు. యీ ప్రకారం బహుదినములు రాజ్యం చేసి వారు క్రమించిరి.

తదనంతరం వారికొమారు డైనతిమ్మానాయకు బహాదరువారు ప్రభుత్వం చేస్తూ వచ్చిరి. వారు వారితండ్రిగా రున్నప్పుడె వారి అనుమతి ప్రకారం పట్ణానుకు పోయినప్పుడు అక్కడ హైదరు కలాపనలలో చాకలపేట, చింతాద్రిపేట, తట్టుకాపున్ను, లుంగబాక బెత్తిరి అమీరుబాగు మైలాపురి చరపు వగైరా తావుల హైదరువారి పంజుమీద లడాయి చేశి పత్తి చాయడమున్ను వేలూరికి రసదు పౌచాయించడమున్ను ఆ దినములలో శానామంది మాపంజులో జాయాకావడమున్ను యిషువంటి మొహానతులు చాయడం అయినందున లాటు మకారీటున్ను వాలాజావారు జంద్రల్ మెడోసు వారితోకూడా శ్రీరంగ పట్నం స్వారికి మా పంజును సరదారుణ్ణి అంపించినంతల్లో అక్కడ నిండా మొహానతు చేసినారు, వారియొక్క ప్రతాపము లైనపద్యాలు:

సీ. పటుశౌర్యమునఁ జెన్నపట్నముమీఁదను
బహుమందిఫౌజుతో బహాదరపుడు
చుట్లబతేరాలు గట్లద్రువఁగఁ బెట్టి
పేర్చి ఫిరంగీల పేట్ల కపుడు
మొన చెదరక వెడ ముసిముసినగవుతో
ఘనత నేజా వడిగాఁగ దూసి
అరబితేజీ నెక్కి యరిరాజగణముల
యవనులడొక్కల నధికముగను

గీ. దివిరి రణరంగమున నీవు తేటపడఁగ
నఱకునపుడు మహామదల్లి యవుర యనుచు
సకలదౌలత్తు లొసఁగినసద్గుణాఢ్య!
ప్రబల దామెర వెంకటప్రభుకుమార!
వరగుణవిరాజ! తిమ్మభూవరబిడౌజ!

శా. రాజాబాదరు తిమ్మభూప! తగురా రమ్మంచు మందల్లి షే
తేజీపాలికి నాల్నగల్ పతకముల్ దేశంబు నీ కిచ్చె మేల్
రాజత్వంబు కుమారపద్దు భళిరా! రారాజదేవేంద్ర! నీ
రాజత్వంబును గీర్తు లెంతు రవురా! రాజాధిరాజావళుల్.

చ. తిరువళికేణినుంచి, బహుతీవ్రగతిన్ బడి గుఱ్ఱ మెక్కి నన్
గరమున హేతిఁ బూనియు లగాలగి హైదరుబారు పంజులన్
నతికి జయంబు గాంచినఘనాఘనుఁ డంచు నబాబు మెచ్చఁగా
దురమును జేసి తౌ భళిర! దోర్బలశాలివి తిమ్మభూవరా!

ఉ. గండునరాతితండములఁ గాసె బిగించియు హేతిఁ బూని బల్
చండతగోగ్రకోపమున జన్యముఁ జొచ్చి విరోధిసేనలన్
చెండు వడంగఁగాఁ గదిమి పేరెము వాఱుచుఁ జక్కుచక్కుగాఁ
జెండినదామెరాన్వయవశీకర! తిమ్మనృపాలకాగ్రణీ!

శా. వీరత్వంబునఁ దేజి నెక్కి చటులోద్వేలారియూథంబులన్
బేరెంబాడెడు హైద రన్పదళముల్ పేరైన మైలాపురిన్
ఘోరం జొచ్చి తురుష్కబృందములనుం బోనీక భేదించి తా
ధీరప్రాభవ! దామెరాన్వయమణీ! తిమ్మేంద్రరాజన్మణీ!

మ. నెఱవేగంబున టీపుసైన్యములపై నీధాటి మైలాపురిన్
బరిపంథిన్ దురగంబు నెక్కి వడిగా బాహాసిచే నంటినన్
బెఱుకన్ వెళ్లిరి కంచిమిట్టలకు బల్ విద్వేషిభూపావళుల్
తరమే శౌర్యము నెన్నఁగా జగతిలో దామెర్లతిమ్మాధిపా!

సీ. చెలఁగి మైలాపురిచెఱువు లోతట్టున
హైదరుఫౌజుపై నాహవమున
ఘనశిలేదార్లను గంరముల్ విదళించి
మొగలిగరీబుల మొనసి నఱికి
నండిబారునఁ జొచ్చి మెండైనసరదార్ల
కందరములు రాలఁ గదిమి పొడిచి
వడి గలవజ్రీల వక్షములను గ్రుమ్మి
మేలౌజమేదార్ల మెడలు ద్రుంచి

గీ. గర్వ మణఁచియు నాశరీంఖాను నపుడు
కంచి కేగంగఁ దఱిమించి ఘనత మించె
దామెరాన్వయ వెంకటధవుని ముద్దు
తనయశేఖర తిమ్మభూధవవిభుండు.

వీరు కొన్నిదినములు ప్రభుత్వం చేసి క్రమించిరి. తదనంతరం వీరి కుమారు డైనపెదవెంకటప్పనాయనివారు ప్రభుత్వం చేస్తూ వున్నారు. వీరియొక్క పద్యములు :